శ్రీ ర స్తు.

శ్రీమన్నారాయణాంశసంభూతనిఖిలాయుర్వేద
సారసర్వస్వవేది దివోదాసాపరనామధేయ
శ్రీమద్ధన్వంతరిప్రణీతంబును, నిఖిలపదార్థ
నామ గుణ ప్రతిపాదకంబును నైన

# ధన్వంతరినిఘంటువు.

అను

## వైద్యనిఘంటు రత్నము.

ఇది

వైయ్యాకరణ పండితశిరోమణియగు
సింగరాజు-కామాశాస్త్రులవారిసహాయముచే
లోకహితార్థంబుగ రచియింపబడిన
ఆంధ్రటీకాతాత్పర్యసహితముగను
అవ్యుత్పన్న వైద్యపరంపరాగత అపభ్రంశ
లేఖకప్రమాదాదిదోషశోధన పూర్వకముగను పరిష్కరింపబడి
పిడుగు-సుబ్బరామయ్యగారి కుమారుడగు,


## పిడుగు * వేంకటప్పారావుగారిచే.

స్వకీయ
శారదానిలయముద్రాక్షరశాలయందు
ముద్రింపించి ప్రచురింపబడియె.

S. No: 536
Acc No: 197

MADRAS.
౧౮౯౭ - సం॥ మే నెల - ౧ - తేది.

(All Rights Reserved.)



ధన్వంతరి.

శ్రీ ర స్తు.

# ధన్వంతరినిఘంటు విషయసూచిక.

## అకారాదిక్రమము.


| ద్రవ్యనామగుణములు. | పుట. | ద్రవ్యనామగుణములు. | పుట. |
|---|---|---|---|
| గుడూచ్యాదివర్గః. | | కర్కాటకశృంగి ... | ౮౫ |
| అగ్నిమేడి ... ... | ౫౬ | కరుబూజాదోస ... | ౪౭ |
| అడ్డసరము ... ... | ౯ | కలుక్రానుగు ... ... | ౨౭ |
| అతివస ... ... ... | ౬ | కాంచనక్షీరి ... ... | ౨౪ |
| అనుక్రమణిక ... ... | ౩ | కాకర ... ... ... | ౫౦ |
| ఆకుజెముడు ... ... | ౨౩ | కాకిదొండ ... ... | ౫౯ |
| ఆగాకర ... ... | ౫౧ | కాకిమారేడు ... ... | ౮౯ |
| ఆరుదొండ ... ... ... | ౫౯ | కాకోళి ... ... | ౩౫ |
| ఆరె ... ... ... | ౫౩ | కామంచిపూంతి ... ... | ౮౪ |
| ఆరెపువ్వు ... ... ... | ౫౪ | కారుపెసలు ... | ౩౬ |
| ఈశ్వరి ... ... ... | ౨౯ | కారుమినుములు ... ... | ,, |
| ఉత్తరేణి ... ... | ౭౦ | కురువేరు ... ... | ౧౬ |
| ఉసిరిక ... ... | ౬౨ | కోలపొన్న ... ... | ౮౬ |
| ఊమగు ... ... | ౭౦ | కోలజెముడు ... | ౨౮ |
| ఋద్ధి ... ... | ౩౭ | కోవిదార ... ... | ౫౪ |
| ఎలుకచెవియాకు ... ... | ౨౦ | గొంతెమగొమరు ... ... | ౧౯ |
| ఎలుకచెవియాకుకూర ... | ,, | గొడ్డాగాకర ... | ౫౮ |
| ఎఱ్ఱగలిజేరు ... ... | ౭౫ | చంద్ర ... ... | ౧౦ |
| ఎఱ్ఱతెగడ ... ... ... | ౨౬ | చాగ ... ... ... | ౨ |
| ఎఱ్ఱాముదము ... ... | ౯౧ | చిన్నయెలుకచెవియాకు | ౨౦ |
| కచోరము ... ... ... | ౮౦ | చిరుకలిగొట్టు ... ... | ౩౮ |
| కటుకరోహిణి ... | ౧౪ | చిరుతక్కలి ... ... | ౩౭ |
| కరక్కాయ ... ... | ౬౦ | చేతిసార ... ... | ౪౬ |
| కరక్కాయభేదములు ... | ౬౩ | చేతిదోస ... ... | ౪౨ |

| ద్రవ్యనామగుణములు. | పుట. |
|---|---|
| చేదుపొట్ల ... ... | ౧౮ |
| చేదుబీర ... ... | ౪౮ |
| చేదుబీరసమూలము ... | ౪౯ |
| జబిలిక ... ... | ౮౮ |
| జీవకము ... | ౩౩ |
| జెముడు ... ... | ౭౧ |
| జెముడుఆకు ... | ౭౨ |
| జ్యోతిష్మతి ... ... | ౮౧ |
| తక్కాలి ... ... | ౩౦ |
| తాడికాయ ... | ౬౬ |
| తిప్పతీగె ... ... | ౫ |
| తియ్యదొండ ... ... | ౫౮ |
| తీటకసివెంద ... | ౮ |
| తెల్లగలిజేరు ... ... | ౮౪ |
| తెల్లచంద్ర ... | ౧౧ |
| తెల్లతెగడ ... ... | ౭౫ |
| తెల్లములక ... | ౨౯ |
| తెల్లసుగంధిపాల ... | ౪౨ |
| తెల్లామదము ... ... | ౯౦ |
| తేలుమణిచెట్టు ... | ౫౭ |
| త్రిఫలానిర్ణయము ... | ౬౦ |
| దుందిలము ... ... | ౩౧ |
| దుంపరాస్న ... | ౮౨ |
| దూలగొవిల ... ... | ౩౯ |
| దూసరితీగె ... | ౪౦ |
| దేవదారు ... ... | ౨౩ |
| దేవదాళి ... | ౪౬ |
| దొండ ... ... | ౫౮ |
| నక్కదోసకాయ ... | ౪౭ |
| నల్లగలిజేరు ... | ౮౬ |
| నల్లచంద్ర ... ... | ౧౨ |

| ద్రవ్యనామగుణములు. | పుట. |
|---|---|
| నల్లతెగడ ... | ౭౫ |
| నల్లసుగంధిపాల ... | ౪౩ |
| నాగరముస్తలు ... | ౧౫ |
| నిడుపుబీరకాయ ... | ౫౦ |
| నీరుయష్టిమధుకము ... | ౩౭ |
| నీలి ... | ౭౦ |
| నేతిబీరకాయ ... | ౫౦ |
| నేలగుమ్ముడు ... ... | ౩౮ |
| నేలవేము ... | ౧౩ |
| పర్పాటకము ... | ౧౫ |
| పల్లేరు ... ... | ౨౮ |
| పసపు ... ... | ౧౯ |
| పాపరకాయకూర ... | ౭౮ |
| పాలనేలగుమ్ముడు ... | ౩౯ |
| పాషాణభేది ... ... | ౪౦ |
| పిన్నగుమ్ముడు ... | ౨౨ |
| పిన్నతీటకసివెంద ... | ౯ |
| పిన్నదంతి ... ... | ౬౮ |
| పిన్నపాపర ... | ౭౬ |
| పిన్నపీచర ... ... | ౯౦ |
| పిల్లిపీచర ... | ,, |
| పుష్కరమూలము ... | ౨౧ |
| పెద్దకచోరము ... | ౨౦ |
| పెద్దగుమ్ముడు ... | ౩౧ |
| పెద్దజ్యోతిష్మతి ... | ౮౧ |
| పెద్దదంతి ... | ౬౯ |
| పెద్దపాపర ... | ౭౭ |
| పెద్దపన్నేరు ... | ౮౪ |
| పెద్దబీర ... | ౪౯ |
| పెద్దబోడతరము ... | ౪౧ |
| పెద్దములక ... ... | ౨౭ |





| ద్రవ్యనామగుణములు. | పుట. |
|---|---|
| పెద్దముత్తవపులగము ... | ౮౭ |
| పెద్దబ్రమంగ ... | ౪౫ |
| పెద్దవేము ... ... | ౧౩ |
| పెన్నేరు ... ... | ౮౩ |
| పొట్టిబీరకాయ ... ... | ౫౦ |
| పొట్ల ... ... | ౧౭ |
| పొట్లకాయ ... | ౧౮ |
| పొట్లపండు ... ... | ,, |
| పొట్లవేరు ... | ౧౭ |
| పొట్లాకు ... ... | ,, |
| ప్రశస్తహరీతకీస్వరూపము... | ౬౩ |
| బలుసు ... ... | ౮౮ |
| బుడ్డకాకర ... | ౫౨ |
| బొంతజెముడు ... | ౭౨ |
| బోడతరము ... ... | ౪౧ |
| బ్రహ్మమేడి ... | ౫౫ |
| భద్రదేవదారు ... | ౨౩ |
| భద్రముస్తలు ... | ౧౫ |
| భారంగి ... ... | ౨౧ |
| భావంచి ... ... | ౪౪ |
| మంజిష్ఠ ... | ౭ |
| మనుబాల ... ... | ౩౭ |
| మారేడు ... | ౨౯ |
| ముత్తవపులగము ... | ౮౭ |
| ముయ్యాకుపొన్న ... | ౨౫ |
| ములకకాయ ... ... | ౨౭ |
| ములుగోరింట ... | ౮౬ |
| ములుదోస ... ... | ౪౭ |
| మేడి ... ... | ౫౪ |
| మేడిపండు ... ... | ౫౫ |
| మేథ ... | ౩౪ |

| ద్రవ్యనామగుణములు. | పుట. |
|---|---|
| బ్రమంగ ... ... | ౪౪ |
| బ్రమంగకాయ ... ... | ౪౫ |
| బ్రమానిపసపు ... | ౧౯ |
| యష్టిమధుకము ... ... | ౩౭ |
| రెండవఅగ్నిమేడి ... | ౫౬ |
| రెండవఆరె ... ... | ౫౩ |
| రెండవతేలుమణిచెట్టు ... | ౫౭ |
| రేల ... ... | ౬౭ |
| లింగదొండ ... | ౫౯ |
| వట్టివేళ్లు ... | ౧౬ |
| వాకుడు ... ... | ౨౬ |
| విత్తుబోడతరము ... | ౪౨ |
| విషబొద్ది ... | ౨౨ |
| వేము ... ... | ౧౨ |
| వృషభకము ... | ౩౩ |
| సంబరేణు ... ... | ౭౩ |
| సప్తవిధహరీతకీఉత్పత్తిదేశము | ౬౨ |
| సప్తవిధహరీతకీస్వరూపంతదుపయోగము ... | ,, |
| సరళదేవదారు ... | ౨౪ |
| సీమమేడి ... | ౫౬ |
| స్వర్ణక్షీరి ... | ౭౪ |
| హరీతకీనామకారణము ... | ౬౧ |
| హరీతక్యుత్పత్తి ... | ,, |
| హరీతకీసప్తవిధనామకారణము | ,, |
| హరీతకీసేవనానర్హులు ... | ౬౫ |
| హరీతక్యుపయోగము ... | ,, |
| క్షీరకాకోళి ... | ౩౫ |


శతపుష్పాదివర్గః.


| | |
|---|---|
| అజామోదము ... | ౧౨౦ |
| అజామోదప్రతినిధులు ... | ,, |

| ద్రవ్యనామగుణములు. | పుట. |
|---|---|
| అడవిసదాప | ౯౪ |
| అనుక్రమణిక | ౯౩ |
| అల్లము | ౧౧౫ |
| ఇంగువ | ౧౦౩ |
| ఏలకులు | ౧౦౫ |
| ఓమము | ౧౧౮ |
| కాచలవణము | ౧౦౨ |
| కాడిసై | ౯౮ |
| కాడిసైపాల | ౯౭ |
| ఖండశర్కర | ౧౨౩ |
| గజపిప్పలి | ౧౧౩ |
| చవ్యము | ,, |
| చింత | ౧౧౭ |
| చింతపండు | ౧౧౯ |
| చిత్రమూలము | ౧౧౪ |
| చోరిహూమము | ౧౧౮ |
| టంకణక్షారము | ౧౦౦ |
| తమాలపత్రము | ౧౦౭ |
| తవరాజశర్కర | ౧౨౨ |
| తవక్షీరి | ౧౦౭ |
| తాళీసపత్రము | ,, |
| తుమికి | ౧౦౪ |
| తెల్లజీలకఱ్ఱ | ౧౦౯ |
| తెల్లమిరియాలు | ౧౧౮ |
| తెల్లవస | ౯౬ |
| దానిమ్మ | ౧౦౯ |
| ధనియాలు | ౧౧౦ |
| నల్లజీలకఱ్ఱ | ౧౧౧ |
| నాగకేసరములు | ౧౦౬ |
| పంచదార | ౧౨౨ |
| పిప్పలి | ౧౧౧ |
| పిప్పలీమూలము(మోడి) | ౧౧౨ |
| పుల్లప్రబ్బలి | ౧౨౦ |
| పెద్దతుమికి | ౧౦౪ |
| పెద్దయేలకులు | ౧౦౫ |
| పెద్దహింగుపత్రి | ౧౦౩ |
| ప్రబ్బలి | ౯౬ |
| బిడాలవణము | ౧౦౧ |
| మధుశర్కర | ౧౨౨ |
| మిరియాలు | ౧౧౬ |
| మెంతులు | ౯౫ |
| యవక్షారము | ౯౯ |
| యవాసశర్కర | ౧౨౨ |
| లవంగము | ౧౦౬ |
| లవంగపుష్పము | ౧౦౮ |
| లవంగపుచెక్క | ,, |
| వస | ౯౫ |
| వాయువిడంగములు | ౯౮ |
| వెలగ | ౧౨౧ |
| శొంఠి | ౧౧౪ |
| సదాప | ౯౪ |
| సముద్రలవణము | ౧౦౨ |
| సర్జక్షారము | ౯౯ |
| సైంధవలవణము | ౧౦౦ |
| సౌవర్చలవణము | ౧౦౧ |
| హింగుపత్రి | ౧౦౩ |


చందనాదివర్గః.


| ద్రవ్యనామగుణములు. | పుట. |
|---|---|
| అందుగు | ౧౫౮ |
| అనుక్రమణిక | ౧౨౪ |
| ఆరెపువ్వు | ౧౫౦ |
| ఇంగిలీకము | ౧౫౩ |
| ఏడాకులపొన్న | ౧౪౮ |





| ద్రవ్యనామగుణములు. | పుట. |
|---|---|
| కంకుష్ఠము | ౧౫౭ |
| కంపిల్లకము | ౧౫౮ |
| కర్పూరము | ౧౩౨ |
| కర్పూరశిలాజిత్తు | ౧౬౧ |
| కస్తూరి | ౧౩౩ |
| కాసీసము | ౧౫౫ |
| కుంకుమపువ్వు | ౧౨౭ |
| కుందురుష్కము | ౧౫౬ |
| కుచందనము | ౧౨౮ |
| కులుత్థాంజనము | ౧౬౩ |
| కూతురుబుడమ | ౧౪౬ |
| కృష్ణాగరు | ౧౩౨ |
| గంధకము | ౧౫౩ |
| గంధకచోరము | ౧౫౧ |
| గంధమాంసి | ౧౩౯ |
| గద్దిదవనము | ౧౪౫ |
| గుగ్గిలము | ౧౫౫ |
| గంజాయి | ౧౩౪ |
| గోరోచనము | ౧౩౧ |
| గైరికము | ౧౬౪ |
| గ్రంథితగరము | ౧౪౧ |
| చంగల్వకోష్ఠు | ౧౪౦ |
| చందనము | ౧౨౬ |
| చిల్లగింజ | ౧౬౪ |
| జటామాంసి | ౧౩౯ |
| జాజికాయ | ౧౩౪ |
| జాపత్రి | ౧౩౩ |
| జీడి | ౧౫౭ |
| తక్కోలపుట్లు | ౧౩౫ |
| తురుష్కము | ౧౩౧ |
| తువరిపన్ను | ౧౨౫ |
| తెల్లలొద్దుగు | ౧౬౫ |
| తెల్లవట్టివేరు | ౧౪౯ |
| తోటదవనము | ౧౪౪ |
| దవనము | ,, |
| నందివృక్షము | ౧౩౦ |
| నఖము | ౧౪౨ |
| నల్లవట్టివేళ్లు | ౧౨౯ |
| నాగరముస్తెలు | ౧౪౧ |
| నీలాంజనము | ౧౬౨ |
| నేలయుసిరిక | ౧౪౭ |
| పగడపుతీగె | ౧౩౭ |
| పద్మకము | ౧౪౯ |
| పీతచందనము | ౧౨౭ |
| పీతాగరు | ౧౩౨ |
| పుండరీకపుష్పము | ౧౫౦ |
| పుష్పాంజనము | ౧౬౩ |
| పోక | ౧౩౬ |
| ప్రేంఖణపుచెట్టు | ౧౩౦ |
| బోళము | ౧౪౩ |
| మణిశిల | ౧౫౧ |
| మాచిపత్రి | ౧౪౫ |
| మురయను గ్రంథ్యము | ౧౪౪ |
| మైనము | ౧౫౪ |
| మైలుతుత్తము | ౧౫౯ |
| రక్తచందనము | ౧౨౮ |
| రసాంజనము | ౧౬౦ |
| రేణుకలు | ౧౪౦ |
| లక్క | ౧౪౭ |
| లవంగపుష్పము | ౧౩౭ |
| లొద్దుగు | ౧౬౫ |
| వట్టివేళ్లు | ౧౨౯ |

| ద్రవ్యనామగుణములు. | పుట. |
|---|---|
| వ్యాఘ్రనఖము ... | ౧౪౨ |
| శంఖము ... ... | ౧౬౬ |
| శ్రీవేష్టకము ... | ౧౫౬ |
| శ్వేతచందనము ... | ౧౨౬ |
| సముద్రఫేనము ... | ౧౬౨ |
| సరళదేవదారువు ... | ౧౪౭ |
| సర్జరసము ... | ౧౫౪ |
| సైందూరము ... ... | ౧౫౨ |
| సువర్ణగైరికము ... | ౧౬౪ |
| సౌవీరాంజనము ... | ౧౬౧ |
| స్పృక్కాయనుగ్రంథిద్రవ్యము | ౧౪౩ |
| హరిదళము ... | ౧౫౧ |
| హేమమాక్షికము ... | ౧౬౦ |
| క్షీరతుత్థము ... | ౧౫౯ |
| పౌళిపువ్వు ... | ౧౪౬ |
| **కరవీరాదివర్గః-** | |
| అడవిఅరటి ... | ౧౮౨ |
| అడవిగగ్గర ... | ౧౮౨ |
| అడవిచెరుకు ... | ౧౯౯ |
| అనుక్రమణిక ... | ౧౬౭ |
| అరటి ... ... | ౧౮౬ |
| అరటినీళ్లు ... ... | ౧౮౯ |
| అవురుకసువు ... | ౨౦౧ |
| ఉమ్మెత్త ... | ౧౭౦ |
| ఎఱ్ఱగన్నేరు ... | ౧౬౯ |
| ఎఱ్ఱగలువ ... | ౨౦౫ |
| ఎఱ్ఱదామర ... | ౨౦౬ |
| ఎఱ్ఱమునగ ... | ౧౭౯ |
| ఎఱ్ఱావాలు ... | ౧౮౨ |
| ఏరుముల్లంగి ... ... | ౧౭౮ |
| కసివెంద ... ... | ౧౯౮ |
| కాకర ... | ౧౪౩ |
| కాకిచెరుకు ... | ౨౦౦ |
| కాకిదొండ ... ... | ౧౭౫ |
| కాచి ... ... | ౧౭౪ |
| కాసర ... | ౧౭౫ |
| కాఱుమునగ ... | ౧౭౮ |
| కిక్కిసగడ్డి ... ... | ౨౦౨ |
| కుశదర్భ ... | ౨౦౦ |
| కొండఅరటి ... | ౧౮౮ |
| కృష్ణతులసి ... | ౧౮౧ |
| గగ్గర ... ... | ,, |
| గుంటగలగర ... | ౧౭౧ |
| గురుగింజ ... ... | ౧౭౬ |
| చెన్నచగ్లగడ్డ ... | ౧౭౧ |
| చిఖుకువెలుగు ... ... | ౧౭౫ |
| చిఱ్ఱికూర ... | ౧౯౭ |
| చెంగలువ ... | ౨౦౪ |
| చెఱుకు ... | ౧౯౮ |
| జిల్లేడు ... | ౧౭౨ |
| తగరిశ ... ... | ౧౬౯ |
| తామర ... | ౨౦౫ |
| తామరపువ్వు ... | ౨౦౬ |
| తామరవిత్తులు ... | ౨౦౭ |
| తామరతూండ్లు ... | ,, |
| తామరదుంప ... | ౨౦౮ |
| తిప్పరెల్లు ... ... | ౨౦౧ |
| తీగగరికె ... | ౨౦౩ |
| తులసి ... ... | ౧౮౧ |
| తెల్లగన్నేరు ... | ౧౬౯ |
| తెల్లగరికె ... ... | ౨౦౩ |
| తెల్లగలువ ... | ౨౦౪ |





| ద్రవ్యనామగుణములు. | పుట. |
|---|---|
| తెల్లగురుగింజ ... | ౧౭౬ |
| తెల్లచెరుకు ... ... | ౧౯౯ |
| తెల్లజిల్లేడు ... | ౧౭౩ |
| తెల్లదింటెన ... ... | ౧౯౦ |
| తెల్లావాలు ... | ౧౮౦ |
| నల్లఅరటిపండ్లు ... | ౧౮౬ |
| నల్లఉమ్మెత్త ... | ౧౭౦ |
| నల్లగగ్గర ... | ౧౮౨ |
| నల్లగరిక ... ... | ౨౦౩ |
| నల్లగలువ ... | ౨౦౫ |
| నల్లదింటెన ... ... | ౧౬౧ |
| నల్లవావిలి ... | ౧౯౦ |
| నల్లావాలు ... ... | ౧౮౩ |
| నీరుపిప్పలి ... | ౧౮౪ |
| నీరుల్లి ... ... | ౧౮౫ |
| నేలతాడి ... | ౧౯౨ |
| పచ్చనీరుల్లి ... | ౧౮౫ |
| పద్మకేసరములు ... | ౨౦౮ |
| పిన్నముల్లంగి ... | ౧౭౭ |
| పెద్దముల్లంగి ... | ,, |
| పెద్దవెల్లుల్లి ... ... | ౧౮౫ |
| పెద్దసర్పాక్షి ... | ౧౯౫ |
| ప్రొద్దుతిరుగుడుచెట్టుఅనగా సూర్యకాంతము ... | ౧౯౩ |
| బంగారపుఅరటి ... | ౧౮౮ |
| బదనికె ... ... | ౧౯౩ |
| బొంతఅరటిపండ్లు ... | ౧౮౯ |
| బోడకసువు ... | ౧౮౦ |
| మండూకబ్రహ్మి ... | ౧౯౪ |
| మాంసరోహిణి ... | ౧౯౩ |
| ముంజదర్భ ... | ౨౧౧ |
| ముణుగుదామర ... | ౧౯౬ |
| మునగ ... ... | ౧౭౮ |
| మునగవిత్తులు ... | ౧౭౯ |
| మెట్టదామర ... | ౧౯౨ |
| మోదెన ... ... | ౧౭౪ |
| రెల్లు ... | ౨౦౧ |
| లక్క ... | ౧౯౧ |
| వావిలి ... ... | ౧౮౯ |
| వెదురు ... | ౨౦౨ |
| వెల్లుల్లి ... ... | ౧౮౫ |
| వృద్ధదారు ... | ౧౯౫ |
| శంఖపుష్పి ... ... | ౧౯౭ |
| సర్పాక్షి ... | ౧౯౪ |
| హంసపాది ... | ౧౯౬ |
| **ఆమ్రాదివర్గః.** | |
| అంబాళము ... | ౨౧౩ |
| అడవిమాదీఫలము ... | ౨౧౫ |
| అడవిమొల్ల ... ... | ౨౪౪ |
| అనుక్రమణిక ... | ౨౦౯ |
| అశోకము ... ... | ౨౪౭ |
| ఇప్ప ... | ౨౨౦ |
| ఇరుగుడు ... | ౨౩౮ |
| ఈడ ... ... | ౨౨౪ |
| ఈతచెట్టు ... | ౨౨౩ |
| ఉలిమిరి ... ... | ౨౩౮ |
| ఎఱ్ఱగురువింద ... | ౨౪౫ |
| ఏపి ... ... | ౨౪౦ |
| ఏరుమల్లె ... ... | ౨౪౧ |
| ఓక ... ... | ౨౩౪ |
| కడిమి ... ... | ౨౩౫ |
| కణ్ణరావి ... | ౨౨౯ |

| ద్రవ్యనామగుణములు. | పుట. | ద్రవ్యనామగుణములు. | పుట. |
|---|---|---|---|
| కాకినేరేడు ... ... | ౨౩౦ | పులిచింత ... | ౨౧౭ |
| కానరేగు ... | ౨౧౯ | పెద్దకానుగు ... ... | ౨౩౬ |
| కానుగు ... ... | ౨౩౫ | పెద్దగోగు ... ... | ౨౨౧ |
| ఖర్జూరము ... | ౨౨౧ | పెద్దతుమికి ... | ౨౧౯ |
| గజనిమ్మ ... ... | ౨౧౭ | పెద్దమాదీఫలము ... | ౨౧౪ |
| గోగు ... ... | ౨౨౧ | పొగడ ... ... | ౨౪౫ |
| చింత ... ... | ౨౧౫ | ప్రబ్బలి ... ... | ౨౩౭ |
| చింతపండు ... ... | ౨౧౭ | బూరుగు ... | ౨౩౯ |
| చిట్టీత ... ... | ౨౨౩ | బూరుగుబంక ... | " |
| చేమంతి ... | ౨౪౩ | బ్రహ్మమేడి ... | ౨౩౧ |
| జమ్మి ... ... | ౨౩౩ | భూమిఖర్జూరము ... | ౨౨౧ |
| జాజి ... ... | ౨౪౧ | మద్ది ... ... | ౨౩౭ |
| జివ్వి ... | ౨౨౯ | మల్లె ... ... | ౨౪౧ |
| టెంకాయ ... | ౨౨౬ | మఱ్ఱి ... ... | ౨౨[illegible] |
| తాడిచెట్టు ... ... | ౨౨౪ | మాదీఫలము ... | ౨౧౪ |
| తియ్యనిమ్మ ... | ౨౧౮ | మామిడి ... ... | ౨౧౧ |
| తిలకపుచెట్టు ... ... | ౨౪౬ | మేడి ... | ౨౩౦ |
| తీగనిమ్మ ... ... | ౨౧౮ | మొక్కపుచెట్టు ... | ౨౪౦ |
| తుమికి ... | " | మొరళి ... ... | ౨౨౬ |
| ద్రాక్ష ... ... | ౨౨౨ | మొల్ల ... ... | ౨౪౪ |
| దిరిసెనము ... | ౨౩౬ | మోదుగు ... | ౨౪౭ |
| నందివర్ధనము ... | ౨౪౬ | రాచమామిడి ... | ౨౧౨ |
| నారంజికాయ ... | ౨౧౪ | రావి ... ... | ౨౨౮ |
| నిమ్మ ... ... | ౨౧౩ | రేగు ... | ౨౩౩ |
| నీరుప్రబ్బలి ... | ౨౩౭ | వసంతకాలపుమల్లె ... | ౨౪౨ |
| నేరేడు ... ... | ౨౨౯ | విరజాజి ... ... | " |
| పంచక్షీరవృక్షములు ... | ౨౩౧ | విరిగిచెట్టు ... | ౨౩౨ |
| పచ్చముల్లి ... ... | ౨౪౫ | వెణుతురు ... ... | ౨౩౪ |
| పాలచెట్టు ... | ౨౩౨ | వేగిస ... ... | ౨౩౯ |
| పిన్నయిప్ప ... ... | ౨౨౦ | సంపెంగి ... ... | ౨౪౩ |
| పుల్లమామిడి ... | ౨౧౨ | | |





| ద్రవ్యనామగుణములు. | పుట. | ద్రవ్యనామగుణములు. | పుట. |
|---|---|---|---|
| **సువర్ణాదివర్గః.** | | ఎలుక ... | ౨౮౧ |
| అనుక్రమణిక ... | ౨౪౯ | ఎలుకమాంసము ... | " |
| అభ్రకము ... | ౨౫౨ | ఎఱ్ఱరాజనాలు ... | ౨౬౮ |
| ఇత్తడి ... ... | ౨౫౩ | ఏనుగు ... ... | ౨౬౫ |
| ఇనుము ... | ౨౫౫ | కందులు ... | ౨౭౧ |
| ఇసుక ... ... | ౨౫౬ | కప్ప ... ... | ౨౮౮ |
| ఉక్కు ... | ౨౫౫ | కప్పమాంసము ... | " |
| కంచు ... ... | ౨౫౪ | కలి ... ... | ౨౬౬ |
| గంధకము ... | ౨౫౮ | కాకి ... | ౨౮౫ |
| చవటినేల ... ... | ౨౫౭ | కాకిమాంసము ... | ౨౮౬ |
| తగరము ... | ౨౫౨ | కుక్క ... | ౨౮౦ |
| పర్వతము ... | ౨౫౬ | కుక్కమాంసము ... | " |
| పాదరసము ... | ౨౫౮ | కొంగ ... | ౨౮౭ |
| బంగారు ... ... | ౨౫౧ | కొంగమాంసము ... | " |
| బంగారుయిత్తడి ... | ౨౫౩ | కోకిల ... | ౨౮౬ |
| భూమి ... ... | ౨౫౬ | కోకిలమాంసము ... | " |
| రాగి ... ... | ౨౫౨ | కోడి ... | ౨౮౫ |
| వెండి ... ... | ౨౫౧ | కోడిమాంసము ... | " |
| సీసము ... | ౨౫౪ | కోతి ... | ౨౮౨ |
| **సువర్ణాద్యవాంతర తైలాదివర్గః.** | | కోతిపాలు ... | " |
| | | క్రొత్తతేనెగుణము ... | ౨౬౪ |
| అడవి ఆవుమాంసము ... | ౨౭౮ | గాడిదె ... | ౨౭౬ |
| అస్థి ... ... | ౨౭౪ | గాడిదెపాలు ... | " |
| అంబోతు ... | ౨౭౮ | గుడ్లగూబ ... ... | ౨౮౬ |
| ఆడది ... ... | ౨౭౨ | గుడ్లగూబమాంసము ... | ౨౮౭ |
| ఆమ్లవిశేషము ... | ౨౬౫ | గుఱ్ఱము ... | ౨౭౫ |
| ఆవు ... ... | ౨౭౮ | గొఱ్ఱె ... ... | ౨౭౭ |
| ఆట్లు ... | ౨౭౦ | గొఱ్ఱెమాంసము ... | " |
| ఉదకము ... ... | ౨౬౭ | గోధుమలు ... | ౨౭౦ |
| ఎనుబోతు ... | ౨౭౭ | గోరువంకపక్షి ... | ౨౮౪ |
| ఎముకలోనిక్రొవ్వు ... | ౨౭౫ | గోరువంకపక్షిమాంసము ... | " |

| ద్రవ్యనామగుణములు. | పుట. |
|---|---|
| చక్రవాకపక్షి ... | ,, |
| చక్రవాకపక్షిమాంసము ... | ,, |
| చిలుక ... | ౨౭౩ |
| చిలుకమాంసము ... | ,, |
| జింక ... | ౨౭౦ |
| జింకమాంసము ... | ,, |
| తక్రము ... ... | ౨౬౧ |
| తక్రభేదములు ... | ,, |
| తాబేలు ... ... | ౨౭౯ |
| తాబేలుమాంసము ... | ,, |
| తుమ్మెద ... | ౨౭౩ |
| తెల్లరాజనాలు ... | ౨౬౯ |
| తేనె ... ... | ౨౬౩ |
| తేనెభేదములు ... | ,, |
| తేనెతెట్టు ... | ౨౬౫ |
| తేలు ... ... | ౨౭౭ |
| తొండ ... | ,, |
| తొండమాంసము ... | ,, |
| త్రిదోషము ... | ౨౮౩ |
| నక్క ... ... | ౨౭౨ |
| నక్కమాంసము ... | ,, |
| నల్లరాజనాలు ... | ౨౬౭ |
| నూనె ... ... | ౨౫౯ |
| నెమలి ... | ౨౭౨ |
| నెమలిమాంసము ... | ౨౭౩ |
| నెయ్యి ... | ౨౫౯ |
| పంది ... ... | ౨౮౯ |
| పందిమాంసము ... | ౨౯౦ |
| పాతతేనెగుణము ... | ౨౬౪ |
| పాము ... | ౨౭౮ |
| పాముమాంసము ... | ,, |

| ద్రవ్యనామగుణములు. | పుట. |
|---|---|
| పాలు ... | ౨౬౨ |
| పిత్తము ... ... | ౨౮౩ |
| పిల్లి ... | ౨౭౧ |
| పిల్లిచర్మము ... ... | ,, |
| పునుగుపిల్లి ... | ౨౭౧ |
| పునుగుచట్టము ... | ,, |
| పురుషుడు ... ... | ౨౮౨ |
| పులి ... | ౨౮౭ |
| పులిచర్మము ... ... | ౨౮౯ |
| పెరుగు ... | ౨౫౯ |
| పెరుగుమీదినీళ్లు ... | ౨౬౦ |
| పెసలు ... | ౨౮౧ |
| మజ్జస్సు ... ... | ౨౬౮ |
| మత్స్యము ... | ౨౭౭ |
| మత్స్యమాంసము ... | ౨౭౯ |
| మద్యము ... | ౨౬౬ |
| మాంసము ... ... | ౨౮౪ |
| మాంసములోనిక్రొవ్వు | ,, |
| మాక్షికాదిమధుగుణము ... | ౨౬౪ |
| మినుములు ... | ౨౮౦ |
| మీగడ ... | ౨౬౦ |
| మేక ... ... | ౨౮౮ |
| మేకమాంసము ... | ,, |
| యవలు ... | ౨౬౯ |
| రక్తము ... | ౨౮౪ |
| రసధాతువు ... ... | ౨౮౫ |
| లొంటిపిట ... | ౨౮౬ |
| లొంటిపిటపాలు ... | ,, |
| వర్జనీయమైనతేనె ... | ౨౬౪ |
| వాతము ... ... | ౨౮౩ |
| వెన్న ... | ౨౬౨ |





| ద్రవ్యనామగుణములు. | పుట. |
|---|---|
| శరీరము ... | ౨౮౨ |
| శుక్లము ... | ౨౮౪ |
| శ్లేష్మము ... | ౨౮౩ |
| సరస్వతి ... ... | ,, |
| సింహము ... | ౨౮౯ |
| సింహచర్మము ... ... | ,, |
| హంస ... ... | ౨౭౪ |
| హంసమాంసము ... | ౨౭౫ |
| **మిశ్రకాదివర్గః** | |
| ఆగదం ... | ౩౦౨ |
| ఆమ్లపంచకము ... | ౩౦౦ |
| ఉపవిషము ... ... | ౩౦౨ |
| కనిష్ఠపంచమూలము ... | ౨౯౩ |
| కాసమర్దకసంబారాదివటకములు ... | ౨౯౪ |
| చాతుర్జాతకములు ... | ౨౯౧ |
| చాతుర్భద్రకము ... | ,, |
| జీవంత్యాదిగణము ... | ౨౯౪ |
| జీవనాఖ్యపంచమూలము ... | ౨౯౩ |
| త్రికటుకములు ... | ౨౯౦ |
| త్రితియ్యత్రిఫలములు ... | ౩౦౧ |
| త్రిఫలములు ... | ౨౯౦ |
| త్రిసమం ... ... | ౩౦౧ |
| తృణాఖ్యపంచమూలము | ౨౯౩ |
| ద్వితియ్యత్రిఫలములు ... | ౩౦౦ |
| నింబపంచకము ... | ౨౯౯ |
| పంచకోలములు ... | ౨౯౨ |
| పంచగవ్యము ... | ౨౯౭ |

| ద్రవ్యనామగుణములు. | పుట. |
|---|---|
| పంచపల్లవములు ... | ౨౯౨ |
| పంచవల్కలములు ... | ,, |
| పంచసుగంధికము ... | ౨౯౬ |
| పంచాంగము ... | ౩౦౦ |
| ఫలపంచామ్లకము ... | ,, |
| పానచతుష్టయము ... | ౩౦౨ |
| బిడార్యాదిగణము ... | ౨౯౪ |
| మందము ... | ౨౯౮ |
| మధ్యమపంచమూలము ... | ౨౯౩ |
| మధురత్రయము ... | ౩౦౧ |
| మూత్రాష్టకము ... | ౨౯౭ |
| యక్షకర్దమ ... | ౨౯౮ |
| లవణత్రయము ... | ౨౯౯ |
| లవణపంచకము ... | ,, |
| వరాంగము ... | ౨౯౬ |
| వాట్యపుష్పము ... | ,, |
| వేశవారము ... | ౨౯౪ |
| శిఖరిణీ ... | ౨౯౫ |
| శిరీషపంచకము ... | ౨౯౯ |
| షడ్రసములు ... | ౨౯౮ |
| సంతర్పణము ... | ,, |
| సర్వౌషధి ... | ౨౯౬ |
| సుగంధామలక ... | ,, |
| క్షారత్రయము ... | ౨౯౯ |
| క్షారషట్కము ... | ౨౯౭ |
| క్షారాష్టకము ... | ,, |
| క్షీరాష్టకము ... | ౩౦౧ |

శ్రీ ర స్తు.

శ్రీమద్ధన్వంతరయేనమః.

# ధన్వంతరినిఘంటువు.

## మంగళాచరణం.

శ్లో॥ నమామిధన్వంతరిమాదిదేవం సురాసురైర్వందితపాదపద్మం। లోకేజరారుగ్భయమృత్యునాశం దాతారమీశం వివిధౌషధీనాం ॥ అనేకదేశాంతరభాషితేషు సర్వేష్వథప్రాకృతసంస్కృతేషు। గూఢేష్వగూఢేషుచనాస్తిసంఖ్యాద్రవ్యాభిధానేషుతథౌషధీషు ॥ ప్రయోజనంయస్యతుయావదేవతావత్సగృహ్ణాతియథాప్సుకూపాత్। తథానిఘంట్వంబునిధేరనంతాత్ గృహ్ణామ్యహంకించిదిహైకదేశం॥ నామోక్తమేకస్యయదౌషధస్యనామాపరస్యాపితదేవచోక్తం। శాస్త్రేషులోకేషుచయత్ప్రసిద్ధంసంగృహ్యతేనోపునరుక్తదోషః। తుల్యాభిధానానితుయానిశాస్త్రైర్ద్రవ్యాణియోగేషునివేశితాని। అర్థాధికారాగమసంప్రదాయైః విచార్యతత్త్వేనచతానియుంజ్యాత్। కిరాతగోపాలకతాపసాద్యా వనేచరాస్తేకుశలాస్తథాన్యే। వదంతినానావిధభేషజానాం ప్రమాణవర్ణాకృతినామజాతీః॥ తేభ్యస్సకాశాదుపలభ్యవైద్యఃపశ్చాత్స్వశాస్త్రేణవిమృశ్యబుద్ధ్యా। వికల్పయేద్ద్రవ్యరసప్రభావాన్ విపాకవీర్యాణితథాప్రయోగాత్। ప్రయోజకాస్సంతివనేచరాస్తేగోపాదయఃప్రాకృతనామతజ్ఞాః ॥ ప్రయోజనార్థావచనప్రవృత్తిర్యస్మాదతఃప్రాకృతమిత్యదోషః। ఏకంతునామప్రథితంబహూనామేకస్యనామానితథాబహూని।

ద్రవ్యాణిజాత్యాకృతివర్ణవీర్య రసప్రభావాదిగుణైర్భవంతి । నామ్నాకృతంకేనచిదేకమేవ తేనైవజానాతిస భేషజంతు ॥ అన్యస్తదన్యేనతువేత్తినామ్నా తథైవచాన్యోప్యపరేణకశ్చిత్ । బహూన్యతఃప్రాకృతసంస్కృతా తేషు నామానివిశ్రూయబహూంశ్చదృష్ట్వా । పృష్ట్వాచసంస్పృశ్యచజాతిలింగైః విద్యాద్భిషగ్భేషజమాదరేణ । అనామవిన్మోహముపైతివైద్యో నవేత్తిపశ్యన్నపిభేషజాని । క్రియాక్రమోభేషజమూలఏవ తద్భేషజంచాపినిఘంటుమూలం । తస్మాన్నిఘంటురిత్యేషనాతిసంక్షేపవిస్తరః। హితాయవైద్యపుత్రాణాంయథావత్సంప్రకాశ్యతే ॥ ద్రవ్యావళివినిష్ఠానాంద్రవ్యాణాంనామనిర్ణయం ॥ లోకప్రసిద్ధంవక్ష్యామియథాగమపరిశ్రమం । క్వచిద్వ్యక్తంవిపర్యస్తమిష్టనామ్నాపితద్యథా ॥ మధుపర్ణీవేతసామ్లోరోహిణీకటుకాదికం । ద్రవ్యావళింవినావైద్యస్సవైద్యోహాస్యభాజనం ॥ నిఘంటుర్వైద్యపుత్రాణాంత్రితీయమివలోచనం । అనంతపారస్యనిగృహ్యకించిత్సారంచికిత్సాగమసాగరస్య। ఉక్తోమయాసంప్రతికల్పయోగాద్ద్రవ్యావళీనామసముచ్చయోయం । విచార్యదోషౌషధదేశకాలవపుర్వయస్సాత్మ్యబలాగ్నిమాత్రం। వికారహేత్వాకృతిసాధ్యతాంచ । తతశ్చికిత్సేద్భిషగామయార్తాన్ ।జ్వరాభిభూతేషడహేత్వతీతే విపక్వదోషంకృతలంఘనాది । యోభేషజంవైద్యవరఃప్రయుక్తేహ్యసంశయం హంత్యచిరేణరోగాన్ ॥ ❊

---



## అనుక్రమణిక.

శ్లో॥ గుడూచ్యతివిషామూర్వామంజిష్ఠాధన్వయాసకైః । వాశాఖదిరనింబైశ్చపిబేత్క్వాథంకఫజ్వరే। కిరాతతిక్తకటుకాముస్తాపర్పటికామ్బుభిః । పటోలేననిశాభ్యాంచపిబేత్క్వాథంతుపైత్తికే । శటీపుష్కరభార్గీభిఃపాఠాకట్ఫలదారుభిః । కట్త్రృణేనాథశృంగ్యాపిపిబేత్క్వాథంకఫజ్వరే । పణ్యోర్బృహత్యోర్గోకంటోబిల్వోగ్నిమథనోరలుః। కాశ్మరీపాటలాచేతిసన్నిపాతహరోగణః ॥ జీవకర్షభకామేధాకాకోళ్యోద్వేచయోజితే।ద్విశూర్పపర్ణీజీవంతీమధుకంరక్తపిత్తజిత్ । ఋద్ధిర్విదార్యాత్మగుప్తా సితివాతాశ్మభేదికా । శ్రావణ్యౌశారిభేచోభేవాశూచీ వాతరక్తజిత్ । మదనేక్ష్వాకుజీమూతత్రపుసీకృతవేతసాః । ధామార్గవఃకన్యకాశ్మంతకౌకాంచనతిందుకీ । శణపుష్పీతథాబింబ్యాస్స్నిగ్ధచ్ఛిన్నవతాంతకః। శ్రేష్ఠమేతత్ప్రయోక్తవ్యంవమనంశ్లేష్మరోగిణాం । త్రిఫలారగ్వధోదంతీ ద్రవంతీనీలినీసుధా । సప్తళాకాంచనంక్షీరీ త్రివృతాచేంద్రవారుణీ। విశాలాత్రాయమాణాచశంఖిన్యంకోలఏవచ । శ్లేష్మపిత్తవికారేషుయోజ్యమేతద్విరేచనం। అపామార్గస్తేజవతీతథాజ్యోతిష్మతీబుధైః । యోజ్యంనస్యంక్రిమివ్యాధిశిరోరోగేచపీనసే ॥ రాస్నాశ్వగంధావర్షాభూస్తథాసహచరాబలా । ప్రసారిణీశతావర్యేరండంహస్తికర్ణికం । ఆస్థాపనంఖట్వలితైస్సదావేల్లసువాసితం । తైలంకషాయకల్కంతుగోక్షీరేసాధితంజయేత్ ।వాతశోణితమర్శాంసిజ్వరమున్మాదమర్దితం । కట్యూరుపార్శ్వపృష్ఠార్తిశోషశోఫంసవేపథుం । గుడూచ్యాదిరయంవర్గఃప్రథమఃపరికీర్తితః । సర్వేషామౌషధంజ్ఞాత్వాసర్వరోగాన్జయేత్॥ ❊

టీక॥ గుడూచీ - తిప్పతీగె, అతివిషా-అతివస, మూర్వా - చాంగ, మంజిష్ఠా-మంజిష్ఠి, ధన్వయాసక- దూలగోవెల, వాశా-అడ్డసరం, ఖదిర - చండ్ర, నింబ-వేము, కిరాతతిక్తా-నేలవేము, కటుకా - కటుకరోహిణి, ముస్తా- తుంగముస్తలు, పర్పాటక-పర్పాటకం, అంబుధిః-కురువేరు, వట్టివేళ్లు, పటోల-చేదిపొట్ల, నిశా-పసపు, దార్వి - మ్రానిపసపు, శఠీ - కచోరం, పుష్కర-పుష్కరమూలం, భార్గీ-గంటుభారంగి, పాఠా- విషబొద్ది, కట్ఫల - పిన్నగుమ్ముడు, దారు - దేవదారువు, కట్తృణా - కామంచిపూరి, శృంగీ - కర్కాటకశృంగి, పర్ణీ - ముయ్యాకుపొన్న, బృహతీ - ములక, గోరంటక - పల్లేరు, బిల్వా - మారేడు, అగ్నిమథన - తక్కాల, రళుక - దుందిలం, కాశ్మరి - పెద్దగుమ్ముడు, పాటలా, కలిగొట్టు, జీవక-జీవకం, ఋషభకా-ఋషభకం, మేధా-మేధ, కాకోళ్యాద్వే - కాకోళి, క్షీరకాకోళి, శూర్పపర్ణీ - కారుపెసర, కారుమినుము, జీవంతీ - పాల, మధుక-యష్టిమధుకం, ఋద్ధి-వృద్ధి, బిదారీ-నేలగుమ్మడి, ఆత్మగుప్తా-దూలసురలి, శతివారా-చించలం, ఆత్మభేదికా-పాషాణం, శ్రావణీ-బోడతరం, శారిభాద్వి-సుగంధిపాల, మూవెన, వాకూచి-కాలుగచ్చ, మదన-మంగయిష్ట్వాకు - చేదిసొర, జీమూత-దేవదాలి, త్రపుసీ - ములుదోస, కృతవేతసా. చేదిబీర, ధామార్గవ - కీబీర, కన్యకా - కాకర, అశ్మంతకా-ఆరె, కాంచన-కోవిదారం, తిందుకీ - ఆగ్నిపేడి, శణపుష్పి-జనుము, బింబీ - దొండ, త్రిఫలా-కరకతాండివుశిరికెలు, ఆరగ్వధ - రేల, దంతి- నేలదంతి, ద్రవంతి- ఎలుకచెవి, సీలినీ-సీలి, స్నుహీ - జెముడు, సప్తళా-సాంబరేణి, కాంచన, కాంచనక్షీరి, త్రివృతా-తెగడ, యింద్రవారుణి-చేదిపాపర, విశాల - పిన్నపాపర, త్రాయమాణ- కలుద్రానుగ, శంఖినీ- యీశ్వరి, అంకోల-ఊడుగు, అపామార్గ-ఉత్తరేణి, తేజోవతి - పిన్నమావేరు, జ్యోతిష్మతీ - పెద్దమావేరు, రాస్నా - దుంపరాస్న, అశ్వగంధా - పెన్నేరు, వర్షాభూ - యెర్రగలిజేరు, సహచరా - ములుగోరింట, బలా - ముత్తవపులగం, ప్రసారిణీ - గొంతెమగోరు, శతావరి-పిల్లపీచర, ఏరండ-తెల్లాముదం, హస్తికర్ణీ-యెర్రాముదం.



## తిప్పతీగె.

శ్లో॥ గుడూచ్యమృతవల్లీచఛిన్నాఛిన్నరుహామృతా । ఛిన్నోద్భవామృతలతా వరావత్సాదనీస్మృతా । సైవోక్తాసోమవల్లీచ కుండలీ చక్రలక్షణా । జీవంతీమధుపర్ణీచతంత్రికాదేవనిర్మితా ।వయస్థామండలీసోమావిశల్యాచప్రకీర్తితా । ప్రోక్తానామకుమారీచ పద్మకజ్వరనాశినీ॥ *

టీక॥ గుడూచీ- అమృతవల్లీ- ఛిన్నా- ఛిన్నరుహా- అమృతా- ఛిన్నోద్భవా-అమృతలతా -వరా - వత్సాదనీ - సైవా - సోమవల్లీ - కుండలీ - చక్రలక్షణా- జీవంతీ- మధుపర్ణి తంత్రికా- దేవనిర్మితా-వయస్థా-మండలీ- సోమా- విశల్యా- కుమారీ- ఈయిన్నితిప్పతీగెపేళ్లు - ఇదిసామాన్యముగ పద్మకజ్వరమును నశింపజేయును.

## తిప్పతీగెగుణము.

శ్లో॥ గుడూచీస్వరసేతిక్తాకషాయోష్ణాగురుస్తథా । త్రిదోషజంతురక్తామకుష్ఠజ్వరహారామతా॥ *

తా॥ తిప్పతీగస్వభావముగవగరుగను-చేదుగను-ఉష్ణముగను, మందముగనునుండును. మరియు నిది త్రిదోషములు, జంతువాతము, రక్తవాతము, ఆమవాతము-కుష్ఠము, జ్వరము, వీటిని హరింపజేయును.

## పుస్తకాంతరే.

శ్లో॥ గుడూచీకటుకాలఘ్వీస్వాదుపాకా రసాయనీ । సంగ్రాహిణీకషాయోష్ణాబల్యాతిక్తాగ్నిదీపనీ॥ రక్తదోషంవమిం వాతంభ్రమంపాండుంప్రమేహకం।రక్తార్శశ్లేష్మకాసాచకండూంమేదంవిసర్పకం । కామిలాకుష్ఠవాతాస్రజ్వరపిత్తకృమీన్‌జయేత్ ॥ ఘృతేనవాతం సగుడావిబంధం పిత్తంసితాఢ్యామధునాకఫంచ । వాతాస్రముగ్రంరుబుతైలమిశ్రా శుంఠ్యామవాతంశమయేద్గుడూచీ॥ *

తా॥ తిప్పతీగ- కారముగను, చులకనగను, పాకమువలన రుచికరముగను, ఆయురారోగ్యవృద్ధికారిగనునుండును. మలమునుగట్టిపరుచును మరియు-వగ

రుగను, ఉష్ణముగను బలకారిగనుచేదుగనునుండుటయేగాక-అగ్నిదీపనమునుస
గాగలుగంజేయు. మరియు, రక్తదోషము, వాంతి, వాతము, భ్రమము, పాం
డువు, ప్రమేహము, రక్తగుల్మము, శ్లేష్మము, కాసము, దురద, మేదోరో
గము, విసర్పము, కామిల, కుష్ఠువు, వాతరక్తము, జ్వరము, పిత్తము, క్రిమి
రోగము వీటినినశింపంజేయు. తిప్పతీగెసత్తునుఘృతముతోసేవించిన వాతము
ను, బెల్లముతోసేవించినమలబద్ధమును, పంచదారతోసేవించినపిత్తమును, తే
నెతోసేవించినకఫమును, ఆముదముతోసేవించిన ప్రబలమగువాతరక్తమును,
శొంఠితోసేవించినఆమవాతమును, శమింపంజేయు.

## అతివస.

శ్లో॥ అతివిషాశుక్లకందా జ్ఞేయావిశ్వాచభంగురా । శ్యామ
కందాప్రతివిషా శృంగిచోప విషావిషా ॥ ప్రోక్తా శ్వేతవ
చాచైవ విరూపాలఘువల్లభా । అరుణాచ తథాజ్ఞేయా
స్మృతామాద్రీచశృంగికా॥ ❋

టీక॥ అతివిషా- శుక్లకందా- విశ్వా- భంగురా- శ్యామకందా- ప్రతివి
షా- శృంగి- ఉపవిషా- విషా- శ్వేతవచా- విరూపా- లఘువల్లభా - అరుణా-
మాద్రీ- శృంగికా, ఈ౧౫నున్నూఅతివసపేళ్లు.

## అతివసగుణము.

శ్లో॥ కటూష్ణాతివిషాతిక్తాకఫపిత్తజ్వరాపహా । ఆమాతిసా
రకాసఘ్నీవిషచ్ఛర్ది వినాశినీ॥ ❋

తా॥ అతివస, చేదుగను, ఉష్ణముగనునుండు - మరియు నిది, కఫము,
పిత్తజ్వరము, ఆమాతిసారము, దగ్గు, విషము, ఛర్ది, వీటిని నశింపంజేయు.

## పుస్తుకాంతరే.

శ్లో॥ శ్యామకందాచోపవిషా సాపిజ్ఞేయా చతుర్విధా । రక్తా
శ్వేతాభృశంకృష్ణాపీతవర్ణాతథైవచ॥ యథాపూర్వంచ
విజ్ఞేయాబల్యా శ్రేష్ఠా గుణోత్తమా । సర్వదోషహరో
గ్రత్వాల్లేపాచ్ఛ్వయథునాశినీ। శ్లేష్మజాన్వింశతింరోగాన్
సద్యోహన్యాద్రసాయినీ॥ ❋



తా॥ అతివసమిక్కిలినలుపు, ఎరుపు, తెలుపు, పచ్చ, ఇటులనాలుగు
వర్ణములుగలదిగనుండు. ఈనాలుగువిధములగు అతివసలకు పైజెప్పిన గుణ
ములు కలిగియుండుటయేగాక, ఒకదానికంటెనొకటిబలకారిగను, శ్రేష్ఠమైన
దిగను, ఉత్తమమయినగుణములుగలదిగనునుండు. ఇది, కారముగ నుండుటవల
న సర్వదోషములనుహరింపంజేయు. మరియునిది, లేపనమువలన వాపును బో
గొట్టి, యిరువదిశ్లేష్మములను శీఘ్రముగ నశింపంజేయు. మరియునిది ఆయు
రారోగ్యవృద్ధికారిగనుండు.

## చాగ.

శ్లో॥ మూర్వామధురసాదేవీ పృథక్పర్ణీ త్రిపర్ణ్యపి । దేవశ్రేణీ
స్వాదురసా స్నిగ్ధపర్ణీచ మోరటా । జ్వలనీ దహనీతిక్తావ
ల్కలీచపృథక్త్వచా।మధుస్రవామధుశ్రేణీలఘుపర్ణీమధూ
లికా । పీలునీపీలుపర్ణీచగోపవల్లీ చ తేజనీ ॥ ❋

టీక॥ మూర్వా- మధురసా- దేవీ- పృథక్పర్ణీ-త్రిపర్ణీ - దేవశ్రేణీ-స్వా
దురసా- స్నిగ్ధపర్ణీ- మోరటా- జ్వలనీ- దహనీ- తిక్తా-వల్కలీ- పృథక్త్వచ-
మధుస్రవా- మధుశ్రేణి- లఘుపర్ణీ- మధూలికా- పీలునీ- పీలుపర్ణీ- గోపవల్లీ-
తేజనీ- యీ౨౨న్నూచాగపేళ్లు.

## చాగగుణము.

శ్లో॥ మూర్వాతిక్తాకషాయోష్ణాహృద్రోగకఫవాతజిత్ । కుష్ఠ
కండూవమీమేహవిషమజ్వరనాశినీ॥ ❋

తా॥ చాగ, వగరుగను, చేదుగను, ఉష్ణగుణము గలదిగనునుండు. మరి
యునిది, హృద్రోగము, కఫము, వాతము, కుష్ఠము, దురద, వాంతి, మేహ
ము, విషమజ్వరము, వీటినినశింపంజేయు.

## మంజిష్ఠ.

శ్లో॥ మంజిష్ఠాకాలమేషీచసమంగావికసారుణా । మంజుకార
క్తయష్టీచ భాండీరయోజనవల్ల్యపి ॥ ఛత్రిణీవిజయారక్తార
క్తాంగీ వస్త్రభూషణా । ప్రోక్తానాగకుమారీచభద్రకా
జ్వరనాశినీ । రసాయనీమూత్రికాచ చంద్రహాసా విషద్విషా

షా॥ ఝుటీబంధీచకాకోలాగండారీకాలమేషికా । గండీ
సితలతాజ్ఞేయాచిత్రవల్లీచగూర్జరీ॥ *

టీక॥ మంజిష్ఠా- కాలమేషీ- సమంగా- వికసా- అరుణా- మంజుకా- రక్తయష్టి- భాండీ- యోజనవల్లీ- ఛత్రిణీ- విజయా- రక్తా- రక్తాంగీ- వస్త్రభూషణా- నాగకుమారీ- ఛత్రికా- జ్వరనాశినీ- రసాయనీ- మహౌషధీ- చంద్రహాసా- విషద్విషా- ఝుటీ- బంధీ- కాకోలా- గండారీ- కాలమేషికా- గండీ- సితలతా- చిత్రవల్లీ- గూర్జరీ- యీ ౩౦-న్నీ మంజిష్ఠకు పేళ్లు.

మంజిష్ఠగుణము.

శ్లో॥ మంజిష్ఠామధురాస్వాదుఃకషాయోష్ణాగురుస్తథా। కఫా
స్రవ్రణమేహార్శో విషనేత్రామయాన్జయేత్ ॥ *

తా॥ మంజిష్ఠ మధురముగను, స్వాదుగను, చేదుగను, ఉష్ణకరముగను గురుత్వముగను, ఇట్టిగుణములుగలదిగనుండు. మరియు నిది కఫము, రక్తవ్యాధి, వ్రణము, మేహము, అర్శస్సు, విషము, నేత్రవ్యాధి, వీటిని నివర్తింపంజేయు.

పుస్తకాంతరే.

శ్లో॥ మంజిష్ఠామధురాతిక్తా కషాయాస్వరవర్ణకృత్ । గురురు
ష్ణావిషశ్లేష్మశోథయోన్యక్షిశూలనుత్। రక్తాతిసారకుష్ఠా
స్రవిసర్పవ్రణమేహజిత్ । తచ్ఛాకందీపనంస్వాదు స్నిగ్ధం
పిత్తానిలాపహం॥ *

తా॥ మంజిష్ఠ - మధురముగను, చేదుగను, వెగటుగనునుండు. మరియునిది, కంఠమునకు సుస్వరము, శరీరమునకు కాంతి వీటిని గలుగంజేయు, మరియు నిది, గురుత్వముగను ఉష్ణముగనునుండు. విషము, శ్లేష్మము, వాపు, యోనిశూల, నేత్రశూల, రక్తభేదులు, కుష్ఠు, రక్తదోషము, విసర్పము, వ్రణములు, మేహము వీటిని బోగొట్టును. దీనికూర, అగ్నిదీపనమును జేయును. రుచిగను, జిగటుగనునుండుటయేగాక, పిత్తము, వాతము వీటిని నశింపంజేయు.

తీటకసివింద.

శ్లో॥ యాసోయవాసకోనంతో బాలపత్రోపి కంటకః । దూర
మూలస్సముద్రాంతో దీర్ఘమూలో మధూద్భవః । సపవక
చ్ఛురః ప్రోక్తో గాంధారీచవికర్ణికా॥ *



టీక॥ యాసో- యవాసకా- అనంతా- బాలపత్రా- కంటక- దూరమూల- సముద్రాంత- దీర్ఘమూల- మధూద్భవ- కచ్ఛుర- గాంధారీ- వికర్ణికా- యీ ౧౧-న్ను- తీటకసివింద పేళ్లు.

తీటకసివిందగుణము.

శ్లో॥ మహాదురాలభాస్వాద్వీతృష్ణాదాహవినాశినీ । మలజ్వర
విషచ్ఛర్దిశ్వాసామూర్ఛవినాశినీ॥ *

తా॥ తీటకసివింద రుచికరముగనుండు. మరియునిది దప్పి, తాపము మలబద్ధము, జ్వరము, విషము, వాంతి, శ్వాసము, మూర్ఛ వీటిని నశింపంజేయు.

పిన్నతీటకసివింద.

శ్లో॥ ధన్వయాసోదురాలంభా తామ్రమూలీచకచ్ఛురా। దురా
లభాచదుస్పర్శా యాసోధన్వయవాసకః । సూక్ష్మపత్రక
షాచైవాగ్రాహిణీదూరవిగ్రహా । ప్రచోదనీవిరూపాచ
ఫణిహారీవిషాపహా । మరూద్భవాభిధాశ్యామాపీలుకా
చధరీరితా॥ *

టీక॥ ధన్వయాసా- దురాలంభా- తామ్రమూలీ- కచ్ఛురా- దురాలభా- దుస్పర్శా- యాసా- ధన్వయవాసకా- సూక్ష్మపత్రా- కషా- గ్రాహిణీ- దూరవిగ్రహా- ప్రచోదనీ- విరూపా- ఫణిహారీ- విషాపహా- మరూద్భవా- శ్యామా- పీలుకా- ధరీ- యీ ౨౦న్ని పిన్నతీటకసివింద పేళ్లు.

పిన్నతీటకసివిందగుణము.

శ్లో ॥ దురాలభాస్వాదుశీతాతృష్ణాదాహవినాశినీ। పిత్తజ్వర
వినాశాచాయోగయుక్తానసంశయః ॥ *

తా॥ దురాలభ - రుచికరముగను - శీతలగుణముగలదిగనుండు. మరియునిది అనుపానవిశేషముతోగూడి సేవించిన దప్పి- తాపము- పిత్తజ్వరము వీటిని నశింపంజేయు.

అడ్డసరము.

శ్లో॥ వాసికాసింహపర్ణీచవృషోవాసాచసింహికా । అటరూ
షాసింహాముఖీభిషఙ్మాతాటరూషికా । వాసాచసితపర్ణీ

చరక్తపిత్తప్రసాదనీ । సఏవచసమాఖ్యాతో వాజిగంధక
యిత్యపి॥ ❋

టీక॥ వాసికా-సింహపర్ణీ - వృషవాసా-సింహికా -అటరూషా- సింహముఖీ-భిషఙ్మాతా - అటరూషికా-వాసా - సితపర్ణీ-వాజిగంధక - ఈ ౧౧-న్ను-అడ్డసరము పేళ్లు.

అడ్డసరగుణము.

శ్లో॥ అటరూషాహిమంతిక్తాపిత్తశ్లేష్మాస్రకాసజిత్ । క్షయ
హృత్తుష్ఠఛర్దిఘ్నీజ్వరతృడ్దాహనాశినీ॥ ❋

తా॥ అడ్డసరము చేదుగను, చల్లగనునుండు. మఱియునిది పిత్తము, శ్లేష్మము, మిగులదగ్గు, క్షయము, హృద్రోగము, కుష్ఠము, వాంతి, జ్వరము, దప్పి, వీటిని నశింపంజేయు.

పుస్తుకాంతరే.

శ్లో॥ వాసకోవాతకృత్స్వర్యః కఫపిత్తాస్రనాశనః। శ్వాసకాస
జ్వరచ్ఛర్దిమేహకుష్ఠక్షయాపహః॥ ❋

తా॥ అడ్డసరము వాతము, సుస్వరము, వీటినిగలుగంజేయు. మరియు కఫము, పిత్తము, రక్తదోషము, శ్వాసము, దగ్గు, జ్వరము, వాంతి, మేహము, కుష్ఠువు, క్షయము, వీటిని నశింపంజేయు.

చంద్ర.

శ్లో॥ ఖదిరోరక్తసారశ్చగాయత్రీదంతధావనః । కంటకీబాల
పత్రశ్చజిహ్మశల్యః క్షితిక్షమః। తిక్తసారసుసారశ్చద్రుమో
యూపద్రుమశ్చసః । సప్రోక్తోబహుశల్యశ్చయాజకః కుష్ఠ
సూదనః॥ ❋

టీక॥ ఖదిర-రక్తసార- గాయత్రీ- దంతధావన - కంటకీ-బాలపత్ర-జిహ్మశల్య- క్షితిక్షమ- తిక్తసార- సుసార- ద్రుమ- యూపద్రుమ- బహుశల్య- యాజక- కుష్ఠసూదన- యీ౧౫న్ను చంద్రపేళ్లు.



చంద్రగుణము.

శ్లో॥ ఖదిరశ్చరసేతిక్తోహిమపిత్తకఫాస్రనుత్ । కుష్ఠామకాస
కండూర్తిక్రిమిశోఫహరస్స్మృతః॥ ❋

తా॥ చంద్ర వగరుగనుండు. మరియునిది శీతలము, పిత్తము, కఫము రక్తజాడ్యము, కుష్ఠము, ఆమాతిసారము, కాసము, కండు, క్రిమిరోగము వాపు, వీటిని నశింపంజేయు.

పుస్తుకాంతరే.

శ్లో॥ ఖదిరః శీతలోదంత్యః కృమిమేహజ్వరవ్రణాన్ । శ్విత్రశో
థామపిత్తాస్రపాండుకుష్ఠకఫాన్ జయేత్ । నిర్యాసస్త
స్యమధురోబల్యశ్శుక్రవివర్ధనః । సారస్తువిశదోబల్యో
ముఖరోగకఫాస్రజిత్॥ ❋

తా॥ చంద్ర శీతలముగను దంతములకు హితకరముగనునుండు. మరియు నులిపురుగులు, మేహము, జ్వరము, వ్రణములు, శ్విత్రకుష్ఠువు, వాపు, ఆమవాతము, పిత్తము, రక్తదోషము, పాండువు, కుష్ఠువు, కఫము, వీటిని నశింపంజేయు. దీనిబంకమధురముగను బలమునుగలుగజేయునదిగను శుక్రవృద్ధి జేయునదిగనునుండు. దీనిసారము కాంతి, బలము, వీటినిగలుగంజేయు. మరియు ముఖరోగము కఫము, రక్తదోషము, వీనినిబోగొట్టును.

తెల్లచంద్ర.

శ్లో॥ ఖదిరశ్శ్వేతసారశ్చసోమవల్కః పథిద్రుమః । శ్యామసా
రోనేమివృక్షః కార్ముకః కుబ్జకంటకః । కాంభోజః పత్రవృ
క్షశ్చవిటపోథమరుద్రుమః । ఖదిరాహ్వోమహాసారః కా
లస్కంధస్సఉచ్యతే॥ ❋

టీక॥ ఖదిర- శ్వేతసార- సోమవల్క- పథిద్రుమ- శ్యామసార- నేమివృక్ష-కార్ముక- కుబ్జకంటక- కాంభోజ- పత్రవృక్ష- విటప- మరుద్రుమ- ఖదిరాహ్వ- మహాసార- కాలస్కంధ- యీ౧౫న్ను తెల్లచంద్రపేళ్లు.

తెల్లచంద్రగుణము.

శ్లో॥ శ్వేతశ్చఖదిర స్తిక్తోహిమపి త్తకఫాపహః। రక్తదోషహ
రశ్చైవకండూకుష్ఠవినాశనః॥ ❀

తా॥ తెల్లచంద్రవగరుగనుండు. మరియునిది పిత్తము, కఫము, రక్తదోషము, దురద, కుష్ఠము వీటినినశింపజేయు.

నల్లచంద్ర

శ్లో॥ ఖదిరస్తుకృష్ణసారఃకాంభోజీకాలకశ్చగోరటూమరుజః ।
పత్రతరుర్బహుసారస్ససారఖదిర స్తథామహాసారః॥ ❀

తా॥ కృష్ణసారః-కాంభోజి- కాలకః-గోరటుః - మరుజః పత్రతరుః- బహుసారః సారఖదిరః- మహాసారః-యీగాన్నినల్లచంద్రపేళ్లు.

నల్లచంద్రగుణము.

శ్లో॥ కృష్ణఃఖదిరశ్చోష్ణ స్తిక్తోరక్తవ్రణోత్థదోషహరః। కండూ
తివిషవిసర్పజ్వరకుష్ఠోన్మాదభూతఘ్నః॥ ❀

తా॥ నల్లచంద్రఉష్ణముగ, చేదుగనుండును. మరియురక్తదోషము, వ్రణదోషము, దురద, విషము, విసర్పము, జ్వరము, కుష్ఠువు, ఉన్మాదము, భూతబాధవీటినినశింపంజేయు.

వేము.

శ్లో॥ నింబోనియమనోనేతాపిచుమందస్సుతిక్తకః। అరిష్టస్సర్వ
తోభద్రఃప్రభద్రఃపారిభద్రకః ॥ శుకప్రియఃసీతపర్ణోయ
వనేష్టోవరత్వచః । ఛర్దనోహింగునిర్యాసఃప్రియసారో
రవిప్రియః॥ ❀

టీక॥ నింబ- నియమన- నేతృ- పిచుమంద- సుతిక్తక-అరిష్ట- సర్వతోభద్ర-ప్రభద్ర- పారిభద్రక-శుకప్రియ- సీతపర్ణ-యవనేష్ట - వరత్వచ-ఛర్దన-హింగునిర్యాస- ప్రియసార-రవిప్రియ-యీ౧౭న్ను - వేముపేళ్లు. దీనినేవేప మనిచెప్పుదురు.



వేముగుణము.

శ్లో॥ నింబః స్తిక్తరసఃశీతోదాహశ్లేష్మాస్రపిత్తనుత్ ।కుష్ఠకం
డూవ్రణార్తిహా న్తివిషమజ్వరనాశనః ॥ సఏవకవిభిఃప్రో
క్తోవేపాహారాదిశీతపః॥ ❀

తా॥ వేము,చేదుగను చల్లగనునుండు. మరియునిది తాపము,శ్లేష్మము రక్తదోషము, పిత్తము,కుష్ఠము, దురద, వ్రణము, విషమజ్వరము వీటినిహరించు. మరియు దీనిని, లేపము, భక్షణ జేసినమారీవ్యాధిగలిగిన ఉపద్రవములు నివర్తించునని పండితులువచించెదరు.

పెద్దవేము.

శ్లో॥ మహానింబస్స్మృతోద్రేకఃకాకాండోవిషముష్టికః। కేశదృ
ష్టిర్నింబవరోరమ్యాకోక్షీరఏవచ । కైటర్యోయవనేష్ట
శ్చరావణోరామణ స్తథా । శోకసాలోమహారిష్టోవరతి
క్తోతినింబకః । నేపాళఃపార్వకోజీవోగిరికఃశుక్లసారకః।
సచలాలకఇత్యాహుఃకిరిపత్రశ్చకీర్తితః॥ ❀

టీక॥ మహానింబ- ద్రేక- కాకాండ- విషముష్టిక- కేశదృష్టి-నింబవర-రమ్యాక- అక్షీర- కైటర్య- యవనేష్ట- రావణ- రామణ శోకసాల - మహారిష్ట- వరతిక్త- అతినింబక- నేపాళ- పార్వక- జీవ- గిరిక- శుక్లసారక- చలాలక- కిరిపత్ర యీ౨౩న్ను పెద్దవేముపేళ్లు.

పెద్దవేముగుణము.

శ్లో॥ మహానింబోరసేతిక్తశ్శీతపిత్తకఫాపహః । కుష్ఠరక్తవి
నాశీచవిషూచీంహంతిశూలనుత్ ॥ శ్లేష్మపిత్తసశోషా
ర్తికాసతృష్ణాజ్వరాపహః॥ ❀

తా॥ పెద్దవేము, చేదుగనుండు. మరియునిది, శీతపైత్యము, కఫము, కుష్ఠము, రక్తదోషము, భేదులు, కడుపునొప్పి, కఫము, పిత్తము, శోషతోగూడినవ్యాధి, కాస, దప్పి, జ్వరము, వీటినినశింపంజేయు.

నేలవేము-

శ్లో॥ కిరాతతిక్తకోహైమకాంతతిక్తఃకిరాతకః । భూనింబో
నార్యతిక్తశ్చకైరాతోరామసేనకః । నేపాళఃకథితశ్చా

న్యోజాతిభేదోజ్వరాంతకః । నాడితిక్తోర్ధ్వతిక్తాచనిద్రా
స్సన్నిపాతహా॥ *

టీక॥ కిరాతతిక్తక-హైమ-కాండతిక్త-కిరాతక-భూనింబ-నార్యతిక్త-కైరాత-రామసేనక-సేపాళ-జాతిభేద-జ్వరాంతక-నాడితిక్త-ఊర్ధ్వతిక్త-నిద్రారి-సన్నిపాతహా-యీ౧౯ స్సు నేలవేము పేళ్లు.

నేలవేముగుణము.

శ్లో॥ కిరాతతిక్తఃకటుకఃపిత్తశ్లేష్మానిలాపహా।సన్నిపాతజ్వరం
తృష్ణాగుల్మశోణితకాసజిత్॥ *

తా॥ నేలవేముచేదుగనుండు. మరియునిది, పిత్తము, శ్లేష్మము, వాతము, సన్నిపాతజ్వరము,దప్పి, గుల్మము, రక్తదోషము, కాసము, వీటినినశింపంజేయు.

కటుకరోహిణి.

శ్లో॥ కటుకామత్స్యశకలామత్స్యపిత్తాచరోహిణీ । తృష్ణాభే
దాకాండరుహానామ్నాకటుకరోహిణీ ॥ అశోకరోహి
ణీతిక్తాచక్రాంగీశకులాదనీ । కటురోహిణ్యరిష్టాచపోక్రి
క్తాతిక్తకరోహిణీ ॥ ఆమఘ్నీశతపర్వాచవిప్రాంగీజననీ
జనా । బకుళాసాదనీకండ్వాతథాచండరుహాకుచా॥ *

టీక॥ కటుకా-మత్స్యశకలా-మత్స్యపిత్తా-రోహిణీ-తృష్ణాభేదా-కాండరుహా-కటుకరోహిణీ-అశోకరోహిణీ-తిక్తా-చక్రాంగీ-శకులాదనీ-కటురోహిణీ-అరిష్టా-తిక్తకరోహిణీ-ఆమఘ్నీ-శతపర్వా-విప్రాంగీ-జననీ-జనా-బకుళా-సాదనీ-కండ్వా-చండరుహా-కుచా-యీ౨౪ గున్న కటుకరోహిణి పేళ్లు.

కటుకరోహిణిగుణము.

శ్లో॥ కటుకాపిత్తజిత్తిక్తాకఫశీతాస్రదాహజిత్ । జ్వరకాసా
రూరీర్ఘ్నాంతీవిషమజ్వరనాశనః॥ *

తా॥ కటుకరోహిణి చేదుగనుండు. ఇదిపిత్తము, కఫము, శైత్యము, రక్తదోషము, తాపము, జ్వరము, దగ్గు, అరుచి, విషమజ్వరమువీటినినివర్తింపంజేయు.



భద్రముస్తలు.

శ్లో॥ ముస్తరోమ్బుధరోమేఘోఘనోరాజకసేరుకః । భద్రము
స్తోవరాహోబ్దోగాంగేయఃకురువిందకః । జీమూతోవ
షభాతుశ్చజలబోధోబలాహకః।ముస్తకోహంసభద్రాచ
ముస్తాక్రోడకసేరుకః॥ *

టీక॥ ముస్తర-అంబుధర-మేఘ-ఘన-రాజకసేరుక-భద్రముస్తా-వరాహ-అబ్ద-గాంగేయ-కురువిందక-జీమూత-జలబోధ-బలాహక-ముస్తక-హంసభద్రా-ముస్తా-క్రోడకసేరుక ఈ౧౭స్సు-భద్రముస్తలపేళ్లు.

నాగరముస్తలు.

శ్లో॥ నాదేయంతిందుముస్తాచనాగరఃపీఠరశ్చసః॥ *

టీక॥ నాదేయ-తిందుముస్తా-నాగర-పీఠర ఈ౪గున్ననాగరముస్తలపేళ్లు.

నాగరముస్తలగుణము.

శ్లో॥ ముస్తాతిక్తకషాయస్యాత్ శిశిరాశ్లేష్మనాశినీ । పిత్తజ్వ
రాతిసారఘ్నీతృష్ణారుచివినాశినీ॥ *

తా॥ ముస్తలు వగరుగను,చేదుగను,శీతముగనునుండు. ఇది,శ్లేష్మము, పిత్తజ్వరము, అతిసారము, దప్పి, అరుచి, వీటినినశింపంజేయు.

పర్పాటకము.

శ్లో॥ పర్పటస్యాత్పర్పటికోవరతిక్తఃకచాహ్వయః । రజోరేణు
శ్చపాంశుశ్చకవచోవర్మకంటకః ॥ శీతశ్శివఃప్రియశ్చైవ
పిత్తఘాతీచతృష్ణహా। రక్తపుష్పోతిసారఘ్నోవరదోజ్వ
రనాశనః॥ *

టీక॥ పర్పట-పర్పటిక-వరతిక్త-కచాహ్వయ-రజః-రేణు-పాంసు-కవచ-వర్మకంటక-శీత-శివప్రియ-పిత్తఘాతి-తృష్ణహా-రక్తపుష్ప-అతిసారఘ్న-వరద-జ్వరనాశన-ఈ౧౭స్సు పర్పాటకముపేళ్లు.

పర్పాటకగుణము.

శ్లో॥ పర్పటశ్శీతలస్తిక్తఃపిత్తశ్లేష్మజ్వరాపహః । రక్తదాహా
రుచిర్గ్లానిమదభ్రమవినాశనః॥ *

తా॥ పర్పాటకము శీతలముగను, వగరుగనునుండు. మరియునిది, పిత్తము, శ్లేష్మము, జ్వరము, రక్తదోషము, తాపము, అరుచి, శ్రమము, మదము, భ్రమము, వీటినినశింపంజేయు.

కురువేరు.

శ్లో॥ వాలుకంవారితోయంచహ్రీబేరంజలమంబుచ । కేశ్యంవ
జ్రముదీచ్యంచపింగమాచమనంచకం । దీర్ఘమూలంబలం
ప్రోక్తంబర్హిష్ఠంపింగళంతథా । తిక్తాంగంపీతవాసశ్చక
రశాఖాస్యభూషణం॥ *

టీక॥ వాలుక- వారి- తోయ- హ్రీబేర- జల- అంబు- కేశ్య- వజ్ర- ఉదీచ్య- పింగ- ఆచమన- కచ- దీర్ఘమూల- బల- బర్హిష్ఠ- పింగళ- తిక్తాంగ- పీతవాస- కరశాఖా- ఆస్యభూషణ- ఈయన్నికురువేరుపేళ్లు.

కురువేరుగుణము.

శ్లో॥ వాలుకంశీతళంతిక్తంపిత్తశ్లేష్మవిసర్పిజిత్ । కఫాస్రకం
డూకుష్ఠాచజ్వరదాహాన్వినాశయేత్॥ *

తా॥ కురువేరు, శీతలముగను, వగరుగనునుండు. మరియునిది, పిత్తము, శ్లేష్మము, విసర్పిరోగము, కఫము, రక్తదోషము, దురద, కుష్ఠువు, జ్వరము, దాహము, వీటినినశింపంజేయు.

వట్టివేళ్లు.

శ్లో॥ ఉశీరంచమృణాళంస్యాదభయంసమగంధికం। రణప్రియం
వారితరంవికంవికణమూలకం । లామజ్జకంమృణాలంస్యా
ద్వీరణంచవరంలఘు । పవిత్రంలలితంశీఘ్రందీర్ఘమూలం
జలాశయం॥ *

టీక॥ ఉశీర- మృణాళ - అభయ- సమగంధిక- రణప్రియ - వారితర- విక- వికణమూలక- లామజ్జక- మృణాల- వీరణ- వర - లఘు- పవిత్ర - లలిత- శీఘ్ర- దీర్ఘమూల- జలాశయ- ఈగాన్ని- వట్టివేళ్లపేళ్లు.



వట్టివేళ్లగుణము.

శ్లో॥ ఉశీరంపాచనంతిక్తంరక్తవాంతిహరంచతత్ । పైత్తిక
జ్వరతృట్దాహాముద్రిక్తాంహంతియోగతః॥ *

తా॥ వట్టివేళ్లు, వగరుగనుండు. మరియునిది, జీర్ణము, రక్తదోషము, వాంతి, వీటినినివర్తింపంజేయతగిన ద్రవ్యాంతరములతో జేర్చిన, పిత్తజ్వరము, విదాహము, మిగులతాపము, వీటినినశింపజేయు.

పొట్ల.

శ్లో॥ పటోలఃపాండుకోజాతీకలకఃకర్కశచ్ఛదః । రాజీఫలః
పాండుఫలోరాజీమానామృతాఫలమ్॥ *

టీక॥ పటోలః - పాండుకః - జాతీ - కలకః - కర్కశచ్ఛదః - రాజీఫలః - పాండుఫలః - రాజీమానా - అమృతాఫలం - ఈగాన్ని పొట్లపేళ్లు.

పొట్లగుణము.

శ్లో॥ పటోలంపాచనంహృద్యంవృష్యంలఘ్వగ్నిదీపనం। స్నిగ్ధో
ష్ణంహంతివాతాస్రజ్వరదోషత్రయకృమీన్॥ *

తా॥ పొట్ల పచనము, హృదయమునకుమేలు వీటినిజేసును. వీర్యమును వృద్ధిజేయును. చులకనగనుండును. అగ్ని దీపనమునుగలుగంజేయు. మరియు నిదిజిగటగను, ఉష్ణముగనునుండు. ఇది వాతరక్తము, జ్వరము. త్రిదోషప్రకోపము, క్రిములు. వీటినినశింపంజేయు.

పొట్లవేరుగుణము.

శ్లో॥ తన్మూలంపైత్తికకఫనుద్విరేచనకరంహితమ్॥ *

తా॥ పొట్లవేరు పిత్తము, కఫము, వీటినిపోగొడచును. విరేచనముజేయించును. పథ్యకారిగనుండును.

పొట్లాకుగుణము.

శ్లో॥ తత్పత్రంపిత్తహృచ్ఛీతం స్వాదుదోషత్రయాపహం । క్రి
మింజ్వరంచహరతితస్యవల్లీకఫాపహా॥ *

తా॥ పొట్లాకుకూర పిత్తమును బోగొట్టును. చలువ జేయును. రుచికరముగనుండు. మరియునిది త్రిదోషము, క్రిములు, జ్వరము వీటిని బోగొట్టును. పొట్లతీగ కఫమును బోగొట్టును.

పొట్లకాయగుణము.

శ్లో॥ తచ్ఛలాటుస్స్వాదురుచ్యం త్రిదోషారుచికామిలాః। కుష్ఠం మేహం జ్వరం నేత్రరోగం పాండుం వ్రణం తథా । మందాగ్నిం శ్వయథుం చైవ క్రిమిరోగం వినాశయేత్॥ *

తా॥ పొట్లకాయ మధురముగను, రుచిగనునుండు. మరియునిది త్రిదోషములు, అరుచి, కామిల, కుష్ఠువు, మేహము, జ్వరము, నేత్రరోగము, పాండువు, వ్రణము, అగ్నిమాంద్యము, వాపు, క్రిములు వీటిని నశింపజేయు.

పొట్లపండుగుణము.

శ్లో॥ తత్ఫలం కంటుకం తిక్తం పాకే స్వాదు లఘుస్స్మృతమ్ । దీపనం పాచనం వృష్యం మలలోమనకారకమ్ । వాతపిత్తకఫానాం తు యథాస్థానే నివేశకమ్ । సారకం శ్వాసజ్వరహృత్ త్రిదోషక్రిమినాశనమ్॥ *

తా॥ పొట్లపండు కారముగను, చేదుగను, పాకమువలన రుచికరముగను, చులకనగనునుండు. మరియునిది అగ్నిదీపనము, పాచనము, వీర్యవృద్ధి వీటిని గలుగంజేయు. మలోత్సర్జనమును జేయించును. వాతపిత్తశ్లేష్మములను తమతమ స్థానములయందు స్థిరపరచును. సారముగలదిగనుండు. శ్వాసము, జ్వరము, త్రిదోషప్రకోపము, క్రిములు వీటిని బోగొట్టును.

చేదుపొట్ల.

శ్లో॥ తిక్తోత్తమా బీజగర్భా పరా రాజపటోలికా । జ్యోత్స్నీ చ పటోలికా జాలీ నాదేయీ భూమిజంబుకా॥ *

టీక॥ తిక్తోత్తమా - బీజగర్భా - రాజపటోలికా - జ్యోత్స్నీ - పటోలికా - జాలీ - నాదేయీ - భూమిజంబుకా - యీలాగున్ని చేదుపొట్లపేళ్లు.



శీతం లఘు మేహఘ్నం త్రిదోషజిత్ । తస్య బీజం మస్తకస్య శోధనం పరికీర్తితం॥ *

తా॥ చేదుబీర చేదుగను, వగరుగను, ఉష్ణముగనునుండు, మరియునిది ప్లీహము, పాండురోగము, అర్శోరోగము, శూలము, కుష్ఠము, వాపు, కాసము, ఊర్ధ్వశ్వాసము, విసర్పము, వీటిని నివర్తింపజేయు. మరియు దీనిఫలము విరేచనకరముగను, శీతముగను, చులకనగను నుండుటయేగాక, మేహము, త్రిదోషములు, వీటిని నశింపజేయు. దీనివిత్తులు, శిరోరోగమును బోగొట్టు.

చేదుబీరసమూలగుణము.

శ్లో॥ సమూలస్య రసస్తస్య తిక్తోష్ణస్తువరస్స్మృతః। పాండువిద్రధిగుల్మార్శః శ్వాసకాసవిషాన్ జయేత్ ॥ సర్వవాతాన్ సన్నిపాతాన్ వామనీ కుష్ఠశోఫజిత్ ॥ *

తా॥ చేదుబీర సమూలముయొక్క రసము, చేదుగను, ఉష్ణముగను, వగరుగనునుండు. మరియునిది పాండువు, విద్రధి, గుల్మము, మూలము, శ్వాసము, కాసము, విషము, సమస్తవాతములు, సన్నిపాతము, కుష్ఠువు, వాపు, వీటిని నశింపజేయుటయేగాక వమనమును సగాగలుగంజేయు.

పెద్దబీర.

శ్లో॥ ధామార్గవః కోశఫలః రాజకోశాతకీ తథా । కర్కోటకీ పీతపుష్పో మహాజాలీ నిరుచ్యతే । హస్తికోశాతకీ చేతి విశాలా కర్కటిచ్ఛదా ॥ *

టీక॥ ధామార్గవ - కోశఫల - రాజకోశాతకీ - కర్కోటకీ - పీతపుష్ప - మహాజాలీ - హస్తికోశాతకీ - విశాలా - కర్కటిచ్ఛదా - యీలాగున్ని పెద్దబీరపేళ్లు.

పెద్దబీరగుణము.

శ్లో॥ ధామార్గవోఽరసే తిక్తో గుల్మోదరకఫాపహః । కండూతికుష్ఠపవనక్రిమిశోఫవినాశకః ॥ *

దార్వీపీతద్రుపీతకం । కటంకటేరీపర్జన్యాపీతదారుపచం
పచ। హేమవర్ణవతీపీతా హేమకాంతా కుసుంభలా॥ ❋

టీక॥ దారుహరిద్రా - పీతికా - పీతచందన - కాష్ఠరజనీ - కాలేయకా - కాలేయక - దారు - నిశా - దార్వీ - పీతద్రు - పీతక - కటంకటేరి - పర్జన్యా - పీతదారు - పచంపచ - హేమవర్ణవతీ - పీతా - హేమకాంతా - కుసుంభలా - యీ౨౧ న్నిన్ని మ్రానిపసపు పేర్లు.

మ్రానిపసపుగుణము.

శ్లో॥ తిక్తా దారుహరిద్రా స్యాద్రూక్షోష్ణా వ్రణదోషజిత్। కర్ణ
నేత్రముఖోద్భూతరోగాన్ కండూంశ్చ నాశయేత్॥ ❋

తా॥ మ్రానిపసపు, చేదుగను, రూక్షగను, ఉష్ణముగనునుండు. ఇది, వ్రణము, దోషము, కర్ణరోగము, నేత్రరోగము, ముఖరోగము, దురద, వీటిని నశింపఁజేయు.

కచోరము.

శ్లో॥ శటీషర్పిపలాశా చ జ్ఞేయా పృథుఫలాసికా । సుగంధమూ
లా గంధారీ షట్గ్రంథా సువ్రతావధూః। తినిశా చంద్రగం
ధాఢ్యా దూర్విదగ్ధేతి సంజ్ఞితా॥ ❋

టీక॥ శటీ - షర్పిపలాశా - పృథుఫలా - ఆసికా - సుగంధమూలా - గాంధారీ - షట్గ్రంథా - సువ్రతా - తినిశా - చంద్రగంధాఢ్యా - దూర్విదగ్ధా - యీ౧౧ న్ను కచోరము పేర్లు.

పెద్దకచోరము.

శ్లో॥ ద్వితీయా గంధపాలాశా స్థూలకః స్త్రిక్తకందకః । తుగా
క్షీరీ శటీ చైవ హరిద్రా పద్మకంటకః । శేషాస్తు శబ్దపర్యా
యాః శట్యామత్ర విశేషతః। కర్చూరః సుగృహీతా చ తథా
షడ్గ్రంథిపర్ణినీ॥ ❋

టీక॥ గంధపాలాశా - స్థూలక - స్త్రిక్తకందక - తుగాక్షీరీ - శటీ - హరిద్రా - పద్మకంటక - కచ్చూర - సుగృహీతా - షడ్గ్రంథిపర్ణినీ - యీ౧౦ న్నీ పెద్దకచోరము పేర్లు.



కచోరద్వయగుణము.

శ్లో॥ శటీ స్యాత్కటుతిక్తోష్ణా సన్నిపాతజ్వరాపహా । కఫోగ్రవ్ర
ణకాసఘ్నీ వస్త్రశుద్ధివిశోధినీ॥ ❋

తా॥ కచోరము, చేదుగను, వగరుగనునుండు. ఇది సన్నిపాతజ్వరము, కఫము, ఉగ్రమైనవ్రణము, కాసము, వీటిని నివర్తింపఁజేయుటయేగాక, వస్త్రిమునకు పరిమళమునుగలుగఁజేయు.

పుష్కరమూలము.

శ్లో॥ మూలం పుష్కరమూలం చ పౌష్కరం పుష్కరాహ్వయం।
కాశ్మీరం పుష్కరజటా ఖచోరం పద్మపత్రకం । శ్వాసారి
ర్బ్రహ్మతీర్థం చ పద్మకం పుణ్యసాగరం॥ ❋

టీక॥ మూల - పుష్కరమూల - పౌష్కర - పుష్కరాహ్వయః - కాశ్మీర - పుష్కరజటా - ఖచోర - పద్మపత్రక - శ్వాసారి - బ్రహ్మతీర్థ - పద్మక - పుణ్యసాగర - యీ౧౨ న్ను పుష్కరమూలమునకు పేళ్లు.

పుష్కరమూలగుణము.

శ్లో॥ తిక్తం పుష్కరమూలం తు కటూష్ణం కఫవాతజిత్ । జ్వరా
రోచకకాసఘ్నం శోఫార్తివినాశనం॥ ❋

తా॥ పుష్కరమూలము, చేదుగను, ఉష్ణముగనునుండు. ఇది కఫము, వాతము, జ్వరము, అరోచకము, దగ్గు, వాపు, వీటిని నశింపఁజేయు.

భారంగి.

శ్లో॥ భార్గీ గర్దభశాకం చ బ్రాహ్మీ బ్రాహ్మణయష్టికా । అంగార
వల్లీ భంజీ చ బ్రహ్మవర్చా సువర్చలా । శుక్లమాతా చ కాస
ఘ్నీ భృగుజా త్వామ్రపర్ణినీ । సుమనాభా చ సావిత్రీ సైవోక్తా
మునిభిః పురా॥ ❋

టీక॥ భార్గీ - గర్దభశాకా - బ్రాహ్మీ - బ్రాహ్మణయష్టిక - అంగారవల్లీ - భంజీ - బ్రహ్మవర్చా - సువర్చలా - శుక్లమాతా - కాసఘ్నీ - భృగుజా - తామ్రపర్ణినీ - సుమనాభా - సావిత్రీ - యీ౧౪ న్ను భారంగి పేళ్లు.

## భారంగిగుణము.

శ్లో॥ భార్గీస్యాత్స్వరసేతిక్తాఉష్ణకాసకఫాపహా। గుల్మజ్వరా
సృక్వాతఘ్నీయక్ష్మాణంహంతిపీనసం॥ ❋

తా॥ భారంగి, స్వభావముగ వగరుగనుండు. ఇది ఉష్ణము, కాసము, కఫము, గుల్మము, జ్వరము, రక్తదోషము, వాతము, క్షయము, పీనస, వీటిని నశింపంజేయు.

## విషబొద్ది.

శ్లో॥ పాఠాంబష్ఠాంబష్ఠకేచప్రాచీనాపాపచేలికా। వరతిక్తా
బృహత్తిక్తాపాఠికాస్థాపనీవృకీ। మాలవిత్రిసరాదేవీత్రి
వృచస్యాత్సతీవరా। దీపనీవల్లికాయూషవృత్తపర్ణీచ
కీర్తితా॥ ❋

టీక॥ పాఠా-అంబష్ఠా - అంబష్ఠకా - ప్రాచీనా - పాపచేలికా-వరతిక్తా-బృహత్తిక్తా - పాఠికా-స్థాపనీ - వృకీ-మాలవిత్ - త్రిసరా-దేవీ - త్రివృత్-సతీ- వరా-దీపనీ - వల్లికా-యూష - వృత్తపర్ణీ- యీ అన్ని (అగరుశొంఠి) అనగా విషబుద్ధిపేళ్లు.

## విషబొద్దిగుణము.

శ్లో॥ పాఠాతిక్తాకటూష్ణాచవాతపిత్తకఫాపహా। భగ్నసం
ధానకృత్ప్రోక్తాజ్వరశ్లేష్మాతిసారజిత్॥ పాఠాతిక్తరసా
వృష్యావిషఘ్నీకుష్ఠకండుజిత్। చర్దిహృద్రోగగరజిత్త్రి
దోషశమనీతథా॥ ❋

తా॥ విషబొద్ది, వగరుగను, చేదుగను, ఉష్ణముగనునుండు, ఇది వాతము, పిత్తము, కఫము, జ్వరము, శ్లేష్మము, అతిసారము, విషము, కుష్ఠము, దురద, వాంతి, హృద్రోగము, విషము, త్రిదోషము, వీటిని నశింపంజేయుటయే గాక, విరిగిన యెముకలను నొకటిగ జేర్చును మరియునిది, ధాతువృద్ధినిగలుగంజేయు.

## గుమ్మడుతేకు.

శ్లో॥ కట్ఫలంసోమవల్లీచశ్రీపర్ణీకుముదస్తథా। మహాకుంభా
చకుంభీచభద్రాభద్రవతీతథా॥ ❋



టీక॥ కట్ఫల-సోమవల్లీ - శ్రీపర్ణీ-కుముద - మహాకుంభా-కుంభీ-భద్రా-భద్రవతీ-యీవాన్ని గుమ్మడితేకుపేళ్లు.

## గుమ్మడుతేకుగుణము.

శ్లో॥ కట్ఫలంకఫవాతఘ్నంగుల్మమేహాతిసారనుత్। రుచిస్యా
జ్జ్వరమర్శోమాగ్రహణీపాండుశోఫనుత్॥ ❋

తా॥ గుమ్మడితేకు, కఫము, వాతము, గుల్మవ్యాధి, మేహరోగము, కడుపునొప్పి, జ్వరము, మొలవ్యాధి, గ్రహణి, పాండువు, శోఫ, వీటిని నివర్తింపంజేయుటయేగాక రుచికరముగనుండు.

## దేవదారు.

శ్లో॥ దేవదారుస్మృతందారు సురాహ్వంకిలిమంచతత్। స్నే
హావిద్ధంమహాదారుభద్రదార్వింద్రదారుచ। దేవకాష్ఠం
చంద్రకాష్ఠం భద్రకాష్ఠంసుదారుచ। సురదార్వింద్రవృ
క్షశ్చైతథైవామరదారుచ॥ ❋

టీక॥ దేవదారు-దారు - సురాహ్వ-కిలిమ - స్నేహావిద్ధ-మహాదారు- భద్రదారు - ఇంద్రదారు - దేవకాష్ఠ-చంద్రకాష్ఠ - భద్రకాష్ఠ - సుదారు-సురదారు - ఇంద్రవృక్ష - అమరదారు-యీాగాన్ని దేవదారుపేర్లు.

## దేవదారుగుణము.

శ్లో॥ దేవదారుభవేత్తిక్తంశీతోష్ణంశ్లేష్మవాతజిత్। ఆమదో
షవిబద్ధఘ్నంప్రమేహప్రదరంజయేత్॥ ❋

తా॥ దేవదారు వగరుగను, శీతముగను, ఉష్ణముగనునుండు. ఇది, శ్లేష్మము, వాతము, ఆమదోషము, మలబద్ధము, ప్రమేహము, ప్రదరజాడ్యము, వీటినినివర్తింపంజేయు.

## భద్రదేవదారు.

శ్లో॥ భద్రకాష్ఠంస్నేహవృక్షఃకృమిలంశక్రదారుచ॥ ❋

టీక॥ భద్రకాష్ఠం - స్నేహవృక్షం-కృమిలం- శక్రదారు-యీాలగున్న భద్రదేవదారుపేర్లు.

భద్రదేవదారుగుణము.

శ్లో॥ భద్రకాష్ఠంచతిక్తోష్ణంరూక్షంశ్లేష్మానిలాపహం । భూతదోషాపహంఛత్త్రేస్తమంగేషుకాళికాం॥ *

తా॥ భద్రదేవదారు, చేదుగను, ఉష్ణముగను, రూక్షముగనునుండును. మరియునిది శ్లేష్మవాతము, భూతబాధ, ఇవి నివర్తించు. ఇది శరీరమునకు లేపనముజేసిన, శరీరమునల్లగనగును.

సరళదేవదారు.

శ్లో॥ సరళోనందనోక్రీడానమేరుర్ద్వికవృక్షకా । పీతదారుః పీతవృక్షోమహాదీర్ఘఃకలిద్రుమః॥ *

టీక॥ సరళ-నందన - క్రీడా - నమేరు - ద్వికవృక్షకా - పీతదారు-పీతవృక్ష - మహాదీర్ఘ-కలిద్రుమ - యీగాన్ని సరళదేవదారుపేర్లు.

సరళదేవదారుగుణము.

శ్లో॥ సరళఃకటుకఃపాకరసయోర్మధురోలఘుః । ఉష్ణాస్నిగ్ధాసమీరాక్షికంఠకర్ణామయాపహా॥ *

తా॥ సరళదేవదారు, కారముగను, పాకరసములయందు మధురముగను, లఘువుగను, ఉష్ణముగను, జిగటుగనునుండును. మరియునిది, వాతము, నేత్రరోగము, కంఠరోగము, కర్ణరోగము, వీటినినశింపజేయు.

కామంచిపూరి.

శ్లో॥ కటుతృణంచసకలం పూతికంరోచిషతృణం । ధ్యామకం శ్యామకంపౌరుపుద్గలందేవదగ్ధకం। ఆలతంపాచనందగ్ధం సబలంధూమగంధికం । జ్వాలినీచవిశుద్ధంచ గంధకాష్ఠకుసుంభకం॥ *

టీక॥ కటుతృణ-సకల - పూతిక - రోచిషతృణ - ధ్యామక-శ్యామక-పౌరు-పుద్గల - దేవదగ్ధక- ఆలత - పాచన-దగ్ధ - సబల-ధూమగంధిక - జ్వాలినీ-విశుద్ధ - గంధకాష్ఠ-కుసుంభక - యీగాలన్ని కామంచిపూరిపేర్లు.



కామంచిపూరిగుణము.

శ్లో॥ కటుతృణంచకాసఘ్నంహృద్రోగశమనంపరం । విషూచీవ్రణశూలఘ్నంప్లీహవాతాస్రనాశనం॥ *

తా॥ కామంచిపూరి, కాసము, హృద్రోగము, విషూచి, వ్రణము, శూలము, ప్లీహము, వాతము, రక్తదోషము, వీటినినశింపజేయు.

కర్కాటకశృంగి.

శ్లో॥ శృంగీకర్కటశృంగీచకులింగాకర్కటాహ్వయా । కుళీరశృంగీచక్రాచమహాఘోషావరాంగికా । చంద్రాస్యదావిషాణీచశృంగీవనజమూర్ధజా॥ *

టీక॥ శృంగి-కర్కటశృంగి - కుళింగా - కర్కటాహ్వయా - కుళీరశృంగి-చక్రా - మహాఘోషా - వరాంగికా - చంద్రాస్యదా - విషాణీ - వనజమూర్ధజా - యీగాగన్ను కర్కాటకశృంగిపేర్లు.

కర్కాటకశృంగిగుణము.

శ్లో॥ తిక్తాకర్కటిశృంగీచహ్యుదరోర్ధ్వసమీరనుత్ । కాసంశ్వాసంచహిధ్మాచవాతతృష్ణారుచింజయేత్॥ *

తా॥ కర్కాటకశృంగి స్వభావముగ వగరుగనుండు. మరియునిది, ఉదరవ్యాధి, ఊర్ధ్వశ్వాసము, కాస, శ్వాసము, హిధ్మ, వాతము, దప్పి, అరుచి, వీటినినివర్తింపంజేయు.

ముయ్యాకుపొన్న.

శ్లో॥ సాలపర్ణిస్థిరాసౌమ్యాత్రిపర్ణీపంగుహాధ్రువా । బిదారిగంధాసుమతీదీర్ఘమూలాచపాతినీ । సర్వానుకారిణీతన్వీ దీర్ఘపర్ణీచపర్ణికా । కుముదాతిగ్రహాప్రోక్తాశోఫఘ్నీసైవకీర్తితా॥ *

టీక॥ సాలపర్ణి - స్థిరా - సౌమ్య - త్రిపర్ణి - పంగుహా - ధ్రువా - బిదారిగంధా - సుమతీ - దీర్ఘమూలా- పాతినీ - సర్వానుకారిణీ - తన్వీ-దీర్ఘపర్ణి - పర్ణికా - కుముదా - అతిగ్రహా - శోఫఘ్ని యీగాబడున్న - ముయ్యాకుపొన్నపేర్లు.

### ముయ్యాకుపొన్నగుణము.

శ్లో॥ సాలపర్ణీరసేతిక్తాగురూష్ణావాతదోషజిత్ । విషమజ్వర
మేహఘ్నీశోఫవాంతివినాశినీ । అరుచిజ్వరకాసామదో
షతృడ్దాహనాశినీ॥ ❋

తా॥ ముయ్యాకుపొన్నవగరుగను, గురుత్వముగను, ఉష్ణముగనునుండు. ఇది వాతదోషము, విషమజ్వరము, మేహము, శోఫ, వాంతి, అరుచి, జ్వరము, కాసము, ఆమదోషము, దప్పి, తాపము వీటినినశింపంజేయు.

### కోలపొన్న.

శ్లో॥ పృశ్నిపర్ణీపృథక్పర్ణీకలశీధామనీగుహా। సృగాలవిన్నాలాం
గూలీకర్ణికాక్రోష్టుపుచ్ఛికా । లాంగలీచంద్రపర్ణీచదీర్ఘ
క్రోష్టుకపుచ్ఛికా । పూగావతీసృగాలాచ సైవకేసరి
పుచ్ఛికా॥ ❋

తా॥ కరక్కాయను ఎండకాలమునందు బెల్లముతోను, వర్షాకాలమునందు సైంధవ లవణముతోను, శరత్కాలమునందు తెల్లచక్కెరతోను, హేమంతకాలమునందు శొంఠితోను, శిశిరకాలమునందు పిప్పళ్లతోను వసంతకాలమునందు తేనెతోను జేర్చి భుజించిన “గరుత్మంతుడు సర్పముల నశింపజేయునట్లుల” సర్వరోగములను నశింపజేయు.

తాడికాయ.

శ్లో॥ విభీతకఃకర్షఫలోవాసంతోక్షఃకలిద్రుమః। సంవర్తకో
భూతవాసఃకలివృక్షోవిభీదకః। హార్యోపవనసంభూత
సుమూలోబహువీర్యకః।సంఘాతుస్తుషజాతశ్చవింధ్యవా
సీవసంతకః।బహువీర్యపరాలక్ష్మీర్వినాళోక్షఫలస్మృతః॥

టీక॥ విభీతక - కర్షఫల - వాసంత - అక్ష - కలిద్రుమ - సంవర్తక - భూతవాస - కలివృక్ష - విభీదక - ఉపవనసంభూత - సుమూల - బహువీర్యక - సంఘాత - తుషజాత - వింధ్యవాసీ - వసంతక - బహువీర్యపరాలక్ష్మీ - వినాళ - అక్షఫల యీ ౨౦ న్ని తాడికాయపేళ్లు.

తాడికాయగుణము.

శ్లో॥ విభీతకఃకటుఃపాకీలఘుస్నిగ్ధోబలాసనుత్। కాసాక్షికఫవా
తఘ్నఃకేశవృద్ధికరఃపరః॥ ❋

తా॥ తాడికాయచేదుగను, చులకనగను, శీతముగనునుండు మఱియు నిది బలాసరోగము, కాసము, నేత్రరోగము, కఫము, వాతము వీటిని నశింపజేయుటయేగాక కేశవృద్ధికరముగను, జీర్ణకారిగనునుండు.



ఉసిరిక.

శ్లో॥ వయస్థామలకంవృష్యంధాత్రీఫలరసంశివం। ధాత్రీఫలం
శ్రీఫలంచతథామృతఫలంస్మృతం। ఆమలకీశీతఫలీ శీతా
మృతఫలంస్మృతం॥ ❋

టీక॥ వయస్థ - ఆమలక - వృష్య - ధాత్రీ - ఫలరస - శివ-ధాత్రీఫల- శ్రీఫల - అమృతఫల - ఆమలకీ - శీతఫలీ - శీతామృతఫల - యీ ౧౨ న్నుఉసిరికపేళ్లు.

ఉసిరికగుణము.

శ్లో॥ కషాయకటుతిక్తామ్లంస్వాదుకేశ్యంహిమంలఘు। త్రిదో
షశమనంవృష్యంకఫజ్వరవినాశనం॥ ❋

తా॥ ఉసిరికకారముగను, చిరుచేదుగను, వగరుగను, పుల్లగను, రుచికరముగను శీతళముగను, లఘువుగనునుండు, మరియు నిది త్రిదోషములు, కఫము, జ్వరము, వీటిని నశింపజేయుటయేగాక వీర్యవృద్ధికరముగను, కేశవృద్ధికరముగనునుండు.

పుస్తుకాంతరే.

శ్లో॥ తద్వద్ధాత్రీఫలంవృష్యంవిశేషాద్రక్తపిత్తజిత్।అమ్లత్వాత్ప
వనంహంతిపిత్తంమాధుర్యశైత్యతః। కఫంరూక్షకషాయ
త్వాత్తస్మాత్త్రిఘ్నమధికంఫలం॥ ❋

తా॥ ఉసిరిక, కరక్కాయతోసమానమైన గుణముకలదిగనుండుటయేగాక విశేషముగరక్తపిత్తమునుబోగొట్టును. శుక్రమునువృద్ధిజేయును మఱియు నిది పుల్లగనుండుటవలన వాతమును, తియ్యగ శీతలముగనుండుటవలన పిత్తమును, రూక్షగవగరుగనుండుటవలన కఫమును బోగొట్టును.

రేల.

శ్లో॥ కర్ణికారోరాజవృక్షఃప్రగ్రహఃకృతమాలకః। సారోగ్యః
శింబీశమ్యాకోవ్యాధిఘాతోవఘాతకః। ఆరగ్వధోదీర్ఘఫ
లోవ్యాధిఘ్నశ్చతురంగుళః। ఆరేవతస్తథాకర్ణీకర్ణికా
రోథరేచకః। కుండలీహేమపుష్పశ్చసరివ్యాధోన్నపద్రు

మః । స్వర్ణ శేఫాలికాస్వర్ణాకుష్ఠసూదనఏవచ । స్వర్ణశ
ల్యామఘాతశ్చ స్వర్ణద్రుః క్రిమిమారకః ॥ ❋

టీక॥ కర్ణికార - రాజవృక్ష-ప్రగ్రహ - కృతమాలక - సారోగ్య-శంబీ- శమ్యాక - వ్యాధిఘాత - అవఘాతక - ఆరగ్వధ - దీర్ఘఫల- వ్యాధిఘ్న- చతురంగుళ- ఆరేవత - కర్ణీ - కర్ణికార - రేచక - కుండలీ - హేమపుష్ప - పరివ్యాధ - నృపద్రుమ - స్వర్ణశేఫాలికా - స్వర్ణా - కుష్ఠసూదన - స్వర్ణశల్య- ఆమఘాత - స్వర్ణద్రు- క్రిమిమారక - యీ ౨౭ న్ని రేలపేళ్లు.

## రేలగుణము.

శ్లో॥ ఆరగ్వధోగురుస్స్వాదుశ్శీతలోమృదు రేచనః । జ్వరహృ
ద్రోగపిత్తాస్రవాతోదావర్తశూలజిత్ । తత్పుష్పంవాత
లంగ్రాహితిక్తంపిత్తకఫాపహం । తన్మజ్జామధురాపాకే
తిక్తాపిత్తసమీరజిత్ । పర్ణాని రేచకాణిస్యుఃకఫమేదోప
హాణిచ।తత్ఫలంమధురంబల్యంవాతపిత్తజ్వరాపహం రేత్॥

తా॥ రేలగురుత్వము జేయును. రుచినిపుట్టించును. చల్లగనుండును.కొంచెముగవిరేచనము జేయించును. మఱియు జ్వరము, హృద్రోగము, పిత్తరక్తము, వాతము, ఉదావర్తము, శూలవీటినినశింపజేయు. రేలపూలు వాతమును జేయును. మలమును బంధించును. చేదుగనుండును. మరియుపిత్తము, కఫమువీనినిబోగొట్టును. రేలగుజ్జుపాకమువలన మధురముగను, చేదుగనునుండు. పిత్తము, వాతము వీటినిబోగొట్టును. రేలాకు విరేచనమును జేయించు. కఫము, మేదోరోగము వీనినిబోగొట్టును. రేలపండు మధురముగను, బలకారిగనునుండు. మఱియు వాతము, పిత్తము, జ్వరము వీట్లను నశింపజేయు.

## పిన్నదంతి.

శ్లో॥ దంతీశీఘ్రీనికుంభాస్యాదుప చిత్రామకూలికా । పదో
దుంబరపర్ణీచవిశల్యాచగుణప్రియా ॥ ❋

టీక॥ దంతీ - శీఘ్రీ - నికుంభా - ఉపచిత్రామకూలికా - పద-ఉదుంబరపర్ణీ - విశల్యా - గుణప్రియా యీ ౮ న్ను పిన్నదంతి పేళ్లు. దీనినే నేలదంతియనిజెప్పుదురు.



## పెద్దదంతి.

శ్లో॥ వరణీచవరాంగీచతథైవచజయావహా । ఆవర్తకాకేశరు
హాతథైవవృషభద్రకా। విశోధనీశ్యేనఘంటా మధుపుష్ప
చ్ఛదాతథా। నాగస్ఫోటావిశాలాచకల్ప్యేరండఫలాచసా॥

టీక॥ వరణీ - వరాంగి - జయావహా - ఆవర్తకా - కేశరుహా - వృషభద్రకా - విశోధనీ - శ్యేనఘంటా - మధుపుష్పచ్ఛదా - నాగస్ఫోటా- విశాలా - కల్పి - ఏరండఫలా - యీ ౧౩ న్ను పెద్దదంతిపేళ్లు.

## దంతిద్వయగుణము.

శ్లో॥ దంతీతిక్తోష్ణకటుకాకఫవాతోదరాపహా। అర్శోవ్రణాశ్మ
రీశూలంహంత్రిదీపనశోధనీ ॥ ❋

తా॥ దంతివగరుగను, ఉష్ణముగను, చేదుగనునుండు. మఱియు నిది కఫము, వాతము, మహోదరము, అర్శస్సు, వ్రణము, మూత్రకృఛ్రము, శూలవీటిని నశింపజేయుటయేగాక అగ్నిదీపనము, మలశోధనము వీటినిగలుగజేయు.

## ఎలుకచెవియాకు.

శ్లో॥ ద్రవంతీశంబరీచిత్రాన్యగ్రోధీమూషికాహ్వయా । ప్రత్య
క్శ్రేణీవిషారండాపత్రశ్రేణ్యాఖుపర్ణికా । కృషికావృక
పర్ణీచపత్రపంజీతథాళికా । మాతాభూమిచరాసైవజుం
కపర్ణీచసాస్మృతా ॥ ❋

టీక॥ ద్రవంతీ - శంబరీ - చిత్రా - న్యగ్రోధీ - మూషికాహ్వయా - ప్రత్యక్శ్రేణీ - విషా - రండా - పత్రశ్రేణీ - ఆఖుపర్ణికా - కృషికా- వృకపర్ణీ - పత్రపంజీ - అళికా- మాతా - భూమిచరా - జుంకపర్ణీ - యీ ౧౭ న్ను ఎలుకచెవియాకుపేళ్లు.

## ఎలుకచెవియాకుగుణము.

శ్లో॥ ఆఖుపర్ణీరసేస్వాదుఃప్రమేహాబహుమూత్రజిత్ । కఫపి
త్తజ్వరేపాండుక్రిమికుష్ఠభగందరే ॥ ❋

తా॥ ఎలుకచెవియాకు రుచికరముగనుండును. ఇది ప్రమేహము, బహుమూత్రము, కఫము, పిత్తము, జ్వరము, పాండు, క్రిమిరోగము, కుష్ఠము, భగందరము వీటియందు ప్రయోగించిన నవి నివర్తించు.

చిన్న ఎలుకచెవియాకుగుణము.

శ్లో॥ లఘ్వ్యాఖుకర్ణీ కటుకాతిక్తోష్ణాశీతలాసరా । రసాయనీహ
రేల్లఘ్వీకషాయాకఫపిత్తనుత్ । శూలజ్వరకృమిగ్రంథి
మూత్రకృచ్ఛ్రప్రమేహకాన్ । ఆనాహోదరహృద్రోగవి
షపాండుభగందరాన్ ॥ ❊

తా॥ చిన్న ఎలుకచెవియాకు కారముగను, చేదుగను, ఉష్ణముగను, శీతలముగను, శరీరమున శీఘ్రముగవ్యాపించదగిన స్వభావము కలదిగను నుండు. ఆయురారోగ్యములవృద్ధిజేయును. చులకనగ వగరుగనుండును. మఱియు కఫము, పిత్తము, శూల, జ్వరము, కృములు, గ్రంథులు, మూత్రకృచ్ఛ్రము, ప్రమేహము, కడుపుబ్బరము, ఉదరరోగము, హృద్రోగము, విషపాండువు, భగంధరము వీట్లను నశింపజేయు.

ఎలుకచెవియాకుకూరగుణము.

శ్లో॥ తచ్ఛాకంమధురంబల్యంప్రమేహంబహుమూత్రకం । కఫపి
త్తంహరేద్వాతంమలమూత్రవిబంధకం ॥ ❊

తా॥ ఎలుకచెవియాకుకూర మధురముగనుండును. బలమునిచ్చును. మఱియు ప్రమేహము, బహుమూత్రము, కఫపిత్తము, వాతము, మలమూత్రనిరోధము వీటిని హరింపజేయు.

నీలి.

శ్లో॥ నీలినీ నీలికా కాళా గ్రామ్యాతూణీవిశోధనీ । తుచ్ఛాశ్రీఫ
లికామేళాభారవాహీచరంజనీ । వృత్తికానీలపుష్పాచఖ్యా
తాచజనకేశికా । నీలప్రారుణికాకృష్ణాక్లీతకంనీలకేశికా ।
చారజీచైవసాప్రోక్తాగంధపుష్పఫలామృతా । ఉపభూ
తాకేశరుహాతథైవభృశపత్రకః । ఆవర్తవర్ణనాక్షీచత
థైవచజయావహా ॥ ❊



టీక॥ నీలనీ - నీలికా - కాళా - గ్రామ్యా - తూణీ - విశోధనీ - తుచ్ఛా - శ్రీఫలికా - మేళా - భారవాహీ - రంజనీ - వృత్తికా - నీలపుష్పా - జనకేశికా - నీలప్రారుణికా - కృష్ణా - క్లీతక - నీలకేశికా - చారజీ - గంధపుష్పఫలా - అమృతా - ఉపభూతా - కేశరుహా - భృశపత్రక - ఆవర్తా - వర్ణనా - అక్షీ - జయావహా యీ ౨౮ న్ని నీలిపేళ్లు.

నీలిగుణము.

శ్లో॥ నీలీతిక్తరసోష్ణాచకటుస్స్వాదుఃకఫాపహా । కేశ్యావిషో
దరంహంతివాతాసృక్ క్రిమినాశినీ । హృద్రోగశోఫకుష్ఠ
ఘ్నీతాంచగుల్మేషుయోజయేత్ ॥ ❊

తా॥ నీలివగరుగను, ఉష్ణముగను, చేదుగను, రుచ్యముగను నుండును. మరియు నిది కఫము, విషము, మహోదరము, వాతము, రక్తదోషము, క్రిమిరోగము, హృద్రోగము, శోఫ, కుష్ఠము, గుల్మము, వీటిని నివర్తింపజేయుటయేగాక కేశవృద్ధికరముగనుండు.

జెముడు.

శ్లో॥ స్నుక్ స్నుధాచమహావృక్షోమూఢోనిస్యందపత్రకః । స
మంతదుగ్ధోదండీరిసాహుండోవజ్రకంటకః । వజ్రవృక్షో
బహుస్రావోబహుక్షీరీవిషాణికా ॥ ❊

టీక॥ స్నుక్ - స్నుధా - మహావృక్ష - మూఢ - నిస్యందపత్రక - సమంతదుగ్ధ - దండీరి - సాహుండ - వజ్రకంటక - వజ్రవృక్ష - బహుస్రావ - బహుక్షీరి - విషాణికా - యీ ౧౩ న్ను జెముడుపేళ్లు.

జెముడుగుణము.

శ్లో॥ వజ్రీపయోరసేతిక్తోగురూష్ణఃకఫవాతజిత్ । ప్లీహోదా
రార్శోగుల్మాన్ హంతివ్రణవిశోధనః ॥ దీపనశ్చాష్టశూల
ఘ్నఃపాండుశ్వయథురోగజిత్ ॥ ❊

తా॥ జెముడు వగరుగను, గురుత్వముగను, ఉష్ణముగను నుండును. ఇది కఫము, వాతము, ప్లీహము, మహోదరము, అర్శస్సు, గుల్మము, వ్రణము:

ఎనిమిది విధములైన శూలలు, పాండురోగము, వాపు వీటిని నివర్తింపంజేయుటయేగాక అగ్నిదీపనమును సగాగలుగంజేయు.

బొంత జెముడు.

శ్లో॥ వజ్రతుండోమహావృక్షోగండీరస్స్నుక్సుధాస్నుహీ। వజ్ర
వృక్షోబహుస్రావోబహుక్షీరోవృషాణికా ॥ ❋

టీక॥ వజ్రతుండ - మహావృక్ష - గండీర - స్నుక్ - సుధా - స్నుహీ - వజ్రవృక్ష - బహుస్రావ - బహుక్షీర - వృషాణికా - యీ ౧౦న్ని బొంత జెముడు పేళ్లు.

బొంతజెముడుగుణము.

శ్లో॥ వజ్రీపయోరసస్తిక్తోగురూష్ణఃకఫశోఫజిత్ । ప్లీహోద
రార్శోగుల్మానిహంతివాతస్యశోధనః ॥ ❋

తా॥ బొంత జెముడుపాలు, దానిరసము చేదుగను, గురుత్వముగను, కారకగనునుండు. మఱియునిది కఫము, వాపు, ప్లీహము, ఉదరరోగము, అర్శస్సు, గుల్మము వీటిని నశింపంజేయు. మఱియునిది వాతమును శోధించును.

జెముడుఆకుగుణము.

శ్లో॥ స్నుహ్యాస్తుపర్ణంరుచిదంకటుకంచాగ్నిదీపనమ్ । కుష్ఠాష్ఠీ
లావాతశూలాన్ హంతిశోథోదరాణిచ ॥ ❋

తా॥ జెముడుఆకు రుచిగను కారముగనునుండు. అగ్నిదీపనమును గలుగంజేయు. మరియునిది కుష్టువు అష్ఠీలవాతము, శూల, వాపు, ఉదరరోగము వీనినిబోగొట్టును.

కోలజెముడు.

శ్లో॥ సమంతదుగ్ధాసింహుండోవజ్రోయామళకంటకః ॥ ❋

టీక॥ సమంతదుగ్ధా - సింహుండ - వజ్ర - యామళకంటక - యీ ౪న్ను కోలజెముడుపేళ్లు.

కోలజెముడుగుణము.

శ్లో॥ సేహుండఃకటుకస్తిక్తశ్చోష్ణస్తీక్ష్ణఃప్రదీపనః । సరోగురు
ర్వ్యాంతికరఃకుష్ఠోదరవినాశకః । ప్లీహవాతప్రమేహఘ్న



శ్శూలామకఫశోథనుత్ ॥ గుల్మాష్ఠీలాధ్మానపాండుకఫో
దరవ్రణజ్వరాన్ । ఉన్మాదవాతంమేదంచవృశ్చికస్యవిషం
హరేత్ ॥ ❋

తా॥ కోలజెముడు కారముగను, చేదుగను, ఉష్ణముగనునుండు. తాపమునిచ్చును. అగ్నిదీప్తినిగలుగంజేయు. వేగము కలదిగనుండు. గురుత్వము చేయును. వాంతినిగలుగంజేయు. మఱియునిదికుష్టువు, ఉదరరోగము, ప్లీహము, వాతము, ప్రమేహము, శూల, ఆమము, కఫము, వాపు, గుల్మము, అష్ఠీలకవాతము, కడుపుబ్బరము, పాండువు, కఫోదరము, వ్రణము, జ్వరము, ఉన్మాదము, వాతము, మేదోరోగము తేలువిషము వీనినిబోగొట్టును.

ఆకుజెముడు.

శ్లో॥ దళస్నుహీశ్వానజిహ్వాపత్రస్నుక్సువిరేచనీ॥ ❋

టీక॥ దళస్నుహీ - శ్వానజిహ్వ - పత్రస్నుక్ - సువిరేచనీ యీ ౪న్ను ఆకుజెముడుపేళ్లు.

ఆకుజెముడుగుణము.

శ్లో॥ కఫగుల్మోదరహరంస్నుహీక్షీరంవిరేచనం । శాఖాస్ను
హీపయశ్చైవంసర్వక్రిమిగుదార్తిజిత్ । ఊనతద్గుణసం
యుక్తంకటుపత్రస్నుహీపయః ॥ ❋

తా॥ జెముడుపాలు కఫము, గుల్మము, ఉదరరోగము వీటినిబోగొట్టును. కోలజెముడుపాలు సమస్తమైన క్రిమిరోగములను, మూలములను బోగొట్టును. ఆకుజెముడుపాలు కారముగనుండుటయేగాక జెముడుపాలగుణములకంటె కొంచముతక్కువగుణములు గలదైయుండును.

సంబరేణు.

శ్లో॥ సాతళాసప్తళాసారివిద్రుమళావిమలామతా । బహుఫే
నాచర్మకాసాఫేనాదీప్తామరాళికా ॥ ❋

టీక॥ సాతళా - సప్తళా - సారీ - విద్రుమళా - విమలా - బహుఫేనా - చర్మకాసా - ఫేనా - దీప్తా - మరాళికా - యీ ౧౦న్ని సంబరేణుపేళ్లు.

సంబరేణుగుణము.

శ్లో॥ సాతళాచరసేతిక్తాకఫపిత్తత్రిదోషజిత్ । ప్లీహగుల్మో
దరంశోఫంపాండురోగంహరేత్పరం ॥ ❊

తా॥ సంబరేణు వగరుగనుండు. ఇదికఫము, పిత్తము, త్రిదోషములు, ప్లీహము, గుల్మము, మహోదరము, శోఫ, పాండురోగము, వీటిని నశింపంజేయు.

కాంచనక్షీరి.

శ్లో॥ క్షీరిణీకాంచనక్షీరీకటుపర్ణీతుకర్షణీ । తిక్తదుగ్ధాహైమ
వతీహిమదుగ్ధాహిమావతీ ॥ ❊

టీక॥ క్షీరిణీ - కాంచనక్షీరీ - కటుపర్ణీ - కర్షణీ - తిక్తదుగ్ధా - హైమవతీ - హిమదుగ్ధా - హిమావతీ యీ ౮ న్ని కాంచనక్షీరి పేళ్లు.

స్వర్ణక్షీరి.

శ్లో॥ స్వర్ణక్షీరీస్వర్ణదుగ్ధాసువర్ణక్షీరికాపిచ । హేమాహ్వాక
నకక్షీరీహిమక్షీరీచకాంచనీ । హేమాద్రిజాపీతదుగ్ధాస్వ
ర్ణబాధాసహామతా ॥ ❊

టీక॥ స్వర్ణక్షీరీ - స్వర్ణదుగ్ధా - సువర్ణక్షీరికా - హేమాహ్వా - కనకక్షీరీ - హిమక్షీరీ - కాంచనీ - హేమాద్రిజా - పీతదుగ్ధా - స్వర్ణబాధా - సహా యీ ౧౧ న్ను స్వర్ణక్షీరి పేళ్లు.

క్షీరిద్వయగుణము.

శ్లో॥ తిక్తాచకాంచనక్షీరీపిత్తక్రిమికఫాపహా । శోషణీదోషసం
ఘాతకండూకుష్ఠవిశోధనీ । వాతదోషప్రశమనీశ్వాసహృ
ద్రోగనాశినీ ॥ ❊

తా॥ క్షీరిద్వయము చేదుగనుండు. మఱియు నిది పిత్తము, క్రిమిరోగము, కఫము, త్రిదోషములు, దురద, కుష్ఠము, వాతదోషము, శ్వాసము, హృద్రోగము వీటిని నివర్తింపంజేయు. (మఱియునిది నీరును శోషింపజేయుగుణముగలదిగనుండు).



నల్లతెగడ.

శ్లో॥ శ్యామాత్రివృన్మాళవికామసూరావిదళాచసా । కాలా
ర్ధచంద్రాకాళిందీసుషేణాకాలమేషికా ॥ కాళిందీకాలవ
ల్లీచమయూరాతామ్రపుష్పికా । తథాకోశఫలాచైవచ
రటాచైషికాతథా ॥ కందూకాఖ్యామహాశ్యామానళికా
నింబకంటకా । బృహచ్ఛదామరుద్వేగోమాతాసానాగ
రాక్వచిత్ ॥ ❊

టీక॥ శ్యామా - త్రివృత్ - మాళవికా - మసూరా - విదళా - కాలార్ధచంద్రా - కాళిందీ - సుషేణా - కాలమేషికా - కాళిందీ - కాలవల్లీ - మయూరా - తామ్రపుష్పికా - కోశఫలా - చరటా - ఐషికా - కందుకాఖ్యా - మహాశ్యామా - నళికా - నింబకంటకా - బృహచ్ఛదా - మరుద్వేగా - మాతా - నాగరా - యీ ౨౪ న్ను నల్లతెగడ పేళ్లు.

నల్లతెగడగుణము.

శ్లో॥ త్రివృతాకటుతిక్తోష్ణాక్రిమిశ్లేష్మోదరజ్వరాన్। శోఫపాం
డ్వామయప్లీహగుల్మంహంతివిరేచనీ ॥ ❊

తా॥ నల్లతెగడ, కారముగను, చేదుగను, ఉష్ణముగనునుండు. మఱియునిది క్రిమిరోగము, శ్లేష్మము, ఉదరరోగము, జ్వరము, శోఫ, పాండురోగము, ప్లీహము, గుల్మము, వీటిని నశింపంజేయు. మఱియు నిది విరేచనకరముగనుండు.

తెల్లతెగడ.

శ్లో॥ శుక్లకేశీత్రిభండీస్యాత్కాకాక్షీసరళాత్రివృత్ । సర్వా
నుభూతిస్త్రిపుటాత్ర్యస్థాకుంభాప్రగంధినీ ॥ వ్యాఘ్రాద
నీనిసూత్రాచబకాక్షీక్షీరనాళికా ॥ ❊

టీక॥ శుక్లకేశీ - త్రిభండీ - కాకాక్షీ - సరళా - త్రివృత్ - సర్వానుభూతి - త్రిపుటా - త్ర్యస్థా - కుంభా - ప్రగంధినీ - వ్యాఘ్రాదనీ - నిసూత్రా - బకాక్షీ - క్షీరనాళికా - యీ ౧౪ న్ను తెల్లతెగడ పేళ్లు.

## తెల్ల తెగడగుణము.

శ్లో॥ కషాయామధురారూక్షావిపాకేకటుకామతా । కఫపిత్త
ప్రశమనీత్రివృచ్చానిలకోపినీ ॥ ❋

తా॥ తెల్ల తెగడ వగరుగను, మధురముగను, రూక్షముగను, పాకము వలన చేదుగనునుండు. మరియునిది కఫము, పిత్తము వీటిని నశింపంజేయుట యేగాక, అగ్నిదీపనమును సగా గలుగంజేయు.

## ఎఱ్ఱ తెగడ.

శ్లో॥ రక్తాన్యాపిచకాళిందీత్రిపుటాతామ్రపుష్పికా। కులవర్ణా
మసూరీచవ్యాకృతాననకాళికా॥ ❋

టీక॥ కాళిందీ - త్రిపుటా - తామ్రపుష్పికా - కులవర్ణా - మసూరీ - వ్యాకృతా - ఆసనకాళికా యీ ౭ న్ను ఎఱ్ఱతెగడపేళ్లు.

## ఎఱ్ఱ తెగడగుణము.

శ్లో॥ రక్తత్రివృత్తుమధురంరూక్షంవాతకరంమతం । తువరంచ
రసేతిక్తంకటుచోష్ణంచరేచకం । హితకృచ్ఛమలస్తంభం
గ్రహణీంచకఫోదరం । శోథపాండుక్రిమీన్‌ప్లీహజ్వరేపి
త్తకఫంతథా । వాతరక్తముదావర్తంహృద్రోగంచవినా
శయేత్ ॥ ❋

తా॥ ఎఱ్ఱతెగడ మధురముగను, రూక్షముగను, వగరుగను, చేదుగను, కారముగనునుండు. వాతమునుజేసును. ఉష్ణముగనుండును. విరేచనముజేయించును.హితముగనుండును. మఱియునిది మలస్తంభము, గ్రహణి, కఫోదరము, వాపు, పాండువు, క్రిములు, ప్లీహము, జ్వరము, పిత్తము, కఫము, వాతరక్తము, ఉదావర్తము, హృద్రోగము వీటిని నశింపంజేయు.

## పిన్నపాపర.

శ్లో॥ ఇంద్రేంద్రవారుణీంద్రాహ్వాచేంద్రవారావృషాదనీ। గవాద
నీక్షుద్రఫలావృషభాక్షీగవాక్ష్యపి । విటంకోటీసుతావీరా
తథాయకసుతామతా ॥ ❋



టీక॥ ఇంద్ర - ఇంద్రవారుణీ - ఇంద్రాహ్వా - ఇంద్రవారా - వృషాదనీ - గవాదనీ - క్షుద్రఫలా - వృషభాక్షీ - గవాక్షీ - విటంకోటీ - వీరా - కసుకా యీ౧౨న్ను పిన్నపాపరపేళ్లు.

## పిన్నపాపరగుణము.

శ్లో॥ ఇంద్రవారుణికాత్యుష్ణా రేచనీకటుకాతథా । క్రిమికుష్ఠ
వ్రణాన్‌దుష్టాన్‌హంతిసర్వోదరాణిచ॥శ్వాసకాసగ్రంథి
మేహమూఢగర్భకకామిలాః । ప్లీహానంశుష్కగర్భంచ
గళగండంవిషంతథా । ఆనాహవాతమపచీమామంవిద్ర
ధికంతథా। సర్వగుల్మానిపాండుంచనాశయేదితికీర్తితా॥

తా॥ పిన్నపాపర మిక్కిలి ఉష్ణముజేసును. విరేచనమునుజేయించును. కారముగనుండును. మఱియునిది క్రిములు,కుష్ఠువు, దుష్టవ్రణములు, సమస్తమైన ఉదరరోగములు, శ్వాసము, కాసము, గ్రంథులు, మేహము, మూఢగర్భము, కామిలలు, ప్లీహము, శుష్కగర్భము, గళగండము, విషము, అనాహవాతము, అపచి, ఆమరోగము, బల్లులు, సమస్తమైన గుల్మములు,పాండువు, వీటిని నశింపంజేయు.

## పెద్దపాపర.

శ్లో॥ అన్యేంద్రవారుణీప్రోక్తావిశాలాతుమహాఫలా। ఆత్మరక్షా
చిత్రఫలాత్రపుసీత్రపుసాచసా ॥ శ్వేతపుష్పాగవాక్షీచ
మృగోర్వాచమృగాదనీ । హస్తిదన్తీనాగదన్తీవారుణీ
గజచిర్భటా । కుంభకామరుసంభూతాచిత్రాదేవాచ
కీర్తితా॥ ❋

టీక॥ ఇంద్రవారుణీ - విశాలా - మహాఫలా - ఆత్మరక్షా - చిత్రఫలా - త్రపుసీ - త్రపుసా - శ్వేతపుష్పా - గవాక్షీ - మృగోర్వా - మృగాదనీ - హస్తిదన్తీ - నాగదన్తీ - వారుణీ - గజచిర్భటా - కుంభకా - మరుసంభూతా - చిత్రా - దేవా - యీ౧౯న్ను పెద్దపాపరపేళ్లు.

## పెద్దపాపరగుణము.

శ్లో॥కంఠరోగాపచిశ్వాసగుల్మప్లీహగరోదరాన్।మూఢగర్భా
సహారణీకుష్ఠదుష్టవ్రణాన్‌జయేత్ ॥ ❋

తా॥ పెద్దపాపర కంఠరోగము, అజీర్ణము, శ్వాసము, గుల్మము, ప్లీహము, విషము, మహోదరము, మూలరోగము, గర్భము, కుష్ఠము, దుష్టవ్రణములు వీటినినివర్తింపంజేయు.

పాపరకాయికూరగుణము.

శ్లో॥ తచ్ఛాకముష్ణంమధురంస్వాదుజాఠరదీపనం । వీర్యోష్ణం
బృంహణంబల్యంవిరేచనకరంగురు। నాశయేద్వాతపిత్తం
చగుల్మరోగంతథాజ్వరమ్ ॥ ❊

తా॥ పాపరకాయకూర ఉష్ణముగను, మధురముగను, రుచికరముగనుండును. అగ్నిదీపనముజేయును. ఉష్ణవీర్యముకలదిగనుండును. దేహమునకు పుష్టినిచ్చును బలకరముగనుండును. విరేచనమునుజేయించు, గురుత్వముజేయును. మరియునిది వాతపైత్యము, గుల్మము, జ్వరము వీటినినశింపంజేయు.

కలుక్రానుగు.

శ్లో॥ త్రాయమాణాకృతత్రాణాత్రాయంతీత్రాయమాణకా।
బలభద్రోబలోదేవోవార్షికంగిరిసానుజః । మాంగల్యా
భద్రనామాచశుకాభాభయనాశనీ ॥ ❊

టీక॥ త్రాయమాణా - కృతత్రాణా - త్రాయంతీ - త్రాయమాణకా - బలభద్ర - బల - దేవ - వార్షిక - గిరిసానుజ - మాంగల్యా - భద్రనామా - శుకాభా - భయనాశనీ - యీ౧౩ కలుక్రానుగు పేళ్లు.

కలుక్రానుగుగుణము.

శ్లో॥ త్రాయమాణారసేతిక్తా కషాయామధురాన్వితా। కఫ
పిత్తహరాజ్ఞేయాకుష్ఠరక్తహరామతా ॥ ❊

తా॥ కలుక్రానుగు చేదుగను, వగరుగను, మధురముగనునుండును. మరియునిది కఫము, పిత్తము, పొత్తికడుపునొప్పి, రక్తదోషము, వీటినినివర్తింపంజేయు.

ప్రస్తుకాంతరే.

శ్లో॥ త్రాయమాణాసరాపిత్తజ్వరశ్లేష్మాస్రశూలజిత్। గుల్మం
జ్వరంఛర్దికాంచక్షయంగ్లానింతృషాంవిషం। హృద్రోగం
రక్తపిత్తంచసుర్చామానంవినాశయేత్ ॥ ❊



తా॥ కలుక్రానుగు వేగముకలదిగనుండును. మరియునిది పిత్తజ్వరము, శ్లేష్మము, రక్తదోషము, శూల, గుల్మము, జ్వరము, వాంతి, క్షయము, బడలిక, దప్పి, విషదోషము, హృద్రోగము, రక్తపిత్తము, మూలశంక వీటినిబోగొట్టును.

ఈశ్వరి

శ్లో॥ ఈశ్వరీనాగదమనీకౌమారీసర్పగంధికా।నాగాహ్వాదమనీ
నాగగంధాభుజగపర్ణినీ॥ యవతిక్తాశంఖినీతుదృఢపాదా
విసర్పిణీ । నకులీచాక్షుపీడాచచిత్రమూలామహేశ్వరీ ।
శాంతిశ్శివకుమారీచఈశానీదేవదుందుభిః ॥ ❊

టీక॥ ఈశ్వరీ - నాగదమనీ - కౌమారీ - సర్పగంధికా - నాగాహ్వాదమనీ - నాగగంధా - భుజగపర్ణినీ - యవతిక్తా - శంఖినీ - దృఢపాదా - విసర్పిణీ - నకులీ - అక్షుపీడా - చిత్రమూలా - మహేశ్వరీ - శాంతి - శివకుమారీ - ఈశానీ - దేవదుందుభి యీ౨౦న్ని ఈశ్వరిపేళ్లు.

ఈశ్వరిగుణము.

శ్లో॥ ఈశ్వరీకటుతిక్తోష్ణాగురుస్నిగ్ధావిశోధనీ। త్రిదోషశమనీకుష్ఠస్వాయథూదరనాశినీ ॥ ❊

తా॥ ఈశ్వరి కారముగను చేదుగను, ఉష్ణముగను, గురువుగను, స్నిగ్ధముగను, మలశుద్ధికరముగనునుండును. మరియునిది త్రిదోషములు, కుష్ఠము, వాపు, మహోదరము, వీటినినశింపంజేయు.

ప్రస్తుకాంతరే.

శ్లో॥ ఈశ్వరీకటుతిక్తోష్ణావాతశ్లేష్మకృమీన్జయేత్ । గుల్మో
దరాశ్మరీకుష్ఠవిబంధాధ్మానకానిచ ॥ త్రిదోషశమనీవ
ణ్యాలూతాసర్పవిషాపహా । భూతబాధాంరాక్షసీనాం
పీడాంచైవవినాశయేత్ ॥ ❊

తా॥ ఈశ్వరి కారముగను చేదుగనునుండును. కాకజేయును. మరియునిది వాతము, శ్లేష్మము, క్రిములు, గుల్మము, ఉదరము, అశ్మరి, కుష్ఠువు, మలబంధము, కడుపుబ్బరము, త్రిదోషములు వీనినిబోగొట్టును. శరీరమునకుమం

చికాంతినిగలుగంజేయు. లూతవ్రణము, సర్పవిషము, భూతములవలనిభయము, రాక్షసబాధ వీటినిబోగొట్టును.

### ఊడుగ.

శ్లో॥ అంకోలోంకోలకోంకోలీనిర్దిష్టోదీర్ఘమూలకః । పీతసార
స్తామ్రఫలోగంధపుష్పోనికోచకః। కఠోరమల్లికాగ్రాహీ
వామనోలంబపర్ణకః ॥ *

టీక॥ అంకోల - అంకోలక - అంకోలీ - దీర్ఘమూలక - పీతసార - తామ్రఫల - గంధపుష్ప - నికోచక - కఠోరమల్లికా - గ్రాహీ - వామన - లంబపర్ణక యీ౧౨న్ను ఊడుగపేళ్లు.

### ఊడుగగుణము.

శ్లో॥ అంకోలస్స్నిగ్ధరూక్షోష్ణః కఫరక్తాతిసారజిత్ । వానరాఖు
విషంహంతిక్రిమికుష్ఠవ్రణాపహః । శ్రేష్ఠంపిత్తవికారేషు
యోజ్యమేతద్విరేచనం ॥ *

తా॥ ఊడుగ స్నిగ్ధముగను, రూక్షముగను, ఉష్ణముగనునుండును. మఱియునిది కఫము, రక్తదోషము, అతిసారము, వానరవిషము, పందికొక్కువిషము, క్రిమిరోగము, కుష్ఠము, వ్రణము, వీట్లనునశింపజేయు. మఱియు పిత్తవికారములయందు విరేచనమునకు దీనిని సేవించుట మిగులశ్రేష్ఠము.

### ఉత్తరేణి.

శ్లో॥ అపామార్గస్తుశిఖరీప్రత్యక్పుష్పీమయూరకః। అధశ్శల్యో
ధకిణిహీదుర్గ్రహఃఖరమంజరీ ॥ సఏవోక్తఃశైఖరికోమ
ర్కటీదూరవిగ్రహః । ప్రత్యక్ శ్రేణీపక్రశిలఃకూటోమర్క
టపిప్పలీ। ధామార్గవోఘోంటాకుఃకుబ్జకస్థూలమంజరీ॥

టీక॥ అపామార్గ - శిఖరీ - ప్రత్యక్పుష్పీ - మయూరక - అధశ్శల్య - కిణిహీ - దుర్గ్రహ - ఖరమంజరీ - శైఖరిక - మర్కటీ - దూరవిగ్రహ - ప్రత్యక్ శ్రేణీ - పక్రశిత - కూట - మర్కటపిప్పలీ - ధామార్గవ - ఘోంటాకు - కుబ్జక - స్థూలమంజరీ - యీ౧౯న్ను ఉత్తరేణిపేళ్లు.



### ఉత్తరేణిగుణము.

శ్లో॥ అపామార్గఃకటుస్తిక్తఃకఫఘ్నఃశీఘ్రరేచనః । సిధ్మోద
రార్శశ్వయథుఃకండూశూలారుచింజయేత్ ॥ *

తా॥ ఉత్తరేణి కారముగను, చేదుగనునుండును. మఱియునిది కఫము, సిధ్మము, మహోదరము, అర్శస్సు, వాపు, దురద, శూల, అరుచి, వీటిని నివర్తింపజేయు. మఱియునిది శీఘ్రముగ విరేచనమును గలుగజేయు.

### జ్యోతిష్మతి.

శ్లో॥ జ్యోతిష్మతీతుకటుభీసూక్ష్మపర్ణాలతాపిచా । ఉపాణికా
చాగ్నిభాసాలవణోక్తాచధూమలా । లవణీకింశుకావే
గాకాకాదనిత్రిపర్ణ్యపి । పీతతైలావిషస్వర్ణీకుకుందరీకు
కూణికా ॥ *

టీక॥ జ్యోతిష్మతీ - కటుభీ - సూక్ష్మపర్ణా - లతా - ఉపాణికా - అగ్నిభాసా - లవణా - ధూమలా - లవణీ - కింశుకా - వేగా - కాకాదనీ - త్రిపర్ణీ - పీతతైలా - విషస్వర్ణీ - కుకుందరీ - కుకూణికా - యీ౧౭న్ను జ్యోతిష్మతిపేళ్లు.

### జ్యోతిష్మతీగుణము.

శ్లో॥ కంగుణీకటుతిక్తోష్ణాకఫఘ్నీచవిరేచనీ। విసర్పింశ్వయథుం
పాండుంజలోదరభగందరౌ । శోషనేత్రశిరోరోగాన్ క్షపీ
నసంపవనంహరేత్ ॥ *

తా॥ జ్యోతిష్మతి కారముగను, చేదుగను, ఉష్ణముగనునుండును. మఱియునిది కఫము, విసర్పి, వాపు, పాండువు, జలోదరము, భగందరము, శోషి, నేత్రరోగము, శిరోరోగము, పీనస, వాతము, వీటిని నివర్తింపజేయు. మఱియునిది విరేచనమునకు యోగ్యముగనుండును.

### పెద్దజ్యోతిష్మతి.

శ్లో॥ తేజస్వినీతేజవతీతేజాహ్వాతేజనీతిచ । అశ్వఘ్నీవల్కలా
గ్నిచపారిజాతామహాజనీ । పారావతపదావర్ణ్యాల
తాకంగణికాపిచ ॥ *

టీక॥ తేజస్వినీ - తేజవతీ - తేజాహ్వా - తేజనీ - అశ్వఘ్నీ - వల్కలాగ్నీ - పారిజాతా - మహౌజసీ - పారావతపదా - వర్ణ్యా - లతా - కంగణికా యీ ౧౨ న్ను పెద్దజ్యోతిష్మతిపేళ్లు.

పెద్దజ్యోతిష్మతీగుణము.

శ్లో॥ తేజస్వినీకఫశ్వాసకాసశూలామవాతజిత్ । పాచన్యుష్ణా
కటు స్తిక్తారుచివహ్నిప్రదీపనీ ॥ ❋

తా॥ పెద్దజ్యోతిష్మతి కఫము, శ్వాసము, కాసము, శూల, ఆమవాతము వీటిని బోగొట్టును. జీర్ణము, కాక వీటిని జేసును. కారముగను, చేదుగనునుండును, రుచి, అగ్నిదీప్తి వీటిని వృద్ధిపరచును.

దుంపరాస్న.

శ్లో॥ రాస్నాయుక్తరసారస్యాశ్రేయసీరసనావసా ॥ సుగంధ
మూలాతిరసారమ్యాచసువరామతా। నాకులీసురసాగం
ధాసుగంధాగంధనాకులీ । సురభీసర్వగంధాచగంధా
ఢ్యాగంధచారిణీ ॥ ❋

టీక॥ రాస్నా - యుక్తరసా - రస్యా - శ్రేయసీ - రసనా - రసా సుగంధమూలా - అతిరసా - రమ్యా - సువరా - నాకులీ - సురసా - గంధా - సుగంధా - గంధనాకులీ - సురభీ - సర్వగంధా - గంధాఢ్యా - గంధచారిణీ - యీ ౧౯ న్ని దుంపరాస్నపేళ్లు.

దుంపరాస్నగుణము.

శ్లో॥ రాస్నాతిక్తాకటూష్ణాచశ్లేష్మశ్వాసానిలాపహా । శోఫో
దరార్శశ్శమనీగుల్మవిద్రధికాసజిత్॥ ❋

తా॥ దుంపరాస్నము చేదుగను, కారముగను, ఉష్ణముగను నుండును. ఇది శ్లేష్మము, శ్వాసము, వాతము, వాపు, మహోదరము, అర్శస్సు, గుల్మము, విద్రధి, కాసము వీట్లను నశింపజేయు.

పుస్తుకాంతరే.

శ్లో॥ రాస్నామపాచనీతిక్తాగురూష్ణాశ్లేష్మవాతజిత్ । శోఫ
శ్వాససమీరాస్రవాతశూలోదరాపహా । వాతరక్తంవి



షంహిక్కాంకాసంచవిషమజ్వరం। జ్వరంకంపంచోదరం
చసర్వాన్వాతాంస్తునాశయేత్ ॥ రాస్నాతుత్రివిధా
ప్రోక్తామూలంపత్రంతృణంతథా । జ్ఞేయామూలదళౌ
శ్రేష్ఠౌతృణరాస్నాతుమధ్యమా॥ ❋

తా॥ దుంపరాస్నము ఆమమును, జీర్ణమును జేయును. చేదుగనుండును, గురుత్వము, కాక వీటిని జేసును మఱియునిది శ్లేష్మవాతము, వాపు, శ్వాసము, వాతము, రక్తదోషము, వాతశూల, ఉదరరోగము, వాతరక్తము, విషము, ఎక్కిళ్లు, కాసము, విషమజ్వరము, జ్వరము, శరీరమువణుకుట, ఉదరము, సమస్తమైనవాతములు, వీటిని నశింపజేయు. ఈదుంపరాస్నము వేరురూపము ఆకులరూపము కాడలరూపము గలదియనమూడువిధములుగనుండు. వానిలో వేరురూపము ఆకులరూపముగల దుంపరాస్నము శ్రేష్ఠము. కాడలరూపము గలదుంపరాస్నము మధ్యమము.

పెన్నేరు.

శ్లో॥ అశ్వగంధావాజిగంధాకంబుకాశ్వావరోహకా । వరా
హకర్ణీతురగీబల్యావాజీకరీస్మృతా । వరాగాత్రకరీపుణ్యా
కుష్ఠగంధాచపీవరీ ॥ ❋

టీక॥ అశ్వగంధా - వాజిగంధా - కంబుకా - అశ్వా - అవరోహకా - వరాహకర్ణీ - తురగీ - బల్యా - వాజీకరీ - వరా - గాత్రకరీ - పుణ్యా - కుష్ఠగంధా - పీవరీ - యీ ౧౪ న్ను పేన్నేరుపేళ్లు.

పెన్నేరుగుణము.

శ్లో॥ అశ్వగంధాకషాయోష్ణాతిక్తావాతకఫాపహా । విషవ్రణ
క్షయాన్హంతికాంతివీర్యబలప్రదా ॥ ❋

తా॥ పెన్నేరువగరుగను, ఉష్ణముగను, చేదుగనునుండును. ఇదివాతము, కఫము, విషము, వ్రణము, క్షయము, వీటిని బోగొట్టుటయేగాక దేహమునకు కాంతి, వీర్యము, బలము, వీటినిగలుగంజేయు.

## పెద్దపెన్నేరు.

శ్లో॥ పారిజాతాచభూవల్లీమాయావాజీబలాబలీ । స్థౌల్యదా
మాసురీమాంసీమేదస్వీరుక్మణీహారీ ॥ ❋

టీక॥ పారిజాతా - భూవల్లీ - మాయావాజీ - బలా - బలీ - స్థౌల్యదా - ఆసురీ - మాంసీ - మేదస్వీ - రుక్మణీ - హారీ యీ ౧౧ న్ను పెద్దపెన్నేరుపేళ్లు.

## పెద్దపెన్నేరుగుణము.

శ్లో॥ హారీబలకరీవృష్యాక్షయపాండువిసర్పజిత్ । జ్వరమారు
తపిత్తఘ్నీరక్తశూలామయాన్ జయేత్ ॥ ❋

తా॥ పెద్దపెన్నేరుక్షయము, పాండువు, విసర్పిరోగము, జ్వరము, వాతము, పిత్తము, రక్తదోషము, శూల, వీటిని నివర్తింపంజేయుటయేగాక దేహమునకు బలకారిగను, వీర్యవృద్ధికరముగనునుండు.

## తెల్లగలిజేరు.

శ్లో॥ పునర్నవా శ్వేతమూలాపృథ్వీకోదీర్ఘపత్రకః॥ విషాదీదీర్ఘ
వర్షాభూఃపునర్భ్వామండలచ్ఛదా॥ ❋

టీక॥ పునర్నవా - శ్వేతమూలా - పృథ్వీక - దీర్ఘపత్రక - విషాదీ దీర్ఘవర్షాభూః - పునర్భ్వః - మండలచ్ఛదా. యీ ౮ న్ని తెల్లగలిజేరుపేళ్లు.

## తెల్లగలిజేరుగుణము.

శ్లో॥ పునర్నవాసరాతిక్తారూక్షోష్ణామధురాకటుః । హృద్యా
శోఫంకఫంవాతంకాసమర్శంవ్రణంహరేత్ । పాండూన్
విషోదరంశూలంహృద్రోగోరఃక్షతాపహా। ఘృతేనమూ
లకంచాస్యాహ్యంజితంహంతిపుష్పకం । మధునాసహ
మూలంతుహ్యంజితంస్రావనాశనం । అంజితంమారకా
వరసైర్నేత్రకండూనివారణం । జలేనగోశ్నకృత్తాచపిప్ప
ల్యాచాంజితంయదా । రాత్ర్యాంధ్యనశ్యతేతేనచోష్ణఃప
ర్ణరసస్స్మృతః । తచ్ఛాకస్తు వరస్తిక్తోరూక్షోవాతంకఫం



హరేత్ । శ్వాసకాసోదరవిష పాండుగుల్మక్షయార్శ
కాన్ । అగ్నిదీప్తికరశ్శ్లేషహారోరేచనకస్స్మృతః॥ ❋

తా॥ తెల్లగలిజేరు వేగముగలదిగను, చేదుగను, తాపమునిచ్చునదిగనునుండు. మిక్కిలికాకజేయును. ఇదిమధురముగను, కారముగనునుండు. హృదయమునకు మేలుజేయును. మఱియు నిది వాపు, కఫము, వాతము, కాసము, మూలశంక, వ్రణములు, పాండువు, విషము, ఉదరరోగము, శూల, హృద్రోగము, ఉరఃక్షతము, వీటిన్నిబోగొట్టునట్టు. దీనివేరును నేతిలోచాది అంజనము వేసినకంటిపూలుహరించును. తేనెలోచాది అంజనమువేసినకంటిలోనీరుకారుటమానును, గుంటుగలగరాకురసములోచాది అంజనమువేసిన కంటిదురదమానును. ఆవుపంచితము, పేడపిటితోగాని, పిప్పలితోగానినూరి అంజనమువేసినమనుష్యులకు రేచీకటిమానును. దీనియాకురసము, మిక్కిలిఉష్ణముజేయును. దీనికూరవెగటుగను చేదుగనునుండు. తాపమునిచ్చును. మఱియు నిది వాతము, కఫము, శ్వాసము, కాసము, ఉదరరోగము, విషపాండువు, గుల్మము, క్షయము, అర్శస్సు, వాపువీటిన్ని నివర్తింపంజేయు. అగ్నిదీపనముజేయును. విరేచనము జేయించును.

## ఎఱ్ఱగలిజేరు.

శ్లో॥ పునర్నవారుణాతిక్తారక్తపుష్పాకటిల్లకా । క్రూరకఃక్షు
ద్రవర్షాభూర్వర్ష కేతుశ్శివాటికా ॥ ❋

టీక॥ తిక్తా - రక్తపుష్పా - కటిల్లకా - క్రూరకః - క్షుద్రవర్షాభూః - వర్షకేతు - శివాటికా యీ ౭ న్ను ఎఱ్ఱగలిజేరుపేళ్లు.

## ఎఱ్ఱగలిజేరుగుణము.

శ్లో॥ పునర్నవారుణాతిక్తాకటుపాకాహిమాలఘుః । వాత
లాగ్రాహిణీపాండురక్తపిత్తవినాశినీ । శోఫానిలవ్రణశ్లే
ష్మహరారుచ్యారసాయనీ ॥ ❋

తా॥ ఎఱ్ఱగలిజేరు చేదుగను, పాకమువలన కారముగను, శీతలముగను, చులకనగనునుండు. వాతమునుజేయును. మలమును బంధించును. మఱి

యునిది పాండువు, రక్తపిత్తము, వాపు, వ్రణములు, శ్లేష్మము వీటినినశింపఁ జేయుటయేగాక రుచికరముగను, ఆయురారోగ్య వృద్ధికారిగనునుండు.

నల్లగలిజేరు.

శ్లో॥ అన్యాపునర్నవానీలాశ్యామానీలపునర్నవా । కృష్ణాఖ్యా
నీలవర్షాభూర్నీలిన్యాఖ్యాభిదారికా॥ *

టీక॥ నీలా - శ్యామా - నీలపునర్నవా - కృష్ణాఖ్యా - నీలవర్షాభూః - నీలిన్యాఖ్యా - భిదారికా - యీ ౭ న్ను నల్లగలిజేరుపేళ్లు.

నల్లగలిజేరుగుణము.

శ్లో॥ నీలాపునర్నవాతిక్తాకటూష్ణాచరసాయనీ । హృద్రోగ
పాండుశ్వయథుశ్వాసవాతకఫాపహా॥ *

తా॥ నల్లగలిజేరు చేదుగను, కారముగను, ఉష్ణముగను, బలకారిగను నుండు. మఱియునిది హృద్రోగము, పాండువు, వాపు శ్వాసము, వాతము, కఫము, వీటినినశింపఁజేయు.

ములుగోరింట.

శ్లో॥ సైరేయకస్సహచరస్సైరికశ్చసహాచరః । తిండీచసస్సైర్య
కశ్చైవమృదుపుష్పకఏవచస్వర్ణపుష్పఃకింకిరాతఃకుమారీ
తరణిః స్తథా। పీతోరక్తశ్చనీలశ్చకుసుమైస్తంవిభావయేత్।
పీతఃకురంటకోజ్ఞేయారక్తఃకురువకస్మృతః। నీలశ్చార్తగ
ళోదంస్యీచాణక్యోదనపాక్యపి॥ *

టీక॥ సైరేయక - సహచర - సైరిక - సహాచర - తిండీ - సైర్యక - మృదుపుష్పక - స్వర్ణపుష్ప - కింకిరాత - కుమారీ - తరణీ యీ ౧౧ న్ను ములుగోరింటపేళ్లు. ఇదిపచ్చని పూలతోఁగూడియుండిన కురంటకమనియు, ఎఱ్ఱనిపూలతోఁగూడియుండిన కురువకమనియు - నల్లనిపూలతోఁగూడియుండిన ఆర్తగళమనియు - దంసియనియు - చాణక్యమనియు - ఓదనపాకీయనియుఁ జెప్పంబడు.

ములుగోరింటగుణము.

శ్లో॥ సైరేయకోహిమస్తిక్తశ్శోఫతృష్ణావిదాహనుత్। వాతశో
ణితకాసఘ్నశ్వాసశూలజ్వరాన్జయేత్ । కేశ్యోవృష్య
శ్చబల్యశ్చత్రిదోషశమనోమతః॥ *



తా॥ ములుగోరింట శీతలముగను చేదుగనునుండు. మఱియునిది, వాపు, దప్పి, తాపము, వాతము, రక్తదోషము, కాసము, శ్వాసము, శూల, జ్వరము, త్రిదోషములు, వీటినినివారింపఁజేయుటయేగాక కేశ్య వీర్య బలవృద్ధికరముగనుండు.

ముత్తవపులగము.

శ్లో॥ బలాచాతిబలాజ్ఞేయాః వాట్యపుష్పీవికంకతః। రుష్యప్రోక్తా
రుష్యగంధాసైవభూతిఫలామతా। వాట్యాయనీచసాప్రో
క్తాభారద్వాజీసుపర్ణికా। భద్రాదనీసమంగాచకచ్చురా
కంటకీతిచా।మహాసహాశీతపూరాసహాసైవప్రకీర్తితా॥

టీక॥ బలా - అతిబలా - వాట్యపుష్పీ - వికంకత - రుష్యప్రోక్త - రుష్యగంధా - భూతిఫలా - వాట్యాయనీ - భారద్వాజీ - సుపర్ణికా - భద్రాదనీ - సమంగా - కచ్చురా - కంటకీ - మహాసహా - శీతపూరా - సహా - యీ ౧౭ న్ను ముత్తవపులగముపేళ్లు.

పెద్దముత్తవపులగము.

శ్లో॥ బలాభద్రాదనీవాటీసమంగాఖరయష్టికా । మహాసమం
గాదనికాశీతపాకోదనాహ్వయా। శీతవారాచవాతఘ్నీ
విజలాజలకేళికా । వాట్యాయనీప్రభార్యాచనిష్పీవాట్యా
లకస్తథా। మహాబలావర్షపుష్పీతథావాద్యాలకస్మృతః।
సహదేవాదేవసహాపీతపుష్పీబృహద్బలా గంధవల్లీమహా
గంధామంగల్యార్తప్రసాదనీ॥ *

టీక॥ బలా - భద్రాదనీ - వాటీ - సమంగా - ఖరయష్టికా - మహాసమంగా - ఓదనికా - శీతపాకీ - ఓదనాహ్వయా - శీతవారా - వాతఘ్నీ - విజలా - జలకేళికా - వాట్యాయనీ - ప్రభార్యా - నిష్పీ - వాట్యాలక - మహాబలా - వర్షపుష్పీ - వాద్యాలక - సహదేవా - దేవసహా - పీతపుష్పీ - బృహద్బలా - గంధవల్లీ - మహాగంధా - మంగల్యా - ఆర్తప్రసాదనీ యీ ౨౮ న్ను పెద్దముత్తవపులగము పేళ్లు.

బలాద్వయగుణము.

శ్లో॥ మహాబలాబలాస్నిగ్ధాస్స్వాదువృష్యాత్రిదోషజిత్ । రక్త
పిత్తామయాన్హంతి తేజోవర్ధనఇత్యపి ॥ ❋

తా॥ ముత్తవపులగము, పెద్దముత్తవపులగము ఇవి జిగటగను,రుచికర
ముగనునుండు. మఱియునిది త్రిదోషములు, రక్తపిత్తము వీటినినివర్తింపం
జేయుటయేగాక వీర్యవృద్ధి, తేజస్సు. వీటినిసగాగలుగంజేయు.

జిబిలిక.

శ్లో॥ గాంగేరుకీనాగబలాసరగంధినికాచసా। విశ్వేదేవాతథా
రిష్టాఘంటాహ్వాస్వాంగవేధుకా । దేవదండోత్పలాకా
లామంగల్యార్థప్రసాదనీ । వర్షపుష్పీమహాగంధామతా
గోరక్షతండులా ॥ ❋

టీక॥ గాంగేరుకీ - నాగబలా - సరగంధినికా - విశ్వేదేవా - అరిష్టా-
ఘంటాహ్వా - స్వాంగవేధుకా - దేవదండ - ఉత్పలా - కాలా - మంగల్యా-
అర్థప్రసాదనీ - వర్షపుష్పీ - మహాగంధా - గోరక్షతండులా - యీాగ్నిన్ను
జిబిలికపేళ్లు.

బలాత్రయగుణము.

శ్లో॥బలాత్రయంవృష్యబలప్రదంచరక్తాతిసారంవమథుంవిషంచ।
వాతాతిరక్తజ్వరశూలమరోచికంచ శోఫప్రమేహామధికం
విషమంనిహంతి ॥ ❋

తా॥ మూడువిధములగు ముత్తవపులగము రక్తదోషము, అతిసారము,
వాంతి, విషము, వాతము, మిగులరక్తము స్రవించుట, జ్వరము, శూల, అ
రుచి, శోఫ, ప్రమేహము, విషమజ్వరము వీటినినివర్తింపంజేయుటయేగాక,
వీర్యము, బలము వీటినివృద్ధిపరచును.

బలుసు.

శ్లో॥ బలాకాతిబలాభారవాజీస్యాద్వృత్తగంధినీ ॥ ❋

టీక॥ బలాకా అతిబలా - భారవాజీ - వృత్తగంధినీ యీా ర న్ను
బలుసుపేళ్లు.



బలాచతుష్టయగుణము.

శ్లో॥ బలాచతుష్టయంశీతంమధురంబలకాంతికృత్। స్నిగ్ధంగ్రా
హిసమీరాస్రపిత్తాస్రక్షతనాశనం । ఆసాంబృహద్బలా
కృచ్ఛ్రంహంతివాతానులోమనీ । గుర్వీనాగబలావృష్యా
విశేషాద్రక్తపిత్తజిత్ । బల్యారసాయనీపుంస్త్వవర్ధినీ
బృంహణీతథా । తస్యాఫలంహిమంస్వాదుస్తంభనంగు
రులేఖనం । విబంధాధ్మానజననంరక్తపిత్తవివర్ధనమ్॥

తా॥ ముత్తవపులగము, పెద్దముత్తవపులగము, జిబలిక,బలుసు అను
నీనాల్గును శీతలముగను, మధురముగను, శరీరమునకుబలము, కాంతి వీటిని
గలుగజేయునదిగను, జిగటగను, మలబద్ధకారిగనునుండు. ఇది వాతరక్త
ము, పిత్తరక్తము, గాయము వీటినినశింపంజేయు. మఱియు యీనాలుగు
లో పెద్దముత్తవపులగము, మూత్రకృచ్ఛ్రరోగమును బోగొట్టును. వాతము
నకు అనులోమగమనమును గలుగంజేయు. జిబిలిక గురుత్వమునుజేసును.
వీర్యమునువృద్ధిజేయును. విశేషముగ రక్తపిత్తమునుబోగొట్టును, బలము
నిచ్చును మఱియునిది ఆయురారోగ్యములు, పుంసత్వము వీటినివృద్ధిజేసును.
శరీరమునకు పుష్టినిచ్చును. ముత్తవపులగపుపండ్లు శీతలముగను, రుచిగను
నుండు. మఱియునిది శరీరస్తంభనము, గురుత్వము, లేఖనము మలబద్ధము
ఆధ్మానము వీటినిగలుగంజేయుటయేగాక రక్తపిత్తమును వృద్ధిపరచును.

గొంతెమగొమరు.

శ్లో॥ ప్రసారిణీసుప్రసరాసరణీసారణీచసా । చారుపర్ణీ రాజ
బలాభద్రపర్ణీ ప్రతారిణీ ॥ ❋

టీక॥ ప్రసారిణీ - సుప్రసరా - సరణీ - సారణీ - చారుపర్ణీ- రాజ
బలా - భద్రపర్ణీ - ప్రతారిణీ - యీారన్ని గొంతెమగొరుపేళ్లు.

గొంతెమగొమరుగుణము.

శ్లో॥ ప్రసారిణీగురుస్తిక్తా వీర్యేచోష్ణాప్రకీర్తితా । ఉపయు
క్తాఖిలాన్హంతిరోగాన్వాతసముద్భవాన్॥ ❋

తా॥ గొంతెమగొమరుగురువుగను, చేదుగను, ఉష్ణవీర్యము గలదిగను నుండు. దీనిని సేవించినసమస్తవాతజరోగములను నశింపఁజేయు.

### పిల్లిపీచర.

శ్లో॥ శతావరీశతపదీపీవరందీవరీవరా । రుశ్యప్రోక్తాద్వీపిశత్రు
ర్ద్వీపికాధరకంటకా॥ *

టీక॥ శతావరీ - శతపదీ - పీవరందీ- వరీ - వరా- రుశ్యప్రోక్తా-ద్వీపిశత్రు - ద్వీపికా - అధరకంటకా - యీ౯న్ని పిల్లిపీచరపేళ్లు.

### పిన్నపీచర.

శ్లో॥ సహస్రవీర్యాభీరుశ్చతుంగినీబహుపుత్రికా । మహాపురుష
దంతాచశతాయుశ్చోర్ధ్వకంటకః । శతమూలీశతాహ్వా
చస్వాదురస్యామహోదరీ । సూక్ష్మపత్రాశ్మశల్యాచతథా
నారాయణీజటా । గోరక్షతండులామూలావరావృక్ష
రుహాచసా॥ *

టీక॥ సహస్రవీర్యా - భీరు - తుంగినీ - బహుపుత్రికా - మహాపురుషదంతా - శతాయుః - ఊర్ధ్వకంటక - శతమూలీ- శతాహ్వా - స్వాదురస్యా-మహోదరీ - సూక్ష్మపత్రా - అశ్మశల్యా - నారాయణీ - జటా - గోరక్షతండులా - మూలా - వరా - వృక్షరుహా - యీ౧౯న్ని పిన్నపీచరపేళ్లు.

### పీచరద్వయగుణము.

శ్లో॥ శతావరీరసేతిక్తారక్తపైత్త్యాతిసారజిత్ । ప్రమేహశమ
నీవృష్యాహ్యానిలానలకోపహా। యక్ష్మాణంకృశతాంహన్తి
భ్రమమూర్చ్ఛాదితాపనుత్ ॥ *

తా॥ పిల్లిపీచర, పిన్నపీచర ఇవి చేదుగనుండును. మఱియు నివి రక్తపైత్త్యము, అతిసారము, ప్రమేహము,వాతము, ఉష్ణప్రకోపము,క్షయము, కృశత్వము, భ్రమము, మూర్చాదులు, తాపము వీట్లను నశింపఁజేయుటయే గాక వీర్యవృద్ధికరముగనుండు.

### తెల్లాముదము.

శ్లో॥ ఏరండస్తరుణశ్శుక్లశ్చిత్రోగంధర్వహస్తకః । పంచాంగు
ళోవర్ధమానోహ్యామండోదీర్ఘదండకః। రుచకశ్చిత్రకశ్చ



చంచుఃపత్రీవిడంబకః । ఉరుబూకోవృద్ధవహోగంధ
ర్వోఘనవల్లభః ॥ *

టీక॥ ఏరండ - తరుణ - శుక్ల - చిత్ర-గంధర్వహస్తక- పంచాంగుళ-వర్ధమాన - ఆమండ - దీర్ఘదండక - రుచక - చిత్రక - చంచు - పత్రీ- విడంబక - ఉరుబూక - వృద్ధవహ - గంధర్వ - ఘనవల్లభ - యీ౧౮న్ని తెల్లాముదము పేళ్లు.

### ఎఱ్ఱాముదము.

శ్లో॥ రక్తైరండోహస్తికర్ణోవ్యాఘ్రోవ్యాఘ్రతరోరుబుః। ఉరు
బూకోహస్తికర్ణీచుంచురుత్తానపత్రకః ।వ్యాడంబకోవ్యా
ఘ్రపుచ్ఛోరుచకోవాతనాశనః । వైడంబకోదీర్ఘవృంతో
రుబురేరండఉచ్యతే ॥ *

టీక॥ రక్తైరండ - హస్తికర్ణ - వ్యాఘ్ర - వ్యాఘ్రతర-ఉరుబు - ఉరుబూక-హస్తికర్ణీ - చుంచు- ఉత్తానపత్రక - వ్యాడంబక - వ్యాఘ్రపుచ్ఛ - రుచక- వాత నాశన - వైడంబక - దీర్ఘవృంత - రుబు - ఏరండ - యీ౧౭న్ను ఎఱ్ఱాముదము పేళ్లు.

### ఏరండద్వయగుణము.

శ్లో॥ ఏరండోపిరసేతిక్తోగురూష్ణోనిలనాశనః । గుల్మాక్షిలగు
దావర్తవస్తిశూలాంత్రవృద్ధిజిత్॥ తైలంకషాయపేష్యై
శ్చసక్షీరంసాధితంజయేత్ । వాతశోణితమర్శాంసిజ్వర
మున్మాదమర్దితం। కట్యూరుపార్శ్వపృష్ఠార్తిశోషంశోఫం
సవేపథుం॥ *

తా॥ తెల్లాముదము, ఎఱ్ఱాముదము చేదుగను, గురువుగను, ఉష్ణముగనునుండు. మఱియునివి వాతము, గుల్మము, అక్షిరోగము, గుదరోగము, ఉదావర్తరోగము, పొత్తికడుపునొప్పి, అంత్రవృద్ధి (అనగా పేగులుబ్బుట) వీటిని నివర్తింపఁజేయు. మఱియు ఆముదమును కషాయముతోగాని,కల్కముతోగాని, పాలతోగాని సేవించిన వాతము, రక్తదోషము, అర్శస్సు, జ్వరము, ఉన్మాదము, అర్దితవాతము, కటిప్రదేశము, తొడ, ప్రక్కలు, వీపు వీటియందునొప్పి, శోష, శోఫ, వణుకు వీట్లను నశింపఁజేయు.

పుస్తకాంతరే.

శ్లో॥ ఏరండయుగ్మంమధురముష్ణంగురువినాశయేత్ । శూలశోఫకటీవస్తిశిరఃపీడోదరజ్వరాన్ । ప్లీహశ్వాసకఫానాహకాసకుష్ఠామమారుతాన్ । తచ్ఛలాటుస్తుపీయూష్ణోగుల్మార్శోరోగవాతనుత్ ॥ తత్ఫలంభేదనంస్వాదుక్షారముష్ణంసమీరజిత్ ॥ తయోఃపర్ణంతువిజ్ఞేయంవాతపిత్తవివర్ధకం । మూత్రకృచ్ఛ్రంవాతకఫంకృమీంశ్చైవవినాశయేత్ ॥ ఏతయోశ్చాంకురోగుల్మవస్తిశూలకఫక్రిమీన్ । వాతంసప్తప్రకారంతువృద్ధిరోగంవినాశయేత్ ॥ పుష్పంతువాతకఫహృత్పిత్తమూత్రరుజాపహం। బృంహణంస్నిగ్ధముష్ణంచజాఠరాగ్నిప్రదీపనమ్ ॥ ❋

తా॥ తెల్ల ఆముదపుచెట్టు, ఎఱ్ఱాముదపుచెట్టు ఇవితీపుగను, ఉష్ణముగనునుండు. గురుత్వముజేసును. మఱియునివిశూల, వాపు, కటి, వస్తి, శిరస్సు వీనియందలిశూల, ఉదరరోగము, జ్వరము, ప్లీహము, శ్వాసము, కఫము, కడుపుబ్బరము, కాసము, కుష్ఠువు, ఆమవాతము, వీటినినశింపంజేయు. వీనికాయలహార ఉష్ణవీర్యముకలదిగనుండు. గుల్మము, మూలము, వాతము, వీనినిబోగొట్టును. వీనిపండ్లు దోషములభేదించును. రుచిగను, ఉప్పగను, ఉష్ణముగనునుండు. వాతమునుబోగొట్టును. దీనియాకు వాతపిత్తములవృద్ధిజేయును. మఱియునివిమూత్రకృచ్ఛ్రము, వాతము, కఫము, క్రిములువీనిని నివర్తింపంజేయు. వీనిచిగురు గుల్మము, వస్తిశూల, కఫము, క్రిములు, వాతము, ఏడువిధములైనబుడ్డలు వీటినినశింపంజేయు. వీనిపువ్వువాతము, కఫము, పిత్తము, మూత్రరోగము, వీటినిహరింపంజేయు. దేహమునకుపుష్టినిచ్చును. జిగటుగనుండును. శాకజేసును. అగ్నిదీపనమునుగలుగంజేయు.

గద్య॥ ఇతిధన్వంతరీయే నిఘంటౌ నానాద్రవ్యపర్యాయ శబ్దగుణప్రకాశే ప్రథమోగుడూచ్యాది వర్గః.

శ్రీ ర స్తు.

శ్రీమద్ధన్వంతరయేనమః.

# ధన్వంతరినిఘంటువు.

## శతపుష్పాద్యనుక్రమణిక.

శ్లో॥ శతపుష్పామిశ్రావచాహపుషాక్రిమిహాతథా । సవత్సకశ్చేంద్రయవాత్రిక్షారంలవణానిచ ।హింగుహింగుశివాటీచతుంబురుత్రిపుటానిచ । యేభిస్ససాధితంసర్పిఃపయసాయోనిరోగజిత్ । మూత్రకృచ్ఛ్రాతిశూలఘ్నంవంధ్యానామపిగర్భదం । గ్రహణ్యర్శఃపాండురోగప్లీహగుల్మోదరాపహం । సూక్ష్మైలాకేసరంత్వక్చపత్రంతాళీసవైణవీ । పృథ్వీకాదాడిమంధాన్యంజీరకంచార్ధకర్షకం । పిప్పలీపిప్పలీమూలంచవ్యంచిత్రకనాగరం । మరీచందీప్యచైకంవవృక్షామ్లంచామ్లవేతసం । అజామోదోగ్రగంధాచకపిత్థంచేతికర్షకం। ప్రదేయమిహాశుద్ధాయాశ్శర్కరాయాచ్చతుష్పలం । చూర్ణమగ్నిప్రసాదాఖ్యంపరమంరుచివర్ధనం । ప్లీహకాసామయార్శాంసిశ్వాసశూలజ్వరాన్వపి।నిహంతిదీపయత్యగ్నింబలవర్ణప్రదంపరం । వాతానులోమనంహృద్యంకంఠజిహ్వావిశోధనం। శతపుష్పాదికోవర్గోద్వితీయస్సముదాహృతః॥ ❋

టీక॥ శతపుష్ప - సదాప, మిశ్రా - మెంతి, వచా, వస, హపుషా - ప్రబ్బలి, క్రిమిహా - వాయువిడంగములు, వత్సక - కొడిసె, ఇంద్రయవా - కొడిసెపాల, త్రిక్షారం - సర్జక్షారము, యవక్షారము, టంకణక్షారము, సింధు - సైంధవలవణము, కృతకం - బిడాలవణము, అక్షం - సౌవర్చలవణము, పాంశుజం - కాచలవణము, ఉదధిసంభవం - సముద్రలవణము, హింగు - ఇంగువ, హింగుశివాటీ - హింగుపత్రి, తుంబురు - తుమికి, త్రిపుటి - పెద్దఏలకులు, సూక్ష్మైలా - చిన్నఏలకులు, కేసరం - నాగకేసరములు, త్వచం - లవంగ

ము, పత్రం - తాళీశపత్రము, తమాలపత్రము, వైణవీ - తవక్షీరి, పృథ్వీకా - తెల్లజీలకఱ్ఱ, దాడిమం - దానిమ్మ, ధాన్యకం - ధనియాలు, జీరక - నల్లజీలకఱ్ఱ, పిప్పలి - పిప్పళ్లు, పిప్పలీమూలం - మోడి, చవ్యం - చవ్యము, శ్రేయసీ - గజపిప్పలి, చిత్రక - చిత్రమూలము, నాగరా - శుంఠి, మరిచం - మిరియాలు, దీప్యకం - ఓమము, వృక్షామ్ల - చింత, అమ్లవేతసం - పుల్లప్రబ్బలి, అజామోద - అజామోదము, ఉగ్రగంధా - అజామోదపువిత్తులు, కపిత్థం - వెలగ, శర్కర - పంచదార.

## ✼శతపుష్పాదివర్గప్రారంభః.✼

### సదాప.

శ్లో॥ శతపుష్పామిసీఘోషాపోతకీమాధవీశతీ । అహిచ్ఛత్రా త్వవాక్పుష్పీశతాహ్వాకారవీశఫా । పత్రికాసంహతచ్ఛత్రవజ్రపుష్పీలతాతథా । గురూషికాతిఛత్రాచ శేతికా మాగధీవరా । కరభీగణికాపత్రీబ్రహ్మత్వక్పతివాక్పతీ॥

టీక॥ శతపుష్పా - మిసీ - ఘోషా - పోతకీ - మాధవీ - శతీ - అహిచ్ఛత్రా - అహిక్పుష్పీ - శతాహ్వా - కారవీ - శఫా - పత్రికా - సంహతచ్ఛత్ర - వజ్రపుష్పీ - లతా - గురూషికా - అతిచ్ఛత్రా - శేతికా - మాగధీ - వరా - కరభీ - గణికా - పత్రీ - బ్రహ్మత్వక్పతి - వాక్పతి - యీ ౨౫ న్ను సదాపపేళ్లు.

### సదాపగుణము.

శ్లో॥ శతాహ్వాకటుకాతిక్తాస్నిగ్ధోష్ణా శ్లేష్మవాతనుత్ । జ్వరనేత్రవ్రణాక్షిహా న్తివస్తికర్మణిశస్యతే॥ ✼

తా॥ సదాప కారముగను, చేదుగను, స్నిగ్ధముగను, ఉష్ణముగను నుండును. ఇది శ్లేష్మము, వాతము, జ్వరము, నేత్రరోగము, వ్రణము. వీటిని నశింపజేయుటయేగాక వస్తికర్మయందు ప్రశస్తముగనుండును.

### అడవిసదాప.

శ్లో॥ మైత్రేయా తాళపత్రీచశతపర్ణీ మిసీతథా । శైలేయస్సచ శాలీనఃనామ్నా సితసివామతా॥ ✼

టీక॥ మైత్రేయా - తాళపత్రీ - శతపర్ణీ - మిసీ - శైలేయ - శాలీన - సితశివా - యీ ౭ న్ను అడవిసదాపపేళ్లు.



### అడవిసదాపగుణము.

శ్లో॥ మిసీస్వాదుర్హిమావృష్యాదుర్నామక్షయరోగజిత్ । క్షతక్షీణహితాబల్యావాతపి త్తత్రిదోషజిత్ । శతపుష్పాద్వయంతి క్తంస్త్రీణాం స్తన్యవివర్ధనం॥ ✼

తా॥ అడవిసదాప రుచికరముగను శీతలముగనునుండు. మఱియునిది దుర్నామరోగము, క్షయరోగము, వాతము, పిత్తము, త్రిదోషములు, గాయములు వీటిని నశింపజేయుటయేగాక వీర్యవృద్ధికరముగను బలకరముగనునుండు.

### మెంతులు.

శ్లో॥ మిశ్రంతుతాళపర్ణీ చమిశిరంగారుచిప్రదా । శాలీనాశాలిపర్ణీ తుశీతమిశ్రాశివామధు । మేథికావస్తికా శేలురహిత్థోవనమేధికా॥ ✼

టీక॥ మిశ్ర - తాళపర్ణీ - మిశి - అంగా - రుచిప్రదా - శాలీనా - శాలిపర్ణీ - శీతమిశ్రా - శివా - మధు - మేథికా - వస్తికా - శేలు యీ ౧౩ న్ను మెంతులపేళ్లు.

### మెంతులగుణము.

శ్లో॥ మిశ్రంరుచికరంవాతం దేహవృద్ధింవిషంజయేత్ । మేహవ్రణవిదాహఘ్నంకాంతిశుక్లప్రవర్ధనం॥ ✼

తా॥ మెంతులు రుచికరముగనుండును. ఇది వాతము, దేహస్థౌల్యము, విషము, మేహము, వ్రణము, మంట వీటిని నివర్తింపజేయుటయేగాక దేహమునకు కాంతి, వీర్యవృద్ధి వీటినిగలుగంజేయు.

### వస.

శ్లో॥ వచోగ్రగంధాగోలోమీజటిలోగ్రాచలోచనా । షడ్గ్రంధావిజయాక్షుద్రామంగల్యా హేమవత్యపి॥ ✼

టీక॥ వచా - ఉగ్రగంధా - గోలోమీ - జటిలా - ఉగ్రా - లోచనా - షడ్గ్రంధా - విజయా - క్షుద్రా - మంగల్యా - హేమవతీ - యీ ౧౧ న్నువసపేళ్లు.

తెల్లవస.

శ్లో॥ అన్యాశ్వేతవచామేధ్యాశతపర్ణీచర్ఘుంటికా॥

టీక॥ శ్వేతవచా - మేధ్యా - శతపర్వీ - ఝుంటికా - యీ౪ న్ను తెల్లవసపేళ్లు.

వచాద్వయగుణము.

శ్లో॥ వామనీకటుతిక్తోష్ణావాతశ్లేష్మరుజాపహా। కంఠ్యామేధ్యా క్రిమికులవిబంధాధ్మానశూలనుత్॥

తా॥ వసకారముగను, చేదుగను, ఉష్ణముగనునుండు. మఱియునిది వాతము, శ్లేష్మము, క్రిమిరోగము, విబంధము, కడుపుబ్బరము, శూల వీటిని నివర్తింపంజేయుటయేగాక, కంఠమునకు సుస్వరమును గలుగంజేయు. మఱి యునిది వమనమును గలుగంజేయు.

ప్రబ్బలి.

శ్లో॥ వేతసోవంజులోనమ్రోవానీరోదీర్ఘపత్రకః । నాదేయో మధ్యపుష్పోఽన్యస్తోయకామోనికుంజకః ॥ జలౌకాసం భృతోంభోజేనిచులోజలవేతసః । ఇజ్జాలోహింజలోగు చ్ఛఫలాస్యాత్కచ్ఛపోలికా॥

టీక॥ వేతస - వంజుళ - నమ్ర - వానీర - దీర్ఘపత్రక - నాదేయ - మ ధ్యపుష్ప - యీ౭ న్ను ప్రబ్బలిపేళ్లు. తోయకామ - నికుంజక - జలౌకాసం భృత-అంభోజ-నిచుళ-జలవేతస-యీ౬ న్ను నీరుపబ్బలిపేళ్లు. ఇజ్జాల- హిం జల - గుచ్ఛఫలా - కచ్ఛపోలికా - యీ౪ న్ను మఱియొకప్రబ్బలిపేళ్లు.

ప్రబ్బలిగుణము.

శ్లో॥ వేతసశ్శీతలోదాహశోఫార్శోయోనిరుగ్వ్రణాన్ । హ న్తివీసర్పకృచ్ఛ్రాస్రపిత్తాశ్మరికఫానిలాన్ ॥ జలజోవేత సశ్శీతస్సంగ్రాహీవాతకోపనః । ఇజ్జలస్తద్గుణఃప్రోక్తోపి శేషాద్విషనాశనః॥



తా॥ ప్రబ్బలి శీతలముగనుండు. మఱియునిది తాపము, వాపు, మూల ము, యోనిరోగము, వ్రణములు, విసర్పము, మూత్రకృచ్ఛ్రము, రక్తదో షము, పిత్తాశ్మరి, కఫము, వాతము వీటినిబోగొట్టును. నీరుప్రబ్బలి శీతలము గనుండు. మలమునుబంధించును. వాతమును ప్రకోపింపంజేయు. మఱియొక ప్రబ్బలి, నీరుప్రబ్బలియొక్క గుణములుగలదైయుండును. విశేషముగవిషదో షమును నివర్తింపంజేయు.

వాయువిడంగములు.

శ్లో॥ విడంగంజంతుహంతాచక్రిమిఘ్నశ్చిత్రతండులః । తండు లాక్రిమిహామేఘోకరాళామృగగామినీ । గహ్వారంకైర వంచైవవేల్లసారక్తతండులా॥

టీక॥ విడంగ - జంతుహంతా - క్రిమిఘ్న - చిత్రతండుల - తండులా - క్రి మిహా - మేఘ - కరాళా - మృగగామినీ - గహ్వార - కైరవ - వేల్లసా - రక్తతం డులా యీ౧౩న్ను వాయువిడంగములుపేళ్లు.

వాయువిడంగములగుణము.

శ్లో॥ విడంగానికటూష్ణానితిక్తానికఫమారుతౌ । పాండుంహ్యా రుచిమేదోగ్నిమాంద్యంఘ్నంతివిషంపునః ॥ వాతశ్లేష్మక్రి మీన్కుష్ఠాత్వగ్దోషంగుల్మశూలనుత్ । ప్లీహాక్షీణజ్వరః శ్లేష్మాహృద్రోగశమనంపరం॥

తా॥ వాయువిడంగములు కారముగను, ఉష్ణముగను, చేదుగనునుండు. మఱియునివి కఫము, వాతము, పాండువు, అరుచి, మేదోరోగము, అగ్నిమాం ద్యము, విషము, వాతశ్లేష్మము, క్రిములు, కుష్టువు, చర్మరోగము, గుల్మము, శూలవీటినినివర్తింపంజేయు.

కొండిసె.

శ్లో॥ కుటజోగిరిజస్తిక్తోవత్సకోగిరిమల్లికా । కళింగోమల్లికా పుష్పీఇతుమృత్కోథవృక్షకః । త్వచకోవరతిక్తశ్చకౌటజః పాండురద్రుమః ॥

టీక॥ కుటజ - గిరిజ - తిక్త - వత్సక - గిరిమల్లికా - కళింగ - మల్లికాపుష్పి - ఇక్షువృక్ష - వృక్షక - త్వచక - వరతిక్త - కౌటజ. పాండురద్రుమ - యీ ౧౩ న్ను కొడిసెపేళ్లు.

### కొడిసెగుణము.

శ్లో॥ కుటజఃకటుకఃస్తిక్తఃకషాయోష్ణశ్చశీతళః । పిత్తాస్రతృ
ష్ణాతిసారగుదకీలవినాశనేత్ ॥ ❋

తా॥ కొడిసె కారముగను, చేదుగను, వగరుగను, ఉష్ణముగను, శీతలముగనునుండు. మఱియునిది పిత్తము, రక్తదోషము, దప్పి, అతిసారము, గుదమునందు మొలకలుద్భవిల్లుట వీటిని నాశంపంజేయు.

### పుస్తుకాంతరే.

శ్లో॥ కుటజఃకటుకోరూక్షోదీపనస్తువరోలఘుః । అర్శోతిసార
పిత్తాస్రకఫతృష్ణామకుష్ఠనుత్ ॥ తత్పుష్పంవాతలంశీతం
తిక్తంపిత్తాతిసారజిత్ । రక్తదోషంకఫంపిత్తంహరేత్తుర-
ష్ణాతిసారకే॥ తచ్ఛలాటుస్తువిష్టమ్భిలఘురుష్ణోగ్నిదీపనః ।
శ్లేష్మవాతక్రిమిహరోగుల్మార్శోగ్రహణీహరః ॥ ❋

తా॥ కొడిసె కారముగను, వగరుగను, చులకనగను, కాకగనునుండు. మఱియునిది మూలరోగము, అతిసారము, పిత్తము, రక్తదోషము, కఫము, దప్పి, ఆమరోగము, కుష్టువు వీటిని నశింపంజేయుటయేగాక అగ్నిదీపనమును సగాగలుగంజేయు. కొండిసెపూలు శీతలముగను, చేదుగనునుండు. మఱియునిది వాతము, పిత్తాతిసారము, రక్తదోషము, కఫము, పిత్తము, కుష్టువు, అతిసారము వీటిని హరింపంజేయు. కొడిసెకాయలకూర మలబద్ధకారిగను, చులకనగను, ఉష్ణముగనునుండు. మఱియునిది శ్లేష్మము, వాతము, నులిపురుగులు, గుల్మము, అర్శస్సు, గ్రహణి, వీటిని నివర్తింపంజేయుటయేగాక అగ్నిదీపనమును సగాగలుగంజేయు.

### కొడిసెపాల.

శ్లో॥ ఐంద్రోయవస్తస్యఫలంకాళింగఃకౌటజోమతః । శక్రా
హ్వాఃపురుహూతశ్చప్రోక్తోభద్రయవస్తథా॥ ❋

టీక॥ ఐంద్రయవ - కాళింగ - కౌటజ - శక్రాహ్వ - పురుహూత - భద్రయవ - యీ ౬ న్ను కొడిసెపాలపేళ్లు. (పాలఅనగాగింజలు).



of the Registrar of Books, Madr

### కొడిసెపాలగుణము.

శ్లో॥ ఐంద్రోయవస్త్రిదోషఘ్నస్సంగ్రాహీశీతలఃకటుః। జ్వరా
తిసారరక్తార్శఃకృమివీసర్పకుష్ఠనుత్॥ ❋

తా॥ కొడిసెపాల త్రిదోషములను బోగొట్టి మలమును బంధించును. చలువజేసును కారముగనుండును. మఱియునిది జ్వరము, అతిసారము, రక్తమూలము, నులిపురుగులు, విసర్పము, కుష్టువు, వీటిని నశింపంజేయు.

### యవక్షారము.

శ్లో॥ యవక్షారఃస్మృతఃపాక్యోయవకోయవశూకజః। యవా
హ్వశ్శూకజోవాక్యోయవభస్మయవాగ్రజః ॥ ❋

టీక॥ యవక్షార - పాక్య - యవక - యవశూకజ - యవాహ్వ - శూకజ - వాక్య - యవభస్మ - యవాగ్రజ - యీ ౯ న్ని యవక్షారముపేళ్లు.

### యవక్షారగుణము.

శ్లో॥ యవజశ్చానిలహరోదీపనోగుల్మశూలజిత్ । కఫపిత్తత్రి
దోషఘ్నఃకుష్ఠపాండువినాశనః ॥ ❋

తా॥ యవక్షారము వాతము, గుల్మము, శూల, కఫము, పిత్తము, త్రిదోషములు, కుష్టువు, పాండువు వీట్లను నశింపంజేయుటయేగాక అగ్నిదీపనమును సగాగలుగంజేయు.

### సర్జక్షారము.

శ్లో॥ క్షారోన్యస్సర్జకాక్షారఃసర్జకాచసురవర్చికా । సువర్చికా
సువర్చోధసుఖర్చిశ్శూకవర్చికా ॥ ❋

టీక॥ సర్జకాక్షార - సర్జకా - సురవర్చికా - సువర్చికా - సువర్చ - సుఖర్చి - శూకవర్చికా - యీ ౭ న్ను సర్జక్షారముపేళ్లు.

### సర్జక్షారగుణము.

శ్లో॥ సర్జకోరక్తవాతఘ్నఃక్రిమిగుల్మోదరాణజయేత్।హృద్రో
గందీపనశ్వాసకాసాపస్మారప్లీహజిత్ ॥ ❋

తా॥ సర్జక్షారమురక్తదోషము, వాతము, క్రిములు, గుల్మము, మహోదరము, హృద్రోగము, శ్వాసము, కాసము, అపస్మారరోగము, ప్లీహమువీటిని నివర్తింపంజేయుటయేగాక అగ్నిదీపనమునుసగాగలుగంజేయు.

టంకణక్షారము.

శ్లో॥ సౌభాగ్యంటంకణక్షారో మాలతీతిలసంభవః। లోహరంజీ
స్వర్ణరంజీద్రావీస్యాత్ గాత్రరంజినీ ॥ ❋

టీక॥ సౌభాగ్య - టంకణక్షార - మాలతీ - తిలసంభవ - లోహరంజీ-స్వర్ణరంజీ - ద్రావీ - గాత్రరంజనీ - యీ౮న్ని టంకణక్షారముపేళ్లు. (దీనినే వెలిగారమని జెప్పుదురు.)

టంకణక్షారగుణము.

శ్లో॥ శూలఘ్నష్టంకణక్షారోజ్వరగుల్మాతిసారజిత్ । త్రిదోష
శమనశ్వాసకాసాపస్మారతాపనుత్॥ ❋

తా॥ టంకణక్షారము శూల, జ్వరము, గుల్మము, అతిసారము, త్రిదోషములు, శ్వాస, కాస, అపస్మారరోగము, తాపమువీటిని నివర్తింపంజేయు.

సైంధవలవణము.

శ్లో॥ సైంధవంస్వాదుసింధూత్థంనాదేయంసింధుజంశివం । శు
భ్రంశితశివంధాన్యమాణిమందంశివాత్మకం । విమలంతం
దులంజ్ఞేయంవరంశ్రేష్ఠంపటూత్తమం ॥ ❋

టీక॥ సైంధవ - స్వాదు - సింధూత్థ - నాదేయ - సింధుజ - శివ - శుభ్రశిత - శివ - ధాన్య - ఆణిమంద - శివాత్మక - విమల - తండుల - వర - శ్రేష్ఠ పటు - ఉత్తమ యీ ౧౭ న్ను సైంధవలవణముపేళ్లు. (ఇదే ఇందుప్పు).

సైంధవలవణగుణము.

శ్లో॥ సైంధవంశిశిరంస్నిగ్ధంలఘుస్వాదుత్రిదోషజిత్ । దీపనం
శ్వాసశమనంశూలగుల్మానిలాపహం । హృద్రోగనేత్ర
రోగఘ్నంవ్రణారోచకనాశనం॥ ❋



తా॥ సైంధవలవణము శీతలముగను, జిగటుగను, లఘువుగను, రుచికరముగనునుండు. మఱియునిది త్రిదోషములు, శ్వాసము, శూల, గుల్మము, వాతము, హృద్రోగము, నేత్రరోగము, వ్రణము, అరుచి వీట్లను నివర్తింపజేయుటయేగాక అగ్నిదీపనమునుసగాగలుగంజేయు.

సౌవర్చలవణము.

శ్లో॥ అక్షుంసౌవర్చలంప్రోక్తంరుచకంహృద్యగంధకం । తిలకం
కృష్ణలవణంసుగంధంకాలలోణకం ॥ ❋

టీక॥ అక్షు - సౌవర్చల - రుచక - హృద్యగంధక - తిలక - కృష్ణలవణ - సుగంధ - కాలలోణక - యీ౮న్ని సౌవర్చలవణముపేళ్లు.

సౌవర్చలవణగుణము.

శ్లో॥ లఘుసౌవర్చలంపాకేవీర్యోష్ణవిశదంతథా । గుల్మశూల
విబంధఘ్నందీపనీయంకఫాపహం ॥ ❋

తా॥ సౌవర్చలవణము పాకమువలన లఘువుగను, బలకరముగను, ఉష్ణముగను, స్వచ్ఛముగనునుండు. మఱియునిది గుల్మము, శూల, విబంధము, కఫము వీటినినివర్తింపజేయుటయేగాక అగ్నిదీపనమునుసగాగలుగంజేయు.

బిడాలవణము.

శ్లో॥ సుపాంశుఖండలవణంకృతకంకృత్రిమంబిడం । సుపాక్యం
ధూర్తకంక్షారంత్రావణంమాసురంకృతం ॥ ❋

టీక॥ సుపాంశు - ఖండలవణ - కృతక - కృత్రిమ - బిడ - సుపాక్య - ధూర్తక - క్షార - త్రావణ - మాసుర - కృత - యీ ౧౧ న్ను బిడాలవణముపేళ్లు.

బిడాలవణగుణము.

శ్లో॥ సుపాంశుదీపనంచోష్ణంహృద్రోగమనిలంతథా। విబంధా
ధ్మానశూలంచశ్వాసకాసారుచింజయేత్ ॥ ❋

తా॥ బిడాలవణము ఉష్ణముగనుండు. ఇదిహృద్రోగము, వాతము, విబంధము, కడుపుబ్బరము, శూల, శ్వాస, కాస, అరుచి, వీటినినివర్తింపంజేయుటయేగాక అగ్నిదీపనమునుసగాగలుగంజేయు.

## కాచలవణము.

శ్లో॥ ఊష్మక్షారంతుసుక్షారం పాంశుజంకాచజంశుభం । మ
హీరుహంసు ఫేనంచ కాచాగ్రంకాచగంధికం । ఔణీశసం
చాపజాతమౌద్భిదంరోమకంవసు ॥ *

టీక॥ ఊష్మక్షార - సుక్షార - పాంశుజ - కాచజ - శుభ - మహీరుహ - సుఫేన - కాచాగ్ర - కాచగంధిక - ఔణీశస - చాపజాత - ఔద్భిద - యీ ౧౨ న్ను కాచలవణము పేళ్లు.

## కాచలవణగుణము.

శ్లో॥ కాచక్షారఃకటు స్తీక్ష్ణస్స్వయిధుగుల్మోదరాన్ జయేత్ ।విష
వ్రణకఫాన్ శోఫందీపనంకురుతేక్షణాత్ ॥ *

తా॥ కాచలవణము కారముగను, తీక్ష్ణముగనునుండును. మఱియునిది వాపు, గుల్మము, మహోదరము, విషము, వ్రణము, కఫము, శోఫ వీటినిని వర్తింపజేయుటయేగాక అగ్నిదీపనమును తక్షణమే గలుగంజేయు.

## సముద్రలవణము.

శ్లో॥ సాముద్రలవణంప్రాహురక్షీభంచాసురంతథా । సము
ద్రజంసాగరజం లవణోదధిసంభవం । తద్వారిసంభవం
జ్ఞేయంత్రికూటంచప్రకీర్తితం ॥ *

టీక॥ సాముద్ర - లవణ - అక్షీభ - ఆసుర - సముద్రజ - సాగరజ - లవణోదధిసంభవ - వారిసంభవ - త్రికూట - యీ ౯ న్ని సముద్రలవణము పేళ్లు.

## సముద్రలవణగుణము.

శ్లో॥ సాముద్రంమధురంపాకేనాత్యుష్ణందీపనంపరం। గుల్మభేది
విషఘ్నంచశ్వాసకాసానిలాపహం । బలవృద్ధికరంరుచ్యం
దుర్నామక్షయనాశనం ॥ *

తా॥ సాముద్రలవణము పాకమువలన మధురముగను, అత్యుష్ణముగను, రుచికరముగనునుండును. మఱియునిది గుల్మము, శ్వాస, కాస, వాతము, దుర్నామరోగము, క్షయము, వీటినినశింపంజేయుటయేగాక అగ్నిదీపనము, బలవృద్ధి వీటిని సగాగలుగంజేయు.



## ఇంగువ.

శ్లో॥ హింగురామఠమత్యుగ్రంజంతుఘ్నంభూతనాశనం। అగూ
ఢగంధాబాహ్లీకంజరణంసూపధూపనం। రక్షోఘ్నంజం
తుకంహృద్యంతత్సుగంధికమేవచ ॥ *

టీక॥ హింగు - రామఠ - అత్యుగ్ర - జంతుఘ్న - భూతనాశన - అగూఢగంధా - బాహ్లీక - జరణ - సూపధూపన - రక్షోఘ్న - జంతుక - హృద్య - సుగంధిక - యీ ౧౩ న్ను ఇంగువపేళ్లు.

## ఇంగువగుణము.

శ్లో॥ హింగూష్ణందీపనంబల్యంవాతఘ్నంగుల్మశూలజిత్ । క్రిమి
హృద్రోగశమనంమహోదరకఫాపహం ॥ *

తా॥ ఇంగువ ఉష్ణముగనుండును. మఱియునిది వాతము, గుల్మము, శూల, క్రిములు, హృద్రోగము, మహోదరము, కఫము, వీట్లనుబోగొట్టుటయేగాక అగ్నిదీపనము, బలము వీటిని సగా గలుగంజేయు.

## హింగుపత్రి.

శ్లో॥ హింగుపత్రీకరంబీచపృథ్వికాపృథులాపృథుః । బాష్పికా
దీర్ఘికాతన్వీబిల్వికాదీర్ఘపత్రికా ॥ *

టీక॥ హింగుపత్రీ - కరంబీ - పృథ్వికా - పృథులా - పృథు - బాష్పికా - దీర్ఘికా - తన్వీ - బిల్వికా - దీర్ఘపత్రికా - యీ ౧౦ న్ని హింగుపత్రిపేళ్లు.

## పెద్దహింగుపత్రి.

శ్లో॥ నాడీహింగుపలాశాతుజంతుకారామఠీరసా । వంశపత్రీ
వేణుపత్రీపిండాహింగుశివాటికా ॥ *

టీక॥ నాడీ - హింగుపలాశా - జంతుకా - రామఠీ - రసా - వంశపత్రీ - వేణుపత్రీ - పిండా - హింగుశివాటికా - యీ ౯ న్ని పెద్దహింగుపత్రిపేళ్లు.

## హింగుపత్రిగుణము.

శ్లో॥ బాష్పికాకటుతిక్తోష్ణాపిత్తవాతకఫక్రిమీన్ । ప్లీహాష్ఠీలా
విబంధార్శోగుల్మహృద్వస్తిరోగహా ॥ *

తా॥ హింసుపత్రి కారముగను, చేదుగను, ఉష్ణముగనునుండు. మఱియునిది పిత్తము, వాతము, కఫము, క్రిములు, ప్లీహము, అష్ఠీలవాతము, విబంధము, అర్శస్సు, గుల్మము, హృద్రోగము, పొత్తికడుపునొప్పి వీట్లను నశింపంజేయు.

తుమికి.

శ్లో॥ తుంబురుః పారసః సారో వనజః సానుజో గజః। తీక్ష్ణవల్క
స్తీక్ష్ణఫలః తీక్ష్ణపత్రో మహాముని। తిందుకస్స్పందనస్స్ఫూ
ర్జకః కాలసారశ్చ రావణః ॥ ※

టీక॥ తుంబురు - పారస - సార - వనజ - సానుజ - గజ - తీక్ష్ణవల్క - తీక్ష్ణఫల - తీక్ష్ణపత్ర - మహాముని - తిందుక - స్పందన - స్ఫూర్జక - కాలసార - రావణ - యీ౧౫న్ను తుమికిపేళ్లు.

పెద్దతుమికి.

శ్లో॥ కాకపీలుః కుపీలుస్స్యాదపరో విషతిందుకః ॥ ※

టీక॥ కాకపీలు - కుపీలు - విషతిందుక యీ౩న్ను పెద్దతుమికిపేళ్లు.

తుమికిగుణము.

శ్లో॥ తుంబురుః కటుతిక్తోష్ణః కఫమారుతశూలనుత్। అపతం
త్రోదరాధ్మానాన్ క్రిమిఘ్నో వహ్నిదీపనః ॥ ※

తా॥ తుమికి కారముగను, చేదుగను, ఉష్ణముగనునుండు. మఱియునిది కఫము, వాతము, శూల, అపతంత్రము, మహోదరము, కడుపుబ్బరము, క్రిములు వీటిని నివర్తింపంజేయుటయే గాక అగ్నిదీపనమును సగా గలుగంజేయు.

పుస్తుకాంతరే.

శ్లో॥ తిందుకో వ్రణవాతఘ్న స్తత్సారః పిత్తరోగజిత్। ఆమమ
స్యఫలం గ్రాహి వాతలం శీతలం లఘు। పక్వంపిత్తప్రమేహా
స్రశ్లేష్మఘ్నం విశదం గురు। విషతిందుకమప్యేవం విశేషా
ద్గ్రాహి శీతలం ॥ ※



తా॥ తుమికి వ్రణము, వాతము, వీటిని బోగొట్టును. దీనిసారము పిత్తరోగమును బోగొట్టును. తుమికికాయ మలమును బంధించును. వాతము, శైత్యము వీటిని గలుగంజేయు. తేలికనిచ్చును. దీనిఫలము పిత్తము, ప్రమేహము, రక్తదోషము, శ్లేష్మము, వీటిని హరించును. శోధనము చేయించును. గురుత్వమును జేసును. పెద్దతుమికియు తుమికియొక్క గుణమే కలిగియుండును. విశేషముగ మలమును బంధించును. శీతలముగనుండును.

ఏలకులు.

శ్లో॥ సూక్ష్మైలా ద్రావిడీ తుచ్ఛా గోలాంగీ బహులా త్రుటీ। ఏలా
కపోతవర్ణా చ చంద్రబాలా చ నిష్కుటీ। ఐంద్రీ భూతా
తథా ద్రోణా సాయకో బహుళా త్విషా। కంకోలేలా బృ
హద్వేలా త్రిపుటా త్రిదివోద్భవా ॥ ※

టీక॥ సూక్ష్మైలా - ద్రావిడీ - తుచ్ఛా - గోలాంగీ - బహులా - త్రుటీ - ఏలా - కపోతవర్ణా - చంద్రబాలా - నిష్కుటీ - ఐంద్రభూతా - ద్రోణా - సాయక - బహుళా - త్విషా - కంకోలేలా - బృహద్వేలా - త్రిపుటా - త్రిదివోద్భవా యీ౧౯న్ని పిన్నఏలకులుపేళ్లు.

పెద్దఏలకులు.

శ్లో॥ స్థూలేలా త్వక్సుగంధా చ పృథ్వీకా కన్యకా స్ఫుటా। తాడ
కా ఫలికా మేఘా మాళవీ వాహినీ త్రుటీ। భద్రేలా బృహద్దే
వా చ త్రిపుటా త్రిదివోద్భవా ॥ ※

టీక॥ స్థూలేలా - త్వక్సుగంధా - పృథ్వీకా - కన్యకా - స్ఫుటా - తాడకా - ఫలికా - మేఘా - మాళవీ - వాహినీ - త్రుటీ - భద్రేలా - బృహద్దేవా - త్రిపుటా - త్రిదివోద్భవా యీ౧౫న్ను పెద్దఏలకులుపేళ్లు.

ఏలకద్వయగుణము.

శ్లో॥ ఏలా త్రికోష్ణకాసఘ్నీ కఫరక్తాతిసారజిత్। ప్రమేహకృచ్ఛ్ర
దోషఘ్నీ ప్రదరస్వారుచిం జయేత్। కండూవిషవ్రణాన్
హన్తి ముఖమస్తకశోధనీ ॥ ※

తా॥ ఏలకులు చేదుగను, ఉష్ణముగనునుండు. మఱియునిది కాసము, కఫము, రక్తదోషము, అతిసారము, ప్రమేహము, మూత్రకృచ్ఛ్రము, త్రిదోషములు, ప్రదరము, అరుచి, దురద, విషము, వ్రణము, వీటినినివర్తింపంజేయుగాక ముఖము, శిరస్సు వీటికి శుద్ధినిగలుగంజేయు.

## నాగకేసరములు.

శ్లో॥ నాగపుష్పంమతంనాగంకేసరంనాగకేసరం । చాంపేయంనాగకింజల్కంకనకంహేమకాంచనం ॥ మరూత్థం హాటకంజాంబోనదంచపరికీర్తితం ॥ ❊

టీక॥ నాగపుష్ప - నాగ - కేసర - నాగకేసర - చాంపేయ - నాగకింజల్క - కనక - హేమకాంచన - మరూత్థ - హాటక - జాంబోనద యీ ౧౧ న్ను నాగకేసరములపేళ్లు.

## నాగకేసరములగుణము.

శ్లో॥ నాగకేసరమత్యుష్ణంవమిపిత్తకఫాపహం । వస్తిరుక్విషవాతాస్రకండూఘ్నంశీఘ్రరేచనం । ప్రదరాజీర్ణగుల్మఘ్నంవంధ్యానామపిగర్భదం॥ ❊

తా॥ నాగకేసరములు మిక్కిలి ఉష్ణముగనుండు. మఱియునిది వాంతి, పిత్తము, కఫము, పొత్తికడుపునొప్పి, విషము, వాతము, రక్తదోషము, దురద, ప్రదరరోగము, అజీర్ణము, గుల్మము, వంధ్యతము వీట్లనునివర్తింపంజేయుటయేగాక శీఘ్రముగ విరేచనమునుగలుగంజేయు.

## లవంగము

శ్లో॥ త్వచంవరాంగంభృంగంతుమోచంసరళముత్కటం। స్నేహంలలాటవర్ణంచముఖశోధంవరంప్రియం । త్వక్చవల్కలమింద్రంచసురభిశ్లక్ష్ణరామకం ॥ ❊

టీక॥ త్వచ - వరాంగ - భృంగ - మోచ - సరళ - ఉత్కట - స్నేహ - లలాటవర్ణ - ముఖశోధ - వర - ప్రియ - త్వక్చ - వల్కల - ఇంద్ర - సురభి - శ్లక్ష్ణ - రామక - యీ ౧౭ న్ను లవంగముపేళ్లు.



## లవంగపుష్పము.

శ్లో॥ వరాళందేవకుసుమంలవంగంకుసుమంలవం । పారిజాతేంద్రపుష్పంతుప్రసూనరసపుష్పకం॥ ❊

టీక॥ వరాళ - దేవకుసుమ - లవంగ - కుసుమ - లవ - పారిజాత - ఇంద్రపుష్ప - ప్రసూన - రసపుష్పక - యీ ౯ న్ని లవంగపుష్పముపేళ్లు.

## లవంగము లవంగపుష్పము వీటిగుణము.

శ్లో॥ లవంగంసేవానరవీర్యదంచజితేంద్రియంయవ్వనవర్ధనంచ । వాతక్షయఘ్నం కఫశ్వాసకాసకం దూతిపిత్తంవమథుంనిహంతి॥ ❊

తా॥ లవంగము, లవంగపుష్పము వీటిని సేవించిన వాతము, క్షయము, కఫము, శ్వాసము, కాసము, దురద, పిత్తము, వాంతివీటినినివర్తింపంజేయుటయేగాక వీర్యము, జితేంద్రియత్వము, యవ్వనవృద్ధివీటినిసగాగలుగంజేయు.

## లవంగపుచెక్క.

శ్లో॥ త్వచంవరాంగంశకలంత్వక్కోచంతనుకంవరం । లాటపర్ణ్యంఘనంభృంగంగురుత్వక్ స్వర్ణభూమికం । లవంగచోరానాగత్వక్వల్కలాచలవంగకమ్। మధురత్వక్చహార్దల్యంశ్రీవల్కంగుడవల్కలం॥ ❊

టీక॥ త్వచ - వరాంగ - శకల - త్వక్కోచ - తనుక - వర - లాటపర్ణ్య - ఘన - భృంగ - గురుత్వక్ - స్వర్ణభూమిక - లవంగచోరా - నాగత్వక్ - వల్కలా - లవంగక - మధురత్వక్ - హార్దల్య - శ్రీవల్క - గుడవల్కల - యీ ౧౯ న్ని లవంగపుచెక్కపేళ్లు.

## లవంగపుచెక్కగుణము.

శ్లో॥ త్వచంలఘూష్ణంకటుకంవిశదంస్వాదుపిత్తలం । హృద్వస్తిరోగవాతార్శఃపీనసక్రిమిశుక్రనుత్॥ ❊

తా॥ లవంగపుచెక్క లఘువుగను, ఉష్ణముగను, కారముగను, శోధనకారిగను, రుచికరముగనునుండు. పిత్తముజేయును. మఱియునిదివిషము, హృద్రోగము, వస్తిరోగము, వాతము, అర్శస్సు, పీనస, క్రిమిరోగము, శుక్రము వీటిని నశింపంజేయు.

## తమాలపత్రము.

శ్లో॥ తమాలపత్రకంపత్రంపలాశంచదళంఛదం । రోమశంతాపసంవాసోగోమేదంవస్త్రమంశుకం । సుకుమారంసుపత్రంచతథారోమశపత్రకం॥ ❋

టీక॥ తమాలపత్రక - పత్ర - పలాశ - దళ - ఛద - రోమశ - తాపస - వాసః - గోమేద - వస్త్ర - అంశుక - సుకుమార - సుపత్ర - రోమశపత్రక - యీ ౧౪ న్ను తమాలపత్రముపేళ్లు.

## తాళీసపత్రము.

శ్లో॥ తాళీసకంతుతాళీసంపత్రంతాళీసపత్రకం । తచ్ఛదామలకీపత్రంపత్రాఢ్యంచశుకోదరం॥ ❋

టీక॥ తాళీసక - తాళీస - పత్ర - తాళీసపత్రక - ఛదా - అమలకీపత్ర - పత్రాఢ్య - శుకోదర - యీ ౮ న్ని తాళీసపత్రముపేళ్లు.

## తమాలపత్రము తాళీసపత్రము వీటిగుణము.

శ్లో॥ పత్రకంశ్వాసకాసఘ్నందీపనంలఘువాతనుత్ । కండూవస్తిరుజాచ్ఛర్దిశిరోవక్త్రవిశోధనం॥ ❋

తా॥ తమాలపత్రము, తాళీసపత్రము, ఇవి చులకనగనుండు. మఱియు యర్శ, శ్వాసము, కాసము, వాతము, దురద, పొత్తికడుపునొప్పి, వాంతి వీటిని నివర్తింపం జేయుటయేగాక అగ్నిదీపనము, శిరోముఖశుద్ధి వీటిని గలుగంజేయు.

## తవక్షీరి.

శ్లో॥ స్వాద్వంశరోచనావంశీతుగాక్షీరీతుగాశుభా । త్వక్క్షీరీవంశజాశుభ్రావంశక్షీరీచవైణవీ । వంశాఖ్యాలోచనాసైవధవళాతృణకేతకీ॥ ❋

టీక॥ వంశరోచనా - వంశీ - తుగాక్షీరీ - తుగా - శుభా - త్వక్క్షీరీ - వంశజా - శుభ్రా - వంశక్షీరీ - వైణవీ - వంశాఖ్యా - లోచనా - ధవళా - తృణకేతకీ - యీ ౧౪ న్ను తవక్షీరిపేళ్లు.



## తవక్షీరిగుణము.

శ్లో॥ త్వక్క్షీరీమధురారూక్షాకషాయాహ్యరుచివ్రణాన్ । హిక్కాశ్వాసక్షయాన్హంతిదాహకాసనిషూదనీ॥ ❋

తా॥ తవక్షీరిమధురముగను, రూక్షముగను, వగరుగనునుండు. మఱియునిది అరుచి, వ్రణము, ఎక్కిళ్లు, శ్వాస, క్షయము, దాహము, కాసము వీటిని నశింపంజేయు.

## తెల్లజీలకఱ్ఱ.

శ్లో॥ గంధపాలాసితాగంధాగంధపాలాశగంధజా । పాలాశగంధజాచైవహ్యాన్యేశంసేతితద్విదుః । ఉపకుంచంచోపకుంచీచకాళికాచోపకుంచికా । సుషవీకుంచికాకుంచిపృథ్వీకాస్థలజీరకం । దీప్యంహృద్యంమనోజ్ఞంచతరుణంమాధవంమతం । జీరకందీర్ఘకంశుక్లమజాజీకణజీరకం॥ ❋

టీక॥ గంధపాలా - సితా - గంధా - గంధపాలాశ - గంధజా - పాలాశగంధజా - శంస - ఉపకుంచ - ఉపకుంచీ - కాళికా - ఉపకుంచికా - సుషవీ - కుంచికా - కుంచి - పృథ్వీకా - స్థలజీరక - దీప్య - హృద్య - మనోజ్ఞ - తరుణ - మాధవ - జీరక - దీర్ఘక - శుక్ల - అజాజీ - కణజీరక - యీ ౨౬ న్ను తెల్లజీలకఱ్ఱపేళ్లు.

## తెల్లజీలకఱ్ఱగుణము.

శ్లో॥ రుచికరబలకారీపిత్తజోన్మాదహారీ । జ్వరహరక్రిమిహారీశ్లేష్మశూలాపహారీ। వమనరుధిరవారీసర్వగుల్మాపహారీ । జనయతిజఠరాగ్నింజీరకంవాతహారీ॥ ❋

తా॥ తెల్లజీలకఱ్ఱ రుచికరముగను, బలకరముగనునుండు. మఱియు నిదిపిత్తము, పిచ్చి, జ్వరము, క్రిమిః, శ్లేష్మము, శూల, వాంతి, రక్తదోషము, సమస్తగుల్మములు, వాతము వీట్లనునశింపంజేయుటయేగాక అగ్నిదీపనమును సగాగలుగంజేయు.

## దానిమ్మ.

శ్లో॥ దాడింబోదాడిమఃసారఃకుట్టిమఃఫలషాడవః। స్వాద్వమ్లేర

## తమాలపత్రము.

శ్లో॥ తమాలపత్రకంపత్రంపలాశంచదళంఛదం । రోమశంతా
పసంవాసోగోమేదంవస్త్రమంశుకం । సుకుమారంసుప
త్రంచతథారోమశపత్రకం॥ ❊

టీక॥ తమాలపత్రక - పత్ర - పలాశ - దళ - ఛద - రోమశ - తాపస - వాసః - గోమేద - వస్త్ర - అంశుక - సుకుమార - సుపత్ర - రోమశపత్రక - యీ ౧౪ న్ను తమాలపత్రము పేళ్లు.

## తాళీసపత్రము.

శ్లో॥ తాళీసకంతుతాళీసంపత్రంతాళీసపత్రకం । తచ్ఛదామల
కీపత్రంపత్రాఢ్యంచశుకోదరం॥ ❊

టీక॥ తాళీసక - తాళీస - పత్ర - తాళీసపత్రక - ఛదా - ఆమలకీపత్ర - పత్రాఢ్య - శుకోదర - యీ ౮ న్ని తాళీసపత్రము పేళ్లు.

## తమాలపత్రము తాళీసపత్రము వీటిగుణము.

శ్లో॥ పత్రకంశ్వాసకాసఘ్నందీపనంలఘువాతనుత్ । కండూవ
స్తిరుజాచ్ఛర్దిశిరోవక్త్రవిశోధనం॥ ❊

తా॥ తమాలపత్రము, తాళీసపత్రము, ఇవి చులకనగనుండు. మఱియునిః, శ్వాసము, కాసము, వాతము, దురద, పొత్తికడుపునొప్పి, వాంతి వీటిని నివర్తింపం జేయుటయేగాక అగ్నిదీపనము, శిరోముఖశుద్ధి వీటిని గలుగంజేయు.

## తవక్షీరి.

శ్లో॥ స్యాద్వంశరోచనావంశీతుగాక్షీరీతుగాశుభా । త్వక్క్షీ
రీవంశజాశుభ్రావంశక్షీరీచవైణవీ । వంశాఖ్యాలోచనా
సైవధవళాత్వృణకేతకీ॥ ❊

టీక॥ వంశరోచనా - వంశీ - తుగాక్షీరీ - తుగా - శుభా - త్వక్క్షీరీ - వంశజా - శుభ్రా - వంశక్షీరీ - వైణవీ - వంశాఖ్యా - లోచనా - ధవళా - త్వృణకేతకీ - యీ ౧౪ న్ను తవక్షీరిపేళ్లు.



## తవక్షీరిగుణము.

శ్లో॥ త్వక్క్షీరీమధురారూక్షాకషాయాహ్యారుచివ్రణాన్ । హి
క్కాశ్వాసక్షయాన్హన్తిదాహకాసనిషూదనీ॥ ❊

తా॥ తవక్షీరిమధురముగను, రూక్షముగను, వగరుగనునుండు. మఱియునిది అరుచి, వ్రణము, ఎక్కిళ్లు, శ్వాస, క్షయము, దాహము, కాసము వీటిని నశింపంజేయు.

## తెల్లజీలకర్ర.

శ్లో॥ గంధపాలాసితాగంధాగంధపాలాశగంధజా । పాలాశ
గంధజాచైవహ్యన్యేశంసేతితద్విదుః । ఉపకుంచోపకుం
చీచకాళికాచోపకుంచికా । సుషవీకుంచికాకుంచిపృథ్వీ
కాస్థలజీరకం । దీప్యంహృద్యంమనోజ్ఞంచతరుణంమాధ
వంమతం । జీరకందీర్ఘకంశుక్లమజాజీకణజీరకం॥ ❊

టీక॥ గంధపాలా - సితా - గంధా - గంధపాలాశ - గంధజా - పాలాశగంధజా - శంస - ఉపకుంచ - ఉపకుంచీ - కాళికా - ఉపకుంచికా - సుషవీ - కుంచికా - కుంచి - పృథ్వీకా - స్థలజీరక - దీప్య - హృద్య - మనోజ్ఞ - తరుణ - మాధవ - జీరక - దీర్ఘక - శుక్ల - అజాజీ - కణజీరక - యీ ౨౬ న్ను తెల్లజీలకర్ర పేళ్లు.

## తెల్లజీలకర్రగుణము.

శ్లో॥ రుచికరబలకారీపిత్తజోన్మాదహారీ । జ్వరహరక్రిమిహారీ
శ్లేష్మశూలాపహారీ। వమనరుధిరవారీసర్వగుల్మాపహారీ ।
జనయతిజఠరాగ్నింజీరకంవాతహారీ॥ ❊

తా॥ తెల్లజీలకర్ర రుచికరముగను, బలకరముగనునుండు. మఱియునిది పిత్తము, పిచ్చి, జ్వరము, క్రిమిః, శ్లేష్మము, శూల, వాంతి, రక్తదోషము, సమస్తగుల్మములు, వాతము వీట్లనునశింపంజేయుటయేగాక అగ్నిదీపనమును బాగాగలుగంజేయు.

## దానిమ్మ.

శ్లో॥ దాడింబోదాడిమఃసారః కుట్టిమఃఫలషాడవః। స్వాద్వమ్లేర

క్తబీజశ్చకరకఃశుకవల్లభః । రాజాదనంక్షీరశుక్లంరా
జాంహ్వాహ్వాహ్వానరప్రియః॥ ❊

టీక॥ దాడింబ - దాడిమ - సార - కుట్టిమ - ఫలషాడవ - స్వాద్వమ్ల - రక్తబీజ - కరక - శుకవల్లభ - రాజాదన - క్షీరశుక్ల - రాజాహ్వ - నరప్రియ యీ ౧౩ న్ను దానిమ్మ పేళ్లు.

దానిమ్మగుణము.

శ్లో॥ దాడిమోదీపనోవృష్యోహ్యరోచికవిబంధనుత్। గుల్మశూ
లప్రమేహఘ్నోగ్రహణీవాతనాశనః । శోణితార్శఃకఫ
హరస్సర్వపైత్యవికారజిత్॥ ❊

తా॥ దానిమ్మ అరుచి, విబంధము, గుల్మము, శూల, ప్రమేహము, గ్రహణి, వాతము, రక్తదోషము, అర్శస్సు, కఫము, సర్వపైత్యవికారములు, వీటిని నశింపజేయుటయేగాక ధాతుపుష్టి, అగ్నిదీపనము వీటిని సగాగలుగంజేయు.

ధనియాలు.

శ్లో॥ ధాన్యకంధానకంధాన్యంధానిధానేయకంతథా। కుస్తుం
బురుచ్ఛత్రధాన్యంవితున్నంభద్రమార్ద్రికం। గుళికాహ్వా
హృద్యగంధాచమేషకోరసనస్తథా॥ ❊

టీకః ధాన్యక - ధానక - ధాన్య - ధాని - ధానేయక - కుస్తుంబురు - ఛత్రధాన్య - వితున్న - భద్ర - ఆర్ద్రిక - గుళికా - హృద్యగంధా - మేషక - రసన - యీ ౧౪న్ను ధనియాల పేళ్లు. (దీని నేకొత్తిమెర్లు అని జెప్పుదురు).

ధనియాలగుణము.

శ్లో॥ కుస్తుంబురుస్స్వాదుకుర్యాద్భ్రమపైత్యాతిదాహజిత్
ఛర్దిహిక్కారుచీర్మేహతరుణజ్వరనాశనం॥ ❊

తా॥ ధనియాలు తియ్యగనుండును. ఇది భ్రమము, పిత్తము, మిక్కిలి మంట, వాంతి, ఎక్కిళ్లు, అరుచి, మేహము, తరుణజ్వరము, వీటిని నశింపజేయు.



నల్లజీలకర్ర.

శ్లో॥ కృష్ణజాజీకణాఖ్యాతాదీర్ఘకఃకణజీరకః । కృష్ణరాజీతుజ
రణాసుగంధాకాలజీరకః । వర్షాకాళీచహృద్యాచతథా
చోద్గారశోధనీ॥ ❊

టీక॥ కృష్ణాజాజీ - కణా - దీర్ఘక - కణజీరక - కృష్ణరాజీ - జరణా - సుగంధా - కాలజీరక - వర్షా - కాళీ - హృద్యా - ఉద్గారశోధనీ - యీ ౧౨న్ను నల్లజీలకర్ర పేళ్లు.

నల్లజీలకర్రగుణము.

శ్లో॥ తిక్తోష్ణంకటుకంవృష్యంకించిన్మేదోగ్నివర్ధనం । లఘుశ్లే
ష్మానిలఘ్నంచసన్నిపాతాభిఘాతజిత్॥ ❊

తా॥ నల్లజీలకర్ర చేదుగను, ఉష్ణముగను కారముగనునుండు. మరియునిది శ్లేష్మము, వాతము, సన్నిపాతము, అభిఘాతము, జ్వరము వీటినినివర్తింపంజేయుటయేగాక ధాతుపుష్టి, మేదస్సు, అగ్నిదీపనము, వీటినిగలుగంజేయు. మఱియునిది శరీరమునకు తేలికనిచ్చును.

పిప్పలి.

శ్లో॥ పిప్పలీమాగధీకృష్ణాచపలాతీక్ష్ణతండులా । ఉపకుల్యాక
ణాఖ్యాతాకోలాశౌండీతథోషణా । కఫరీకృష్ణఫలావృ
ష్యాకటుర్దండఫలామతా । వైదేహీచైవకాళీచశౌండికా
తిక్తతండులా॥ ❊

టీక॥ పిప్పలీ - మాగధీ - కృష్ణా - చపలా - తీక్ష్ణతండులా - ఉపకుల్యా - కణా - కోలా - శౌండీ - ఊషణా - కఫరీ - కృష్ణఫలా - వృష్యా - కటు - దండఫలా - వైదేహీ - కాళీ - శౌండికా - తిక్తతండులా యీ ౧౯న్ను పిప్పలి పేళ్లు.

పిప్పలిగుణము.

శ్లో॥ కృష్ణాకటుస్స్వాదుహిమాస్నిగ్ధాగుల్మత్రిదోషజిత్। తృట్
దాహోదరజిత్వామనాశనీచరసాయనీ॥ ❊

తా॥ పిప్పలి కారముగను, రుచికరముగను, శీతలముగను, జిగటుగనునుండు. మఱియునిది గుల్మము, త్రిదోషములు, దప్పి, దాహము, మహోదరము, ఆమవాతము వీటినినివర్తింపంజేయుటయేగాక బలకరముగనుండు.

## పుస్తకాంతరే.

శ్లో॥ పిప్పలీదీపనీవృష్యాస్వాదుపాకారసాయనీ । అత్యుష్ణాకటుకాస్నిగ్ధాకఫవాతహరాలఘుః । పిత్తలారేచనీహంతి శ్వాసకాసోదరజ్వరాన్ । కుష్ఠప్రమేహగుల్మార్శఃప్లీహశూలామమారుతాన్ । ఆర్ద్రా౽కఫప్రదాస్నిగ్ధాశీతలామధురాగురుః॥ ❋

తా॥ పిప్పళ్లు పాకమువలన రుచికరముగను, మిక్కిలి ఉష్ణముగను, కారముగను, జిగటుగను చులకనగనునుండును. మఱియునిది కఫము, వాతము, శ్వాసము, కాసము, ఉదరరోగము, జ్వరము, కుష్టువు, ప్రమేహము, గుల్మము, అర్శస్సు, ప్లీహము, శూల, ఆమవాతము వీటినినివర్తింపంజేయుటయేగాక ఆయురారోగ్యవృద్ధి, పిత్తము విరేచనము వీట్లనుసగాగలుగంజేయు. పచ్చిపిప్పలి జిగటుగను, శీతలముగను, మధురముగను, గురుత్వముగనునుండును. మరియునిది కఫమునుగలుగంజేయు.

## (మోడి) పిప్పలీమూలము.

శ్లో॥ మూలంతుపిప్పలీమూలంగ్రంధికంజటిలాశిరః । కోలమూలంకటూగ్రంధిసర్వగ్రంధివిరూపకం । మూలకంమూషణంకోలపత్రాగ్రంపాణితంజటః ॥ ❋

టీక॥ మూల - పిప్పలీమూల - గ్రంథిక - జటిలా - శిర - కోలమూల - కటు - గంధి - సర్వగ్రంధి - విరూపక - మూలక - మూషణ - కోలపత్రాగ్రపాణిత - జట - యీ౧౫న్ను పిప్పలీమూలముపేళ్లు. దీనినేమోడియనిజెప్పుదురు.

## పిప్పలీమూలగుణము.

శ్లో॥ గ్రంధికంశ్లేష్మకాసఘ్నంశ్వాసగుల్మానిలాపహం। క్రిమిహృద్రోగశమనంపాండుశోఫాగ్నిమాంద్యజిత్ ॥ ❋

తా॥ పిప్పలీమూలము (అనగామోడి) శ్లేష్మము, కాసము, గుల్మము, వాతము, క్రిమిరోగము, హృద్రోగము, పాండువు, వాపు, అగ్నిమాంద్యము వీటినినివర్తింపంజేయు.



## చవ్యము.

శ్లో॥ చవికాకోలవల్లీచచవ్యంపావనమేవచ । తురఃకోపసిరస్తీక్ష్ణంకోలకంకూటమస్తకం ॥ ❋

టీక॥ చవికా - కోలవల్లీ - చవ్య - పావన - తుర - కోపసిర - తీక్ష్ణ - కోలక - కూటమస్తక యీ౯న్ని చవ్యముపేళ్లు.

## చవ్యగుణము.

శ్లో॥ చవ్యంకటూష్ణంవిశదంకుష్ఠహృద్రోగశూలజిత్ । కఫోద్రేకహరంవాతకోపోపశమనంతథా । అగ్నిమాంద్యాతిసారఘ్నంపాండుశ్వయథునాశనం ॥ ❋

తా॥ చవ్యము కారముగను, ఉష్ణముగనునుండును. మఱియునిది కుష్టువు, హృద్రోగము, శూల, కఫము, వాతము, వీటిని నివర్తింపంజేయు.

## గజపిప్పలి.

శ్లో॥ తస్యాఃఫలంసముద్దిష్టంశ్రేయసీహస్తిపిప్పలీ । కణానాగకణాకుంచాకృత్రిమంచవికాఫలం ॥ ❋

టీక॥ శ్రేయసీ - హస్తిపిప్పలీ - కణా - నాగకణా - కుంచా - కృత్రిమ - చవికాఫల - యీ౭న్ను గజపిప్పలిపేళ్లు. ఇదియేచవ్యముయొక్క ఫలమని తెలిసికొనవలయు.

## గజపిప్పలిగుణము.

శ్లో॥ గజపిప్పలికాస్వాదుకటూష్ణాచపరికీర్తితా । బలాసంహన్తివాతంచసాతుజంతుజయప్రదా॥ తథైవనేత్రరోగఘ్నీవృష్యాదీపనమాంద్యజిత్ । కాసశ్వాసప్రశమనీఆమవాతానిలాంజయేత్॥ ❋

తా॥ గజపిప్పలి స్వాదుగను, కారముగను, ఉష్ణముగనునుండును. మరియునిదిబలాసము, వాతము, జంతువాతము, నేత్రరోగము, అగ్నిమాంద్యము, కాసము, శ్వాసము, ఆమవాతము, వాతము, వీటిని నివర్తింపంజేయుటయేగాక అగ్నిదీప్తినిగలుగంజేసి ధాతుపుష్టినిగలుగంజేయు.

చిత్రమూలము.

శ్లో॥ చిత్రకోదహనోవ్యాళఃపావనోదారుణోగ్నికః । జ్యోతి
ష్కోవల్లరోవహ్నిఃపాలిపాఠఃకుటఃశిఖీ । కృశానుకోన
లోదీప్తశ్చిత్రంభానుశ్చపావకః । కోలమల్లోవ్యళీకోలో
మార్జారోదీప్యక స్తథా। వాలికోలోహితాంగశ్చహుత
భుగ్జ్వలన స్తథా । హుతాశనోజాతవేదా ద్వీపీజ్వలన
కోనలః॥ ❊

టీక॥ చిత్రక - దహన - వ్యాళ - పావన - దారుణ - అగ్నిక - జ్యోతిష్క - వల్లర - వహ్ని - పాలిపాఠ - కుట - శిఖి - కృశానుక - అనల - దీప్త - చిత్ర - భాను - పావక - కోలమల్ల - వ్యళీకోల - మార్జార - దీప్యక - వాలిక - లోహితాంగ - హుతభుక్ - జ్వలన - హుతాశన - జాతవేదా - ద్వీపీ - జ్వలనక - అనల - యీ ౩౧ న్ని చిత్రమూలము పేళ్లు.

చిత్రమూలపుగుణము.

శ్లో॥ చిత్రకోగ్నిసమః పాకేకఫశోఫసమీరనుత్ । ప్లీహోదరా
ర్శోగ్రహణీక్రిమికండూవినాశనః॥ ❊

తా॥ చిత్రమూలము పాకమువలన అగ్నిహోత్రసమముగనుండు. మరియునిది కఫము, వాపు, ప్లీహము, మహోదరము, అర్శస్సు, గ్రహణి, క్రిమిరోగము, దురద వీటిని నశింపజేయు.

శొంఠి.

శ్లో॥ శుంఠీమహౌషధంవిశ్వంనాగరంవిశ్వభేషజం। విశ్వౌషధం
శృంగిబేరంకటుభద్రంతథార్ద్రికం । అవాక్ఛత్రంమాష
కంరాహుచ్ఛత్రంకటూత్కటం॥ ❊

టీక॥ శుంఠీ - మహౌషధ - విశ్వ - నాగర - విశ్వభేషజ - విశ్వౌషధ - శృంగిబేర - కటుభద్ర - ఆర్ద్రిక - అవాక్ఛత్ర - మాషక - రాహుచ్ఛత్ర - కటూత్కట యీ ౧౩ న్ని శొంఠి పేళ్లు.

శొంఠిగుణము.

శ్లో॥ శుంఠీస్నిగ్ధోష్ణకటుకావృష్యాచైవాగ్నిమాంద్యజిత్। హం



తివాతోదరశ్వాసపాండుశ్లీపదనాశనః । పాచనంకఫకా
సఘ్నంతథారుచ్యంచశూలనుత్ । విబంధాధ్మానశోఫ
ఘ్నంహృద్రోగంగ్రహణీంహరేత్॥ ❊

తా॥ శొంఠిజిగటుగను, ఉష్ణముగను, కారముగను, రుచికరముగనునుండు. మఱియునిది అగ్నిమాంద్యము, వాతము, మహోదరము, శ్వాస, పాండువు, శ్లీపదరోగము, కఫము, కాసము, శూల, విబంధరోగము, కడుపుబ్బరము, శోఫ, హృద్రోగము, గ్రహణివీట్లను బోగొట్టుటయేగాక వీర్యవృద్ధికరముగను, జీర్ణకారిగనునుండు.

అల్లము.

శ్లో॥ ఆర్ద్రికంకటుకంభద్రంభేషజంతారకంతథా । మర్దకంభ
ద్రకంశృంగిఆర్ద్రివిశ్వాకటుర్ఘనా॥ ❊

టీక॥ ఆర్ద్రిక - కటుక - భద్ర - భేషజ - తారక - మర్దక - భద్రక - శృంగి - ఆర్ద్రివిశ్వా - కటు - ఘనా - యీ ౧౧ న్ను అల్లము పేళ్లు.

అల్లపుగుణము.

శ్లో॥ ఆర్ద్రికంశూలరోగఘ్నంశ్లేష్మపాండ్వనిలాపహం। అరోచ
కహరంవృష్యంఅగ్నిమాంద్యత్రిదోషజిత్ ॥ ❊

తా॥ అల్లము శూల, శ్లేష్మము, పాండువు, వాతము, అరుచి, అగ్నిమాంద్యము, త్రిదోషములు వీట్లను బోగొట్టుటయేగాక ధాతుపుష్టిని సగాగలుగంజేయు.

పుస్తుకాంతరే.

శ్లో॥ ఆర్ద్రికంనాగరగుణంభేదనందీపనంగురు । కటూష్ణందీప
నంవృష్యంరుచ్యమార్ద్రికనాగరమ్ । శ్వాసకాసవమీహి
క్కావాతశ్లేష్మవిబంధనుత్ । పాచనంరోచనంవృష్యంక
టూష్ణంవహ్నిదీపనం । వాతప్రకోపశమనంరేచనంశోథ
హృత్పరం । భోజనాదౌసదాపథ్యంజిహ్వాకంఠవిశోధనం।
అవ్యక్తరసవీర్యత్వాత్తర్పరంతుకఫాపహం । కాంజికా

ర్ద్రింసలవణందీపనంపాచనంపరం। వాతప్రకోపశమనం
హర్షణంలవణార్ద్రకమ్॥ *

తా॥ అల్లము శొంటిమొక్క గుణములే కలదైయుండును. దోషముల భేదించును. అగ్నిదీపనము గురుత్వము వీటిని జేసును. పచ్చిగనుండుశొంఠిఅధిక కాక అగ్నిదీపనము వీర్యవృద్ధి, వీటిని జేయు. రుచికరముగనుండు. మఱియు నిదిశ్వాసము, కాసము, వాంతి, ఎక్కిళ్లు, వాతము, శ్లేష్మము, మలబంధము, వీటినిబోగొట్టు. ఈశొంఠిని భోజనాదులయందుచేర్చుకొనిభుజించినపాచనము, రుచి, వీర్యవృద్ధి, అధిక కాక, అగ్నిదీపనము వీటిని గలుగంజేయు. మఱియునిదివాతప్రకోపము, వాపువీటినిబోగొట్టును. విరేచనము జేయించును నాలుక, కంఠము వీటినిశోధించు. దీనియందు కారము, రసము ఇవిగాఢముగనుండుటవలన కఫమును హరించు. పచ్చిశొంఠిని పులికడుగు, సైంధవలవణము వీనితోసేవించిన అగ్నిదీపనము, పాచనమువీట్లనుగలుగంజేయు. అల్లమును సైంధవలవణములో సేవించినవాతప్రకోపమును శమింపంజేయుటయేగాక పుష్టినిసగా గలుగంజేయు.

## మిరియాలు.

శ్లో॥ మరిచంఫలితంశ్యామంవల్లిజంకృష్ణమూషణం । యవనేష్టంసువృత్తంచకోలకంచర్మబంధనమ్॥ *

టీక॥ మరిచ - ఫలిత - శ్యామ - వల్లిజ - కృష్ణ - ఊషణ - యవనేష్ట - సువృత్త - కోలక - చర్మబంధన - యీ ౧౦ న్ని మిరియాలపేళ్లు.

## మిరియాలగుణము.

శ్లో॥ మరిచంకటుకంచోష్ణంశ్లేష్మకాసాగ్నిమాంద్యజిత్ । నాత్యుష్ణంనాతితీక్ష్ణంచదోషత్రయనివారణం । వాయుంనివారయత్యేవజంతుసంతాననాశనం । క్రిమిహృద్రోగశమనం శోఫదుర్నామనాశనం॥ *

తా॥ మిరియాలు కారముగను, ఉష్ణముగనునుండు. మఱియునిది శ్లేష్మము, కాసము, అగ్నిమాంద్యము, త్రిదోషములు, వాతము, జంతువాయువు, క్రిములు, హృద్రోగము, శోఫ, దుర్నామరోగము, వీటిని నివర్తింపంజేయు. ఇది అత్యుష్ణముగ గాని, అతితీక్ష్ణముగ గానినుండదు.



## తెల్ల మిరియాలు.

శ్లో॥ సితంమరిచంశిష్యాఖ్యంసితవల్లీయవాలకం॥ *

టీక॥ శిష్యాఖ్య - సితవల్లీయ - వాలక - యీ ౩ న్ను తెల్లమిరియాలపేళ్లు.

## తెల్లమిరియాలగుణము.

శ్లో॥ శ్వేతంతుమరిచంవృష్యంవిషనేత్రరుజాపహం । స్వరభంగప్రతిస్యాయమూత్రకృచ్ఛ్రవినాశనం ॥ *

తా॥ తెల్లమిరియాలు విషము, నేత్రరోగము, స్వరభంగము, పీనస్య, మూత్రకృచ్ఛ్రము వీటిని నివర్తింపం జేయుటయేగాక ధాతుపుష్టిని సగాగలుగంజేయు.

## ఓమము.

శ్లో॥ యవానీదీపకోదీప్యోయవనాహ్వోయవాసకః । యవానికోగ్రగంధాచదీపనీయ్యాచదీపనీ॥ *

టీక॥ యవానీ - దీపక - దీప్య - యవనాహ్వ - యవాసక - యవానిక - ఉగ్రగంధా - దీపనీయ్యా - దీపనీ - యీ ౯ న్ని ఓమముపేళ్లు.

## ఓమపుగుణము.

శ్లో॥ యవానీకటుతిక్తోష్ణావాతశ్లేష్మాదిజామయాన్ । హంతిగుల్మారుచింశూలందీపయత్యాశుచానలం । వ్రణధాతుగతారోగాన్ చాష్టశూలాతిసారజిత్॥ *

తా॥ ఓమము కారముగను, చేదుగను, ఉష్ణముగనునుండు. ఇదివాతము, శ్లేష్మము వీటివలనగలిగెడు రోగములు, గుల్మము, అరుచి, శూల, వ్రణములు, సప్తధాతువులనంటిన రోగములు, అష్టశూలలు, అతిసారము వీటిని బోగొట్టుటయేగాక అగ్నిదీపనమునుసగా గలుగంజేయు.

## చోరిఓమము.

శ్లో॥ జవానీయాజవానీస్యాచ్చోహరోజంతునాశనః॥ *

టీక॥ జవానీయా - జవానీ - చోహర - జంతునాశన - యీ ౪ న్ను చోరిఓమముపేళ్లు.

చోరిఓమముగుణము.

శ్లో॥ చౌహార స్తద్గుణః ప్రోక్తో విశేషాత్క్రిమినాశనః॥ ❋

తా॥ చోరిఓమము ఓమముయొక్క గుణముకలదైయుండును. మరియు విశేషముగ క్రిమిరోగమును బోగొట్టు.

చింత.

శ్లో॥ వృక్షామ్లంతింత్రిణీకంచశాకామ్లంరక్తపూరకం । ఆమ్లవృ
క్షోమ్లశాకంస్యాత్ ఆమ్లపూరోమహీతరుః। రక్తచూడో
రసామ్లంచవరామ్లశ్చఫలామ్లకః । మహీరుహాశ్చించవృ
క్షోమ్లికాచించాఫలద్రుమః ❋

టీక॥ వృక్షామ్ల - తింత్రిణీక - శాకామ్ల - రక్తపూరక - ఆమ్లవృక్ష - ఆమ్లశాక - ఆమ్లపూర - మహీతరు - రక్తచూడ - రసామ్ల - వరామ్ల - ఫలామ్లక - మహీరుహ - చించవృక్ష - ఆమ్లకా - చించా - ఫలద్రుమ - యీ౧౭ న్ను చింత పేళ్లు.

చింతగుణము.

శ్లో॥ వృక్షామ్లంఛర్దిపిత్తఘ్నంరుచ్యమగ్నికరంపరం । క్రిమిహృ
ద్రోగశమనంగుల్మశ్లేష్మానిలాపహం॥ ❋

తా॥ చింతరుచికరముగనుండును. ఇదిభ్రాంతి, పిత్తము, క్రిమిరోగము, హృద్రోగము, గుల్మము, శ్లేష్మము,వాతము వీటిని నివర్తింపజేయుటయేగాక అగ్నిదీపనమునుసగాగలుగంజేయు.

పుష్పకాంతరే.

శ్లో॥ అమ్లికాఽమాగురుర్వాతహారాపిత్తకఫాస్రజిత్ । పక్వా
తద్వత్సరారుచ్యావహ్నివస్తివిశుద్ధికృత్ । శుష్కాహృ
ద్యాశ్రమభ్రాంతితృష్ణాక్లమహారాలఘుః॥ తింత్రిణీపల్లవం
హృద్యంకషాయామ్లంరుచిప్రదం । నేత్రరోగహరంమే
ధ్యందీపనంకఫవాతజిత్ ॥ చించాపుష్పంతుతువరంస్వా
ద్వమ్లంచరుచిప్రదం । విశదంచాగ్నిజనకంప్రమేహఘ్నంక



ఫాపహం । చించాపత్రంతుశోఫఘ్నంరక్తదోషవ్యథాప
హం । తస్యాపుష్పత్వచాభస్మశూలమందాగ్నినాశనం ।
అమ్లసారస్తుతీక్ష్ణోష్ణోవాతఘ్నఃకఫపిత్తకృత్ । అమ్లేనశ
ర్కరాయుక్తోదాహాపిత్తాగ్నిభ్రాంతినుత్॥ ❋

తా॥ చింతపిందెలు గురుత్వముగనుండును మరియునిది వాతము, పిత్తము, కఫము, రక్తదోషము, వీటినిబోగొట్టును. పండిన చింతకాయ వేగము కలదిగను, రుచికరముగనునుండు. జాఠరాగ్ని, పొత్తికడుపు వీటిని శుద్ధిజేయును. చింతవరుగు చులకనగనుండు. మరియునిది శ్రమ, భ్రమము, దప్పి, బడలిక వీటిని నివర్తింపజేయుటయేగాక హృదయమునకు మేలునుసగాగలుగంజేయు. చింతచిగురు వగరుగను, పుల్లగను, రుచికరముగను నుండు. మరియు హృదయము, బుద్ధి వీటికిమేలుజేసును. మరియునిది నేత్రరోగము, కఫము, వాతము వీటిని బోగొట్టుటయేగాక అగ్నిదీపనమును సగాగలుగంజేయు. చింతపూలు వగరుగను, తియ్యగను, పుల్లగను, రుచికరముగను, శోధనకారిగను నుండు. మరియునిది ప్రమేహము, కఫము వీటిని నశింపజేయుటయేగాక అగ్నిదీపనమునుసగాగలుగంజేయు. చింతాకు వాపు, రక్తదోషము వీటిని హరించును. చింతపూలభస్మము, పట్టభస్మము ఇవిశూల, అగ్నిమాంద్యము వీటినిబోకడచు. చింతాకురసము వేగము గలదిగనుండును మరియు ఆమ్లవాతమునుహరింపంజేయు. మరియునిది కఫము, పిత్తము వీటిని జేయును. చింతాకురసమును శర్కరతో సేవించిన తాపము, పిత్తము, బడలిక ఇవి నశించు.

చింతపండు.

శ్లో॥ తింతిడీకంతువృక్షామ్లమమ్లశాకోమ్లపాదపః॥ ❋

టీక॥ తింతిడీక - వృక్షామ్ల - అమ్లశాక - అమ్లపాదప - యీ౪ న్ను చింతపండు పేళ్లు.

చింతపండుగుణము.

శ్లో॥ తింతిడీకంసమీరఘ్నమామముష్ణంపరంగురు । తత్పక్వంల
ఘుసంగ్రాహిగ్రహణీకఫవాతజిత్॥ ❋

తా॥ చింతపండు వాతమును బోగొట్టును. చింతగుల్లమిక్కిలి ఉష్ణముగను గురుత్వముగనునుండు. పండినచింతగుల్ల లఘువుగను, మలబద్ధకారిగనునుండు. మఱియునిది గ్రహణి, కఫము, వాతముదీనిని నశింపజేయు.

## పుల్లప్రబ్బలి.

శ్లో॥ ఆమ్లోమ్లవేతసోభీమోరసామ్లశ్శరభేదకః । రక్తస్రావో
వేతసామ్లశతభేదీచభేదకః ॥ *

టీక॥ అమ్ల - అమ్లవేతస - భీమ - రసామ్ల - శరభేదక - రక్తస్రావ - వేతసామ్ల - శతభేదీ - భేదక యీ ౯ న్ని పుల్లప్రబ్బలిపేళ్లు.

## పుల్లప్రబ్బలిగుణము.

శ్లో॥ రసామ్లంగుల్మహృద్రోగదుర్నామావాయుశూలజిత్ ।దీప
నంవమథుంహంతిపైత్యభ్రమవినాశనం ॥ *

తా॥ పుల్లప్రబ్బలి గుల్మము, హృద్రోగము, దుర్నామరోగము, వాయువు, శూల, వాంతి, పిత్తభ్రమ వీటినినశింపజేయుటయేగాక అగ్నిదీపనమును సగాగలుగంజేయు.

## అజామోదము.

శ్లో॥ అజగంధాబస్తగంధాపశుగంధావిగంధికా। కారవీబర్బ
రాగంధాతుంగీపూతిమయూరకః ॥ *

టీక॥ అజగంధా - బస్తగంధా - పశుగంధా - విగంధికా - కారవీ - బర్బరా - గంధా - తుంగీ - పూతిమయూరక యీ౯న్ని అజామోదముపేళ్లు.

## అజామోదపుగుణము.

శ్లో॥ అజగంధాకటుస్తిక్తాతథోక్తాకఫవాతజిత్। హిధ్మాధ్మా
నారుచింహంతిక్రిమిజిద్వహ్నిదీపనం ॥ *

తా॥ అజామోదము కారముగను, చేదుగనునుండు. ఇదికఫము, వాతము, హిధ్మ, కడుపుబ్బరము, అరుచి, క్రిములు వీటిని నివర్తింపజేయుటయేగాక అగ్నిదీపనమును సగాగలుగంజేయు.

## అజామోదపువిత్తులు.

శ్లో॥ అజమోదాబస్తమోదాదీప్యకోలాచమర్కటీ । శరా
హ్వాకారవీగంధామోదాహస్తిమయూరకః । బ్రహ్మం
కుశోగ్రగంధాచహృద్యగంధాచకీర్తితా ॥ *



టీక॥ అజమోదా - బస్తమోదా - దీప్యకోలా - మర్కటీ - శరాహ్వ - కారవీ - గంధా - మోదా - హస్తిమయూరక - బ్రహ్మంకుశ - ఉగ్రగంధా - హృద్యగంధా యీ ౧౨ న్ను అజామోదపువిత్తులపేళ్లు.

## అజామోదపువిత్తులగుణము.

శ్లో॥ గుల్మాష్ఠీలకఫానాహశూలజిత్వహ్నికృత్పరం। అనిలజ్వర
శోషఘ్నమజామోదస్యబీజకం ॥ *

తా॥ అజామోదపువిత్తులు గుల్మము, అష్ఠీలవాతము, కఫము, కడుపుబ్బరము, శూల, వాతము, జ్వరము, శోష వీటినిపోగొట్టుటయేగాక అగ్నిదీపనమును సగాగలుగంజేయు.

## వెలగ.

శ్లో॥ కపిత్థోథదధిత్థస్తుగ్రాహీఫలసుగంధికా । అజసస్యోదధిఫల
శ్చిరపాకీకపిప్రియః। గంధపత్రోహృద్యగంధోదంతశాఠో
విశాలకః । సితపుష్పఃపయఃక్షీరఃతథాపుష్పఫలీమతః॥

టీక॥ కపిత్థ - దధిత్థ - గ్రాహీఫల - సుగంధికా - అజసస్య - దధిఫల - చిరపాకీ - కపిప్రియ - గంధపత్ర - హృద్యగంధ - దంతశాఠ - విశాలక - సితపుష్ప - పయః - క్షీరః - పుష్పఫలీ యీ౧౬న్ను వెలగపేళ్లు.

## వెలగగుణము.

శ్లో॥ ఆమంకపిత్థమస్వర్యంకఫఘ్నంగ్రాహిశీతళం । కఫానిల
హరంపక్వంమధురామ్లరసంగురు । శ్వాసకాసారుచిహ
రంతృష్ణాఘ్నంకంఠశోధనం ॥ *

తా॥ వెలగకాయ మలబద్ధకముగను, శీతలముగనునుండు. మఱియు నిది స్వరము, కఫము వీటినినశింపజేయు. దీనిఫలము మధురముగను, పుల్లగను, గురుత్వముగనునుండు. మరియు శ్వాస, కాసము, అరుచి, దప్పి వీటిని నివర్తింపజేయుటయేగాక కంఠశుద్ధిని గలుగంజేయు.

(శర్కర) పంచదార.

శ్లో॥ శర్కరోక్తాతుమత్స్యండీ శ్వేతమత్స్యండికాసితా। అహి
చ్ఛత్రాతుసికతాశుద్ధాశుభ్రాసితోపలా ॥ ❋

టీక॥ శర్కర - మత్స్యండీ - శ్వేతమత్స్యండికా - సితా - అహిచ్ఛత్రా - సికతా - శుద్ధా - శుభ్రా - సితోపలా యీ౯ న్ని పంచదార పేళ్లు.

పంచదారగుణము.

శ్లో॥ శర్కరాతాపమూర్ఛాఘ్నీరక్తపిత్తాతిదాహజిత్ । ఛర్ది
హిక్కారుచిహరాభ్రమమేహామకృచ్ఛ్రనుత్ ॥ ❋

తా॥ పంచదార తాపము, మూర్ఛ, రక్తపిత్తము, అతిదాహము, వాంతి, ఎక్కిళ్లు, అరుచి, భ్రమ, మేహము, ఆమవాతము, మూత్రకృచ్ఛ్రము వీటిని నివర్తింపజేయు.

మధుశర్కర.

శ్లో॥ శర్కరాన్యామధుభవామాధవీమధుశర్కరా । మాక్షికీ
శర్కరాప్రోక్తాతిక్తకామధునోద్భవా ॥ ❋

టీక॥ మధుభవా - మాధవీ - మధుశర్కరా - మాక్షికీ - శర్కరా - తిక్తకా - మధునోద్భవా - యీ౭ న్ను మధుశర్కర పేళ్లు.

యవాసశర్కర.

శ్లో॥ యవాసశర్కరాత్వన్యానిర్దిష్టాయాసశర్కరా ॥

టీక॥ యాసశర్కరా యనునది యవాసశర్కర పేరు.

తవరాజశర్కర.

శ్లో॥ తవరాజఃశతపదిగోళఘ్నశ్చైవరాజకః ॥ ❋

టీక॥ తవరాజ - శతపది - గోళఘ్న - రాజక యీ౪న్ను తవరాజశర్కర పేళ్లు.



ఖండశర్కర.

శ్లో॥ విశేషాద్ధ్వాతఖండస్యమత్స్యండీఫణికాస్మృతా । గుళికా
చాస్యమత్స్యండీఖండశ్చపరికీర్తితా ॥ ❋

టీక॥ మత్స్యండీ - ఫణికా - యీ౨న్ను మరికితీయబడిన ఖండశర్కర పేళ్లు. మత్స్యండీ-ఖండ యీ౨న్ను ఘట్టిగనుండు ఖండశర్కర పేళ్లు. (దీని నేకలకండయందురు.)

శర్కరాచతుష్టయగుణము.

శ్లో॥ శర్కరామధుసంభూతాఛర్ద్యతీసారనాశనీ। తథైవభేద
నీరూక్షాకషాయస్వాదుపాకినీ। అగ్నిప్రసాదదంచూర్ణం
పరమంరుచివర్ధనం । ప్లీహకాసమదార్శాంసిశ్వాసంశూ
లంజ్వరంవమిం । నిహంతిదీపయత్యగ్నిబలవర్ణకరంపరం।
వాతానులోమనంహృద్యంకంఠజిహ్వావిశోధనం॥ ❋

తా॥ మధుశర్కర రూక్షముగను, వగరుగను, రుచికరముగనునుండు. మరియునిది వాంతి, అతిసారము వీటినినివర్తింపంజేయుటయేగాక అగ్నిదీపనమును సగాగలుగంజేయు. శర్కరాచూర్ణము ప్లీహము, కాసము, అర్శస్సు, శ్వాస, శూల, జ్వరము, వాంతి, కంఠదోషము, జిహ్వాదోషము, వీటినినివర్తింపంజేయుటయేగాక అగ్నిప్రసాదము, రుచి, అగ్నిదీప్తి, బలము, దేహకాంతి, వాయువు క్రమముగ సంచరించుట, వీటినిగలుగంజేయు.

గద్య॥ ఇతిధన్వంతరీయ్యేనిఘంటౌ నానాద్రవ్యపర్యాయ శబ్దగుణ
ప్రకాశే ద్వితీయ శ్శతపుష్పాదివర్గః.

శ్రీ ర స్తు.

శ్రీ మద్ధన్వంతరయేనమః.

# ధన్వంతరినిఘంటువు.

## చందనాద్యనుక్రమణిక.

శ్లో॥ చందనంకుంకుమోశీరంప్రియంగుఃస్థౌణిరోచనా। తురుష్కాగరుకర్పూరఃకస్తూరీజాతిపత్రికా। జాతీఫలంతతఃప్రోక్తంజయపత్రంతతఃపరం। కంకోలకస్తథాపూగోలవంగకుసుమానిచ। నలికోనళదంకుష్ఠంహరేణుతగరంప్లవం। నఖంవ్యాఘ్రనఖంస్పృక్కా-బోళందమనకంమురా। స్థౌణేయకంచోరకంచశైలేయంశైలవాలుకం। సరళంసప్తపర్ణంచలాక్షాతామలకీతథా। లామజ్జకంపద్మకంచధాతకీకుసుమానిచ। ప్రపౌండరీకంకచోరంసమాంశైఃశాణమాత్రకైః। యేషాంవిభాగోరాలస్తునలికాయంత్రతఃపచేత్। మహాసుగంధిరిత్యేతత్ప్రస్థతైలేనసాధితం। ప్రస్వేదమలదౌర్గంధ్యంకండూకుష్ఠహరంపరం। అనేనాభ్యక్తగాత్రస్తువృద్ధస్సప్తతికోభవేత్।యువాభవతిశుక్లాఢ్యఃస్త్రీణామత్యంతవల్లభః। సుభగోదర్శనీయశ్చగచ్ఛేచ్ఛప్రమదాశతం। వంధ్యాపిలభతేగర్భంషండోపిపురుషాయుతే। అపుత్రఃపుత్రమాప్నోతిజీవేచ్ఛశరదాంశతం। మనశ్శిలాచసిందూరంసౌరాష్ట్రీగంధపారజం। సస్నిగ్ధకఃసర్జరసఃకాసీసఃపురుకుందురుః। శ్రీవాసస్సల్లకంపిల్లంకంకుష్ఠంచాప్యరుష్కరం। యేభిర్గోమూత్రసంయుక్తంకటుతైలంవిపాచయేత్। పామావిచర్చికాదద్రుకండూకుష్ఠక్రిమివ్రణాన్। అభ్యంగాన్నాశయత్యేవనాడీదుష్టవ్రణాన్యపి। తుత్థంచతాప్యంజనధాతుఫేనైఃసశ్లక్ష్ణకైఃగైరికలోధ్రశంఖైః। నేత్రాంజనంకాచమలార్తికండూ



క్షుద్గాహతైమిర్యసరిశ్రమఘ్నం।చందనాదిరయంవర్గస్త్రింశత్యుస్సముదాహృతః। తుత్థంరసాంజనంచైవగిరిజంవరమాక్షికం। సౌవీరంగైరికంఫేనంచతుష్యంకుసుమాంజనం।అమ్బుప్రసాదనఫలంహాగ్లోదీర్ఘస్యనిశ్వసః। నేత్రాంజనమిదంచైవచక్షూరోగమలాపహాః ॥ ❋

టీక॥ చందనం - చందనము,లోహితం - రక్తచందనము, కాళేయం-పీతచందనము, కుంకుమం - కుంకుమపువ్వు, ఉశీరం - వట్టివేళ్లు, ప్రియంగు-ప్రేంఖణపుచెట్టు, స్థౌణిక - నంద్యావృక్షము, రోచనా - గోరోచనము, తురుష్క - తురుష్కము, అగరు-పీతాగరు, కృష్ణాగరు, కర్పూర - కర్పూరము, కస్తూరీ - కస్తూరి, జాతిపత్రికా - జాపత్రి, జాతీ-జాజికాయ, జయపత్రం-గెంజాయిఆకు, కంకోల - తక్కోలపుట్లు, పూగా - పోక, లవంగకుసుమ - లవంగపుష్పము, నలికా - పగడపుతీగె, నళదం - జటామాంసి, గంధమాంసి కుష్ఠం - చంగల్వకోష్ఠు, హరేణు - రేణుకలు, తగరం - గ్రంథితగరము, ప్లవం - నాగరముస్తెలు, నఖ - నఖము, వ్యాఘ్రనఖ - వ్యాఘ్రనఖము, స్పృక్కా - స్పృక్కయనుగ్రంథిద్రవ్యము, బోళం - బోళము, దమనకి-దవనము, మురా - మురువము, స్థౌణేయకం - మాచిపత్రి, చోరక- గన్నెరువనము, శైలేయం - రాతిపువ్వు, శైలవాలుకం - కూతురుబుడమ్మ, సరళం - సరళదేవదారు, సప్తపర్ణి - ఏడాకులపొన్న, లాక్షా - లక్క, తామలకి - నేలవుసిరిక లామజ్జకం - తెల్లవట్టివేళ్లు, పద్మకం- పద్మకము, ధాతకీకుసుమ - ఆరెపువ్వు ప్రపౌండరీకం - పుండరీకపుష్పము, కచోరం - గంధకచోరము,మనశ్శిలా-మణిశిల, గౌరం - హరిదళము, సింధూరం - సింధూరము, సౌరాష్ట్రికం - తువరిమన్ను, సౌగంధి - గంధకము, పారజం - ఇంగిలీకము,సస్నిగ్ధకం-మైనము,సర్జరసః-సర్జరసము, కాసీసః - కాసీసము, పురు-గుగ్గిలం, కుందురుః-కుందురుష్కము, శ్రీవాసా-శ్రీవేష్టకము,సల్ల-అందుగు, కంపిల్ల-కంపిల్లకము,కంకుష్ఠం-కంకుష్ఠము. అరుష్కర - జీడి, తుత్థం-మైలుతుత్థము, పాలతుత్థము, తాప్య- హేమమాక్షికము, జన - రసాంజనము, ధాతు - కర్పూరశిలాజిత్తు, ఫేన-సౌవీరాంజనము, నీలాంజనము, సముద్రఫేనము, కుళుత్థాంజనము, పుష్పాంజనము, గైరిక-గైరికద్వయము,శ్లక్ష్ణ-చిల్లగింజ, లోధ్ర-లొద్దుగు, శంఖ - శంఖము.

## *చందనాదివర్గప్రారంభః*

### చందనము.

శ్లో॥ చందనంగంధసారంచమహార్హ్హంశ్వేతచందనం । భద్రశ్రి
యంమలయజంగోశీర్షంతైలపర్ణకం । కాలేయకంపీతసా
రంశ్రీఖండంచారుభూపతిం॥ *

టీక॥ చందన - గంధసార - మహార్హ - శ్వేతచందన - భద్రశ్రియ - మలయజ - గోశీర్ష - తైలపర్ణక - కాలేయక - పీతసార - శ్రీఖండ - చారుభూపతి - యీ ౧౨ న్ను చందనము పేళ్లు.

### చందనపుగుణము.

శ్లో॥ శ్రీగంధంశీతళంస్వాదుతిక్తంపిత్తవినాశనం। రక్తప్రసాద
నంవర్ణ్యంఅన్తర్దాహవినాశనం ॥ *

తా॥ చందనము శీతలముగను, రుచికరముగను, చేదుగనునుండు మరియునిది పిత్తము, అన్తర్దాహము, వీటినినివర్తింపజేయుటయేగాక రక్తపుష్టి, దేహకాంతి వీటినిగలుగజేయు.

### శ్వేతచందనము.

శ్లో॥ మలోద్భవంతుతత్రోక్తంశ్రీఖండంరోహిణీద్రుమం। సుశీత
ళంసుగంధంచసప్రోక్తంతద్గంధవాహకం ॥ *

టీక॥ మలోద్భవ - శ్రీఖండ - రోహిణీద్రుమ - సుశీతళ - సుగంధ - గంధవాహక యీ౬ న్ను శ్వేతచందనము పేళ్లు.

### శ్వేతచందనపుగుణము.

శ్లో॥ పిత్తాసృక్విషదాహంచక్రిమిఘ్నంవాతగుల్మనుత్। శ్వేతం
సతిక్తమధురంచందనంశిశిరంపరం ॥ *

తా॥ శ్వేతచందనము చేదుగను, మధురముగను, శీతలముగనునుండు, మఱియునిది పిత్తము, రక్తదోషము, విషము, మంట, క్రిములు, వాతము, గుల్మము వీట్లనునశింపజేయు.



### రక్తచందనము.

శ్లో॥ రక్తచందనముద్దిష్టంలోహితంహరిచందనం । రక్తసారం
తామ్రసారంనిర్దిష్టంక్షుద్రచందనం । తామ్రవృక్షశ్చపాత
శ్చకిరాతశ్చాతిరక్తకః। శీతోద్భవంతథాచాన్యజ్యోతిస్సో
మంచతన్మతం॥ *

టీక॥ రక్తచందన - లోహిత - హరిచందన - రక్తసార - తామ్రసార - క్షుద్రచందన - తామ్రవృక్ష - పాత - కిరాత - అతిరక్తక - శీతోద్భవ - జ్యోతిః - సోమ - యీ ౧౩ న్ను రక్తచందనము పేళ్లు.

### రక్తచందపుగుణము.

శ్లో॥ రక్తచందనమప్యాహుఃస్వాదుతిక్తంసుశీతళం । రక్తోద్రే
కంహంతిపిత్తంజ్వరమున్మాదనాశనం ॥ *

తా॥ రక్తచందనము రుచికరముగను, చేదుగను, శీతలముగనునుండు మఱియునిది రక్తాధిక్యము, పిత్తము, జ్వరము, పిచ్చి వీట్లనునశింపజేయు.

### కుచందనము.

శ్లో॥ కుచందనంచపత్రాంగంరక్తకాష్ఠసురక్తకం । పత్తూరం
పటురాగంచపటుపటురంజనమేవచ। పత్రాంగంరంజితం
రక్తంచందనంచతథాస్మృతం । భార్యావృక్షోయమన్య
శ్చకటుకారణపుష్పికా ॥ *

టీక॥ కుచందన - పత్రాంగ - రక్తకాష్ఠ - సురక్తక - పత్తూర - పటురాగ - పటు - పటురంజన - పత్రాంగ - రంజిత - రక్త - చందన - భార్యావృక్ష - కటుకారణపుష్పికా యీ ౧౪ న్ను కుచందనము పేళ్లు.

### కుచందనపుగుణము.

శ్లో॥ కుచందనంశ్లేష్మహరీరక్తపైత్యాతిసారజిత్। కృచ్ఛ్రవిణ్మూ
త్రశమనంపాండుక్షుదాక్షిదాహనుత్ ॥ *

తా॥ కుచందనము శ్లేష్మము, రక్తపైత్యము, అతిసారము, మలబద్ధము, మూత్రకృచ్ఛ్రము, పాండువు, తుమ్ములు, నేత్రరోగము, దాహము, వీటినిబోగొట్టు

## పీతచందనము.

శ్లో॥ కాలేయకంతుపీతంస్యాత్తథానారాయణప్రియః । కాలే
యంపీతసారంచపీతాభంహరిచందనం । కాళీయకంపీత
కాష్ఠంచతుర్థంపీతచందనం ॥ *

టీక॥ కాలేయక - పీత - నారాయణప్రియ - కాలేయ - పీతసార - పీతాభ - హరిచందన - కాళీయక - పీత కాష్ఠ - చతుర్థ - పీతచందన యీ ౧౧ న్ను పీతచందనము పేళ్లు.

## పీతచందనపుగుణము.

శ్లో॥ కాలేయంరక్తపైత్యఘ్నంవిసర్పించప్రమేహకం । తృష్ణా
దాహాంగశమనంఛర్దిహిక్కాతిసారజిత్ ॥ *

తా॥ పీతచందనము రక్తపైత్యము, విసర్పి, ప్రమేహము, దప్పి, మంట, శరీరమునకుశాంతి, ఛర్ది, ఎక్కిళ్లు, అతిసారము వీటిని నశింపంజేయు.

## చందనసామాన్యగుణము.

శ్లో॥ సర్వాణ్యేతానితుల్యానిరసతోవీర్యతస్తథా । గంధేనతు
విశేషేణపూర్వంశ్రేష్ఠతమంగుణైః ॥ *

తా॥ పైజెప్పంబడిన చందనములన్నియు రసముచేతను, వీర్యముచేతను సమానములుగనుండును. మరియు విశేషముగ పరిమళముతో గూడియుండి సమస్తగుణములచే శ్రేష్ఠముగనుండును.

## కుంకుమపువ్వు.

శ్లో॥ కుంకుమంరుధిరంరక్తమసృగస్రంచపీతకం । కాశ్మీరంచా
రుబాహ్లీకంసంకోచపిశునంవరం । పీతకేసరమాల్యంహి
రంభాచాగ్నిశిఖంతథా । ఘుసృణంరక్తవర్ణంచమతంక్షత
జనామకం॥ *

టీక॥ కుంకుమ - రుధిర - రక్త - అసృక్ - అస్ర - పీతక - కాశ్మీర - చారు - బాహ్లీక - సంకోచ - పిశున - వర - పీత - కేసర - మాల్య - రంభా - అగ్నిశిఖ - ఘుసృణ - రక్తవర్ణ - క్షతజనామక యీ ౨౦ న్ని కుంకుమపువ్వుపేళ్లు.



## కుంకుమపువ్వుగుణము.

శ్లో॥ కుంకుమంకటుతిక్తోష్ణంవాతశ్లేష్మవ్రణాపహం । శిరోక్షి
ఘ్రాణరోగఘ్నంవిషహృత్కాయకాంతికృత్ ॥ *

తా॥ కుంకుమపువ్వు కారముగను, చేదుగను, ఉష్ణముగనునుండును. మఱియునిది వాతము, శ్లేష్మము, వ్రణము, శిరోరోగము, నేత్రరోగము, నాసికారోగము, విషము వీటిని నశింపంజేయుటయేగాక శరీరకాంతిని సగాగలుగంజేయు.

## వట్టివేళ్లు.

శ్లో॥ ఉశీరంతుమృణాళంస్యాదభయంసమగంధకం। రణప్రియం
వీరవరంవీరంవీరణమూలకమ్ । తదేవబహుమూలంస్యా
దపదంహీష్టకాపదం । శీతమూలంతథాప్రోక్తంద్రవ్య
నిశ్చయకారకం॥ *

టీక॥ ఉశీర - మృణాళ - అభయ- సమగంధక - రణప్రియ - వీరవర - వీర - వీరణమూలక - బహుమూల - అపద - ఇష్టకాపద - శీతమూల - ద్రవ్యనిశ్చయకారక యీ ౧౩ న్ను వట్టివేళ్లుపేర్లు.

## నల్లవట్టివేళ్లు.

శ్లో॥ ఉదీచ్యంవారిపర్యాయంహ్రీబేరంకృష్ణవాలుకం। ఉత్తరా
పధికంచాన్యందృఢమూలంప్రియంమతం ॥ *

టీక॥ ఉదీచ్య - వారిపర్యాయ - హ్రీబేర - కృష్ణవాలుక - ఉత్తరాపధిక - దృఢమూల - ప్రియ - యీ ౮ న్ని నల్లవట్టివేళ్లుపేర్లు.

## వట్టివేళ్లద్వయగుణము.

శ్లో॥ ఉశీరంశీతళంతిక్తందాహవాంతిహరంచతత్ । వాతాసృ
గ్గరదోషఘ్నంమూర్ఛామేహజ్వరంహరేత్ ॥ *

తా॥ వట్టివేరు, నల్లవట్టివేరు ఇవి శీతలముగను, చేదుగనునుండును. మఱియునిది మంట, వాంతి, వాతము, రక్తదోషము, విషదోషము, మూర్ఛ, మేహజ్వరము వీటినినివర్తింపంజేయు.

### ప్రేంఖణపుచెట్టు

శ్లో॥ ప్రియంగుః ప్రియవల్లీచఫలినీకంగుణీప్రియా । వృత్తాంగో
వందనీశ్యామకారంభావర్ణభేదనీ। గౌరీపుష్కరవర్ణాచ
వనితానారివల్లభా । విష్వక్సేనఃకోలగిరి స్తథాగంధఫలీ
మతా॥ ❊

టీక॥ ప్రియంగు- ప్రియవల్లీ - ఫలినీ - కంగుణీ - ప్రియా - వృత్తాంగ - వందనీ - శ్యామా - కారంభా - వర్ణభేదనీ - గౌరీ - పుష్కరవర్ణా - వనితా - నారివల్లభా - విష్వక్సేన - కోలగిరి - గంధఫలీ - యీ ౧౭ న్ను ప్రేంఖణపుచెట్టుపేళ్లు.

### ప్రేంఖణపుచెట్టుగుణము.

శ్లో॥ ప్రియంగుశ్శీతళాతిక్తాదాహచ్ఛర్ది జ్వరంహరేత్ । మారు
తస్యహరాబల్యాకాంతిరక్తాతిసారజిత్॥ ❊

తా॥ ప్రేంఖణపుచెట్టుశీతలముగను, చేదుగనునుండు. మరియునిదివంటు, వాంతి, జ్వరము, వాతము, రక్తదోషము, అతిసారము వీటిని నివర్తింపం జేయుటయేగాక బలము, కాంతివీటిని సగాగలుగంజేయు.

### నందివృక్షము.

శ్లో॥ తునికస్తూణికస్తూనితూనికఃకంబుకః స్తథా। కుబేరకఃకాం
తనకోనందివృక్షోథనందికః । పురోగవోజయావృక్షో
వదనీకర్ణికాకుణీ॥ ❊

టీక॥ తునిక - స్థూణిక - తూని - తూనిక - కంబుక - కుబేరక - కాంతనక - నందివృక్ష - నందిక - పురోగమ - జయావృక్ష - వదనీ - కర్ణికా - కుణీ - యీ ౧౪ న్ను నందివృక్షముపేళ్లు.

### నందివృక్షగుణము.

శ్లో॥ నందివృక్షోశ్వత్థగుణోలఘుస్నిగ్ధోగరనుత్పునః । త్రిదోషశ
మనోవృష్యఃకండూకుష్ఠప్రణాశనః॥ ❊

తా॥ నందివృక్షమురావిమొక్కగుణముకలిగియుండును. చులకనగను, ఉష్ణముగనునుండు. మరియునిదివిషము, త్రిదోషప్రకోపము, దురద, కుష్టువీటిని నశింపంజేయుటయేగాక వీర్యవృద్ధిని సగాగలుగంజేయు.



### గోరోచనము.

శ్లో॥ రోచనాపింగళాపింగామధ్యాగౌరీచగౌతమీ । మంగళ్యా
వందనీయాచయవానీరుచిరారుచిః। రక్తాగోపిత్తసంభూ
తాగవావిందాచగోమరీ॥ ❊

టీక॥ రోచనా - పింగళా - పింగా - మధ్యా - గౌరీ - గౌతమీ - మంగళ్యా - వందనీయా - యవానీ - రుచిరా - రుచి - రక్తా - గోపిత్తసంభూతా - గవావిందా - గోమరీ - యీ ౧౫ న్ను గోరోచనముపేళ్లు.

### గోరోచనపుగుణము.

శ్లో॥ గోరోచనాతిశిశిరాపాచనీవిషదోషజిత్ । పిత్తమూర్ఛా
నిలంహంతిభూతాదేశజ్వరాపహా॥ ❊

తా॥ గోరోచనము మిక్కిలి శీతలముగనుండు. మరియునిది విషదోషము, పిత్తము, మూర్ఛ - వాతము, భూతజ్వరము, వీటినినివర్తింపం జేయుటయేగాక జీర్ణకారిగనుండు.

### తురుష్కము.

శ్లో॥ తురుష్కోయావనోవల్కఃపిణ్యాకఃపిండితఃకపిః । కపిజః
కృత్రిమోధూమ్రోధూమవర్ణోచలఃపణః । సుగంధీకృతక
శ్చైవయుక్తియుక్తశ్చపిండకః । కపిశైలఇతిఖ్యాత స్తథా
చకపినామకః॥ ❊

టీక॥ తురుష్క - యావన - వల్క - పిణ్యాక - పిండిత - కపి - కపిజ - కృత్రిమ - ధూమ్ర - ధూమవర్ణ - అచల - పణ - సుగంధీ - కృతక - యుక్తియుక్త - పిండిక - కపిశైల - కపినామక - యీ ౧౮ న్నితురుష్కముపేళ్లు.

### తురుష్కపుగుణము.

శ్లో॥ తురుష్కఃకటుతిక్తోష్ణఃస్నిగ్ధోవాతబలాసనుత్ ।త్వగ్దోష
కండూకుష్ఠఘ్నంసురభిర్దేవతాప్రియః॥ ❊

తా॥ తురుష్కముకారముగను, ఉష్ణముగను, జిగటుగను పరిమళముగను, దేవతలకు ప్రియముగనునుండు. మరియునిదివాతము, బలాసరోగము, త్వగ్దోషము, దురద, కుష్టువీటినినివర్తింపంజేయు.

### పీతాగరు.

శ్లో॥ అగరుప్రవరంలోహం క్రిమిజగ్ధమనార్జకం । వర్ణప్రసాద
నంచైవలఘుచందన మేవచ । పీతవర్ణమసారంచశీతంమలిన
మిత్యపి॥ ❋

టీక॥ అగరు - ప్రవర - లోహ - క్రిమిజగ్ధ - అనార్జక - వర్ణ ప్రసాద న - లఘుచందన - పీతవర్ణ - అసార - శీత - మలిన - యీ ౧౧ న్ను పీతాగరుపేళ్లు.

### కృష్ణాగరు.

శ్లో॥ కృష్ణాగరుస్స్యాదగరుజోంగకంవిశ్వరూపకం । లోహానా
మాజయోజగ్ధశృంగకంశీర్షకంగురు । నరేంద్రార్హంకృ
ష్ణశీర్షంలోహాకంశ్యామకద్రుమం॥ ❋

టీక॥ కృష్ణాగరు - అగరు - జోంగక - విశ్వరూపక - లోహనామా - జయ - జగ - శీర్షక - శృంగక - గురు - నరేంద్రార్హ - కృష్ణశీర్ష - లోహాక - శ్యామకద్రుమ యీ ౧౪ న్ను కృష్ణాగరుపేళ్లు.

### అగరుద్వయగుణము.

శ్లో॥ కటుకోష్ణోగరుస్స్నిగ్ధోవాతఘ్నశ్చకఫాపహః । శృతినేత్ర
రుజోహంతిసౌభాగ్యారోగ్యవర్ధనః । విసర్పిశ్లేష్మపవ
నాన్ హంతికుష్ఠవ్రణామయాన్॥ ❋

తా॥ అగరుద్వయము కారముగను, ఉష్ణముగను, జిగటగనునుండును. ఇదివాతము, కఫము, శ్రోత్రరోగము, నేత్రరోగము, విసర్పి, శ్లేష్మము, వాతము, కుష్ఠము, వ్రణము వీటిని నివర్తింపంజేయుటయేగాక రూపము, ఆరోగ్యము. వీటిని సగాగలుగంజేయు.

### కర్పూరము.

శ్లో॥ ఘనసారస్తుకర్పూరస్సితాభోహిమవాలుకః । చంద్రస్తు
షారస్తుహినశశీందుస్ఫటికోమహీ । శీతాంశుశ్శీతళోరా
జానక్షత్రేశోహిమోపలః॥ ❋

టీక॥ ఘనసార - కర్పూర - సితాభ్ర - హిమవాలుక - చంద్ర - తుషార - తుహిన - శశీ - ఇందు - స్ఫటిక - మహి - శీతాంశు - శీతళ - రాజా - నక్షత్రేశ - హిమోపల - యీ ౧౬ న్ను కర్పూరము పేళ్లు.

### కర్పూరగుణము.

శ్లో॥ కర్పూరంకటుకంతిక్తంమధురంశిశిరంవిదుః । త్రిదోషవిష
దాహఘ్నంక్షయమేహాస్యగంధజిత్ । చక్షుష్యంమదకృ
చ్చైవస్త్రీణాంద్రావణకృత్పరం॥ ❋

తా॥ కర్పూరము కారముగను, చేదుగను, మధురముగను, శీతలముగనునుండు. మరియు నిది త్రిదోషములు, విషము, మంట, క్షయము, మేహము, నోటిదుర్గంధము, వీటినినివర్తింపంజేయుటయేగాక నేత్రమునకు హితకరముగను, మదకరముగనుండు. మరియునిది స్త్రీలకుస్ఖలనమునుగలుగంజేయు.

### కస్తూరి.

శ్లో॥ కస్తూరికోమృగమదోమృగనాభిర్మృగాండజః । మార్జా
రీవేదముఖ్యాచమదనీశీతవేధికా॥ ❋

టీక॥ కస్తూరిక - మృగమద - మృగనాభి - మృగాండజ - మార్జారీ - వేదముఖ్యా - మదనీ - శీతవేధికా - యీ ౮ న్ను కస్తూరిపేళ్లు.

### కస్తూరిగుణము.

శ్లో॥ కస్తూరీకటురూక్షోష్ణశ్లేష్మవాతవినాశినీ । వక్త్రసౌరభ్య
జననీహృద్యగంధామనోహరా । రామావశ్యకరీరాజ్ఞో
విషదోషహరాపరం॥ ❋

తా॥ కస్తూరి కారముగను, రూక్షముగను, ఉష్ణముగనునుండును. మరియునిది శ్లేష్మము, వాతము, విషము, సన్నిపాతము వీటినినివర్తింపంజేయు. మరియునిది నోటికిపరిమళముగను, మనోజ్ఞముగను, స్త్రీవశ్యకరముగను, రాజవశ్యకరముగనునుండును.

### జాపత్రి.

శ్లో॥ జాతిపత్రీజాతికోశఃసుమనఃపత్రికాపిచ । మాలతీపత్రికా
చైవప్రోక్తాసౌమనసాయినీ ॥ ❋

టీక॥ జాతిపత్రీ - జాతికోశ - సుమనఃపత్రికా - మాలతీపత్రికా - సౌమ
నసాయనీ - యీ ౫ న్ను జాపత్రిపేళ్లు.

జాపత్రిగుణము.

శ్లో॥ జాతిపత్రీకటూష్ణాస్యాత్సురభిఃకఫనాశినీ। వక్త్రవైశద్యజ
ననీదాహంచైవవినాశయేత్ । మూత్రదోషాతిసారఘ్నీ
శ్వాసహృద్రోగశూలజిత్॥ ❋

తా॥ జాపత్రి కారముగను, ఉష్ణముగను పరిమళముగనునుండు. మరి
యునిది కఫము, మంటు, బహుమూత్రము, త్రిదోషములు, అతిసారము, శ్వా
స, హృద్రోగము, శూల వీటిని నశింపజేయుటయేగాక నోటికి పరిమళమ
ను గలుగంజేయు.

జాజికాయ.

శ్లో॥ జాతీఫలంజాతిసస్యంశాలూకంమాలతీఫలం । మదసౌం
డంజాతిపూతంపుటంసౌమనసంఫలం । మజ్జసారంతుత
త్ప్రోక్తంతథాసర్జకముచ్యతే॥ ❋

టీక॥ జాతీఫల - జాతిసస్య - శాలూక-మాలతీఫల - మదసౌండ-జాతి
పూత - పుట - సౌమనస - ఫల - మజ్జసార - సర్జక యీ ౧౧ న్ను జాజి
కాయపేళ్లు.

జాజికాయగుణము.

శ్లో॥ జాతీఫలంచతిక్తోష్ణంశూలవాతబలాసనుత్ । ప్రమేహాశ
మనంవృష్యంముఖగంధాతిసారజిత్॥ ❋

తా॥ జాజికాయ చేదుగను, ఉష్ణముగనునుండు. మరియునిది శూల,
వాతము, బలాసరోగము, ప్రమేహము, ముఖదుర్గంధము, అతిసారము వీటిని
నివర్తింపజేయుటయేగాక వీర్యవృద్ధిని సగాగలుగంజేయు.

గెంజాయి.

శ్లో॥ విజయాజయపత్రంచమదనంమన్మథాకృతిః । విలాసంహా
స్యవర్ణంచభారతీప్రియవల్లభా । వాగ్వివృద్ధికరోవృక్షః



కవిభుక్తఃకవీశ్వరః । జల్పకఃకల్పవృక్షశ్చసదాభక్షణఇత్య
పి । శత్రుహారీచసుజ్ఞానంజయావిమరసంతథా॥ ❋

టీక॥ విజయా - జయపత్ర - మదన - మన్మథాకృతి - విలాస - హాస్య
వర్ణ - భారతీ - ప్రియవల్లభా - వాగ్వివృద్ధికర - వృక్ష - కవిభుక్త - కవీశ్వర -
జల్పక - కల్పవృక్ష - సదాభక్షణ - శత్రుహారీ - సుజ్ఞాన - జయా - విమరస
యీ ౧౯ న్ని గెంజాయిపేళ్లు.

గెంజాయిగుణము.

శ్లో॥ విజయావాతరోగఘ్నంశ్వాసకాసాతిసారజిత్ । కాయ
సిద్ధికరానౄణాంవిలాసంవాగ్వివర్ధనీ। తేజనీదీపనీవృష్యా
సౌభాగ్యారోగ్యకారిణీ॥ ❋

తా॥ గెంజాయి వాతరోగము, శ్వాస, కాస, అతిసారము వీటిని
పోగొట్టుటయేగాక శరీరస్థైర్యము, విలాసము, ప్రసంగశక్తి, చురుకైనబుద్ధి,
అగ్నిదీపనము, ధాతుపుష్టి, సౌందర్యము, ఆరోగ్యము వీటినిగలుగంజేయు.

తక్కోలపుట్లు.

శ్లో॥ కంకోలకంకోశఫలంకోలకంకటుకంఫలం । కురంచకట్ఫ
లంద్వీపంమరిచంమగధోద్భవం । బహుబీజంతథాప్రోక్తం
తథాచమరిచోద్భవం॥ ❋

టీక॥ కంకోలక - కోశఫల - కోలక - కటుక - ఫల - కురంచ-కట్ఫల
ద్వీప - మరిచ - మగధోద్భవ-బహుబీజ - మరిచోద్భవ యీ ౧౨ న్ను తక్కోల
పుట్లుపేళ్లు. (ఇదేతక్కోలములు.)

తక్కోలపుట్లగుణము.

శ్లో॥ కంకోలంకటుతిక్తోష్ణంరుచ్యంవాతబలాసనుత్ । ముఖజా
డ్యహరంచైవహంతిశ్లేష్మాణముల్బణం॥ ❋

తా॥ తక్కోలపుట్లు కారముగను, చేదుగను, ఉష్ణముగను, రుచికర
ముగనునుండు. ఇది వాతము, బలాసరోగము, ముఖరోగము, అధికశ్లేష్మము
వీటిని నివర్తింపజేయు.

### పోక.

శ్లో॥ స్యాత్పూగఫలముద్వేగంసంసిః పూగీఫలంతథా । చిక్కణంవల్కలంచిక్కాగువాఘోంటాఫలంచతత్ । క్రముకః
ఖపురంకంబుకాషాయంమధురాహ్వయం॥ ❋

టీక॥ పూగఫల - ఉద్వేగ - సంసి - పూగీఫల - చిక్కణ - వల్కల - చిక్కా - గువా - ఘోంటాఫల - క్రముక - ఖపుర - కంబు - కాషాయ - మధురాహ్వయ యీ౧౪న్ను పోకపేళ్లు.

### పోకగుణము.

శ్లో॥ భేదిసమ్మోహకృత్పూగంకషాయంచానిలాపహం । కఫ
ప్లీహోదరంహంత్యుక్తంవక్త్రక్లేదమలాపహం॥ ❋

తా॥ పోక విరేచనకారిగను, మోహకరముగను, వగరుగను, తీక్ష్ణముగనునుండు. ఇది వాతము, కఫము, ప్లీహము, మహోదరము, నోటనీరూరుట వీటినినివర్తింపంజేయు.

### పుస్తకాంతరే.

శ్లో॥ పూగంగురుహిమంరూక్షంకషాయంకఫపిత్తజిత్ । మో
హనందీపనంరుచ్యమాస్యవైరస్యనాశనం । అర్ద్రంతద్గు
ర్వభిష్యందివహ్నిదృష్టిహరంపరం । స్నిగ్ధంత్రిదోషహృ
త్సర్యంపక్వంశుష్కంతువాతలం । పూగంస్యాద్దృఢమ
ధ్యంచయుచ్చనానావిధంహిమం। పాకదేశవిభేదేనచిక్క
ణంసర్వదోషనుత్ । కృమికృత్పూగపుష్పంతుకషాయం
మధురంగురు। స్నిగ్ధంత్రిదోషహృద్బల్యంతథేదాంస్తదవ్ర
దావిశేత్ ॥ పూగీఫలంచేందుళీసంజ్ఞికంచతత్కొంకణే
షూద్భవితంసుగంధి । శ్లేష్మాపహందీపనపాచనంచబల
ప్రదంపుష్టికరంరసాఢ్యం । యద్యోషణోవశ్నకూలా
భిధానంప్రాచీభవంపూగఫలంత్రిదోషనుత్ । ఆమాప
హంరేచనమచ్యపాచనంపిష్టంభకంఠామయహారిదీపనం॥
చండాపురోద్భవంపూగంకఫఘ్నంమలశోధనం । ఆంధ్ర



దేశోద్భవంపూగంకషాయంమధురంరసే । వాతజిద్వర్ణ
దోషఘ్నమీషదామ్లంకఫాపహం । పూర్వదేశోద్భవంస
ర్వంకషాయంస్వాదురోచనం । త్రిదోషశమనంరుచ్యంశిర
క్త్రక్లేదమలాపహం। ఆమంపూగంకషాయంముఖమలశమ
నంకంఠశుద్ధింవిధత్తే । రక్తామశ్లేష్మపూయప్రశమనముద
రాధ్మానహారంసరంచ । శుష్కంకంఠామయఘ్నంరుచి
కరముదితంపాచనంరేచనంస్యాత్ । పిత్తంగ్లానింవిధత్తే
ఝడితివితనుతేపాండువాతంచశోఫం ॥ పూగవృక్షస్యని
ర్యాసోహిమఘ్నోమధురోగురుః । విపాకేనోష్ణకఃక్షీర
సమోవాతఘ్నపిత్తళః॥ ❋

తా॥ పోకగురుత్వముగను, శీతలముగను, వగరుగను, తీక్ష్ణముగను, రుచికరముగనునుండు. ఇదికఫము, పిత్తము, నోటిదౌర్గంధ్యము వీటినిబోగొట్టుటయేగాక సౌక్యము, అగ్నిదీపనము వీటినిసగాగలుగంజేయు. పచ్చిపోక గురుత్వమును జేసును. శ్లేష్మకారిగనుండును. అగ్నిమాంద్యము, దృష్టికిచెరుపు వీటిని జేసును. పండినపోకలుజిగటుగనుండును. త్రిదోషములబోగొట్టును. కంఠమునకు సుస్వరమును గలుగంజేయు. ఎండినపోకలు వాతమునుజేసును. మధ్యభాగము గట్టిగనుండుపోకమిగుల శ్రేష్ఠమైనది. దేశభేదముచేతను పాకభేదముచేతను నున్నగనానావిధములుగనుండుపోకలు, సమస్తదోషములబోగొట్టును. చలువజేసును. పోకపువ్వు క్రిములనుగలుగంజేయు. ఇదిజిగటుగను, వగరుగను, తీపుగను, గురువుగనునుండు. మరియునిది త్రిదోషములను బోగొట్టుటయేగాక పుష్టినిసగాగలుంజేయు. కొంకణదేశపుపోకలు ఇందుళియని జెప్పంబడు. అదిసువాసనగలదిగనుండు. శ్లేష్మమును బోగొట్టును. మరియు అగ్నిదీపనము, పాచనము, బలము, పుష్టి వీనినిగలుగంజేయు. మిక్కుటముగ రసముగలదైయుండును. తూర్పుదేశమునందు జనించిపోకలువశ్నకులమని జెప్పంబడు. ఇది రుచికరముగనుండు. మరియు త్రిదోషములు, ఆమరోగము, మలబంధము, కంఠరోగము వీటినినివర్తింపంజేయుటయేగాక విరేచనము, జీర్ణము, అగ్నిదీపనము వీటినిసగాగలుగంజేయు. చండాపురమునందు జనించినపోకలు వగరుగను, మధురముగను, కొంచముపులుసుగనునుండు. ఇదివాతము, కఫము,

వర్ణదోషము వీటినిబోగొట్టును. తూర్పుదేశమునందు జనించినపోకలన్నియుచ గరుగను, తియ్యగను, రుచికరముగను నుండు. మరియునిది త్రిదోషములు, రక్తదోషము, బడలిక, మలదోషమువీటిని బోగొట్టును. లేతపోకలు వగరుగ నుండు. నోటిమలమును శమింపంజేయు. కంఠమును శుద్ధిజేయును. మరియు రక్తరోగము, ఆమరోగము, శ్లేష్మము, చీముకారుట ఉదరరోగము, కడుపుబ్బరము వీనిని నశింపంజేయు. మరియునిది వేగముకలదిగనుండు. ఎండినపోకలు రుచికరముగను, జీర్ణకారిగను, విరేచనకారిగనునుండు. మరియుపిత్తము, బడలిక, పాండువు, వాతము, వాపువీటినిగలుగంజేయు. పోకచెట్టుయొక్క బంక మధురముగను, గురువుగను, పాకమువలనఉష్ణముగనునుండు. ఇదిపాలతో సమమైనగుణము కలదిగనుండు. మరియునిది శీతలము, వాతము వీటిని హరింపంజేయుటయేగాక కొంచముపిత్తమునుసగాగలుగంజేయు.

## లవంగపుష్పము.

శ్లో॥ లవంగందేవకుసుమంభృంగారంశిఖరంలవం । దీప్యంచందనపుష్పంచశ్రీపుష్పంవారిసంభవం॥ ❋

టీక॥ లవంగ - దేవకుసుమ - భృంగార - శిఖర - లవ - దీప్య-చందనపుష్ప - శ్రీపుష్ప - వారిసంభవ యీ౯న్ని లవంగపుష్పముపేళ్లు.

## లవంగపుష్పగుణము.

శ్లో॥ లవంగకుసుమంచోష్ణంశీతళంశ్లేష్మనాశనం । విషదోషాస్రహంచైవదాహశోషోపశమనంపరం । వాతపిత్తహరంస్నిగ్ధంహృద్యంమూర్ధరుజాపహం। చక్షుష్యంవృషదంవృష్యంమంగళ్యంపావనంశుభం॥ ❋

తా॥ లవంగపుష్పము ఉష్ణముగను, శీతలముగను, జిగటుగను, మనోజ్ఞముగనునుండు. ఇదిశ్లేష్మము, విషదోషము, రక్తదోషము, మంట, వాతము, పిత్తము, తలనొప్పి, వీటినిబోగొట్టుటయేగాక నేత్రనైర్మల్యము, పుంస్త్వము, వీర్యవృద్ధి, వీటినిగలుగంజేసి మంగళకరముగను, పావనముగను, శుభకరముగనునుండు.

## పగడపుతీగె.

శ్లో॥ నలికావిద్రుమలతాకపోతాంఘ్రిర్నటీనళీ । శుషిరాధమనీశూన్యానిర్మలానస్రకేతిచ ॥ ❋



టీక॥ నలికా - విద్రుమలతా - కపోతాంఘ్రి - నటీ - నళీ - శుషిరా-ధమనీ - శూన్యా - నిర్మలా - నస్రకీ - యీ ౧౦ న్ని పగడపుతీగెపేళ్లు.

## పగడపుతీగెగుణము.

శ్లో॥ నలికారక్తపిత్తఘ్నీరుచ్యావిషవినాశినీ । ప్రమేహాంశోణితంహంతివ్రణకాసాపహారిణీ ॥ ❋

తా॥ పగడపుతీగె రుచికరముగనుండు, ఇదిరక్తపిత్తము, విషము, ప్రమేహము, రక్తదోషము,వ్రణము, దగ్గు వీటిని నివర్తిపంజేయు.

## జటామాంసి.

శ్లో॥ మాంసీకృష్ణజటాహింస్రానళదాజటిలామిషా । జటాచపిశితాపేశీక్రవ్యాదాచతపస్వినీ। మాతాచరోమశాచైవసైవభూతామిసీస్మృతా॥ ❋

టీక॥ మాంసీ - కృష్ణజటా - హింసా - నళదా - జటిలా - మిషా - జటా - పిశితా - పేశీ - క్రవ్యాదా - తపస్వినీ - మాతా- రోమశా- సైవభూతా- మిసీ - యీ ౧౫ న్ను జటామాంసిపేళ్లు.

## జటామాంసిగుణము.

శ్లో॥ అత్యంతశీతళామాంసీశ్లేష్మామయవినాశినీ। రక్తపిత్తవిషంహంతివిషూచీదాహనుత్పరం॥ ❋

తా॥ జటామాంసి మిగులశీతలముగనుండు. ఇదిశ్లేష్మము, రక్తపిత్తము, విషము, ఛేది, మంటవీటినిబోగొట్టు.

## గంధమాంసి.

శ్లో॥ ద్వితియ్యాగంధమాంసీతుపేశీభూతాజటాస్మృతా।పిశాచీపూతనాకేశీభూతకేశీచలోమశా । చలదాహింస్రకావేణీతాపసీముండినీమునిః ॥ ❋

టీక॥ గంధమాంసీ - పేశీ - భూతా - జటా - పిశాచీ - పూతనా- కేశీ - భూతకేశీ - లోమశా - చలదా - హింస్రకా - వేణీ- తాపసీ- ముండినీ- ముని - యీ ౧౫ న్ను గంధమాంసిపేళ్లు.

గంధమాంసిగుణము.

శ్లో॥ మాంసీతిక్తాకషాయాస్యాద్వీర్యేచోష్ణాప్రమేహజిత్। త్వ
గ్దోషవిషవేగామదాహకుష్ఠవిసర్పజిత్ ॥ *

తా॥ గంధమాంసి చేదుగను, వగరుగను, ఉష్ణవీర్యము గలదిగనునుం డు. ఇది ప్రమేహము, చర్మరోగము, విషవేగము, ఆమపాతము, మంట, కుష్టువు, విసర్పి వీటిని నివర్తింపఁజేయు.

చంగల్వకోష్ఠు.

శ్లో॥ కుష్ఠంరోగోగదోవ్యాధిరుత్పలంపాకలంరుజా। చావ్యంచ
విరజంరామంకుబేరంహారిభద్రకం। ఆమయఃపారిహార్యం
చతథాచోత్పలకుష్ఠకం। తదేవపారకంప్రోక్తంకింజల్కం
చఘనసంస్మృతం॥ *

టీక॥ కుష్ఠ - రోగ - గద - వ్యాధి - ఉత్పల - పాకల - రుజా - చావ్య - విరజ - రామ - కుబేర - హారిభద్రక - ఆమయ - పారిహార్య - ఉత్పల కుష్ఠక - పారక - కింజల్క - ఘన - యీ ౧౭ న్ని చంగల్వకోష్ఠుపేళ్లు.

చంగల్వకోష్ఠుగుణము.

శ్లో॥ కుష్ఠంతిక్తంకటూష్ణంస్యాత్ త్రిదోషశమనంపరం। తృట్ విస
ర్పవిషందద్రుకండూకుష్ఠంచనాశయేత్ ॥ *

తా॥ చంగల్వకోష్ఠు చేదుగను, కారముగను, ఉష్ణముగనునుండు, మరియునిది త్రిదోషములు, దప్పి, విసర్పి, విషము, దద్రురోగము, దురద, కుష్టువు వీటిని నశింపఁజేయు.

రేణుకలు.

శ్లో॥ రేణుకారాజపుత్రీచవందనీకపిలాద్విజా। కపిరోమాపాం
డుపుత్రాస్మృతాకాంతిర్హారేణుకా । మహిలావారిజా
కౌంతీతథాస్యాద్భస్మగంధినీ। వనితాకామినీజ్ఞేయాహారి
భద్రాసితాత్మికా॥ *

టీక॥ రేణుకా - రాజపుత్రీ - వందనీ - కపిలా - ద్విజా - కపిరోమా - పాండుపుత్రా - కాంతీ - హారేణుకా - మహిలా - వారిజా - కౌంతీ - భస్మగంధినీ - వనితా - కామినీ - హారిభద్రా - అసితాత్మికా. యీ ౧౭ న్ని రేణుకలపేళ్లు.



రేణుకలగుణము.

శ్లో॥ రేణుకాశీతళాతిక్తాతృష్ణాకండూతికాసజిత్ । కఫమే
హాతిసారఘ్నీజ్వరోన్మాదవినాశినీ ॥ *

తా॥ రేణుకలు శీతలముగను, చేదుగనునుండు ఇది దప్పి దురద దగ్గు కఫము మేహము అతిసారము జ్వరము ఉన్మాదము వీటిని నశింపఁజేయు.

గ్రంథితగరము.

శ్లో॥ తగరంకుటిలంవక్రందినంజిహ్వానతంశతం । కాలశార్యం
చాన్యజుకంకచితంనహుషంకృపం । బర్హిణందండహ
స్తంచపిండీతగరమేవచ ॥ *

టీక॥ తగర - కుటిల - వక్ర - దిన - జిహ్వ - నత - శత - కాలశార అన్యజుక - కచిత - నహుష - కృప - బర్హిణ - దండహస్త - పిండీతగర - యీ ౧౫ న్ను గ్రంథితగరము పేళ్లు.

గ్రంథితగరపుగుణము.

శ్లో॥ తగరంమధురంశీతందృష్టిరోగప్రనాశనం। విషవేగహరం
చైవభూతాపస్మారనాశనం॥ *

తా॥ గ్రంథితగరగను, మధురముగను, శీతలముగనునుండు, మరియుని ది నేత్రరోగము, విషము, భూతావేశము, మూర్ఛ, వీటినినివర్తింపఁజేయు.

నాగరముస్తెలు.

శ్లో॥ పరిపేలంప్లవంభద్రంమోఫుటంస్యాత్కుటన్నటం । శత
పుష్పందాశపురంగోనర్ధంగ్రంథిపర్ణకం । కైవర్తముస్త
కంచైవతథాచకరివల్లభం । ముస్తావన్యేలకంప్రోక్తంశూ
కాహ్వంచవితున్నకం॥ *

టీక॥ పరిపేల - ప్లవ - భద్ర - మోఫుట - కుటన్నట - శతపుష్ప - దాశపుర - గోనర్ధ - గ్రంథిపర్ణక - కైవర్త - ముస్తక - కరివల్లభ - ముస్తావన్యేలక - శూకాహ్వ - వితున్నక - యీ ౧౫ న్ను నాగరముస్తెలపేళ్లు.

### నాగరముస్తైలగుణము.

శ్లో॥ ప్లవంవాతకఫంహంతిదాహంశాంతికరంపరం। జ్వరోన్మా
దప్రశమనంరక్తపైత్త్యాతిసారజిత్ ॥ *

తా॥ నాగరముస్తైలు వాతము, కఫము, తాపము, జ్వరము, ఉన్మాద
ము, రక్తపైత్త్యము, అతిసారము, వీటినినివర్తింపంజేయు.

### నఖము.

శ్లో॥ నఖఃకరరుహశ్శిల్పీకరభోథఖరఃశఫః । శుక్తిశంఖశ్చలఃకో
శోహనుర్నాగహనుస్సహః । సాముద్రంహస్తికర్ణీచహ
నుకంబదరిచ్ఛదం।తథాహాటవిలాసీచనఖీచాపిప్రకీర్తితః॥

టీక॥ నఖ - కరరుహ - శిల్పీ - కరభ - ఖర - శఫ - శుక్తిశంఖ - చల -
కోశ - హను - నాగహను - సహ - సాముద్ర - హస్తికర్ణీ - హనుక - బద
రిచ్ఛద - హాటవిలాసీ - నఖీ - యీగిరున్ని నఖముపేళ్లు.

### నఖముగుణము.

శ్లో॥ నఖంకటుకముష్ణంచవిషవాతప్రమేహజిత్ । క్రిమికుష్ఠవ్ర
ణార్శహంతిశిరోనేత్రగదాపహమ్ ॥ *

శ్లో॥ ఆసురీమజికారాజకృష్ణకారాజసర్షపః । తీక్ష్ణగంధాచా
తితీక్ష్ణాక్షువధూఃక్షువకఃక్షువః ॥ రాజక్షువకఇత్యన్యారాజి
కాకృష్ణసర్షపః । క్షుధాభిజనకాచైవతాశ్చోక్తారాజస
ర్షపాః॥ ❊

టీక॥ ఆసురీ - మజికా - రాజకృష్ణకా - రాజసర్షప - తీక్ష్ణగంధా-అతితీక్ష్ణా - క్షువధు - క్షువక - క్షువ - రాజక్షువక - రాజికా - కృష్ణసర్షప-క్షుధాబీజనకా - యీ ౧౩ న్ను నల్లావాల పేళ్లు.

## నల్లావాలగుణము.

శ్లో॥ రాజకాకటుకాతిక్తాస్నిగ్ధోష్ణావస్తిదూషణా । రుచిస్యా
త్కఫహృద్దృష్టిదూషణారక్తదూషణా ॥ ఏభిశ్చతక్రసంసి
ద్ధందద్రూదావర్తనంజయేత్ । సిధ్మానిపామాపిటికాక్రి
మికుష్ఠాన్యరూంషిచ । ఏభిర్గోమూత్రసంసిద్ధంతైలంకుష్ఠ
హరంపరం॥ ❊

తా॥ నల్లావాలు కారముగను, చేదుగను, జిగటుగను, ఉష్ణముగను, రుచికరముగనునుండు. మరియునిదిపొత్తికడుపునొప్పి, కఫము, హృద్రోగము, దృష్టి, రక్తము, వీటిని నశింపంజేయు. మరియు దీనినిమజ్జిగతో పాకముచేసి పుచ్చుకొనిన దద్రురోగము, ఉదావర్తము, సిధ్మము, గజ్జికురుపులు, పిటికలు, క్రిమిరోగము, కుష్టుళ్లు, పుండ్లుఇవినివర్తించు. మరియునిదియు, గోమూత్రము వీటినితైలమునందు వైచిపాకముగవండి అభ్యంజనముచేసుకొనినకుష్ఠురోగము నివర్తించు.

## కాకర.

శ్లో॥ కరీకఃకాండకటుకోనాసాగంధోరజఃకటుః । ఉగ్రగంధ
స్తోయవల్లీకారవల్లీసుకాండకః । కరీరోరాజక స్తీక్ష్ణకర
స్స్యాద్వహ్నిధూమణః॥ ❊

టీక॥ కరీర - కాండకటుక - నాసాగంధ- రజ - కటు - ఉగ్రగంధ తోయవల్లీ - కారవల్లీ - సుకాండక - కరీర - రాజక - తీక్ష్ణకర - వహ్నిధూషణ యీ ౧౩ న్ను కాకరపేళ్లు.

కాకరగుణము.

శ్లో॥ నిర్దిష్టఃకాండకటుక స్తిక్తోష్ణోవాతదూషణః । రుచిస్యా
త్కఫహృత్కుష్ఠదూషణఃపిత్తకోపనుత్॥ *

తా॥ కాకర కారముగను, చేదుగను, ఉష్ణముగను, రుచికరముగను నుండు. మరియునిది వాతము, కఫము, కుష్టువు, పిత్తప్రకోపము వీటినినివర్తింపంజేయు.

నీరుపిప్పలి.

శ్లో॥ జలపిప్పల్యభిమతాశారదాతోయపిప్పలీ । మత్స్యాదనీమ
త్స్యగంధాలాంగలీశకులాదనీ॥ *

టీక॥ జలపిప్పలి - శారదా - తోయపిప్పలీ- మత్స్యాదనీ - మత్స్యగంధా - లాంగలీ - శకులాదనీ యీ ౭ న్ను నీరుపిప్పలిపేళ్లు.

నీరుపిప్పలిగుణము.

శ్లో॥ జలపిప్పలికాతిక్తాహృద్యాక్షివాతకఫాపహా। విషవేగాతిశమ
నీశృతిశుద్ధికరీపరం॥ *

తా॥ నీరుపిప్పలి చేదుగనుండు. మరియు నిది నేత్రవాయువు, కఫము, విషము బద్ధగత్వము వీటినినివర్తింపంజేయు.

పుస్తకాంతరే.

శ్లో॥ జలపిప్పల్యకాహృద్యాచక్షుష్యాశుక్రలాలఘుః । సంగ్రా
హిణీహిమారూక్షారక్తదాహవ్రణాపహా । రసదోషం
క్రిమీన్ దాహంవ్రణంశ్వాసంకఫంతథా । వాతంవిషంభ్రి
మంమూర్ఛాంతృషాంపిత్తజ్వరంహరేత్॥ *

తా॥ నీరుపిప్పలి హృదయము, నేత్రము వీటికి మేలుజేసును. శుక్రమునువృద్ధిజేయును లఘువుగనుండును. మలమును గట్టిపరచును, చల్లగనుండు



ను. రూక్షజేసును. దుష్టరక్తమును విరుచును. మరియు నిది వ్రణములు, రసదోషము, నులిపురుగులు, తాపము, శ్వాసము, కఫము, వాతము, విషము, భ్రిమ, మూర్ఛ, దప్పి, పిత్తజ్వరము వీటినిహరింపంజేయు.

వెల్లుల్లి.

శ్లో॥ రసోనోలశునోరిష్టోమత్స్యగంధోమహౌషధః॥ *

టీక॥ రసోన - లశున - అరిష్ట - మత్స్యగంధ - మహౌషధ - యీ ౫ న్ను వెల్లుల్లిపేళ్లు.

పెద్దవెల్లుల్లి.

శ్లో॥ మహాకందోరసోనోన్యోగృంజనోదీర్ఘపత్రకః॥ *

టీక॥ మహాకంద- గృంజన- దీర్ఘపత్రక- యీ ౩ న్ను పెద్దవెల్లుల్లిపేళ్లు.

వెల్లుల్లిగుణము.

శ్లో॥ లశునంకటుతిక్తోష్ణంకఫగుల్మార్శకుష్ఠజిత్ । సమీరయక్ష్మ
క్రిమిజన్మేహాధ్మానాగ్నిమాంద్యజిత్ । గ్రహణీశోఫశమ
నంజ్వరోన్మాదవినాశనం॥ *

తా॥ వెల్లుల్లి కారముగను, చేదుగను, ఉష్ణముగనునుండు. మరియు నిది కఫము, గుల్మము, అర్శస్సు, కుష్ఠము, వాతము, క్షయరోగము, క్రిమిరోగము, మేహము, కడుపుబ్బరము, అగ్నిమాంద్యము, గ్రహణి, వాపు, జ్వరము, ఉన్మాదము వీటిని నశింపంజేయు.

నీరుల్లి.

శ్లో॥ పలాండుర్యవనేష్టశ్చసుకందోముఖదూషణః॥ *

టీక॥ పలాండు - అవనేష్ట - సుకంద - ముఖదూషణ - యీ ౪ న్ను నీరుల్లి పేళ్లు.

పచ్చనీరుల్లి.

శ్లో॥ హరితోన్యఃపలాండుశ్చవితర్కోమద్రుమస్స్మృతః॥ *

టీక॥ వితర్క - మద్రుమ - యీ ౨ న్ను పచ్చనీరుల్లిపేళ్లు.

### నీరుల్లి గుణము.

శ్లో॥ పలాండుస్తద్గుణైస్తుల్యః కఫకృన్నాతిపిత్తలః । అనుష్ణం కేవలం వాతం స్వాదుపాకరసాజ్జయేత్॥ *

తా॥ నీరుల్లి వెల్లుల్లియొక్క గుణము కలదైయుండును. కఫమును జేయును, కొంచము పిత్తమును చేయును చలువజేసును. కేవలవాతమును బోగొట్టును. పాకమువలన రుచిగనుండును.

### అరటి.

శ్లో॥ కదళీసుకుమారాచరంభాభానుఫలామతా । కాశ్మీరః సచనిస్సారోవిచాహాస్తివిషాణికా । ఏకాష్ఠీలావారణాం బువృత్తపుష్పీమహాఫలా॥ *

టీక॥ కదళీ - సుకుమారా - రంభా - భానుఫలా - కాశ్మీర - నిస్సార - మోచా - హస్తివిషాణికా - ఏకాష్ఠీలా - వారణాంబు - వృత్తపుష్పీ - మహాఫలా - యీ ౧౨ న్ను అరటిపేళ్లు.

### ఆరటిగుణము

శ్లో॥ కదళీయోనిదోషాశ్మరక్తపిత్తహరాహిమా । తత్కాండశ్శీతలోబల్యః కేశ్యఃపిత్తకఫాస్రజిత్ । తత్ఫలంమధురంశీతంవిష్టంభికఫకృద్గురు । స్నిగ్ధంపిత్తాస్రతృట్దాహక్షతక్షయసమీరజిత్ ॥ కోమలంకదళంశీతంమధురంచకషాయకం । రుచ్యమస్లంసముద్దిష్టంపిత్తనాశకరంచతత్ । కషాయతిక్తంసంగ్రాహిదీపనంరూక్షశీతళం । మేహపిత్తాతిసారార్శఃపిత్తాసృక్తృడ్జ్వరాపహం । కఫఘ్నంవాతలంపథ్యంకదళ్యాస్తరుణంఫం । పుష్పంకదళ్యాస్సుస్నిగ్ధంమధురంతువరంగురు । గ్రాహితిక్తంచాగ్నిదీప్తికరంవాతవినాశనం।కించిదుష్ణంచవీర్యస్యరక్తపిత్తంక్షయంహరేత్॥ కదళీగర్భకాండంతుసకషాయంహిమంగురు । తృష్ణదాహాస్రపిత్తఘ్నంశ్లేష్మలంవహ్నిసాదనం॥ *



తా॥ ఆరటి యోనిదోషము, అశ్మరీరోగము, రక్తపిత్తమువీటిని నశింపంజేయు. శీతలముగనుండు. ఆరటిగడ్డచలువజేసును బలము నిచ్చును. వెండ్రుకలకు హితముగనుండును. మరియు పిత్తము, కఫము, కుసుమరోగమువీనిని బోగొట్టును. అరటిపండు మధురముగను శీతలముగను, మలబద్ధకారిగను జిగటుగనునుండు. కఫము, గురుత్వము వీటిని జేసును. మరియునిదిపిత్తరక్తము, దప్పి, తాపము, గాయము, క్షయము, వాతము వీటినినివర్తింపంజేయు. లేత అరటికాయ శీతలముగను, మధురముగను, వగరుగను, రుచిగను, పుల్లగనునుండు పిత్తమును బోగొట్టును. ముదిరినఅరటికాయవగరుగను, చేదుగను, మలబద్ధకారిగను రూక్షముగను, శీతలముగను, పథ్యకారిగనునుండు. మరియు నిది మేహము, పిత్తాతిసారము, అర్శస్సు, పిత్తరక్తము, దప్పి, జ్వరము, కఫము వీటినినివర్తింపంజేయుటయేగాక అగ్నిదీపనము, వాతము వీట్లనుసగాగలుగంజేయు. అరటిపూలు జిగటుగను, మధురముగను, వగరుగను, గురువుగను, మలబద్ధకారిగను, చేదుగనునుండు. అగ్నిదీపనమును జేసును. వాతమును బోగొట్టును వీర్యమునకు నొకింతవేడిమి బుట్టించును. మరియురక్తపిత్తము, క్షయము వీటిని హరించును. ఆరటి బొంద వగరుగను, శీతలముగను, గురువుగనునుండు. దప్పి, తాపము, పిత్తమువీటిని బోగొట్టును. కఫము, అగ్నిమాంద్యమువీటిని జేయును.

### అడవిఅరటి.

శ్లో॥ కాష్ఠకదళీసుకాష్ఠావనకదళీకాష్ఠిలాధరారంభా । దారుకదళీఫలాఢ్యావనమోచాశుక్రవర్ధనీచ॥ *

టీక॥ కాష్ఠకదళీ - సుకాష్ఠా - వనకదళీ - కాష్ఠిలా - ధరారంభా - దారుకదళీ - ఫలాఢ్యా - వనమోచా - శుక్రవర్ధనీ - యీ ౯ న్ని అడవి అరటిపేళ్లు.

### అడవి అరటిగుణము.

శ్లో॥ స్యాత్కాష్ఠకదళీరుచ్యారక్తపిత్తహరాహిమా । గురుమందాగ్నికరణీమధురాదుర్జరాచసా॥ *

తా॥ అడవి అరటిరుచిగను, శీతలముగను, గురువుగను, మధురముగనునుండు. రక్తపిత్తమును బోగొట్టు. అగ్నిమాంద్యమును జేయు. జీర్ణముకాకుండును.

### కొండఅరటి.

శ్లో॥ శ్రీకదళీగురురంభాపర్వతమోచాచపుణ్యకదళీచ । బహుప్రజావనరంభాగిరిజాగజవల్లభావిహితా॥ *

టీక॥ శ్రీకదళీ - గురురంభా - పర్వతమోచా - పుణ్యకదళీ - బహుప్రజా - వనరంభా - గిరిజా - గజవల్లభా - యీ ౮ న్ని కొండఅరటిపేర్లు.

### కొండఅరటిగుణము.

శ్లో॥ గిరికదళీమధురహిమాబలవీర్యవృద్ధిదాయేనిరుచ్యా। తృట్పిత్తదాహశోషప్రశమనకర్త్రీచమర్జరాగురుః॥ *

తా॥ కొండ అరటి మధురముగను, రుచిగను, గురువుగనునుండు. శైత్యమును జేసును బలమును శుక్రమును వృద్ధిజేయును. మరియు దప్పి, పిత్తము, తాపము, శోషవీటిని శమింపంజేయు. జీర్ణముకాకుండును.

### బంగారపుఅరటి.

శ్లో॥ అన్యాసువర్ణకదళీసువర్ణరంభాచకనకరంభాచ॥ *

టీక॥ సువర్ణకదళీ - సువర్ణరంభా - కనకరంభా - అనునవిబంగారపు అరటిపేర్లు.

### బంగారపుఅరటిగుణము.

శ్లో॥ సువర్ణమోచామధురాహిమాచనాల్పాశనాదీపనకారిణీచ । తృష్ణాపహాదాహవిమోచనీచ కఫాపహావృష్యకరీగురుశ్చ॥ *

తా॥ బంగారపు అరటిమధురముగను, శీతలముగను, గురువుగనునుండు. అధికాహారాపేక్షను బుట్టించును. మరియు దప్పి, తాపము, కఫము వీటినిబోగొట్టుటయేగాక అగ్నిదీపనము,శుక్రవృద్ధివీటిని సగాగలుగంజేయు.



### నల్లఅరటిపండ్లగుణము.

శ్లో॥ కృష్ణరంభాఫలంస్వాదుభేదిహృద్యంహిమంగురు । సుగంధిబృంహణంమేహదాహపిత్తాస్రనాశనం॥ *

తా॥ నల్లఅరటిపండ్లు రుచిగను, శీతలముగను, గురువుగను, సువాసనగలదిగనునుండు. దోషములభేదించును. హృదయమునకు మేలుజేసును. మరియు మేహతాపము, పిత్తరక్తమువీటిని నశింపంజేయు.

### భ్రాంతఅరటిపండ్లగుణము.

శ్లో॥ పిత్తఘ్నంశుక్రలంస్వాదుపిశాచకదళీఫలం । రక్తపిత్తప్రమేహాస్రపిత్తప్రదరనాశనమ్॥ *

తా॥ భ్రాంత అరటిపండ్లురుచిగనుండు, మరియు, పిత్తము, రక్తపిత్తము, ప్రమేహము, రక్తదోషము, ప్రదరరోగమువీటిని నివర్తింపంజేయుటయేగాకశుక్రమునువృద్ధిజేయును.

### అరటినీళ్లగుణము.

శ్లో॥ రంభాసారంశీతలం గ్రాహితిక్తంతృడ్దాహఘ్నంమూత్రకృచ్ఛ్రాతిసారం । మేహాన్హంతిస్ఫోటకాన్రక్తపైత్యం చాస్థిస్రావంసోమరోగంనిహంతి॥ *

తా॥ అరటినీళ్లు శీతలముగను, మలబద్ధకారిగను, చేదుగనునుండు. మరియునిది దప్పి, తాపము, మూత్రకృచ్ఛ్రము, అతిసారము, మేహరోగములు,స్ఫోటకములు,రక్తపిత్తము,అస్థిస్రావము, సోమరోగమువీటినినశింపంజేయు.

### వావిలి.

శ్లో॥ సింధువారఃశ్వేతపుష్పఃసింధుకఃసింధువారకః । శుక్లస్యాచ్ఛ్వేతసురసాసిద్ధికశ్చాతిసిద్ధికః । శ్వేతమంజరికాసింధుఃస్యాచ్చైవశ్వేతసింధుకః॥ *

టీక॥ సింధువార - శ్వేతపుష్ప - సింధుక - సింధువారక - శుక్ల - శ్వేతసురసా - సిద్ధిక - అతిసిద్ధిక- శ్వేతమంజరికా - సింధు - శ్వేతసింధుక- యీ ౧౧ న్ని వావిలిపేర్లు.

## నల్లవావిలి.

శ్లో॥ నీలపుష్పీశీతసహానిర్గుండీనీలసింధుకః । సుగంధికావిషేం
ద్రాణీభూతకేశీజనచ్ఛదా। కృష్ణసంజ్ఞోవిషఘ్నశ్చపవిత్రో
గిరిసింధుకః । శేఫాలికాశీతభీరుర్వనజానీలమంజరీ॥ ❋

టీక॥ నీలపుష్పీ - శీతసహా - నిర్గుండీ - నీలసింధుక - సుగంధికా- విష-ఇంద్రాణీ - భూతకేశీ - కృష్ణసంజ్ఞ - విషఘ్న - పవిత్ర - గిరిసింధుక - శేఫాలికా - శీతభీరు - వనజా - నీలమంజరీ - యీ ౧౬ న్ను నల్లవావిలి పేళ్లు.

## వావిలిగుణము.

శ్లో॥ నిర్గుండీకటుతిక్తోష్ణాక్రిమికుష్ఠకఫాపహా । పిత్తశ్లేష్మప్రశ
మనీప్లీహగుల్మారుచింజయేత్ । సన్నిపాతజ్వరోన్మాద
ప్రతిశ్యాయవినాశనః॥ ❋

తా॥ నల్లవావిలి కారముగను, చేదుగను,ఉష్ణముగనునుండు. మరియు నిది క్రిమిరోగము, కుష్టువు, కఫము, పిత్తము, శ్లేష్మము, ప్లీహము, గుల్మరోగము, అరుచి, సన్నిపాతము, జ్వరము, పిచ్చి, పీనస వీటినినశింపంజేయు.

## తెల్లదింటెన.

శ్లో॥ అశ్వఖురశ్శ్వేతపుష్పీశ్వేతాచగిరికర్ణికా । కటుభాశ్వేత
నామాచశ్వేతస్యంద్యాఽపరాజితా । విషఘ్నాజనికాచం
డాగర్ధభానిధిపుష్పికా । గవాక్షుచాక్షుషాశూర్పీచంద్ర
పాదీతథైవచ । శివమల్లీపాశుపతా హ్యేకాష్ఠీలోంబు
కోవసుః॥ ❋

టీక॥ అశ్వఖుర-శ్వేతపుష్పీ - శ్వేతా-గిరికర్ణికా - కటుభా- శ్వేతనామా-శ్వేతస్యంద - పరాజితా-విషఘ్నా - జనికా-చండా - గర్దభా-నిధిపుష్పికా-గవాక్షుచాక్షుషా - శూర్పీ-చంద్రపాదీ - శివమల్లీ-పాశుపతా - ఏకాష్ఠీలా-అంబుకా - వసు యీ ౨౧ న్ని తెల్లదింటెనపేళ్లు.



## తెల్లదింటెనగుణము.

శ్లో॥ శ్వేతాతిక్తకషాయాచజ్వరపిత్తకఫాపహా । విషకుష్ఠా
మశోఫఘ్నీశిరశ్శూలాక్షిరోగజిత్ ॥ ❋

తా॥ తెల్లదింటెన చేదుగను,వగరుగనునుండు. మరియునిది పిత్తము, కఫము, విషము, కుష్టువు, ఆమవాతము, శోఫ,తలనొప్పి, నేత్రరోగము వీటి నినివర్తింపంజేయు.

## నల్లదింటెన.

శ్లో॥ నీలపుష్పీమహానీలీగిరికర్ణీగవాదనీ । వల్లిజాత్యక్తగంధాచ
నీలపుష్పీప్రకీర్తితా । నీలాచకుసుమాచైవవిషఘ్నీశ్యామ
పుష్పికా॥ ❋

టీక॥ నీలపుష్పీ-మహానీలీ - గిరికర్ణీ-గవాదనీ - వల్లిజా- త్యక్తగంధా-నీలపుష్పీ - నీలా-కుసుమా - విషఘ్నీ-శ్యామపుష్పికా యీ ౧౧ న్ను నల్లదింటెన పేళ్లు.

## నల్లదింటెనగుణము.

శ్లో॥ నీలపుష్పీకషాయాచకఫపిత్తసమీరజిత్ । కుష్ఠగుల్మాష్ట
శూలఘ్నీనయనారుణతేజనీ॥ ❋

తా॥ నల్లదింటెన వగరుగనుండు. మరియునిది కఫము, పిత్తము, వాతము,కుష్టువు,గుల్మరోగము,అష్టశూలలు,కంటియెరుపు వీటినినివర్తింపంజేయు.

## లక్క.

శ్లో॥ జననీచైవసంవర్తాజతుకాచక్రవర్తినీ । జతుకారాజితుః
కృష్ణాలోహితాన్యారుణోద్భవా॥ ❋

టీక॥ జననీ-సంవర్తా - జతుకా-చక్రవర్తినీ - జతుకారా-జతు- కృష్ణా-యీ ౭ న్ను నల్లలక్క పేళ్లు. లోహితా - అరుణోద్భవా యీ ౨ న్ను ఎఱ్ఱలక్క పేళ్లు.

## లక్కగుణము.

శ్లో॥ జతుకాశిశిరాతిక్తారక్తదోషనిబర్హణి । పిత్తప్రశమనీహి
క్కావిషవేగంప్రయోగతః॥ ❋

తా॥ లక్క శీతలముగను, చేదుగనునుండు మరియునిది రక్తదోషము, పిత్తము, ఎక్కిళ్లు, విషము వీటినినివర్తింపంజేయు.

మెట్టదామర.

శ్లో॥ పద్మచారిణ్యతిచరాపద్మా పద్మవతీతిచ। చారటీగంధమూ
లాచలక్ష్మీశ్శ్రేష్ఠాసుపుష్కలా॥ ❊

టీక॥ పద్మచారిణీ-అతిచరా - పద్మా-పద్మవతీ - చారటీ-గంధమూలా-లక్ష్మీః-శ్రేష్ఠా - సుపుష్కలా యీ ౯ న్ని మెట్టదామర పేళ్లు.

మెట్టదామరగుణము.

శ్లో॥ పద్మాశీతాలఘు స్తిక్తాస్వాదుశ్చైవప్రకీర్తితా। రక్తకా
సారుచింపహాంతిపి త్తదాహప్రశాంతికృత్ ॥ ❊

తా॥ మెట్టదామర శీతలముగను, చులకనగను, చేదుగను, రుచికరముగనునుండు. మరియునిది రక్తదోషము, కాసము, అరుచి, పిత్తము, దాహము, వీటినినివర్తింపంజేయు.

నేలతాడి.

శ్లో॥ గృష్టిశ్చవిష్వక్సేనాచవారాహీసూకరోవరః । మాధవః
సౌకరీకాశీకాంతాచవనమాలినీ । ముసలీఖలినీతాలపత్రీ
కాంచనపుష్పికా । మహావృక్షోవక్షుకందఃఖర్జూరీతాల
మూలికా॥ ❊

టీక॥ గృష్టి-విష్వక్సేనా - వారాహీ-సూకర-వర - మాధవ- సౌకరీ-కాశీ-కాంతా - వనమాలినీ-ముసలీ - ఖలినీ-తాలపత్రీ- కాంచనపుష్పికా- మహావృక్ష-వృక్షుకంద - ఖర్జూరీ-తాలమూలికా- యీ ౧౮ న్ని నేలతాడిపేళ్లు.

నేలతాడిగుణము.

శ్లో॥ వారాహీకఫహృష్ణాచకండూమేహాతిరక్తజిత్ । క్ష
యేకుష్ఠక్రిమిహరావృష్యాబల్యారసాయనీ ॥ ❊

తా॥ నేలతాడి ఉష్ణముగనుండు. ఇది కఫము, దురద, మేహము, రక్తదోషము, క్షయరోగము, కుష్టులు, క్రిమిరోగము వీటినినివర్తింపంజేయుటయే గాక ధాతుపుష్టి, బలము శరీరపుష్టి వీటినిసగాగలుగంజేయు.



మాంసరోహిణి.

శ్లో॥ మాంసరోహిణ్యతిరుహావృత్తాచర్మకరీస్మృతా। వికసా
మాంసరోహాచరోహాతిక్తాప్రకీర్తితా ॥ ❊

టీక॥ మాంసరోహిణీ - అతిరుహా-వృత్తా - చర్మకరీ - వికసా - మాంసరోహా-రోహా - తిక్తా యీ ౮ న్ని మాంసరోహిణిపేళ్లు.

మాంసరోహిణిగుణము.

శ్లో॥ మాంసీకషాయకటుకారక్తపైత్యకఫాపహా । అసృగ్ద
రాతిశూలఘ్నీశమనీశోణితార్శసాః ॥ ❊

తా॥ మాంసరోహిణి వగరుగను, కారముగనునుండు. మరియునిది రక్తపైత్యము, కఫము, అసృగ్దరము, శూల, రక్తదోషము వీటినినివర్తింపంజేయు.

బదనికె.

శ్లో॥ వందాకస్స్యాద్వృక్షరుహాశేఖరీకామరూపిణీ । వృక్షాదనీ
తరురుహాకామజ్యాపదరోహిణీ । పాదపావృక్షభక్షా
చనీలపర్ణీచరోహిణీ॥ ❊

టీక॥ వందాక-వృక్షరుహా - శేఖరీ-కామరూపిణీ - వృక్షాదనీ-తరురుహా-కామజ్యా - పదరోహిణీ-పాదపా - వృక్షభక్షా-నీలపర్ణీ - రోహిణీ యీ ౧౨ న్ను బదనికెపేళ్లు.

బదనికెగుణము.

శ్లో॥ వదాకఃకఫవాతాస్రరూక్షవ్రణవిషాపహాః । తథాఘాత
వ్రణాన్హన్తికాయసిద్ధికరఃపరం ॥ ❊

తా॥ బదనికె కఫము, వాతము, రక్తదోషము, తీక్ష్ణవ్రణము, విషము, ఘాతవ్రణము వీటినినివర్తింపంజేయుటయే గాక కాయసిద్ధినిగలుగంజేయు.

ప్రొద్దుదిరుగుడుచెట్టు.

శ్లో॥ సువర్చలాదిత్యకాంతాసూర్యభక్తాసుఖోద్భవా॥ ❊

టీక॥ సువర్చలా-ఆదిత్యకాంతా- సూర్యభక్తా-సుఖోద్భవా- యీ ౪ న్ను ప్రొద్దుదిరుగుడుచెట్టుపేళ్లు.

### ప్రొద్దుదిరుగుడు చెట్టుగుణము.

శ్లో॥ ఆదిత్యభక్తాకటుకాతథోష్ణాస్ఫోటకాపహా। శ్వాసకాస
హరాజ్ఞేయారసాయనవరాచసా ॥ ❋

తా॥ ప్రొద్దుదిరుగుచెట్టు కారముగను, ఉష్ణముగను, బలకరముగను నుండు. మరియునిది బొబ్బలు, శ్వాస, కాసవీటినిబోగొట్టును.

### మండూకబ్రహ్మి.

శ్లో॥ మండూకపర్ణీమండూకీవరదాదిత్యవల్ల్యపి । సునామా
సత్యనామాంచవిక్రాంతాసైవకీర్తితా । బ్రహ్మసోమావిని
ర్దిష్టాదివ్యతేజామహౌషధిః । కపోతపంకాత్వష్టాచసైవ
బ్రహ్మసువర్చలా। మేదస్సంపాదనీమేధ్యాస్మారిణీధారిణీ
తథా । సరస్వతీరోహిణికాహారిణీభారతీహారీ ॥ ❋

టీక॥ మండూకపర్ణీ - మండూకీ-వరదా - ఆదిత్యవల్లీ-సునామా-సత్యనామా-విక్రాంతా - బ్రహ్మసోమా- దివ్యతేజా- మహౌషధిః - కపోతపంకా-త్వష్టా-బ్రహ్మసువర్చలా - మేదస్సంపాదనీ - మేధ్యా-స్మారిణీ - ధారిణీ-సరస్వతీ-రోహిణికా - హారిణీ-భారతీ-హారీ యీ ౨౨ న్ను మండూకబ్రహ్మిపేళ్లు.

### మండూకబ్రహ్మిగుణము.

శ్లో॥ బ్రహ్మసోమాచతిక్తోష్ణాశోఫపాండుజ్వరాపహా । దీపనీ
కుష్ఠకండూఘ్నీప్లీహవాతబలాసనుత్ ॥ ❋

తా॥ మండూకబ్రహ్మి కారముగను, ఉష్ణముగనునుండు. మరియునిది వాపు, పాండువు, జ్వరము, కుష్టువు, దురద, ప్లీహరోగము, వాతము బలాసరోగము, వీటినినివర్తింపంజేయుటయేగాక అగ్నిదీపనమును సగాగలుగం జేయు.

### సర్పాక్షి.

శ్లో॥ నాకులీసర్పగంధాచసుగంధాభోగిగంధికా । సైవసర్ప
సుగంధేతిసువహాగంధనాకులీ। నాగాక్షీచైవఛత్రాకీసుర
సాచసుపత్రకః॥ ❋

టీక॥ నాకులీ-సర్పగంధా - సుగంధా - భోగిగంధికా - సర్పసుగంధా-సువహా - గంధనాకులీ-నాగాక్షీ - ఛత్రాకీ-సురసా - సుపత్రక యీ౧౧న్ను సర్పాక్షిపేళ్లు.

### సర్పాక్షిగుణము.

శ్లో॥ నాకులీకటురూక్షాస్యాత్తిక్తాచాపిప్రకీర్తితా । మూషక
స్యవిషంహంతిక్రిమిదోషవినాశినీ॥ ❋

తా॥ సర్పాక్షి-కారముగను - రూక్షముగను - చేదుగనునుండు. మరియునిది పందికొక్కువిషము, క్రిమిదోషము వీటినినివర్తింపంజేయు.

### పెద్దసర్పాక్షి.

శ్లో॥ అన్యామహాసుగంధాచసువహాగంధనాకులీ । సర్పాక్షీ
నకులేష్టాచసారకీవిషమర్దనీ॥ ❋

టీక॥ మహాసుగంధా - సువహా-గంధనాకులీ - సర్పాక్షి- నకులేష్టా-సారకీ-విషమర్దనీ - యీ ౭ న్ను పెద్దసర్పాక్షిపేళ్లు.

### పెద్దసర్పాక్షిగుణము.

శ్లో॥ సర్పాక్షీకటుతిక్తోష్ణాక్రిమిహృద్రోగకుష్ఠజిత్। వృశ్చికోం
దురుసర్పాదివిషఘ్నీవ్రణనాశనీ॥ ❋

తా॥ పెద్దసర్పాక్షి కారముగను, చేదుగను, ఉష్ణముగనునుండు. మరియునిది క్రిమిరోగము, హృద్రోగము, కుష్టువు, తేలువిషము, ఎలుకవిషము, సర్పాదులవిషము, వ్రణము వీటినినశింపంజేయు.

### వృద్ధదారు.

శ్లో॥ వృద్ధదారుఃకాలవేగీజృంభకోజీర్ణవాలుకః । అంభఃకోట
రపుష్పీస్యాదజాండీచార్గళాండ్యపి॥ ❋

టీక॥ వృద్ధదారు-కాలవేగీ - జృంభక-అజీర్ణవాలుక - అంభ- కోటరపుష్పీ-అజాండీ - అర్గళాండి యీ ౮ న్ని వృద్ధదారుపేళ్లు.

### వృద్ధదారుగుణము.

శ్లో॥ వృద్ధదారుఃకటు స్తిక్తః స్తథోష్ణఃకఫవాతజిత్ । స్వయ
ధుంక్రిమిమేహాంశ్చహంతిశోఫోదరంతథా ॥ ❋

తా॥ వృద్ధదారు కారముగను, చేదుగను, ఉష్ణముగనునుండు. మరియునిది కఫము, వాతము, వాపు, క్రిమిరోగము, ప్రమేహము, శోఫ, మహోదరము వీటిని నివర్తింపంజేయు.

### మునుగుదామర.

శ్లో॥ రక్తపాదీశమీపత్రసమంగాంజలికారికా । నమస్కారీ
గంధకారీశరారీఖదిరేత్యపి । నక్తమాలాశీతపత్రాకా
ళికాసూక్ష్మమాలికా॥ ❋

టీక॥ రక్తపాదీ-శమీపత్ర - సమంగా- అంజలికారికా - నమస్కారీ-గంధకారీ - శరారీ-ఖదిర - నక్తమాలా-శీతపత్రా - కాళికా-సూక్ష్మమాలికా- యీ ౧౨ న్ను మునుగుదామర పేళ్లు.

### మునుగుదామరగుణము.

శ్లో॥ రక్తపాదీకటు స్తిక్తారక్తపిత్తాతిసారజిత్ । అపస్మార
హరాక్షేపాభూతసంతాపనాశినీ॥ ❋

తా॥ మునుగుదామర కారముగను, చేదుగనునుండు. మరియునిది రక్తపైత్యము, అతిసారము, మూర్ఛ, ఆక్షేపరోగము (అనగా వున్నట్టుండు లికిపడుట) భూతబాధ వీటిని నివర్తింపంజేయు.

### హంసపాది.

శ్లో॥ రక్తపాదీవిశ్వగంధీవిష్వగ్రంధీత్రిపాద్యపి । హంసపాదీ
హంసపదాఘృతమండలకస్తుసః । సంచారిణీవిపాదీచపా
దాంగీశ్వేతపాదికా । ప్రహ్లాదినీమధుస్రావీకటుమా
రీచకీర్తితా॥ ❋

టీక॥ రక్తపాదీ - విశ్వగంధీ - విష్వగ్రంథీ - త్రిపాదీ - హంసపాదీ-హంసపదా-ఘృతమండలక-సంచారిణీ- విపాదీ - పాదాంగీ- శ్వేతపాదికా ప్రహ్లాదినీ - మధుస్రావీ- కటుమారీ- యీ ౧౦ న్ని హంసపాది పేళ్లు.



### హంసపాదిగుణము.

శ్లో॥ హంసపాదీగురుశ్శీతాభూతాపస్మారనాశినీ । విషజిత్
వ్రణహారీచశూలశ్వాసవినాశనీ॥ ❋

తా॥ హంసపాది-గురుత్వముగను - శీతలముగనునుండు. మరియునిది పిశాచబాధ - మూర్ఛరోగము - విషము- వ్రణము - శూల-శ్వాసము- వీటిని నివర్తింపంజేయు.

### శంఖపుష్పి.

శ్లో॥ శంఖపుష్పీకంబుపుష్పీశంఖాహ్వాశంఖమాలినీ। చిరంటీశం
ఖకుసుమామేధ్యావనవిలాసినీ॥ ❋

టీక॥ శంఖపుష్పీ-కంబుపుష్పీ- శంఖాహ్వా- శంఖమాలినీ - చిరంటీ-శంఖకుసుమా-మేధ్యా - వనవిలాసినీ - యీ ౮ న్ని శంఖపుష్పి పేళ్లు.

### శంఖపుష్పిగుణము.

శ్లో॥ శంఖినీకటుతిక్తోష్ణాకఫపిత్తబలాసనుత్ । విషాపస్మార
భూతఘ్నీజరామృత్యూరసాయనీ ॥ ❋

తా॥ శంఖపుష్పి, కారముగను, చేదుగను, ఉష్ణముగనునుండు. మరియునిది కఫము, పిత్తము, బలాసరోగము, విషము. మూర్ఛ, భూతబాధ, ముదిమి వీటిని నివర్తింపంజేయుటయేగాక పుష్టికరముగనుండు.

### చిర్రికూర.

శ్లో॥ తండులియ్యకముద్దిష్టంతండుల స్తండులేయకః । భండీర
స్తండులీవిత్తోమేఘనాదోఘనస్వనః ॥ ❋

టీక॥ తండులీయక-తండుల - తండులేయక-భండీర - తండులీ-విత్త-మేఘనాద-ఘనస్వన - యీ ౮ న్ని చిర్రికూర పేళ్లు.

### చిర్రికూరగుణము.

శ్లో॥ తండులియ్యంహిమంరూక్షంరక్తపిత్తాతిసారనుత్ । హంతి
కాసంత్రిదోషంచవిషంస్థావరజంగమం । దీపనంసన్నిపా
తఘ్నంజ్వరాతీసారనాశనం॥ ❋

తా॥ చిర్రికూర - శీతలముగను - రూక్షముగనునుండు - మరియునిది. రక్తపిత్తము, అతిసారము, కాస, త్రిదోషములు, స్థావరవిషము అనగాపాషాణవిషము మొదలైనవి, జంగమవిషముఅనగా పాషాణాదివిషము, సన్నిపాతము, జ్వరము, అతిసారము, వీటిని నివర్తింపంజేయుటయేగాక అగ్నిదీప్తినిసగాగలుగంజేయు.

కసివెంద.

శ్లో॥ కాసమర్దోరిమర్దశ్చకాసారిఃకర్కశః స్తథా । కాలాంతర
కయిత్యుక్తఃకాసవర్ణస్సువర్ణకః॥ ❋

టీక॥ కాసమర్ద - అరిమర్ద - కాసారి - కర్కశ - కాలాంతరక - కాసవర్ణ - సువర్ణక - యీ ౭ న్ను కసివెందపేళ్లు.

కసివెందగుణము.

శ్లో॥ కాసమర్దస్సమాఖ్యాతోరూక్షశ్శిశిరఏవచ । కాసంనిర్నా
శయత్యేషనాశయత్యఖిలంవిషం । పిష్ట్వాతుబస్తమూత్రే
ణయోజయేద్దగ్ధకేజ్వరే । నస్యధూపప్రదానేనసర్వభూ
తగ్రహాపహః॥ ❋

తా॥ కసివెంద రూక్షముగను, శీతలముగనునుండు. మరియునిది కాసము, సమస్తవిషములు వీటిని నివర్తింపంజేయు. మరియుదీనిని మేకపోతుమూత్రముతోనూరి తీవ్ర జ్వరమునందుపయోగించిననది నివర్తించు. దీనినినస్యము చేసి ధూపమువేసిన సమస్తభూతపిశాచగ్రహములు నివర్తించు.

చెఱుకు.

శ్లో॥ ఇక్షుర్మహారసోవేణుర్నిస్సృతోగుడపత్రకః। తృణరాజో
మధుతృణోగండీరోమృతపుష్పకః॥ ❋

టీక॥ ఇక్షు - మహారస - వేణు - నిస్సృత - గుడపత్రక - తృణరాజ - మధుతృణ - గండీర - అమృతపుష్పక - యీ ౯ న్ని చెఱుకుపేళ్లు.



చెఱుకుగుణము.

శ్లో॥ ఇక్షుస్స్వాదుర్గురుశ్శీతోవృష్యస్స్నిగ్ధోబలప్రదః । జీవనో
వాతపిత్తఘ్నఃకుర్యాన్మూత్రకఫక్రిమీన్ । సమూలేమధు
రోత్యర్థంమధ్యేమధురఏవచ । అగ్రగ్రన్థిషువిజ్ఞేయోలవ
ణోమూత్రలస్తథా॥ ❋

తా॥ చెఱుకుమధురముగను, గురువుగను, శీతలముగను, వీర్యవృద్ధికరముగను, జిగటుగను, బలకరముగను, ప్రాణాధారముగనునుండు. మరియునిది వాతము, పిత్తము వీటిని బోగొట్టుటయేగాక మూత్రము, కఫము, క్రిమిరోగము వీటిని గలుగంజేయు. యడుగుభాగము అతితియ్యగను, మధ్యభాగము కొంచముతియ్యగను, అగ్రభాగము (అనగాదవ్వ) గణుపులు ఇవిఉప్పగనునుండు. మరియునిది మూత్రమును వృద్ధిజేయును.

అడవిచెఱుకు.

శ్లో॥ ఇక్షుఃకర్కటకోవంశః కాంతారోవేణునిస్వనః । ఆరణ్యా
కోరసాక్షశ్చకురంటస్సుకుమారకః॥ ❋

టీక॥ ఇక్షు - కర్కట - వంశ - కాంతార - వేణునిస్వన - అరణ్యాక - రసాక్ష - కురంట - సుకుమారక - యీ ౯ న్ని అడవిచెఱుకుపేళ్లు.

అడవిచెఱుకుగుణము.

శ్లో॥ కాంతారోమధురోవృష్యోమేహఘ్నశ్శీతలస్తథా। శ్లేష్మ
ఘ్నఆమకారీతిబలవాన్ క్షయనాశనః॥ ❋

తా॥ ఆడవిచెఱుకుమధురముగను, వీర్యవృద్ధికరముగను, శీతలముగను, ఆమమును వృద్ధిజేయునదిగను, బలకరముగనునుండు. మరియునిది మేహము, శ్లేష్మము, క్షయము, వీటిని నశింపంజేయు.

తెల్లచెఱుకు.

శ్లో॥ పౌండ్రకస్స్యాద్రసాలస్తుపుండ్రేక్షుఃకాండకాశితః । కాశ
స్స్యాత్కర్కశకాండస్తుధవళస్సితఖండకః॥ ❋

టీక॥ పౌండ్రక - రసాల - పుండ్రేక్షు - కాండకాఌత - కాశ - కుశ కాండ - ధవళ - సితఖండక - యీ ౮ న్ని తెల్లచెఱుకు పేళ్లు.

తెల్లచెఱుకుగుణము.

శ్లో॥ పౌండ్రకస్సురసశ్శీతః పాణిపాదాక్షిదాహజిత్ । ప్రదరాసృగ్దరంహంతిభ్రమపైత్యహరంపరం॥ *

తా॥ తెల్లచెఱుకు మధురముగను, శీతలముగను నుండు. మరియు నిది అరిచేతులు, అరికాళ్లు, కండ్లు వీటియందలిమంట, ప్రదరరోగము, అసృగ్దరము, భ్రమము, పైత్యము వీటిని నశింపజేయు.

కాకిచెఱుకు.

శ్లో॥ శోకఃకాండేక్షురపరఃకాకేక్షుర్వాయసేక్షుకః । ఇక్ష్వాకుర్ధ్వాంక్షకాకోళిఃక్షురకాండశ్చసూదనః॥ *

టీక॥ శోక - కాండేక్షు - కాకేక్షు - వాయసేక్షుక - ఇక్ష్వాకు - ధ్వాంక్షకాకోళి - క్షురకాండ - సూదన - యీ ౮ న్ని కాకిచెఱుకు పేళ్లు.

కాకిచెఱుకుగుణము.

శ్లో॥ శోకస్స్వాదుర్హిమస్స్నిగ్ధశ్శీతపైత్త్యానిలాపహః । కండూతికాసరక్తార్శోనాశోనీరస తాపజిత్॥ *

తా॥ కాకిచెఱుకు రుచికరముగను, శీతలముగను, చేదుగనునుండు. మరియు నిది శీతపైత్యము, వాతము, దురద, కాసము, రక్తదోషము, అర్శస్సు, బలహీనత, తాపము, వీటిని నివర్తింపజేయు.

కుశదర్భ

శ్లో॥ దర్భోబర్హిఃకుశస్తీక్ష్ణస్సూచ్యగ్రోయజ్ఞభూషణః॥ *

టీక॥ దర్భ - బర్హి - కుశ - తీక్ష్ణ - సూచ్యగ్ర - యజ్ఞభూషణ - యీ ౬ న్ని కుశదర్భ పేళ్లు.

కుశదర్భగుణము.

శ్లో॥ దర్భఃకృచ్ఛ్రాశ్మతృట్పిత్తవస్తిరుక్కఫరక్తజిత్॥ *

తా॥ కుశదర్భ మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, దప్పి, పిత్తము, వస్తిరోగము, కఫము, రక్తదోషము వీటిని బోగొట్టును.



ముంజదర్భ.

శ్లో॥ ముంజఃక్షురాస్థూలదర్భోబాణాహ్వోబ్రహ్మమేఖలః॥ *

టీక॥ ముంజ - క్షురా - స్థూలదర్భ - బాణాహ్వ - బ్రహ్మమేఖల - యీ ౫న్ను ముంజదర్భ పేళ్లు.

ముంజదర్భగుణము.

శ్లో॥ ముంజోనుష్ణోవిసర్పాస్రమూత్రవస్త్యక్షిరోగజిత్॥ *

తా॥ ముంజగడ్డి ఉష్ణమును జేయకుండును. మరియు విసర్పము, రక్తదోషము, మూత్రవస్తి, నేత్రరోగము వీనిని బోగొట్టును.

రెల్లు.

శ్లో॥ కాశస్సుకాండఃకామేక్షుబుషీకశ్శ్వేతవాసరః। శరఇక్ష్వారికేతుశ్చసచైవేక్షురసస్స్మృతః॥ *

టీక॥ కాశ - సుకాండ - కామేక్షు - బుషీక - శ్వేతవాసర - శర - ఇక్ష్వారి - కేతు - ఇక్షురస - యీ ౯ న్ని రెల్లు పేళ్లు.

తిప్పరెల్లు.

శ్లో॥ అథేక్షుకుసుమోబాణస్స్యాత్కాండశరఇక్షుకః॥ *

టీక॥ ఇక్షుకుసుమ - బాణ - కాండశర - ఇక్షుక - యీ ౪ న్ను తిప్పరెల్లు పేళ్లు.

రెల్లుగుణము.

శ్లో॥ కాశఃకృచ్ఛ్రాశ్మదాహాస్రపిత్తక్షయహరోహిమః॥ *

తా॥ రెల్లు శీతలముగనుండు. మరియు నిది మూత్రకృచ్ఛ్రము, అశ్మరీరోగము, తాపము, రక్తదోషము, పిత్తము, క్షయము వీటిని బోగొట్టును.

అవురుకసువు.

శ్లో॥ శ్యాద్వీరణార్జునంతృణ్యాంనదీవీరణవీరసు । లామజ్జకోరణతృణోన్యనళదోదీర్ఘలాభవః॥ *

టీక॥ వీరణార్జున - తృణ్యా - నదీవీరణ - వీరసు - లామజ్జక - రణతృణ్యా - నళద - దీర్ఘలాభవ - యీ ౮ న్ని అవురుకసువు పేళ్లు.

### అవురుకసువుగుణము.

శ్లో॥ వీరణస్తుకఫంహంతితథావాతాతిదాహజిత్ । రక్తకా
సారుచింహన్తిత్యుక్తో వైద్యవిశారదైః॥ ❋

తా॥ అవురుకసువుకఫము, వాతము,అతిదాహము, రక్తదోషము, కాస
ము, అరుచివీటినినివర్తింపంజేయు,

### వెదురు.

శ్లో॥ వంశోవేణుర్యవఫలఃకార్ముకఃతృణకేతుకః । త్వక్సారఃశ
తపర్వాచమస్కరఃకీచకస్తథా॥ ❋

టీక ॥ వంశ - వేణు - యవఫల - కార్ముక - తృణకేతుక - త్వక్సా
ర - శతపర్వా - మస్కర - కీచక - యీ ౯ న్ని వెదురుపేళ్లు.

### వెదురుగుణము.

శ్లో॥ వైణవఃకటుతిక్తోష్ణఃశ్లేష్మజ్వరసమీరజిత్ । గర్భస్రవతిర
క్తఘ్నోహృద్రోగవిషనాశనః॥ ❋

తా॥ వెదురు కారముగను, చేదుగను, ఉష్ణముగనునుండు. మరియు
నిది శ్లేష్మజ్వరము, వాతము, రక్తదోషము, హృద్రోగము, విషమువీటినినశిం
పంజేయు. మరియునిది గర్భస్రావమునుగలుగంజేయు.

### కిక్కిసగడ్డి.

శ్లో॥ నళోనటోనడశ్చైవసచపోటగళస్మృతః । వనజోనర్తకో
రంధ్రీశూన్యోమేధ్యోవిభీషణః । సమూలజశ్చనీలోత్థో
మృదుపుష్పకఏవచ । నారదశ్చజలాధారస్సుషిరశ్చవిట
స్స్మృతః॥ ❋

టీక॥ నళ - నట - నడ - పోటగళ - వనజ - నర్తక - రంధ్రీ - శూన్య -
మేధ్య - విభీషణ - సమూలజ - నీలోత్థ - మృదుపుష్పక - నారద - జలాధా
ర - సుషిర - విట - యీ ౧౭ న్న కిక్కిసగడ్డిపేళ్లు.

### కిక్కిసగడ్డిగుణము.

శ్లో॥ నళస్స్వాదుఃకటుఃపాకీవీర్యేచోష్ణఃప్రకీర్తితః । విషఘాతకః
కఫహారఃపిత్తరక్తానిలాపహః॥ ❋



తా॥ కిక్కిసగడ్డి రుచికరముగను, కారముగను, జీర్ణకారిగను, ఉష్ణ
వీర్యముగలదిగనునుండు. మరియునిదివిషము, కఫము, పిత్తము, రక్తదోష
ము, వాతము వీటినిబోగొట్టును.

### నల్లగరికె.

శ్లో॥ నీలదూర్వాభార్గవికారుహాచశతపర్వికా । హరితాశా
ద్వలస్సస్యాచ్ఛతపర్వాంగవేధుకః॥ ❋

టీక॥ నీలదూర్వా - భార్గవికా - రుహా - శతపర్వికా - హరితా - శా
ద్వల - శతపర్వా - అంగవేధుక - యీ ౮ న్ని నల్లగరికెపేళ్లు.

### తెల్లగరికె.

శ్లో॥ సహస్రవీర్యాగోలోమీశ్వేతదండాసితాలతా । విజ్వరా
మంగలీచైవశ్వేతాచకథితాబుధైః॥ ❋

టీక॥ సహస్రవీర్యా - గోలోమి - శ్వేతదండా - సితాలతా - విజ్వరా -
మంగలీ - శ్వేతా - యీ ౭ న్న తెల్లగరికెపేళ్లు.

### తీగగరికె.

శ్లో॥ గంధదూర్వోరుగంధాచమత్స్యాక్షీశకులాదనీ । వహ్ని
నాళీచసాప్రోక్తావారుణీశకులాత్మకః॥ ❋

టీక॥ గంధదూర్వ - ఉరుగంధా - మత్స్యాక్షీ - శకులాదనీ - వహ్ని
నాళీ - వారుణీ - శకులాత్మక - యీ ౭ న్న తీగగరికెపేళ్లు.

### గరికెగుణము.

శ్లో॥ దూర్వాత్రయంభవేత్తిక్తంరక్తపైత్యకఫాపహం । దా
హతృష్ణావిసర్ప్యాదికండూకుష్ఠవినాశనః॥ ❋

తా॥ గరికె, తెల్లగరికె, తీగగరికెఇవిచేదుగనుండు. మరియునిదిరక్త
పైత్యము, కఫము, తాపము, దప్పి, విసర్పిమొదలైనరోగములు, దురద, కు
ష్ఠువీటిని నశింపంజేయు.

## తెల్లగలువ.

శ్లో॥ కుముదంశ్వేతజలజంమంజుశాంభోజమంబుజం । పంకజం
చారవిందంచకల్హారంచకుశేశయం। శశిప్రియంగార్ధభకం
కైరవంశీతవృంతకం॥ ❊

టీక॥ కుముద - శ్వేతజలజ - మంజుశాంభోజ - అంబుజ - పంకజ - అరవింద - కల్హార - కుశేశయ - శశిప్రియ - గార్ధభక - కైరవ - శీతవృంతక - యీ ౧౭ న్ను తెల్లగలువపేళ్లు.

## తెల్లగలువగుణము.

శ్లో॥ కుముదంశీతళంతిక్తంరక్తపైత్యప్రమేహజిత్ । కృఛ్రిమూ
త్రాభిఘాతఘ్నంఉష్ణంనేత్రాతిశీతళం॥ ❊

తా॥ తెల్లగలువ శీతలముగను, చేదుగను, ఉష్ణముగనునుండు. మరియునిది రక్తపైత్యము, ప్రమేహము, మూత్రకృచ్ఛ్రము, అభిఘాత జ్వరమువీటిని నివర్తింపంజేయు. మరియునిది నేత్రములకు మిక్కిలిచలువనుగలుగంజేయు.

## చెంగలువ.

శ్లో॥ సౌగంధికంనీలపద్మంభద్రంకువలయంకుశం । ఇందీవరం
తామరసంకువలంకుట్మలంమతం॥ ❊

టీక॥ సౌగంధిక - నీలపద్మ - భద్ర - కువలయ - కుశ - ఇందీవర తామరస - కువల - కుట్మల - యీ ౯ న్ని చెంగలువపేళ్లు.

## చెంగలువగుణము.

శ్లో॥ సౌగంధికంస్వాదుశీతంమేహహృత్సోమరోగజిత్ । గర్భ
వేదనహృచ్ఛోష్ణంపాణిపాదాంగదాహజిత్॥ ❊

తా॥ చెంగలువ రుచికరముగను, శీతలముగను, ఉష్ణముగనునుండు. మరియునిది మేహము, సోమరోగము, గర్భవేదన, అరికాళ్లు అరిచేతులు వీటియందలి మంటవీటిని నివర్తింపంజేయు.



## నల్లగలువ.

శ్లో॥ నీలమిందీవరంభద్రంహల్లకంరక్తసంధ్యకం । నీలోత్పలం
చకల్హారంకృష్ణాక్షంనలినంవిదుః॥ ❊

టీక॥ నీల - ఇందీవర - భద్ర - హల్లక - రక్తసంధ్యక - నీలోత్పల కల్హార - కృష్ణాక్ష - నలిన - యీ ౯ న్ని నల్లగలువపేళ్లు.

## నల్లగలువగుణము.

శ్లో॥ నీలోత్పలంచచక్షుష్యంరక్తలోచనకాసజిత్ । నేత్రదోష
హరంవృష్యంపుష్పస్రావవినాశనం॥ ❊

తా॥ నల్లగలువ నేత్రహితకారిగనుండు. ఇదికంటియెరుపు, కాసము నేత్రదోషము, కుసుమరోగము (అనగారజస్సు అధికముగాస్రవించుట) వీటిని నివర్తింపంజేయు. మరియునిది ధాతుపుష్టినిగలుగంజేయు.

## ఎఱ్ఱగలువ.

శ్లో॥ రాజీవంస్యాత్కోకనదంశతపత్రంసరోరుహం । హల్లి
కంరక్తపుష్పంచశోణముత్పలరాజితం॥ ❊

టీక॥ రాజీవ - కోకనద - శతపత్ర - సరోరుహ - హల్లిక - రక్తపుష్ప - శోణ - ఉత్పలరాజిత - యీ ౮ న్ని ఎఱ్ఱగలువపేళ్లు.

## ఎఱ్ఱగలువగుణము.

శ్లో॥ రాజీవంశీతళంతిక్తంరక్తమేహాతిసారజిత్ । శిరోభ్రమ
వికారఘ్నంరక్తపైత్యవినాశనం॥ ❊

తా॥ ఎఱ్ఱగలువశీతలముగను, చేదుగనునుండు. మరియునిది రక్తదోషము, ప్రమేహము, అతిసారము, తలదిరుగుట, రక్తపైత్యమువీటిని నశింపంజేయు.

## తామర.

శ్లో॥ పద్మినీస్యాదుదకినీనవినీచకుముద్వతీ । కమలంశతపత్రం
చసారసంసరసీరుహం । పలాశినీపద్మవతీవనషండంమ
హాఫలం॥ ❊

టీక॥ పద్మినీ - ఉదకినీ - నలినీ - కుముద్వతీ - కమల - శతపత్ర-సారస - సరసీరుహా - పలాశినీ - పద్మవతీ - వనషండ - మహోత్పల- యీ ౧౨ న్ను తామరపేళ్లు.

### ఎఱ్ఱదామర.

శ్లో॥ రక్తపద్మంతథారాజీరాజీవంపద్మినీరుహం । అరవిందంకి
సలయఃపుణ్డరీకంఘనోద్భవం॥ ❋

టీక॥ రక్తపద్మ - రాజీ - రాజీవ - పద్మినీరుహా- అరవింద- కిసలయ- పుండరీక - ఘనోద్భవ - యీ ౮ న్ని ఎఱ్ఱదామరపేళ్లు.

### తామరపువ్వు.

శ్లో॥ కమలంశ్వేతమంభోజంసారసంసరసీరుహం । సహస్ర
పత్రంశ్రీగేహంశతపత్రంకుశేశయం। పంకేరుహంతామ
రసంరాజీవంపుష్కరాహ్వయం । అబ్జమంభోరుహంప
ద్మంపుండరీకంచపంకజం। నలంసరోజంనళినంమరవిందం
మహోత్పలం॥ ❋

టీక॥ కమల-అంభోజ - సారస-సరసీరుహా - సహస్రపత్ర - శ్రీగేహ- శతపత్ర - కుశేశయ-పంకేరుహ - తామరస - రాజీవ - పుష్కరాహ్వయ- యీ ౧౨ న్ను తామరపువ్వుపేళ్లు. అబ్జ-అంభోరుహా-పద్మ-పుండరీక-పంకజ- నల-సరోజ - నళిన - అరవింద - మహోత్పల - యీ ౧౦ న్ని తెల్లదామరపువ్వుపేళ్లు.

### తామరపువ్వుగుణము.

శ్లో॥ కమలంశీతలంవర్ణ్యంమధుంరరక్తపిత్తజిత్।తృష్ణాదాహా
స్రవిస్ఫోటవిషవీసర్పనాశనం॥ ❋

తా॥ తామరపువ్వు శీతలముగను, మధురముగనునుండు. మరియునిది రక్తపిత్తము, దప్పి, తాపము, రక్తదోషము, విస్ఫోటము, విషము,విసర్పము వీటిని నివర్తింపంజేయుటయేగాక దేహమునకు కాంతినిగలుగంజేయు.



### తామరవిత్తులు.

శ్లో॥ పద్మబీజంతుపద్మాక్షంశాలూకంపద్మకర్కటం। అరవింద
ఫలంక్రౌంచంతాపసస్త్వైకతింధుకం ॥ ❋

టీక॥ పద్మబీజ-పద్మాక్ష - శాలూక-పద్మకర్కట - అరవిందఫల- క్రౌంచ-తాపస-వికటిందుక యీ ౮ న్ని తామరవిత్తులపేళ్లు.

### తామరవిత్తులగుణము.

శ్లో॥ పద్మబీజంహిమంస్వాదుగర్భసంస్థాపనంగురు। కఫవాత
హరంబల్యంగ్రాహిపిత్తాస్రదాహజిత్ ॥ ❋

తా॥ తామరవిత్తులు శీతలముగను, రుచిగను, గురువుగను, బలకారిగను, మలమునుగట్టిపరచునదిగనునుండు. మరియునిది కఫము, వాతము, పిత్తరక్తము, తాపము వీటినినశింపంజేయు. మరియునిది గర్భమును స్థిరపరచును.

### తామరతూండ్లు.

శ్లో॥ బిసంమృణాళంబిసినీనాళంచనళినీరుహం। మృణాళినీపద్మ
నాళంవజ్రకందానళీరుహం॥ ❋

టీక॥ బిస-మృణాళ - బిసినీ-నాళ - నళినీరుహా-మృణాళినీ- పద్మనాళ- వజ్రకందా - నళీరుహ యీ ౯ న్ని తామరతూండ్లపేళ్లు.

### తామరతూండ్లగుణము.

శ్లో॥ మృణాళంశీతలంవృష్యంపిత్తదాహాస్రజిద్గురు । సంగ్రా
హిమధురంరూక్షంనారీణాంపుష్పసంభవం ॥ ❋

తా॥ తామరతూండ్లు శీతలముగను, వీర్యవృద్ధికరముగను, గురువుగను, మలబద్ధకారిగను, మధురముగను,రూక్షముగనునుండు. మరియునిది పిత్తము, తాపము, రక్తదోషము వీటినినశింపంజేయు. మరియుదీనిని రజస్వలకాని స్త్రీలకు ప్రయోగించిన రజస్వలగుదురు.

## తామరదుంప.

శ్లో॥ పద్మమూలంతుశాలూకంతథైవకరహాటకం । శాలీనం
పద్మకందశ్చజలాశూకంసరాళకం ॥ ❋

టీక॥ పద్మమూల-శాలూక - కరహాటక-శాలీన - పద్మకంద-జలాశూక-సరాళక యీ ౭ న్ని తామరదుంప పేళ్లు.

## తామరదుంపగుణము.

శ్లో॥ పద్మకందఃకటుశ్శీతఃప్రదరాసృగ్దరాపహః। కృచ్ఛ్రవిణ్మూ
త్రరుధిరగంనిహన్యాద్గర్భశీతళం॥ ❋

తా॥ తామరదుంప కారముగను, శీతలముగనునుండు. మరియునిది ప్రదరరోగము, అసృగ్దరరోగము, మూత్రకృచ్ఛ్రము, మలబంధము, బహుమూత్రము, రక్తదోషము, గర్భశీతలము వీటినినశింపంజేయు.

## పద్మకేసరములు.

శ్లో॥ పద్మకేసరమాలూకంకింజల్కఃకేసరస్తథా । మకరంద
స్తథాకందగౌరవంకాంచనంచతత్॥ ❋

టీక॥ పద్మకేసర-మాలూక - కింజల్క-కేసర - మకరంద- కందగౌరవ-కాంచన యీ ౭ న్ను పద్మకేసరముల పేళ్లు.

## పద్మకేసరములగుణము.

శ్లో॥ కింజల్కశ్శీతలోగ్రాహీరక్తార్శఃకఫపిత్తజిత్॥ ❋

తా॥ పద్మకేసరములు శీతలముగనుండు. మలమునుగట్టిపరచును. మరియునిది రక్తమూలము, కఫము, పిత్తము వీటినినశింపంజేయు.

గద్య॥ ఇతిధన్వంతరీయ్యే నిఘంటౌ నానాద్రవ్య పర్యాయశబ్దగుణ ప్రకాశే చతుర్థః కరవీరాదివర్గః.

శ్రీ ర స్తు.

శ్రీమద్ధన్వంతరయేనమః.

# ధన్వంతరినిఘంటువు:

## ఆమ్రాద్యనుక్రమణిక.

శ్లో॥ ఆమ్రామ్లాతకజంబీరనారంగంబీజపూరకం। ఆమ్లికారుక
భవ్యానితిందుకశ్చవికంకతః। మధూకంపీలుఖర్జూరోద్రా
క్షాక్షోడపరూషకం। మహాపారేవతస్తాళఃప్రియాళుర్నా
రికేళకం । వటాశ్వత్థఃప్లక్షజంబూదుంబరఃఫల్గుక్షీరికా।
శ్లేష్మాతకశమీకోలఃకరీరఃకరమర్దకః । ఏషాంఫలానిహృ
ద్యానియథాకాలందినేష్వపి। సమాహృత్యాప్రయోజ్యా
నిబలవర్ణప్రవృద్ధయే । కదంబశ్చకరంజద్వాశిరీషార్జునవే
తసాః । వరుణఃశింశుపాసర్జశ్శాల్మలీముష్కసాలకా। ఏ
షాంపయఃప్రపిష్టానివల్కలానిప్రయోజయేత్। విసర్పివ్ర
ణరుగ్దాహశోభార్తానాంప్రశాంతయే । మల్లికావార్షి
కాజాతివాసన్తీగ్రీష్మచంపకాః। తరుణీయూథికాకుందో
హ్యతిలోమోతిముక్తకః । వకుళఃకింకిరాతశ్చతిలకాశోక
కింశుకాః । పుష్పాన్యేతానిధార్యాణి రూపసౌగంధిమి
చ్ఛతా । ఆమ్రాదిరయముక్తోన్యోవర్గశ్శ్రేష్ఠస్తుపంచమః॥

టీక॥ ఆమ్రా-మామిడి, ఆమ్లాతకా-అంబాళము, జంబీర-నిమ్మ, నారంగం-నారంజకాయ, బీజపూగకం-మాదీఫలము, ఆమ్ల-చింత, ఆరుక-గజనిమ్మ-ఛవ్యా-తియ్యనిమ్మ, తిందుక-తుమికి, వికంకతా-కానరేగు, మధూకం-ఇప్ప, పీలు-గోగు, ఖర్జూరం-ఖర్జూరము, ద్రాక్షా-ద్రాక్ష, అక్షోడ-ఊతచెట్టు, పరూషకం-చిట్టీత, పారేవతం-ఈడ, తాళ-తాటిచెట్టు, ప్రియాళు-మొరళిచెట్టు, నారికేళక-టెంకాయచెట్టు, వట-మఱ్ఱి, అశ్వత్థ-రావి, కళ్లరావి, ప్లక్ష-జువ్వి, జంబు-నేరేడు, కాకినేరేడు, ఉదుంబర-మేడి, ఫల్గు-బ్రహ్మమేడి, క్షీరికా-పాలచెట్టు, శ్లేష్మాతక-విరిగిచెట్టు, శమీ-జమ్మి, కోల-రేగు, కరీర-వెణుతురుచెట్టు, కరమర్దక-ఓక, కదంబ-కడిమి, కరంజద్వా-పిన్నకానుగు, పెద్దకానుగు, శిరీష-దిరిసెనము, అర్జున-మద్ది, వేతసా-ప్రబ్బలి, వరుణ-ఉలిమిరి, శింశుపా-ఇరుగుడు, సర్జః-వేగిస, శాల్మలి-బూరుగు, ముష్కక-మొక్కపుచెట్టు, సాలక-ఏపి, మల్లికా-మల్లె, వార్షికా-ఏరుమల్లె, జాతి-జాజి, వాసంతి-వసంతకాలపుమల్లె, గ్రీష్మా-విరజాజి, చంపక-సంపెంగి, తరుణీ-చేమంతి, యూథికా-అడవిమొల్ల, కుంద-మొల్ల, అతిలోమ-పచ్చనిమొల్ల, అతిముక్త-ఎఱ్ఱగురువింద, వకుళ-పొగడ, కింకిరాత-నందివర్ధనము, తిలక-తిలకపుచెట్టు, అశోక-అశోకవృక్షము, కింశుక-మోదుగు.



## ※ఆమ్రాదివర్గప్రారంభః.※

### మామిడి.

శ్లో॥ ఆమ్రశ్చూతోరసాలశ్చమాకందస్సహకారకః । కామాంగఃపికబంధుస్స్యాద్వరపుష్పోమహోత్సవః ॥ ※

టీక॥ ఆమ్ర-చూత - రసాల మాకంద - సహకారక- కామాంగ-పికబంధు-వరపుష్ప - మహోత్సవ యీ ౯ న్ని మామిడిపేర్లు.

### మామిడిగుణము.

శ్లో॥ ఆమ్రోగ్రాహీప్రమేహాస్రకఫపిత్తవ్రణాన్జయేత్। తత్ఫలంబాలమత్యమ్లంరూక్షందోషత్రయాస్రజిత్ । పక్వంతుమధురంవృష్యంస్నిగ్ధంహృద్యంబలప్రదం । గురువాతహరంరుచ్యంవర్ణ్యంశీతమపిత్తలం । రసస్తస్యసరస్స్నిగ్ధోరోచనోబలవర్ణకృత్ । సహకారంచవాతఘ్నంపిత్తశ్లేష్మవినాశనం । కషాయంమధురంవృష్యంగురుస్నిగ్ధంవిశేషతః। పక్వామ్రంజనయేదాయుర్మాంసశుక్రబలప్రదం।శుష్కామ్రంతుకషాయామ్లం భేదనంకఫవాతజిత్ । ఆమ్రపుష్పంకఫఘ్నంస్స్యాద్రుచికృత్పిత్తవర్ధనం । ఆమ్రత్వక్చకషాయాచమూలంసాగ్రంహితాదృశం। రుచ్యంసంగ్రాహిశిశిరమతిసారవినాశనం॥ ※

తా॥ మామిడి మలబంధమును జేసును. మరియునిది ప్రమేహము, రక్తదోషము, కఫము, పిత్తము, వ్రణము వీటినివారింపంజేయు. లేతమామిడికాయలు మిక్కిలిపుల్లగనుండు. తాపమునిచ్చును. మరియుత్రిదోషప్రకోపము, రక్తదోషమువీటినివారింపంజేయు. పండినమామిడిపండ్లు మధురముగనువీర్యవృద్ధికరముగను, జిగటగను, బలకరముగను, గురువుగను, రుచిగను, శీతలముగనునుండు. హృదయమునకుమేలు, శరీరకాంతివీటినిగలుగంజేయు. వాతమునుబోగొట్టును. పిత్తమును జేయకుండును. మామిడిపండ్లరసమువేగముకలదిగను, జిగటగను, రుచిగను, బలకరముగనునుండు. మరియునిది దేహ

కాంతినిగలుగంజేయు. తియ్యమామిడి వెగటుగను, తియ్యగను, వీర్యవృద్ధికరముగను, గురువుగను, జిగటుగనునుండు. మరియునిది వాతపిత్తశ్లేష్మప్రకోపమునుబోగొట్టును. పక్వమైనతియ్యమామిడిపండ్లు ఆయువు,మాంసము, శుక్రము, బలము వీటినివృద్ధిజేయును. మామిడివరుగు వగరుగను,పుల్లగను. దోషములభేదించునదిగనునుండు. కఫవాతములనుబోగొట్టును. మామిడిపువ్వు కఫమునుబోగొట్టును. రుచినిబుట్టించును. పిత్తమునువృద్ధిజేయును. మామిడిపట్ట వగరుగనుండును. మామిడివేరు పట్ట సహావగరుగను,రుచిగను, మలబద్ధకారిగనునుండు మరియునిది అతిసారమునుబోగొట్టును.

## పుల్లమామిడి.

శ్లో॥ క్షుద్రామ్రస్తిక్తకోశామ్రోమోలాక్షోవృక్షస్సరక్తకః । జం
తువృక్షోఘనస్కంధఃక్రిమివృక్షశ్శుకాసనః ॥ *

టీక॥ క్షుద్రామ్ర-తిక్తకోశామ్ర - లాక్షావృక్ష-సరక్తక - జంతువృక్ష-ఘనస్కంధ - క్రిమివృక్ష-శుకాసన యీ౮న్ని పుల్లమామిడి పేళ్లు.

## పుల్లమామిడిగుణము.

శ్లో॥ కోశామ్రఃకటుకఃపాకేవీర్యేచోష్ణోనిలాపహః । కఫపిత్త
హారోరుచ్యఃకుష్ఠఘ్నోరక్తశోషణః ॥ *

తా॥ పుల్లమామిడి పాకమువలన కారముగను, ఉష్ణవీర్యముగలదిగను,రుచికరముగనునుండు. మరియునిది వాతము, కఫము, పిత్తము, కుష్ఠువు, వీటినినశింపజేయు. మరియురక్తమును శోషింపజేయు.

## రాచమామిడి.

శ్లో॥ రాజామ్రకస్తథామ్రాతోమన్మథోద్భవకః స్తథా।కపివృ
క్షఃపురుస్కంధఃకథితోబిడవాలకః । అంకోనిలకపిత్థో
న్యోరాజపుత్రోనృపాత్మజః॥ *

టీక॥ రాజామ్రక-ఆమ్రాత - మన్మథోద్భవక-కపివృక్ష- పురుస్కంధ-బిడవాలక - అంక-అనిలకపిత్థ - రాజపుత్ర-నృపాత్మజ - యీ౧౦న్ని రాచమామిడి పేళ్లు.



## రాచమామిడిగుణము.

శ్లో॥ రాజామ్రఃపైత్యదాహఘ్నోరక్తపిత్తాతిసారజిత్ ।అసృగ్ద
రాతికృచ్ఛ్రతిసారఘ్నోరక్తగుల్మానిలాపహః ॥ *

తా॥ రాచమామిడి పైత్యము, దాహము, రక్తపిత్తము, అతిసారము అసృగ్దరము, మూత్రకృచ్ఛ్రము, రక్తదోషము, గుల్మము, వాతము వీటినినశింపజేయు.

## అంబాళము.

శ్లో॥ ఆమ్రాతకఃపీతనకఃకపిచూతోమ్రవాటకః। శృంగీకపివరా
ఢ్యశ్చతనుక్షీరఃకపిప్రియః। ఆమ్రవాటఃకపిప్రీతోటంకస్స్యా
ద్గుణజీవకః॥ *

టీక॥ ఆమ్రాతక-పీతనక - కపిచూత-ఆమ్రవాటక - శృంగీ- కపివరాఢ్య-తనుక్షీర - కపిప్రియ-ఆమ్రవాట - కపిప్రీత-టంక - గుణజీవక యీ౧౨న్ని అంబాళము పేళ్లు.

## అంబాళపుగుణము.

శ్లో॥ ఆమ్రాతకఫలంవృష్యంపిత్తాసృక్కఫశూలనుత్ । దీపనం
శీతమధురంకించిన్మారుతకృద్గురు॥ *

తా॥ అంబాళము శీతలముగను,మధురముగనునుండు. మరియునిది పిత్తము, రక్తదోషము, కఫము, శూల, వీటినినివర్తింపజేయుటయేగాక వీర్యవృద్ధి,అగ్నిదీపనము, కొంచముగ వాతము వీట్లను సగాగలుగంజేయు.

## నిమ్మ.

శ్లో॥ జంబీరోజంభలోజంభఃప్రోక్తోదంతశఠః స్తథా । గంభీ
రోవక్త్రశోధీచరోచనోదంతహర్షణః ॥ *

టీక॥ జంబీర-జంభల - జంభ-దంతశఠ-గంభీర - వక్త్రశోధీ- రోచన-దంతహర్షణ యీ౮న్ని నిమ్మ పేళ్లు.

## నిమ్మగుణము.

శ్లో॥ తృష్ణాశూలకఫోద్రేకఛర్దిశ్వాసాక్షిరోగజిత్ వాతశ్లే
ష్మవిబంధఘ్నోజంబీరఃపిత్తజిద్గురుః ॥ *

తా॥ నిమ్మ గురుత్వమును జేసును. మరియునిది దప్పి, శూల, కఫము, భ్రాంతి, శ్వాస, నేత్రరోగము, వాతము, శ్లేష్మము, మలబంధము, పిత్తము, వీటినినివర్తింపంజేయు.

నారంజికాయ.

శ్లో॥ నారంగంత్వక్సుగంధశ్చగోరక్షోథముఖప్రియః। సచైరా
వతకఃప్రోక్తోయోగీవక్త్రాధివాసనః ॥ ❋

టీక॥ నారంగ-త్వక్సుగంధ - గోరక్ష-ముఖప్రియ- ఐరావతక-యోగీ-వక్త్రాధివాసన యీ ౭ న్ను నారంజికాయ పేళ్లు.

నారంజికాయగుణము.

శ్లో॥ నారంగోమ్లరసశ్శీతఃకఫఛర్దిసమీరజిత్ । గుల్మారోచిక
రోగఘ్నఃక్రిమిజిత్కాయశోధనః॥ ❋

తా॥ నారంజికాయ పుల్లగను, శీతలముగనునుండు. మరియునిది కఫము, ఛర్ది,వాతము, గుల్మము, అరుచి, క్రిమిరోగము వీటినినివర్తింపంజేయుటయేగాక శరీరమును శోధించును.

మాదీఫలము.

శ్లో॥ బీజపూరోబీజపూర్ణఃకేసరీఫలపూరకః । బీజకఃకేసరా
మ్లశ్చమాతులుంగస్సుపూరకః । కేసరాగ్రోబృహత్పూ
రోలుంగాహ్వోమునిపుంగవః॥ ❋

టీక॥ బీజపూర-బీజపూర్ణ - కేసరీ-ఫలపూరక - బీజక- కేసరామ్ల- మాతులుంగ - సుపూరక-కేసరాగ్ర - బృహత్పూర- లుంగాహ్వ - మునిపుంగవ- యీ ౧౨ న్ను మాదీఫలము పేళ్లు.

పెద్దమాదీఫలము.

శ్లో॥ బీజపూరోపరఃప్రోక్తోమధురోమధుకర్కటిః। మధుపర్ణీచ
విజయోవర్ధమానోమహాఫలః॥ ❋

టీక॥ బీజపూర-మధుర - మధుకర్కటి-మధుపర్ణీ - విజయ-వర్ధమాన-మహాఫల యీ ౭ న్ను పెద్దమాదీఫలము పేళ్లు.



అడవిమాదీఫలము.

శ్లో॥ వనాఢ్యశ్చైవగంధాఢ్యోదేవభూతోనగోద్భవః । సుగం
ధోమాతులుంగశ్చరుచకశ్చకుళింగకః॥ ❋

టీక॥ వనాఢ్య-గంధాఢ్య - దేవభూత - నగోద్భవ - సుగంధ- మాతులుంగ-రుచక - కుళింగక- యీ ౮ న్ని అడవిమాదీఫలము పేళ్లు.

మాదీఫలగుణము.

శ్లో॥ బీజపూరఫలంరుచ్యంరసామ్లందీపనంలఘు। రక్తపిత్తకరం
కంఠ్యంజిహ్వాహృచ్ఛోధనంపరమ్। తన్మాంసంబృంహణం
శీతంగురుపిత్తసమీరజిత్ । కేసరంలఘుసంగ్రాహిశూల
గుల్మోదరాపహం। బీజముష్ణంక్రిమిశ్లేష్మవాతజిద్గర్భదం
గురు। తత్పుష్పంవాతలంగ్రాహిరక్తపిత్తహరంలఘు।శూ
లాజీర్ణవిబంధేషుమందాగ్నౌకఫమారుతే । అరుచౌశ్వా
సకాసేషురసస్తస్యోపదృశ్యతే॥ ❋

తా॥ మాదీఫలము రుచిగను, పుల్లగనునుండు. అగ్నిదీపనమును గలుగంజేయు. లఘువుగనుండును. రక్తపిత్తమును జేయును కంఠము, నాలుక, హృదయము వీనిని బాగుగశోధించును. దీనిగుజ్జు శీతలముగను, గురువుగనునుండు. మరియు పిత్తము, వాతము వీటినిబోగొట్టుటయేగాక శరీరపుష్టిని గలుగంజేయు.దీనికేసరములు లఘువుగను, మలబద్ధకారిగనునుండు.మరియునిది శూల, గుల్మము, ఉదరరోగము వీనినినశింపంజేయు. దీనివిత్తులు ఉష్ణముగను, గురువుగనునుండు. మరియునిది క్రిములు, శ్లేష్మము, వాతము వీనినిబోగొట్టు. మరియునిది గర్భమునుగలుగంజేయు. దీనిపూలు వాతమునుజేయును. మలమునుబంధించును. రక్తపిత్తమునుహరించును.లఘువుగనుండును. దీనిరసము శూల, అజీర్ణము, మలబంధము, అగ్నిమాంద్యము, కఫము, వాతము, అరుచి, శ్వాసము, కాసము వీనిని బోగొట్టును.

చింత.

శ్లో॥ అమ్లికాచుక్రికాచుక్రాసామ్లశుక్లాచశుక్లికా । తింతిడీచిం
చికాచించాతింత్రిణీకాసతింత్రికా॥ ❋

టీక॥ అమ్లికా-చుక్రికా - చుక్రా-సామ్లశుక్లా - శుక్తికా-తింతిడీ-చించికా-చించా - తింత్రిణీ-కాసతింత్రికా యీ ౧౦ న్ని చింత పేళ్లు.

## చింతగుణము.

శ్లో॥ అమ్లకాఽమాగురుర్వాతహారాపిత్తకఫాస్రజిత్। పక్వా
తద్వత్సరారుచ్యావహ్నివస్తివిశుద్ధికృత్ । శుష్కాఽహృ
ద్యాశ్రమభ్రాంతితృష్ణాక్లమహరాలఘుః। తింత్రిణీపల్లవం
హృద్యంకషాయామ్లంరుచిప్రదం। నేత్రరోగహరంమేధ్యం
దీపనంకఫవాతజిత్ । చించాపుష్పంతుతువరంస్వాద్వ
మ్లంచరుచిప్రదం। విశదంచాగ్నిజనకంప్రమేహఘ్నంకఫా
పహం। చించాపత్రంతుశోఫఘ్నంరక్తదోషవ్యథాపహం।
తస్యపుష్పత్వచాభస్మశూలమందాగ్నినాశనం। అమ్లసా
రస్తుతీక్ష్ణోమ్లోవాతఘ్నఃకఫపిత్తకృత్ । అమ్లేనశర్కరా
యుక్తోదాహపిత్తార్తిశ్రాంతినుత్॥ *

తా॥ చింత పిందెలు గురుత్వమును జేసును. వాతము, పిత్తము, కఫము, రక్తదోషము వీటిని నశింపంజేయు. పండినచింతకాయ వేగముకలదిగను, రుచికరముగనునుండు. మరియు జాఠరాగ్ని, పొత్తికడుపు వీనినిశుద్ధిజేయును. చింతవరుగు హృదయమునకు మేలుజేసును. శ్రమ, భ్రమము, దప్పి, బడలిక వీనిని బోగొట్టును. తేలికనిచ్చును. చింతచిగురు హృదయమునకు మేలుజేసును. వగరుగను, పుల్లగను, రుచికరముగనునుండు. నేత్రరోగమునుబోగొట్టును. బుద్ధికి మేలుజేసును. అగ్నిదీపనమును జేసును. కఫవాతములబోగొట్టును. చింతపూలు వగరుగను, తియ్యగను, పుల్లగను, రుచిగను, శోధనకారిగనునుండు. ప్రమేహము, కఫము, వీటినిబోగొట్టుటయేగాక అగ్నిదీపనమును సగాగలుగంజేయు. చింతాకు వాపు, రక్తదోషము వీనినిబోగొట్టును. దీనిపూలభస్మము, పట్టభస్మము ఇవి శూల అగ్నిమాంద్యము వీటినిబోగొట్టును. చింతాకురసము వేగముకలదిగనుండు ఆమ్లవాతమునుబోగొట్టును. కఫము, పిత్తము వీటినిజేసును. చింతాకురసములో శర్కరను వేసిత్రాగిన తాపము, పిత్తము, బడలిక ఇవిహరించు.



## చింతపండు.

శ్లో॥ తింతిడీకంతువృక్షామ్లమమ్లశాకోమ్లపాదపః॥ *

టీక॥ తింతిడీక-వృక్షామ్ల- ఆమ్లశాక - ఆమ్లపాదప యీ ౪ న్ను చింతపండు పేళ్లు.

## చింతపండుగుణము.

శ్లో॥ తింతిడీకంసమీరఘ్నమామముష్ణంపరంగురు । తత్పక్వం
లఘుసంగ్రాహిగ్రహణీకఫవాతజిత్॥ *

తా॥ చింతపండు వాతమునుబోగొట్టును. చింతగుల్ల మిక్కిలికాక గురుత్వము వీటిని జేసును. పండినచింతగుల్ల లఘువుగను మలబద్ధకారిగనునుండు. మరియు గ్రహణి, కఫము, వాతము వీనినిబోగొట్టును.

## పులిచింత.

శ్లో॥ క్షుద్రామ్లకాతుశాఙ్గేరీలోణికాచామ్లలోణికా। సునిషణ్ణ
శ్చతుష్పర్ణస్సైవదంతశఠామతా॥ *

టీక॥ క్షుద్రామ్లికా-శాఙ్గేరీ - లోణికా-ఆమ్లలోణికా - సునిషణ్ణ-చతుష్పర్ణ-దంతశఠా యీ ౭ న్ను పులిచింత పేళ్లు.

## పులిచింతగుణము.

శ్లో॥ క్షుద్రామ్లాదీపనీవృష్యావాతఘ్నీజ్వరదోషజిత్ । పిత్త
దాహారుచింహన్తిమర్కటస్యవిషాపహా॥ *

తా॥ పులిచింతవాతము, జ్వరదోషము, పిత్తము, దాహము, అరుచి, కోతివిషము, వీటినినివర్తింపంజేయుటయేగాక అగ్నిదీపనము, వీర్యవృద్ధి వీటిని సగాగలుగంజేయు.

## గజనిమ్మ.

శ్లో॥ ఆరుకంవీరశైవంతువీరంవీరానకంతథా॥ *

టీక॥ ఆరుక-వీరశైవ - వీర-వీరానక యీ ౪ న్ను గజనిమ్మ పేళ్లు.

## తీగనిమ్మ.

శ్లో॥ త్వచంభవ్యంభవిష్యంచభావనంవక్త్రశోధనం।తథాపిచ్ఛిల
బీజంతుతథారోమఫలంమతం॥ ❋

టీక॥ త్వచ-భవ్య - భవిష్య-భావన - వక్త్రశోధన-పిచ్ఛిలబీజ - రోమఫల యీ ౭ న్ను తీగనిమ్మపేళ్లు.

## గజనిమ్మ, తీగనిమ్మ వీటిగుణము.

శ్లో॥ రుచ్యంస్వాదుకషాయామ్లంభవ్యమాస్యవిశోధనం। పిత్త
శ్లేష్మహరంగ్రాహిగురువిష్టంభిశీతలం॥ ❋

తా॥ గజనిమ్మతీగనిమ్మ ఇవి రుచికరముగను, తీపుగను, వగరుగను, పుల్లగను, గురువుగను, శీతలముగను, మలబద్ధకారిగనునుండు. ముఖమును శుద్ధిజేయును. మరియునిది పిత్తము,శ్లేష్మము వీటినిబోగొట్టుట యేగాక వీర్యస్తంభనమును సగాగలుగంజేయు.

## తియ్యనిమ్మ.

శ్లో॥ అన్యోమధురజంబీరోమధుకోమధుజంబలః॥ ❋

టీక॥ మధురజంబీర-మధుక-మధుజంభల యీ ౩ న్ను తియ్యనిమ్మపేళ్లు.

## తియ్యనిమ్మగుణము.

శ్లో॥ మధురోమధుజంబీరశ్శిశిరఃకఫపిత్తనుత్। శోఫఘ్నస్తర్ప
ణోవృష్యశ్శూలఘ్నఃపుష్టికారకః॥ ❋

తా॥ తియ్యనిమ్మకాయ మధురముగను, శీతలముగను, వీర్యవృద్ధికరముగను, శరీరపుష్టికరముగను, తృప్తినిగలుగజేయునదిగనునుండు. మరియునిది కఫము, పిత్తము, వాపు, శూల వీటినినివర్తింపంజేయు.

## తునికి.

శ్లో॥ తిందుకోరక్తసారశ్చకాలస్కంధోతిముక్తకః। స్ఫూర్జక
స్స్ఫూర్యకస్తుష్టస్స్యందితావారణోరవః॥ ❋

టీక॥ తిందుక-రక్తసార - కాలస్కంధ-అతిముక్తక - స్ఫూర్జక-స్ఫూర్యక-తుష్ట-స్యందితా-వారణ-రవ యీ ౯ న్ని తుమికిపేళ్లు.



## పెద్దతుమికి.

శ్లో॥ తిందుకోన్యోఽర్కకేతుశ్చజలజోదీర్ఘపత్రకః। కాకేం
దుకశ్చవిఖ్యాతఃపీలుకఃకాకపీలుకః॥ ❋

టీక॥ అర్కకేతు-జలజ - దీర్ఘపత్రక - కాకేందుక - పీలుక-కాకపీలుక యీ ౬ న్ను పెద్దతుమికిపేళ్లు.

## తుమికిగుణము.

శ్లో॥ ఆమఃకషాయఃసంగ్రాహీతిందుకోవాతకోపనః। విపా
కేగురుసంపక్వఃమధురఃకఫపిత్తజిత్॥ ❋

తా॥ తుమికికాయ వగరుగను, మలబద్ధకారిగనునుండు. మరియునిది వాతప్రకోపమును గలుగంజేయు. దీనిఫలము గురువుగను, మధురముగనునుండు. మరియు కఫము, పిత్తము వీటినినివర్తింపంజేయు.

## కానరేగు.

శ్లో॥ వికంకతోమృదుఫలోగ్రంధిలస్స్వాదుకంటకః। కాకపా
దోవ్యాఘ్రపాదశ్శ్వానపాదోథకింకిణీ। ప్రజావృక్షో
గ్నివృక్షశ్చస్రువవృక్షశ్చసంస్మృతః। పృథుబీజఃస్వాదు
వృక్షఃకంటకీపిండరోపణః। సఏవయజ్ఞవృక్షశ్చక్వచిదై
రావణోవృతః॥ ❋

టీక॥ వికంకత-మృదుఫల - గ్రంధిల-స్వాదుకంటక - కాకపాద-వ్యాఘ్రపాద - శ్వానపాద-కింకిణీ - ప్రజావృక్ష-అగ్నివృక్ష - స్రువవృక్ష- పృథుబీజ-స్వాదువృక్ష - కంటకీ-పిండరోపణ- యజ్ఞవృక్ష-ఐరావణ యీ౧౭న్ను కానరేగుపేళ్లు.

## కానరేగుగుణము.

శ్లో॥ వికంకతోరసేతిక్తశ్శీతలఃశోఫనాశనః। హంతిశ్లేష్మాణ
మత్యుగ్రముద్రిక్తంరక్తమేవచ॥ ❋

తా॥ కానరేగు చేదుగను, శీతలముగనునుండు. మరియునిది శోఫ,శ్లేష్మము, రక్తాధిక్యము వీటినినివర్తింపంజేయు.

## ఇప్ప.

శ్లో॥ మధుకోమధువృక్షశ్చమధుష్ఠీలోమధుస్రవః । గుడపుష్పో
లోధ్రపుష్పోవానప్రస్థోథమాధవః । మధుగ స్తీక్ష్ణసార
శ్చడోలాఫలమహాపలౌ । మధుపుష్పోమధుప్రాయోభో
గ్యోమధుఫలోమధుః॥ ❋

టీక॥ మధుక-మధువృక్ష - మధుష్ఠీల-మధుస్రవ - గుడపుష్ప- లోధ్రపుష్ప-వానప్రస్థ - మాధవ-మధుగ- తీక్ష్ణసార-డోలాఫల - మహాఫల-మధుపుష్ప మధుప్రాయ - భోగ్య-మధుఫల - మధు యీ ౧౭ న్ను యిప్ప చెట్టుపేళ్లు.

## పిన్నయిప్ప.

శ్లో॥ మధుకోన్యోమధూలశ్చజలజోదీర్ఘ పత్రకః । హ్రస్వపుష్పీ
స్వాదుఫలోగౌలికాఖ్యోమధూళికః । క్షీరవృక్షః స్తథా
ప్రోక్తఉపకుంచీపతంగమః॥ ❋

టీక॥ మధూల-జలజ - దీర్ఘపత్రక-హ్రస్వపుష్పీ - స్వాదుఫల-గౌలిక-మధూళిక - క్షీరవృక్ష-ఉపకుంచీ- పతంగమ యీ ౧౦ న్ని పిన్నయిప్పపేళ్లు.

## ఇప్పగుణము.

శ్లో॥ మధుకఃకఫవాతఘ్నఃకషాయోవ్రణరోపణః । తత్పుష్పం
మధురంబల్యంశీతలంగురుబృంహణం । ఫలంశీతంగురు
స్వాదుశుక్రలంవాతపిత్తజిత్ । అహృద్యంహంతితృష్ణా
స్రదాహశ్వాసక్షతక్షయాన్॥ ❋

తా॥ ఇప్ప వగరుగనుండును. ఇది కఫము, వాతము వీటినిబోగొట్టును. మరియునిది వ్రణములనార్చును. ఇప్పపూలు మధురముగను, బలకరముగను, శీతలముగను, గురువుగనునుండు. మరియునిది శరీరమునకు పుష్టిని గలుగంజేయు. ఇప్పపండ్లు శీతలముగను, గురువుగను, రుచికరముగను,వీర్య వృద్ధికరముగనునుండు. మరియునిది వాతము, పిత్తము, దప్పి, రక్తదోషము, తాపము, శ్వాసము, గాయము, క్షయము వీటినినివర్తింపంజేయు. మరియునిది హృదయమునకు చెరుపుజేసును.



## గోగు.

శ్లో॥ పీలుశ్శ్వేతసహస్రాంశీధాత్రీగుచ్ఛపలోమతః । విరేచన
ఫలశ్శాఖీస్యామఃకారభవల్లభః । భేదీచోష్ణప్రియశ్చైవ
దీపనోభూమిజ స్తథా॥ ❋

టీక॥ పీలు-శ్వేతసహస్రాంశీ - ధాత్రీ-గుచ్ఛఫల - విరేచనఫల- శాఖీ-స్యామ-కారవల్లభ - భేదీ-ఉష్ణప్రియ - దీపన- భూమిజ యీ ౧౩ న్ను గోగుపేళ్లు.

## పెద్దగోగు.

శ్లో॥ మహాపీలుస్థూలఫలోమహావృక్షఃసువృక్షకః । రాజకో
రాజగంధశ్చతథాచాగ్నివినాశనః॥ ❋

టీక॥ మహాపీలు-స్థూలఫల - మహావృక్ష-సువృక్షక - రాజక-రాజగంధ-అగ్నివినాశన యీ ౭ న్ను పెద్దగోగుపేళ్లు.

## గోగుగుణము.

శ్లో॥ పీలూష్ణందీపనంభేదీరక్తపిత్తకరంలఘు । గుల్మార్శఃప్లీహ
వాతాశ్మకఫహారిరసాయనమ్॥ ❋

తా॥ గోగు ఉష్ణముగను, లఘువుగను, బలకరముగనునుండు. దోషములభేదించును. రక్తపిత్తమునుగలుగంజేయు. మరియునిది గుల్మము, అర్శస్సు, ప్లీహము, వాతము, అశ్మరి, కఫము వీటినినివర్తింపంజేయుటయేగాక అగ్నిదీపనమును సగాగలుగంజేయు.

## ఖర్జూరము.

శ్లో॥ ఖర్జూరీతుఖరస్కంధాకషాయమధురాగ్రజా। దుఃప్రధ
ర్షామరారోహానిశ్రేణీస్వాదుమ స్తకా॥ ❋

టీక॥ ఖర్జూరీ-ఖరస్కంధా - కషాయమధురా-అగ్రజా - దుఃప్రధర్షా-దురారోహా - నిశ్రేణీ-స్వాదుమస్తకా యీ ౮ న్ని ఖర్జూరముపేళ్లు.

## భూమిఖర్జూరము.

శ్లో॥ అన్యాతుభూమిఖర్జూరీకోకస్యాతాడకకర్కటీ॥ ❋

టీక॥ భూమిఖర్జూరి-కోక - కాకకర్కటీ యీ ౩ న్ను భూమిఖర్జూరము పేళ్లు.

ఖర్జూరపుగుణము.

శ్లో॥ క్షతక్షయాపహంహృద్యంశీతళంతర్పణంగురు । రసేపాకేచమధురంఖర్జూరంరక్తపిత్తజిత్॥ ❋

తా॥ ఖర్జూరము మనోజ్ఞముగను, శీతలముగను, తృప్తికరముగను, గురువుగను, పక్వమైనయెడల మధురముగనునుండు, మరియునిది రక్తపిత్తమునుబోగొట్టును.

ద్రాక్ష.

శ్లో॥ ద్రాక్షాచారుఫలాకృష్ణాప్రియాళుస్తాపసప్రియా । కాశ్మీరికావినిర్దిష్టారసాలాకాలమాక్షికా । ఉత్తరాపథికాప్రోక్తాకపిలాచఫలోత్తమా । స్వాదుపూరామధురసామృద్వికాగోస్తనీమతా । తథాకృష్ణఫలాచైవహారహూరాచకథ్యతే॥ ❋

టీక॥ ద్రాక్షా-చారుఫలా - కృష్ణా-ప్రియాళు - తాపసప్రియా-కాశ్మీరికా-రసాలా - కాలమాక్షికా - ఉత్తరా-పథికా - కపిలా - ఫలోత్తమా-స్వాదుపూరా - మధురసా-మృద్వికా - గోస్తనీ-కృష్ణఫలా - హారహూరా-యీ ౧౮ న్ని ద్రాక్షపేళ్లు.

ద్రాక్షగుణము.

శ్లో॥ ద్రాక్షహృద్యారసాస్వర్యామధురాస్నిగ్ధశీతళా । రక్తపిత్తజ్వరశ్వాసతృష్ణాదాహక్షయాపహా॥ ❋

తా॥ ద్రాక్ష మనోహరముగను, రసముగలదిగను,మధురముగను, జిగటుగను, శీతలముగనునుండు. మరియునిది రక్తదోషము,పిత్తజ్వరము,శ్వాస, దప్పి, తాపము, క్షయరోగము వీటినిబోగొట్టుటయేగాక కంఠమునకు సుస్వరమునుగలుగంజేయు.

పుస్తుకాంతరే.

శ్లో॥ ద్రాక్షాపక్వాసరాశీతాచక్షుష్యాబృంహణీగురుః । హన్తితృష్ణాజ్వరశ్వాసవాన్తివాతాస్రకామిలాః । కృచ్ఛ్రాస్రపిత్తసమ్మోహదాహశోషమదాత్యయాన్ । ఆమాసాల్పగుణాగుర్వీసైవామ్లారక్తపిత్తకృత్ । నిర్వీర్యాస్యాలఘుర్ద్రాక్షాగోస్తనీసదృశాగుణైః । ద్రాక్షాపర్వతజాలఘ్వీసామ్లశ్లేష్మాల్పపిత్తనుత్॥ ❋



తా॥ పండినద్రాక్ష వేగముకలదిగను, శీతలముగను, నేత్రహితకారిగను, శరీరమునకు పుష్టినిగలుగజేయునదిగను, గురువుగనునుండు. మరియునిది దప్పి, జ్వరము, శ్వాస, వాంతి, వాతరక్తము, కామిల, మూత్రకృచ్ఛ్రము, రక్తపిత్తము, మూర్ఛ, తాపము, శోష, మదాత్యయరోగము వీటినినశింపంజేయు. పచ్చిద్రాక్షస్వల్పగుణము కలదైయుండును. గురుత్వమునుజేసును. పండని పుల్లనిద్రాక్ష రక్తపిత్తమును గలుగజేసును.లఘుద్రాక్ష గోస్తనీద్రాక్ష గుణములుగలదిగనుండుటయేగాక సారము లేనిదైయుండును. పర్వతప్రదేశములయందు ఫలించినద్రాక్ష లఘువుగను, పుల్లగనునుండు. మరియు శ్లేష్మము, అల్పపిత్తము వీటినినశింపంజేయు.

ఈతచెట్టు.

శ్లో॥ అక్షోడఃపార్వతీయశ్చఫలస్నేహోగుడాశ్రయః। కిరీటః సర్పరాళశ్చస్వాదుమజ్జోమృదుచ్ఛదః॥ ❋

టీక॥ అక్షోడ-పార్వతీయ - ఫలస్నేహ-గుడాశ్రయ- కిరీట- సర్పరాళ-స్వాదుమజ్జ - మృదుచ్ఛద యీ ౮ న్ని ఈతచెట్టుపేళ్లు.

ఈతగుణము.

శ్లో॥ అక్షోడోదాహపిత్తఘ్నోరూక్షోష్ణఃకఫవాతజిత్॥ ❋

తా॥ ఈత రూక్షముగను, ఉష్ణముగనునుండు. మరియునిది తాపము, పిత్తము, కఫము, వాతము వీటిని నివర్తింపంజేయు.

చిట్టీత.

శ్లో॥ పరూషకంపరంప్రోక్తంనీలవర్ణంపరాపరం । పరిమండలమల్పాస్థిపరూషంసూక్ష్మకుంచికం॥ ❋

టీక॥ పరూషక-పర - నీలవర్ణ-పరాపర - పరిమండల-అల్పాస్థి - పరూష-సూక్ష్మకుంచిక యీ ౮ న్ని చిట్టీతపేళ్లు.

## చిట్టీతగుణము.

శ్లో॥ పరూషకఫలంమేహశమనీరక్తపైత్యజిత్ । వాతార్శఃకఫ
జంతుఘ్నంమండలీకుష్ఠనాశనం॥ ❋

తా॥ చిట్టీతపండు మేహము, రక్తపైత్యము, వాతము, అర్శస్సు, కఫము, జంతువాయువు, మండలీరోగము, కుష్టువు, వీటిని నశింపంజేయు.

## ఈడ.

శ్లో॥ పారేవతంరైవతకంతిందుకంచఫలంస్మృతం । మహాపా
రేవతంప్రోక్తంరక్తపారేవతంమతం॥ ❋

టీక॥ పారేవత- రైవతక - తిందుక-ఫల యీ౩ రన్ను ఈడపేళ్లు. మహాపారేవత అనునది పెద్ద ఈడపేరు. రక్తపారేవత - అనునది ఎఱ్ఱ ఈడపేరు.

## ఈడగుణము.

శ్లో॥ పారేవతంవాతశమనంగుల్మవిద్రధిజిత్వరం । మందాగ్ని
దాహశమనంత్రపుశుద్ధికరంశుభం॥ ❋

తా॥ ఈడ వాతము, గుల్మము, విద్రధి, అగ్నిమాంద్యము, తాపము వీటిని నశింపంజేయు. మరియునిది సీసమును శుద్ధిజేయుటయేగాక శుభకరముగ నుండు.

## తాటిచెట్టు.

శ్లో॥ తాళోధ్వజద్రుమఃప్రోక్తఃదీర్ఘస్కంధోదురారుహః। తృ
ణరాజోదీర్ఘతరుర్లేఖ్యపత్రోఘనాఘనః॥ ❋

టీక॥ తాళ-ధ్వజద్రుమ - దీర్ఘస్కంధ-దురారుహ - తృణరాజ- దీర్ఘతరు-లేఖ్యపత్ర - ఘనాఘన యీ౯ న్ని తాటిచెట్టుపేళ్లు.

## తాటిగుణము.

శ్లో॥ ఫలంస్వాదురసంతచ్చతాళజంగురుపిత్తనుత్ । తద్బీజం
చోష్ణశమనంమూత్రరక్తహరంపరమ్॥ ❋

తా॥ తాటిపండు రుచికరముగను, గురువుగనునుండు. మరియునిది పిత్తమునుబోగొట్టును. దీనివిత్తులు ఉష్ణము, బహుమూత్రము, రక్తదోషము, వీటినినివర్తింపంజేయు.



## పుస్తకాంతరే.

శ్లో॥ తాలక్షీతోమరుత్పిత్తవ్రణజిన్మదశుక్రకృత్ । తత్ఫలంశీత
లంబల్యంస్నిగ్ధంస్వాదురసంగురు । విష్టంభివాతపిత్తాస్ర
క్షతదాహక్షతాపహం । అగ్నిదగ్ధంతుయత్తాళఫలంత
త్స్వాదుపిత్తజిత్ । బృంహణంశీతలంస్నిగ్ధంబల్యంశ్లేష్మ
కరంగురు । శుక్రలోబద్ధవిణ్మూత్రస్తాళకందస్త్రిదోషజి
త్ । తన్మజ్జావాతపిత్తఘ్నీవృష్యాగురుసరామధుః । తా
ళమజ్జాతుతరుణంకించిన్మధుకరోలఘుః । శ్లేష్మలోవాతపి
త్తఘ్నస్సస్నేహమధురస్సరః । తాళజంతరుణంతోయం
పిత్తానిలహరంగురు । బీజంమూత్రకరంవృష్యంవాతపిత్త
హరంహిమం॥ ❋

తా॥ తాటి శీతలముగనుండు. వాతము, పిత్తము, వ్రణములు వీనిని బోగొట్టును. మరియునిది మదము, శుక్రము వీటినిగలుగంజేయు. తాటిపండు శీతలముగను, బలకరముగను, జిగటగను, రుచికరమైన రసముగలదిగను, గురువుగను, మలబద్ధకారిగనునుండు. మరియునిది వాతము, పిత్తము, రక్తదోషము, గాయమువల్లకలిగిన తాపము, గాయము వీనిని బోగొట్టును. కాల్చిన తాటిపండు మధురముగను, పుష్టికరముగను, శీతలముగను, జిగటగను, బలకరముగను, గురువుగనునుండు- కఫమునుజేయును. పిత్తమునుబోగొట్టును. తాటితేగలు శుక్రమును వృద్ధిజేయును. మలమూత్రముల బంధించును. త్రిదోషములబోగొట్టును. తాటిమెదడు గురువుగను, మధురముగను, వేగముకలదిగనునుండు. శుక్రమునువృద్ధిజేయును. వాతపిత్తమునుబోగొట్టును. తాటిముంజలుకొంచెము తియ్యగను, చులకనగను, వేగముకలదిగను నుండు. కఫమును జేయును. వాతపిత్తమునుబోగొట్టును. స్నేహముతోగూడియుండును. తాటినీళ్లు గురువుగనుండు. పిత్తము, వాతము, వీటినిహరించును. తాటివిత్తులు శీతలముగనుండు. మూత్రము, శుక్రము వీటిని వృద్ధిజేయును. మరియు వాతము, పిత్తము వీటినిబోగొట్టును

### మొరళి.

శ్లో॥ ప్రియాళుశ్చఖరస్కంధస్సారోబహుళవల్కలః । పటోల
సన్నకద్రుశ్చతాపసస్సురవల్లభః॥ ❋

టీక॥ ప్రియాళు - ఖరస్కంధ - సార - బహుళవల్కల - పటోలసన్న - కద్రు - తాపస - సురవల్లభ - యీ౮ న్ని మొరళిపేళ్లు.

### మొరళిగుణము.

శ్లో॥ ప్రియాళుర్వృష్యఆయుష్యఃకషాయోమధురశ్శీతళః । రక్తపి
త్తహరోబల్యఃకుష్ఠంజయతికాంతికృత్॥ ❋

తా॥ మొరళివీర్యవృద్ధికరముగను, ఆయుష్కరముగను, వగరుగను, మధురముగను, శీతలముగను, బలకరముగనునుండు. మరియునిది రక్తపైత్యము, కుష్ఠుపు వీటిని నివర్తింపంజేయుటయేగాక దేహకాంతినిగలుగంజేయు.

### టెంకాయ.

శ్లో॥ నారికేళోరసఫలస్సుతుంగఃకూర్చకేసరః । లతావృక్షో
దృఢఫలోలాంగలీదాక్షిణాత్యకః। తృణరాజోమహాప్రాం
శుర్దృఢనీలోమహాఫలః । వరారోహోజీవతరుఃదీర్ఘదం
డఃసునీలకః । పుటోదకస్కంధ ఫలస్తృణాహ్వశ్చప్రకీ
ర్తితః॥ ❋

టీక॥ నారికేళ - రసఫల - సుతుంగ - కూర్చకేసర - లతావృక్ష - దృఢఫల - లాంగలీ - దాక్షిణాత్యక - తృణరాజ - మహాప్రాంశు - దృఢనీల - మహాఫల - వరారోహ - జీవతరు - దీర్ఘదండ - సునీలక - పుటోదక - స్కంధఫల - తృణాహ్వ - యీ౧౯ న్ని టెంకాయపేళ్లు.

### టెంకాయగుణము.

శ్లో॥ నారికేళంగురుస్నిగ్ధంపిత్తఘ్నంస్వాదుశీతళం । బలమాం
సప్రదంహృద్యంబృంహణంవస్తిశోధనం॥ ❋

తా॥ నారికేళము గురువుగను, రుచికరముగను, శీతళముగను, మనోజ్ఞముగనునుండు. మరియునిది పొత్తికడుపునందుండు దోషమును బోగొట్టుటయేగాక బలవృద్ధి, మాంసవృద్ధి, శరీరపుష్టి వీటిని సగాగలుగంజేయు.



### పుస్తకాంతరే.

శ్లో॥ నారికేళఫలంశీతందుర్జరంవస్తిశోధనం । విష్టంభిబృంహ
ణంవృష్యంవాతపిత్తాస్రదాహజిత్ । అర్ధపక్వంతృషాశో
షశమనందుర్జరంపరం ॥ పక్వంతుమధురంరుచ్యంపిత్తకృ
ద్వహ్నిదీపనం॥ తదేవపక్వంనిర్ముక్తకపాలమనిలాపహం ।
దంతరోగేవిశేషేణహితంతద్వాతశోణితే । నారికేళో
ద్భవంక్షీరంవృష్యంవాతకపాపహం। ఈషత్పిత్తకరంస్ని
గ్ధముష్ణంగురువిదాహకృత్ । గుల్మశూలారుచిశ్వాసకా
సహృద్రోగశోఫజిత్ ॥ తస్యామ్భశ్శీతలంహృద్యందీపనం
శుక్రలంలఘు।తత్పాదపశిరోమజ్జాశుక్రలోవాతపిత్తజిత్॥

తా॥ టెంకాయ శీతలముగను, అజీర్ణకారిగను, మలబద్ధకారిగనునుండు. దేహపుష్టి, శుక్రము వీటిని వృద్ధిజేయును. మరియునిది పొత్తికడుపునొప్పి, వాతము, పిత్తము, రక్తదోషము, తాపము వీటిని బోగొట్టును. సగముపండిన టెంకాయ అజీర్ణకరముగనుండు. మరియుదప్పి, శోషవీటినినివర్తింపంజేయు. బాగుగపండిన టెంకాయతీపుగను,రుచిగనునుండు. పిత్తము, అగ్నిదీపనము వీటిని జేయును. కొబ్బెరవాతమును హరించును. దంతరోగము, వాతరక్తము వీటియందుమిక్కిలిహితమైనది. టెంకాయపాలు శుక్రమును వృద్ధిజేయును. వాతము, పిత్తము వీటినిహరించును. కొంచెముగ పిత్తమునుజేయును. జిగటగనుండును. కాక, గురుత్వముజేయును. తాపమునిచ్చును. మరియుగుల్మము, శూల, అరుచి, శ్వాస, కాస, హృద్రోగము, వాపు వీటినిహరించును. టెంకాయనీరు శీతలముగను, వీర్యవృద్ధికరముగను, లఘువుగనునుండు. హృదయమునకు మేలుజేయును. అగ్నిదీపనమునుజేయును. టెంకాయకల్లుశుక్రమును వృద్ధిజేయును. మరియువాతము, పిత్తము వీటినిబోగొట్టును.

### మఱ్ఱి.

శ్లో॥ వటోరక్తఫలశ్శృంగీన్యగ్రోధస్స్కంధజోధ్రువః। క్షీరీస్యా
ద్యక్షవాసశ్చబహుపాదోవనస్పతిః। నందివృక్షఃపుగ్రోహీ
చసిద్ధార్థోవటకీనటిః । అగ్రశ్శృంగామరీచీచశమపత్రీచస
స్మృతః॥ ❋

టీక॥ వట-రక్తఫల-శృంగీ- న్యగ్రోధ - స్కంధజ- ధ్రువ- క్షీరీ-యక్షావాస- బహుపాద - వనస్పతి - నందివృక్ష - ప్రరోహీ- సిద్ధార్థ- వటకీ - నటీ- యీ ౧౭న్ను మఱ్ఱిపేళ్లు.

మఱ్ఱిగుణము.

శ్లో॥ న్యగ్రోధస్తువ్రణాన్ హన్తికషాయస్స్వాదుశీతలః । పిత్త
దాహప్రశమనో గ్రహణీయామశూలజిత్॥ ❋

తా॥ మఱ్ఱివగరుగను, రుచికరముగను, శీతలముగనునుండు. మరియు నిది వ్రణము, పిత్తము, తాపము, ఖేదులు, యామశూలవీటిని బోగొట్టును.

రావి.

శ్లో॥ పిప్పలః కేశవావాసశ్చలపత్రః పవిత్రకః। మాంగల్యశ్శ్యామ
లోశ్వత్థో బోధివృక్షో గజాశనః । బోధిశ్శ్రీమాన్ కుచాశృం
గీచైత్యశ్శైత్యతరుస్తథా । చలాత్మకో వాదరంగో ధన్య
వృక్షశ్చసస్మృతః॥ ❋

టీక॥ పిప్పల- కేశవావాస- చలపత్ర- పవిత్రక- మాంగల్య- శ్యామల- అశ్వత్థ-బోధివృక్ష- గజాశన- బోధి- శ్రీమాన్ - కుచాశృంగీ- చైత్య- శైత్య- యీ ౧౪న్ను రావిచెట్టుపేళ్లు.

రావిగుణము.

శ్లో॥ పిప్పలోదుర్జరశ్శీతః పిత్తశ్లేష్మవ్రణాస్రజిత్ । యోనిదో
షంరక్తదోషంచాహ పిత్తకఫాన్ జయేత్॥ అశ్వత్థవృక్ష
స్యఫలానిపక్వాన్యతీవహృద్యానిచశీతలాని। కుర్వంతిపిత్తా
స్రవిషార్తిదాహవిచ్ఛర్దిదోషారుచినాశనాని॥ ❋

తా॥ రావిజీర్ణముకాకుండును. చలువజేసును. మరియుపిత్తము, శ్లేష్మము, వ్రణము, రక్తదోషము, యోనిదోషము, రజోదోషము, తాపము, పిత్తముకఫము వీటిని బోగొట్టును. బాగుగపండిన రావిపండ్లు హృదయమునకు మిక్కుటముగ మేలుజేసును. చలువజేసును. మరియునిది పిత్తరక్తము, విషపీడ, తాపము, వాంతి, అరుచి వీనిని. నశింపంజేయు.



కల్లరావి.

శ్లో॥ పరిశోన్యః ఫలీశస్స్యాత్కపినూతఃకపీతనః॥ ❋

టీక॥ పరిశ- ఫలీశ- కపినూత- కపీతన- యీ౪న్ను కల్లరావిపేళ్లు.

కల్లరావిగుణము.

శ్లో॥ పారిశాశ్వత్థకోవృష్యస్స్నిగ్ధఃశ్లేష్మకృమిప్రదః। శీతఃకషా
యోమధురః పిత్తాసృగ్వహ్నిదీపనః॥ ❋

తా॥ కల్లరావివీర్య వృద్ధికరముగను, జిగటగను, శీతలముగను, వగరుగను, మధురముగనునుండు. శ్లేష్మము, నులిపురుగులు వీటినిగలుగంజేయు. మరియునిది పిత్తరక్తమును బోగొట్టును, జాఠరాగ్నినివృద్ధిజేయును.

జువ్వి.

శ్లో॥ ప్లక్షఃకపీతనఃశృంగీసుపార్శ్వశ్చారుదర్శనః। ప్లవంగోగర్ద
భాండశ్చకమండలువటీప్లవాః। పూగస్తుంగోప్రరోహశ్చ
ససీతఃశీతవీర్యకః॥ ❋

టీక॥ ప్లక్ష- కపీతన- శృంగీ- సుపార్శ్వ- చారుదర్శన- ప్లవంగ- గర్దభాండ- కమండులు- వటీ- ప్లవా- పూగ- తుంగప్రరోహ- ససీత- శీతవీర్యక- యీ౧౪న్ను జువ్విపేళ్లు.

జువ్విగుణము.

శ్లో॥ ప్లక్షశ్చశీతలస్స్నిగ్ధశ్శోఫఘ్నోవ్రణవాతజిత్॥ ❋

తా॥ జువ్విశీతలముగను, జిగటగనునుండు. ఇదిశోఫ, వ్రణము, వాతము వీట్లనుహరించును.

నేరేడు.

శ్లో॥ జంబూస్సురభిపత్రాచరాజజంబూర్మహాఫలా । సౌరభీ
చమహాస్కంధామహాజంబ్వూర్నిగద్యతే॥ ❋

టీక॥ జంబూ- సురభిపత్రా- రాజజంబూ- మహాఫలా- సౌరభీ- మహాస్కంధా- మహాజంబు- యీ౭న్ను నేరేడుపేళ్లు.

### నేరేడుగుణము.

శ్లో॥ రాజజంబూఫలంమధురాకోష్ణాచతువరామతా। స్వర్యా
మలస్తంభకరీశ్వాసశోషశ్రమాపహా। ముఖజాడ్యాతిసా
రఘ్నీకఫకాసవినాశినీ॥ రాజజంబూఫలంస్వాదువిష్టంభి
గురురోచనం॥ ❊

తా॥ నేరేడుమధురముగను, కించిదుష్ణముగను, వగరుగను, మలబద్ధకారిగనునుండు. కంఠమునకు మేలుజేయును. మరియునిది శ్వాస, శోష, బడలిక, ముఖరోగము, అతిసారము, కఫము, కాసము వీటిని నశింపంజేయు. వీని పండ్లు మధురముగను, మలబద్ధకారిగను, గురువుగను, రుచిగనునుండు.

### కాకినేరేడు.

శ్లో॥ కాకజంబూర్మేఘపర్ణానాదేయీరాజవల్లభా॥ ❊

టీక॥ కాకజంబూ- మేఘపర్ణా- నాదేయీ - రాజవల్లభా-యీ౪న్ను కాకినేరేడుపేళ్లు.

### కాకినేరేడుగుణము.

శ్లో॥ కాకజంబూకషాయోష్ణాపాకేతుమధురాగురుః। దాహ
శ్రమాతిసారఘ్నీవీర్యవృష్టిబలప్రదా॥ ❊

తా॥ కాకినేరేడు వగరుగను,ఉష్ణముగను,పాకమువలనమధురముగను, గురువుగనునుండు, మరియునిది తాపము, బడలిక, అతిసారము వీటిని నశింపజేయుటయేగాక శుక్రము, బలము వీటివృద్ధిని సగాగలుగంజేయు.

### మేడి.

శ్లో॥ ఉదుంబరఃక్షీరవృక్షో హేమదుగ్ధస్సదాఫలః।అపుష్పఃఫల
సంబద్ధోయజ్ఞాంగశ్శీతవల్కలః ॥ యజ్ఞాంగకృత్తథాప్రో
క్తఃకాలస్కంధశ్చసస్మృతః॥ ❊

టీక॥ ఉదుంబర- క్షీరవృక్ష- హేమదుగ్ధ-సదాఫల- అపుష్ప-ఫలసంబద్ధ- యజ్ఞాంగ - శీతవల్కల - యజ్ఞాంగకృత్ - కాలస్కంధ - యీ ౧౦న్ను మేడిపేళ్లు.



### మేడిగుణము.

శ్లో॥ ఉదుంబరోర్శశ్శోఫఘ్నః క్రిమిహృద్రోగనాశనః।కఫపిత్తం
నిహంత్యేవప్రమేహంపాణిదాహజిత్॥ ❊

తా॥ మేడిఅర్శస్సు, శోఫ, క్రిమిరోగము, హృద్రోగము, కఫము, పిత్తము, ప్రమేహము, అరిచేతులమంటవీటినినివర్తింపంజేయు.

### బ్రహ్మమేడి.

శ్లో॥ కాకోదుంబరికాఫల్గూ రాజఫల్గుశ్శివాటికా । ఫల్గునీఫల
హారీచమలాయూశ్శ్విత్రభేషజం । రాజావర్తోవృథస్కం
ధశ్చఫలాభద్రకీతథా॥ ❊

టీక॥ కాకోదుంబరికా - ఫల్గు - రాజఫల్గు - శివాటికా - ఫల్గునీ- ఫలహారీ - మలాయూ - శ్విత్రభేషజ - రాజావర్త - వృథస్కంధ - చపలా- భద్రకీ - యీ ౧౨న్ను బ్రహ్మమేడిపేళ్లు.

### బ్రహ్మమేడిగుణము.

శ్లో॥ కఫపిత్తహరాగ్రాహీకుష్ఠకండూవ్రణాపహా। రక్తపిత్త
హరాఫల్గూఃపాండుశోఫహరాపరం॥ ❊

తా॥ బ్రహ్మమేడిమలబద్ధకారిగనుండు. మరియునిది కఫము, పిత్తము, కుష్ఠువు, దురద, వ్రణము,రక్తపిత్తము,పాండువు,శోఫవీటినినివర్తింపంజేయు.

### పంచక్షీర వృక్షములు.

శ్లో॥ వటఃప్లక్షస్తథాశ్వత్థఃపరిశస్స్యాదుదుంబరః । పంచైతేక్షీర
వృక్షాశ్చతేషాంత్వక్పంచవల్కలాః॥ ❊

టీక॥ మఱ్ఱి - జువ్వి - రావి - కల్లరావి - మేడి - అనునీయైదును క్షీర వృక్షములు. వీటిపట్టలుపంచవల్కలములనంబడు.

### క్షీరవృక్షములగుణము.

శ్లో॥ క్షీరవృక్షాహిమావృష్యాయోనిదోషవ్రణాపహాః । శోఫ
పిత్తకఫాస్రఘ్నాస్తన్యాభగ్నాస్థియోగదాః । తేషాంప
త్రంహిమంగ్రాహికఫవాతాస్రనుల్లఘుః। ఫలంవిష్టంభిసం

గ్రాహీరక్తపిత్తకఫాపహం॥ త్వక్పంచకంహిమంగ్రాహి
వ్రణశోథవిసర్పజిత్ । కేచిత్తుపారిశస్థానేశిరీషంవేతసం
పరే॥ *

తా॥ పైజెప్పినపంచ క్షీరవృక్షములు శీతలముగను, వీర్యవృద్ధికరముగ
ను, చనుబాలనువృద్ధిజేయునదిగను, విరిగినయెముకలను నొకటిగజేర్చునదిగ
నునుండు. మరియునిదియోనిదోషము, వ్రణములు, వాపు, పిత్తము, కఫము,ర
క్తదోషమువీటిని నివర్తింపజేయు పైక్షీరవృక్షముల ఆకులు శీతలముగను,
మలబద్ధకారిగను చులకనగనునుండు. కఫము, వాతము, రక్తదోషము వీనిని
బోగొట్టును. వీటిపండ్లు మలబద్ధమును జేసును. మలమునుగట్టిపరచును. రక్త
పిత్తము, కఫమువీటినివారించును. పైజెప్పినపంచవల్కలములు శీతలముగనుం
డు. మలమునుగట్టిపరచును వ్రణములు, వాపు, విసర్పము వీనినిబోగొట్టును,
కళ్లరావికిబదులు దిరిసెనమునుగ్రహించవలయుననుట కొందరిమతము. ప్రబ్బ
లిగ్రహించవలయుననుట మరికొందరిమతము.

పాలచెట్టు.

శ్లో॥ క్షీరీచోక్తాతురాజన్యాక్షీరవృక్షోంశుకోనృపః। రాజాద
నోదృఢస్కంధఃకపిత్థః ప్రియదర్శనః । దుగ్ధికాక్షత్రియా
వశ్యాక్రూరకందా కపిప్రియా । జలకామాస్వాదు ఫలా
ప్రోక్తామృదుఫలాచసా॥ *

టీక॥ క్షీరీ, రాజన్యా - క్షీరవృక్ష- అంశుక- నృప - రాజాదన- దృఢ
స్కంధ- కపిత్థ- ప్రియదర్శన- దుగ్ధికా- క్షత్రియా- వశ్యా- క్రూరకందా- కపి
ప్రియా- జలకామా- స్వాదుఫలా- మృదుఫలా- యీ౧౭న్నపాలచెట్టుపేళ్లు.

పాలచెట్టుగుణము.

శ్లో॥ స్నిగ్ధంస్వాదుకషాయంచ్చ రాజాదనఫలంగురు। గర్భకా
రిభవేద్వాయునాశకంచప్రకీర్తితం॥ *

తా॥ పాలపండుజిగటగను, రుచికరముగను, వగరుగను,గురువుగను,
గర్భకారిగనునుండు, మరియునిది వాతమును బోగొట్టును.

విరిగిచెట్టు.

శ్లో॥ శ్లేష్మాతకఃకర్బుదారు పిచ్ఛిలోభూతపాదపః। దేవకస్సు
రభిర్దారుశ్లేష్మసంఘాతవారకః॥ *



టీక॥ శ్లేష్మాతక - కర్బుదారు - పిచ్ఛిల - భూతపాదప - దేవక - సు
రభి - దారు - శ్లేష్మసంఘాతవారక - యీ౮న్ని విరిగిచెట్టుపేళ్లు.

విరిగిగుణము.

శ్లో॥ శ్లేష్మాతకఃకటుస్స్వాదుస్తృష్ణాసర్వవిషాపహః। కేశవృద్ధిక
రశ్చైవనిజాగంతువ్రణాపహః। *

తా॥ విరిగి కారముగను, రుచికరముగను, కేశవృద్ధికరముగనునుండు.
మరియునిది దప్పి, సర్వవిషములు, తనంతటనే పుట్టువ్రణములు, యితరసం
బంధమువలన గలిగెడు వ్రణములు వీటిని నశింపజేయు.

జమ్మి.

శ్లో॥ శమీశుక్లఫలాతుంగా.కేశహంత్రీఫలాశివా। ఈశానఃశంక
రోలక్ష్మీమంగల్యాపాపనాశనీ । పవిత్రాస్నిగ్ధపత్రాచబ
లాకర్కటికాబలాః॥ *

టీక॥ శమీ - శుక్లఫలా - తుంగా - కేశహంత్రీ - ఫలా - శివా- ఈ
శాన - శంకర - లక్ష్మీ - మంగల్యా - పాపనాశినీ - పవిత్రా - స్నిగ్ధపత్రా-బ
లా - కర్కటికా - అబలా - ఈ౧౬న్ను జమ్మిపేళ్లు.

జమ్మిగుణము.

శ్లో॥ శమీశీతాగురుస్స్వాదూరూక్షోష్ణాకేశనాశినీ। విసర్పవ్రణ
దద్రుఘ్నీప్రదరంహంతిశీలినం *

తా॥ జమ్మి శీతలముగను, గురువుగను,రుచికరముగను, రూక్షముగను,
ఉష్ణముగనునుండు, మరియునిదివిసర్పిరోగము, వ్రణము, దద్రురోగము, ప్ర
దరరోగము వీటినినివర్తింపజేయు, మరియునిది కేశములను నశింపజేయు.

రేగు.

శ్లో॥ బదరీకోలకంకోలంసౌవీరంఫేనిలంకుజం । కువంబదరక
ర్కంధూఃగుడసంచతికాగుహా । శంఖినీసూక్ష్మపత్రాచ
బహుకంటకినీతథా॥ *

టీక॥ బదరీ-కోల - కంకోల-సౌవీర - ఫేనిల-కుజ- కువబదర-కర్కం
ధూ-గుడసంచతికా - గుహా-శంఖినీ - సూక్ష్మపత్రా- బహుకంటకినీ యీ
౧౩న్ను రేగుపేళ్లు.

### రేగుగుణము.

శ్లో॥ బదరశ్కటుకఃస్వాదురమ్లపిత్తకఫాపహః । పక్వంపిత్తా
నిలహరంస్నిగ్ధంచమధురంపరం । పురాణంవాతశమన
మామఘ్నందీపనంలఘు॥ ❋

తా॥ రేగు కారముగను, రుచికరముగనునుండు. ఇది ఆమపిత్తము, కఫము, వీటినిబోగొట్టు. దీనిఫలము జిగటగను, మధురముగనునుండు. మరియు పిత్తము, వాతము వీటిని హరించు. దీనిచూర్ణము చులకనగనుండు. మరియునిది వాతము, ఆమశంక వీటినినివర్తింపంజేయుటయేగాక అగ్నిదీపనమును సగాగలుగంజేయు.

### వెణుతురు.

శ్లో॥ కరీరంగూఢపత్రంతుశాకపుష్పంమృదూఫలం। గ్రంధిలంతీ
క్ష్ణసారంచకరకంతీక్ష్ణకంటకః। వేల్లంతరోదీర్ఘపత్రోవీర
ద్రుర్బహువారకః । దృఢమూలోదీర్ఘమూలోబహుధా
వనఇత్యపి॥ ❋

టీక॥ కరీర-గూఢపత్ర - శాకపుష్ప - మృదూఫల - గ్రంథిల-తీక్ష్ణసార-కరక - తీక్ష్ణకంటక-వేల్లంతర - దీర్ఘపత్ర-వీరద్రు - బహువారక-దృఢమూల-దీర్ఘమూల - బహుధావన యీ ౧౫ న్ను వెణుతురుపేళ్లు.

### వెణుతురుగుణము.

శ్లో॥ వేల్లంతరోశ్మసుద్గ్రాహీకఫకృచ్ఛ్రానిలార్తిజిత్ । మూత్ర
దోషంవిషంహన్తిరక్తాతీసారముల్బణం॥ ❋

తా॥ వెణుతురు అశ్మరీరోగము, మలబంధము, కఫము, మూత్రకృచ్ఛ్రము, వాతరోగము, మూత్రదోషము, విషము, మిక్కుటమైన నెత్తురు భేదులు వీటినినివర్తింపంజేయు.

### ఓక.

శ్లో॥ కరమర్దకమావిఘ్నంసుషేణంపాణిమర్దకం। కరామ్లంకర
మర్దంచకృష్ణాపాకఫలంమతం॥ ❋

టీక॥ కరమర్దక-అవిఘ్న - సుషేణ-పాణిమర్దక - కరామ్ల-కరమర్ద-కృష్ణా-పాకఫల యీ ౭ న్ని ఓకపేళ్లు.



### ఓకగుణము.

శ్లో॥ కరమర్దీగురూష్ణామ్లంరక్తపిత్తకఫప్రదం । తత్పక్వంమధు
రంరుచ్యంలఘుపిత్తసమీరజిత్॥ ❋

తా॥ ఓకకాయ గురువుగను, ఉష్ణముగను,పుల్లగనునుండు. మరియు రక్తపిత్తము, కఫము, వీనినిజేసును. ఓకపండు తియ్యగను, రుచిగను, చులకనగనునుండు. పిత్తము, వాతము వీనినిబోగొట్టును.

### కడిమి.

శ్లో॥ ధారాకదంబఃప్రావృష్యఃగంధపుష్పోహరిప్రియః। సుపూ
రోవృత్తపుష్పశ్చసురాఖ్యఃపక్వరాటికః । నీపోధూళిక
పంచాస్యాస్సుగంధఃకర్ణపూరకః॥ ❋

టీక॥ ధారాకదంబ- ప్రావృష్య-గంధపుష్ప-హరిప్రియ- సుపూర-వృత్తపుష్ప-సురాఖ్య- పక్వరాటిక-నీప - ధూళిక- పంచాస్య - సుగంధ-కర్ణపూరక- యీ ౧౪ న్ను కడిమిపేళ్లు.

### కడిమిగుణము.

శ్లో॥ కదంబస్తుకషాయస్స్యాత్ పిత్తశ్లేష్మవ్రణాపహః । విష
దోషహరశ్చైవరక్తస్రావనిబర్హణః॥ ❋

తా॥ కడిమి వగరుగనుండు. మరియునిది పిత్తము, శ్లేష్మము, వ్రణము, విషము, రక్తముస్రవించుట వీటినినివర్తింపంజేయు.

### పిన్నకానుగు.

శ్లో॥ శాకోటికోభూతవాసోగోజాకర్కశపత్రకః। అజాక్షీర
వినాశీచకుష్ఠఘ్నఃఫలపీతకః । కరంజోరక్తమాలశ్చపూ
తికశ్చిరిబిల్వకః । పూతికర్ణఃప్రకీర్ణశ్చమంజరీపుష్పవల్లరీ॥

టీక॥ శాకోటిక- భూతవాస - గోజా-కర్కశపత్రక-అజాక్షీరవినాశి-కుష్ఠఘ్న-ఫలపీతక - కరంజ-నక్తమాల - పూతిక-చిరిబిల్వక - పూతికర్ణ- ప్రకీర్ణ-మంజరీ - పుష్పవల్లరి యీ ౧౫ న్ను పిన్నకానుగుపేళ్లు.

పెద్దకానుగు.

శ్లో॥ ఘృతపూరఃకరంజోన్యః ప్రకీర్యో గౌరఏవచ । నక్తాహ్వో గుడపుష్పశ్చ గుచ్ఛకో రజకచ్ఛపః । స్నిగ్ధః కరంజకశ్చైవ సోమవల్కశ్చ సస్మృతః । గజకంట స్తథా ప్రోక్తః షడ్గ్రంథా హస్తివారుణీ । వ్రణహారీ మహావృక్షో హస్తినీ రోహిణీప్రియా॥ ❋

టీక॥ ఘృతపూర-ప్రకీర్య - గౌర-నక్తాహ్వ - గుడపుష్ప-గుచ్ఛక-రజకచ్ఛప-స్నిగ్ధ - కరంజక-సోమవల్క - గజకంటక-షడ్గ్రంథా - హస్తివారుణీ-వ్రణహారీ - మహావృక్ష-హస్తినీ - రోహిణీప్రియా యీ ౧౮ న్ని పెద్దకానుగు పేళ్లు.

కానుగుగుణము.

శ్లో॥ కరంజఉష్ణస్తిక్తస్యాత్ కఫపిత్తాస్రదోషజిత్ । వ్రణప్లీహక్రిమీన్హంతి భూతఘ్నో యోనిదోషహా॥ ❋

తా॥ కానుగు ఉష్ణముగను, చేదుగనునుండు. మరియునిది కఫము, పిత్తము, రక్తదోషము, వ్రణము, ప్లీహము, క్రిములు, భూతబాధ, యోనిరోగము వీటినినివర్తింపంజేయు.

దిరిసెనము.

శ్లో॥ శిరీషోమృదుపుష్పశ్చ భండీరశ్శిఖరీఫలః । శుకప్రియస్సుఖతరుఃకపీతకమయూరకౌ । అంగారవల్లీ భాండీరీ కాకఘ్నీ కాకభండికా । సువల్లీ కాకతిక్తాచ కాకవల్ల్యభిధానతః । ప్లవగోమాతృకో మందః పూతికః పూతిసాహ్వయః। దంతధావనకశ్చైవ సుమనశ్చ ప్రకీర్తితః॥ ❋

టీక॥ శిరీష-మృదుపుష్ప - భండీర-శిఖరీఫల - శుకప్రియ-సుఖతరు-కపీతక-మయూరక - అంగారవల్లీ-భాండీరీ - కాకఘ్నీ-కాకభండికా - సువల్లీ-కాకతిక్తా-కాకవల్లీ - ప్లవగ-మాతృక - మంద-పూతిక-పూతిసాహ్వయ-దంతధావనక-సుమన యీ ౨౨ న్ను దిరిసెనము పేళ్లు.



దిరిసెనపుగుణము.

శ్లో॥ శిరీషశ్శ్వాసకాసఘ్నస్త్రిదోషవిషనాశనః । వ్రణకుష్ఠప్రశమనో విసర్పాఖువిషాపహః॥ ❋

తా॥ దిరిసెనము శ్వాసము, కాసము, త్రిదోషములు, విషము, వ్రణము, కుష్ఠువు, విసర్పిరోగము, పందికొక్కువిషము వీటిని నశింపంజేయు.

మద్ది.

శ్లో॥ అర్జునః ఫల్గుణః పార్థః చిత్రయోధీ ధనంజయః । వైరాంతకః కిరీటీచ నదీసర్జోథ పాండవః॥ ❋

టీక॥ అర్జున-ఫల్గుణ - పార్థ-చిత్రయోధీ- ధనంజయ-వైరాంతక-కిరీటీ-నదీసర్జ-పాండవ యీ ౯ న్ని మద్దిపేళ్లు.

మద్దిగుణము.

శ్లో॥ నదీసర్జః కటుశ్శీతో వ్రణదాహానిలాపహః । కుష్ఠకండూతిశమనో బిడాలస్యవిషాపహః॥ ❋

తా॥ మద్ది కారముగను, శీతలముగనునుండు. మరియునిది వ్రణము, తాపము, వాతము, కుష్ఠువు, దురద, మార్జాలవిషము వీటిని నివర్తింపంజేయు.

ప్రబ్బలి.

శ్లో॥ వేతసో నిచుళః ప్రోక్తో వంజుళో దీర్ఘపత్రకః । కలనో మంజరీ నమ్రస్సుషేణో గంధపుష్పకః॥ ❋

టీక॥ వేతస-నిచుళ - వంజుళ-దీర్ఘపత్రక - కలన-మంజరీ - నమ్ర-సుషేణ-గంధపుష్పక యీ ౯ న్ని ప్రబ్బలి పేళ్లు.

నీరుప్రబ్బలి.

శ్లో॥ నాదేయో మేఘపుష్పశ్చ జలకార్మో నికుంజకః । జలూకో భూతకశ్చైవ విదళో జలవేతసః॥ ❋

టీక॥ నాదేయ-మేఘపుష్ప - జలకార్మ-నికుంజక - జలూక - భూతక-విదళ-జలవేతస యీ ౮ న్ని నీరుప్రబ్బలి పేళ్లు.

ప్రబ్బలిగుణము.

శ్లో॥ వేతసక్రిమిగుల్మఘ్నోవాతజిత్ కుక్షిశూలజిత్॥ ❋

తా॥ ప్రబ్బలి క్రిమిరోగము, గుల్మరోగము, వాతము, కడుపునొప్పి వీటిని నశింపంజేయు.

ఉలిమిరి.

శ్లో॥ వరుణః శ్వేతపుష్పశ్చ తిక్తశాకః కుమారకః। శ్వేతద్రుమో
బోధివృక్షస్తిక్తాహ్వో మారుతశ్చసః॥ ❋

టీక॥ వరుణ-శ్వేతపుష్ప - తిక్తశాక-కుమారక- శ్వేతద్రుమ- బోధివృక్ష-తిక్తాహ్వ - మారుత యీ ౮ న్ని ఉలిమిరి పేళ్లు.

ఉలిమిరిగుణము.

శ్లో॥ వరుణః కటుతిక్తోష్ణః కఫమేదోగ్నిమాంద్యనుత్ । శూలగు
ల్మాదివాతంచ హంతివస్తింసవిద్రధిం॥ ❋

తా॥ ఉలిమిరి కారముగను, చేదుగను, ఉష్ణముగనునుండు. మరియు నిది కఫము, మేదోరోగము, అగ్నిమాంద్యము, శూల, గుల్మరోగము, వాతము, పొత్తికడుపునొప్పి, విద్రధిరోగము వీటిని నివర్తింపంజేయు.

ఇరుగుడు.

శ్లో॥ శింశపాపికశాలీచమహాగుప్తాతథారసా । తీక్ష్ణదూర్వా
రుణాకృష్ణాబృహత్పుష్పోథకుంజరః॥ ❋

టీక॥ శింశపా-పికసాతీ - మహాగుప్తా-రసా - తీక్ష్ణదూర్వా- అరుణా-కృష్ణా-బృహత్పుష్ప - కుంజర యీ ౯ న్ని ఇరుగుడు పేళ్లు.

ఇరుగుడుగుణము.

శ్లో॥ శింశపోష్ణాహరేన్మేహాన్ కుష్ఠశ్విత్రవమిక్రిమీన్ । వస్తిరు
గ్వ్రణదాహాస్రగర్భగూఢనిపాతినీ॥ ❋

తా॥ ఇరుగుడు ఉష్ణముగనుండు. మరియు మేహము, కుష్టువు, శిబ్బెము, వాంతి, కృములు, వస్తిరోగము, వ్రణము, తాపము, రక్తదోషము, వీనినిబోగొట్టును. మరియునిది గర్భపాతము జేసును.



వేగిస.

శ్లో॥ అనంతాచమహాసర్జోహ్యాసనస్తుమహారసః । ప్రియకో
బీజకస్స్యామశ్శౌరీబంధూకపుష్పకః । ప్రియసాలకనిర్యా
సోనీలకశ్చాసనాంఘ్రికా॥ ❋

టీక॥ అనంతా-మహాసర్జ - అసన-మహారస - ప్రియక-బీజక-స్యామ-శౌరీ-బంధూకపుష్పక - ప్రియసాలకనిర్యాస - నీలక- అసనాంఘ్రికా యీ ౧౨ న్ను వేగిస పేళ్లు.

వేగిసగుణము.

శ్లో॥ అనంతోవాతపిత్తఘ్నోదీపనీవ్రణశోధనః॥ ❋

తా॥ వేగిస వాతము, పిత్తము, వ్రణము వీటినిబోగొట్టుటయేగాక అగ్నిదీపనమును సగాగలుగంజేయు.

బూరుగు.

శ్లో॥ శాల్మలీరక్తపుష్పాచకుక్కుటీచిరజీవికా । పిచ్ఛిలాతూ
లినీమోచాకంటకాఢ్యాసుపుష్పికా॥ ❋

టీక॥ శాల్మలీ-రక్తపుష్పా - కుక్కుటీ-చిరజీవికా - పిచ్ఛిలా-తూలినీ-మోచా-కంటకాఢ్యా - సుపుష్పికా యీ ౯ న్ని బూరుగు పేళ్లు.

బూరుగుగుణము.

శ్లో॥ శాల్మలీశీతలాస్నిగ్ధాశుక్లశ్లేష్మవివర్ధనీ। అతిసారప్రశమనీ
రక్తపైత్యవినాశినీ॥ ❋

తా॥ బూరుగ శీతలముగను, జిగటగనునుండు. మరియునిది అతిసారము, రక్తపైత్యము వీటిని నివర్తింపంజేయుటయేగాక ధాతువృద్ధి శ్లేష్మవృద్ధి వీటిని సగాగలుగంజేయు.

బూరుగుబంక.

శ్లో॥ శాల్మలీవేష్టకః పిచ్ఛానిర్యుక్తస్సారశాల్మలీ । మోచస్రా
వోమోచరసోమోచనిర్యాసకస్తథా॥ ❋

టీక॥ శాల్మలీవేష్టక - పిచ్ఛా-నిర్యుక్త - సారశాల్మలీ-మోచ- స్రావ-మోచరస - మోచనిర్యాస యీ ౭ న్ను బూరుగుబంకపేళ్లు.

బూరుగుబంకగుణము.

శ్లో॥ శాల్మలీశీతగుణకోగురుస్నిగ్ధోతిసారజిత్ । ఆయుర్వృద్ధి
కరోవృష్యః గుల్మప్రదరనాశనః॥ ❋

తా॥ బూరుగు బంక శీతలముగను, గురుత్వముగను, జిగటగనునుండు. మరియునిది అతిసారముప్రదరరోగము, గుల్మరోగము, కర్ణరోగము, విషవేగము, వీటినినివర్తింపంజేయుటయేగాక ధారుపుష్టి, ఆయుర్వృద్ధివీటినిసగాగలుగంజేయు.

మొకదుపుచెట్టు.

శ్లో॥ ముష్కకోమోక్షకోముష్కో మూర్ఖకోమంజకస్తథా।
క్షీరశ్రేష్ఠోధగోలీఢోద్విపథః శ్వేతకృష్ణకః॥ ❋

టీక॥ ముష్కక- మోక్షక - ముష్క - మూర్ఖక- మంజక- క్షీరశ్రేష్ఠ-గోలీఢ- ద్విపథ- శ్వేతకృష్ణక- యీ౯న్ని మొక్కపుచెట్టుపేళ్లు.

మొకదుపుచెట్టుగుణము.

శ్లో॥ మోక్షకఃకఫవాతఘ్నోగ్రాహీగుల్మవిషకృమీన్ । హం
త్యుష్ణోవస్తిరుకరండూంతత్పుష్పంకఫపిత్తజిత్ । నిర్యా
సోస్యపరంవృష్యశ్శ్లేషపిత్తానిలాపహః॥ ❋

తా॥ మొక్కపుచెట్టు ఉష్ణముగను, మలబద్ధకారిగనునుండు. మరియునిది కఫవాతము, గుల్మము, విషము, నులిపురుగులు, వస్తిరోగము, దురదవీనినిబోగొట్టును. దీనిపూలు కఫపిత్తమునుబోగొట్టును. దీనిబంకమిక్కుటముగశుక్రమును వృద్ధిజేసును. మరియుశోష, పిత్తము, వాతము వీటిని బోగొట్టును.

ఏపి.

శ్లో॥ సాలస్సర్జరసస్సర్జశ్శీకృన్మారిచపత్రకః॥ ❋

టీక॥ సాల- సర్జరస- సర్జ- శ్రీకృత్- మారిచపత్రక- యీ౫న్నుఏపిచెట్టుపేళ్లు.



ఏపిగుణము.

శ్లో॥ సాలోగ్రాహీవ్రణశ్లేష్మదగ్ధరుగ్విషనుద్ధిమః॥ ❋

తా॥ ఏపిమలబద్ధకారిగను, చల్లగనునుండు. మరియునిది వ్రణము, శ్లేష్మము, కాలుటచేగలిగిన వ్రణములు, విషమువీనిని బోగొట్టును.

మల్లె.

శ్లో॥ మల్లికాశీతభీరుశ్చమదయంతీప్రమోదినీ । మదనీయ్యాగ
వాక్షీచభూపద్యష్టపదీతథా। భద్రవల్లీచసాప్రోక్తాచంద్ర
వల్లీచమాధవీ॥ ❋

టీక॥ మల్లికా- శీతభీరు- మదయంతీ- ప్రమోదినీ- మదనీయ్యా- గవాక్షీ- భూపదీ- అష్టపదీ-భద్రవల్లీ-చంద్రవల్లీ-మాధవీ- యీ౧౧న్నుమల్లెపేళ్లు.

మల్లెగుణము.

శ్లో॥ మల్లికోష్ణాకటుస్స్వాదువారయత్యాస్యజాన్గదాన్। సం
త్రాసయతినేత్రోత్థరుజంపిత్తసమీరనుత్॥ ❋

తా॥ మల్లె ఉష్ణముగను, కారముగను, రుచుగనునుండు. మరియునిది ముఖరోగములు, నేత్రరోగము, పిత్తము, వాతము, వీటినిబోగొట్టును.

ఏరుమల్లె.

శ్లో॥ వార్షికాత్రిపుటావ్యస్రసురూపాచశుభప్రియా। శ్రీపదా
షట్పదానందాసవర్ణాముక్తబంధనా॥ ❋

టీక॥ వార్షికా-త్రిపుటా - వ్యస్ర-సురూపా - శుభప్రియా- శ్రీపదా-షట్పదా - నందా-సవర్ణా-ముక్తబంధనా యీ ౧౦ న్ని ఏరుమల్లెపేళ్లు.

ఏరుమల్లెగుణము.

శ్లో॥ వార్షికాకటుతిక్తోష్ణావాతజిత్కుక్షిశోఫజిత్॥ ❋

తా॥ ఏరుమల్లె కారముగను, చేదుగను, ఉష్ణముగనునుండు. మరియునిది వాతము, కడుపునొప్పి, వాపు, వీటినినివర్తింపంజేయు.

జాజి.

శ్లో॥ జాతీమనోజ్ఞాసుమనారాజపుత్రీప్రియంవదా । మాలతీ
హృద్యగంధాచశ్వేతికాచైవభామినీ । రుచిరారాత్రిపు
ష్పాచరాజ్ఞీతుసుమనాచసా॥ ❋

టీక॥ జాతీ-మనోజ్ఞా - సుమనా-రాజపుత్రీ- ప్రియంవదా-మాలతీ-హృద్యగంధా - శ్వేతికా-భామినీ - రుచిరా-రాత్రిపుష్పా - రాజ్ఞీ-సుమనా యీ౧౩న్ను జాజిపేళ్లు.

జాజిగుణము.

శ్లో॥ జాతీతుతిక్తకటుకావాతపిత్తకఫాస్రనుత్ । ముఖదంత
రుజంనేత్రవ్రణాన్హన్తిశిరోరుజం॥ ❋

తా॥ జాజి చేదుగను, కారముగనునుండు. మరియునిది వాతము, పిత్తము, కఫము, రక్తదోషము, ముఖరోగము, దంతరోగము, నేత్రరోగము, వ్రణములు, శిరోరోగము వీటినినివర్తింపంజేయు.

వసంతకాలపుమల్లె.

శ్లో॥ వాసంతీప్రహసంతీచసావసంతావసంతజా । శోభనా
శీతసంవాసాసిష్టాభ్రమరబాంధవా । విమలారాత్రిపు
ష్పీచఖేదకాతృణభామినీ॥ ❋

టీక॥ వాసంతీ-ప్రహసంతీ - వసంతా-వసంతజా- శోభనా-శీతసంవాసా-సిష్టా - భ్రమరబాంధవా - విమలా-రాత్రిపుష్పీ - ఖేదకా- తృణభామినీ- యీ౧౨న్ను వసంతకాలపుమల్లెపేళ్లు.

వసంతకాలపుమల్లెగుణము.

శ్లో॥ వాసంతీ వాతపిత్తఘ్నీ నేత్రరోగహరాపరం । అత్యంత
సౌరభానిత్యంకేశవృద్ధికరీనృణాం॥ ❋

తా॥ వసంతకాలపుమల్లె వాతము, పిత్తము, నేత్రరోగము, వీటినిబోగొట్టును. మరియునిదిమిగుల పరిమళముగను, కేశవృద్ధికరముగనునుండు.

విరజాజి.

శ్లో॥ గ్రీష్మాచసురభీకాంతా సుగంధీవనమల్లికా । సుకుమారీశి
ఖరిణీనేపాళీసువసంతికా॥ ❋

టీక॥ గ్రీష్మా- సురభీ- కాంతా- సుగంధీ- వనమల్లికా- సుకుమారీ- శిఖరిణీ- నేపాళీ- సువసంతికా- యీ౯న్ని విరజాజిపేళ్లు.



విరజాజిగుణము.

శ్లో॥ గ్రీష్మాచకంటకోదారాకామిలాపాండుశోఫజిత్ । శిరో
నేత్రవికారఘ్నీవృష్యావిషహరాపరం॥ ❋

తా॥ విరజాజిముల్లతో గూడియుండునదిగను, గంభీరముగనునుండు. మరియునిది కామిల, పాండురోగము, శోఫ, శిరోరోగము, నేత్రరోగము, విషమువీనినిబోగొట్టుటయేగాక, వీర్యవృద్ధినిసగా గలుగంజేయు.

సంపెంగి.

శ్లో॥ చంపకఃసుకుమారశ్చ సురభిశ్శీతలచ్ఛదః। చాంపేయోహే
మపుష్పశ్చకాంచనః షట్పదావధిః । కుంజరీభద్రతరుణీకు
మారీఘనకేసరీ॥ ❋

టీక॥ చంపక- సుకుమార- సురభి- శీతలచ్ఛద - చాంపేయ- హేమపుష్ప- కాంచన- షట్పదావధి - కుంజరీ - భద్రతరుణీ - కుమారీ - ఘనకేసరీ- యీ౧౨న్ను సంపెంగిపేళ్లు.

సంపెంగిగుణము.

శ్లో॥ చంపకఃకథితశ్శీతో వృష్యస్సర్పవిషాపహః । సౌరభోమే
హశమనోలోచనస్యామయంజయేత్॥ ❋

తా॥ సంపెంగిమిగులశీతలముగను, వీర్యవృద్ధికరముగను, పరిమళముగనునుండు. మరియునిది సర్పవిషము, మేహము, నేత్రరోగము వీటినినివర్తింపంజేయు.

చేమంతి.

శ్లో॥ తరుణీరామతరుణీ కర్ణికాచారుకేసరీ। మహాకుమారీగం
ధాఢ్యాద్విరేఫాగణసమ్మతా॥ కుంజకాశతపత్రీచబృహ
త్పుష్పామహాసహా । రక్తాపరారక్తపుష్పాలాక్షాపుష్పా
తిమంజులా॥ ❋

టీక॥ తరుణీ- రామతరుణీ- కర్ణికా- చారుకేసరీ- మహాకుమారీ- గంధాఢ్యా- ద్విరేఫా- గణసమ్మతా- కుంజకా-శతపత్రీ- బృహత్పుష్పా- మహాసహా- యీ౧౨న్ను చేమంతిపేళ్లు. రక్తపుష్పా - లాక్షాపుష్పా - అతిమంజులా- యీ౩న్ను యెఱ్ఱచేమంతిపేళ్లు.

## చేమంతిగుణము.

శ్లో॥ తరుణీపుష్పసౌగంధకేశవృద్ధికరీన్నృణాం । శిరోక్షిమేహాశ
మనీరక్తపైత్త్యానిలంజయేత్॥ ❋

తా॥ చేమంతిపరిమళముగను, కేశవృద్ధికరముగనునుండు. మరియునిది శిరోరోగము, నేత్రరోగము, మేహరోగము, రక్తపైత్యము, వాతమువీటిని బోగొట్టును.

## అడవిమొల్ల.

శ్లో॥ యూధికాబాలపుష్పాతుపుణ్యగంధాగుణోజ్వలా।గణికా
చారుమోదాచశిఖండీస్వర్ణయూధికా । సువర్ణయూధీ
హరిణీశ్వేతాధవళయూధికా॥ ❋

టీక॥ యూధికా- బాలపుష్పా - పుణ్యగంధా- గుణోజ్వలా- గణికా- చారుమోదా- శిఖండీ- స్వర్ణయూధికా - సువర్ణయూధీ- హరిణీ- శ్వేతా- ధవళయూధికా- యీ౧౨న్ను అడవిమొల్లపేళ్లు.

## అడవిమొల్లగుణము.

శ్లో॥ యూధికాతిక్తకటుకావాతపైత్యకఫాపహా। ముఖదంత
శిరోనేత్రరోగాణ్హ న్త్రివ్రణానపి॥ ❋

తా॥ అడవిమొల్లచేదుగను, కారముగనునుండు. మరియునిదివాతము, పైత్యము, కఫము, ముఖరోగము, శిరోరోగము, నేత్రరోగము, వ్రణమువీటిని నశింపంజేయు.

## మొల్ల.

శ్లో॥ కుందఃసుమకరందశ్చసదాపుష్పోమనోహరః। అట్టహాసో
భృంగసుహృత్ శుక్లశాల్యోదనోపమః॥ ❋

టీక॥ కుంద- సుమకరంద- సదాపుష్ప- మనోహర- అట్టహాస- భృంగసుహృత్- శుక్ల- శాల్యోదనోపమ- యీ౮న్ని మొల్లపేళ్లు.

## మొల్లగుణము.

శ్లో॥ కుందస్స్యాచ్ఛీత లోత్యంతంభ్రమదాహశిరోర్తిజిత్ । విష
లోచనరోగఘ్నోవిజ్ఞేయోవైద్యపారగైః॥ ❋



తా॥ మొల్లమిగులశీతలముగనుండు. మరియునిదిభ్రమము, దాహము, శిరోరోగము, విషము, నేత్రరోగము, వీటిని నివర్తింపంజేయు.

## పచ్చమొల్ల.

శ్లో॥ అతిలోమోపరిమ్లాన స్తథైవామ్లాతకస్మృతః॥ ❋

టీక॥ అతిలోమ- పరిమ్లాన- ఆమ్లాతక- యీ ౩ న్ను పచ్చమొల్లపేళ్లు.

## పచ్చమొల్లగుణము.

శ్లో॥ అతిలోమాశీతపిత్తరుధిరాక్షిరుజాపహం॥ ❋

తా॥ పచ్చమొల్లశీతలముగనుండు. మరియున్నిది పిత్తము, రక్తదోషము, నేత్రరోగము, వీటినిబోగొట్టును.

## ఎఱ్ఱగురువింద.

శ్లో॥ అతిముక్తోమాధవీతువసన్తోథపరాక్రమః। అళీనకఃకార్ముకశ్చమండలభ్రమర స్తథా॥ ❋

టీక॥ అతిముక్త- మాధవీ- వసంత- పరాక్రమ- అళీనక- కార్ముక-మండలభ్రమర- యీ ౭ న్ను యెఱ్ఱగురువిందపేళ్లు.

## ఎఱ్ఱగురువిందగుణము.

శ్లో॥ అతిముక్తస్తుకటుకోవిద్రధిభ్రమదోషజిత్। రుధిరార్శఃప్ర
శమనోవ్రణశోధనఇత్యపి॥ ❋

తా॥ ఎఱ్ఱగురువింద కారముగనుండు. మరియునిది. విద్రధిరోగము, భ్రమము, రక్తదోషము, అర్శస్సు, వ్రణమువీటిని నివర్తింపంజేయు.

## పొగడ.

శ్లో॥ వకుళఃసింధు గంధశ్చమద్యగంధోవిశారదః । మధుగంధో
గూఢపుష్పోనిమ్నకేసరవంజుళౌ॥ ❋

టీక॥ వకుళ- సింధుగంధ- మద్యగంధ- విశారద - మధుగంధ- గూఢపుష్ప- నిమ్నకేసర- వంజుళ- యీ౮న్ని పొగడపేళ్లు.

## పొగడగుణము.

శ్లో॥ వకుళోబృంహణోవృష్యోవిషదాహారుచింజయేత్। సార
భోమేహశమనోశిరోలోచనరోగజిత్॥ ❋

తా॥ పొగడగురుత్వముగను, పరిమళముగను, వీర్యవృద్ధికరముగను నుండు. మరియునిదివిషము, తాపము, అరుచి, మేహము, శిరోరోగము, నేత్ర రోగముపీటినినివర్తింపంజేయు.

నందివర్ధనము.

శ్లో॥ కింకిరాతః కింకిరిటః పీతకః శీతభద్రకః। హేమగౌరోవిప్ర
లంబీషట్పదోనందివర్ధనః॥ ❊

టీక॥ కింకిరాత- కింకిరిట- పీతక- శీతభద్రక- హేమగౌర-విప్రలంబీ-షట్పద- నందివర్ధన- యీ ౮ న్నిశందివర్ధనముపేళ్లు.

నందివర్ధనపుగుణము.

శ్లో॥ కింకిరాతః కఫహరఃకాయకాంతికరోనృణాం। శీతపిత్త
ప్రశమనోవిషంచాఖోర్వినాశయేత్॥ ❊

తా॥ నందివర్ధనము కఫము, శీతపిత్తము, పందికొక్కు విషము వీటిని నశింపంజేయుటయేగాకశరీరకాంతినిగలుగంజేయు.

తిలకపుచెట్టు.

శ్లో॥ తిలకఃపూర్ణకశ్శ్రీమాన్ క్షురకచ్ఛత్రపుష్పకః।ముఖమండన
కారీచవరశ్చిత్రోవిశేషకః॥ ❊

టీక॥ తిలక- పూర్ణక- శ్రీమాన్- క్షురక- ఛత్రపుష్పక- ముఖమండన- వర- చిత్ర- విశేషక- యీ౯ న్నితిలకపుచెట్టుపేళ్లు.

తిలకవృక్షగుణము.

శ్లో॥ తిలకఃకటురుద్గార మధుమేహాక్షిదాహజిత్। కీటకస్యవి
షంహంతిగరళంచానిలాపహం॥ ❊

తా॥ తిలకవృక్షము కారముగనుండు. మరియునిది క్రక్కుటు, మధుమేహము, నేత్రరోగము, పురుగుకాటు, విషము, వాతముపీటినిబోగొట్టును.



అశోకము.

శ్లో॥ అశోకశ్శోకనాశశ్చవిచిత్రఃకర్ణపూరకః। విశోకోరక్తకో
రాగీ చిత్రస్తబకమంజరీ । కంకేళీహేమపుష్పశ్చ పీత
పుష్పః స్తథైవచ। వంజుళోగంధపుష్పశ్చకాంతాదృక్షోహ
నోనటః॥ ❊

టీక॥ అశోక- శోకనాశ- విచిత్ర- కర్ణపూరక- విశోక- రక్తక- రాగీ- చిత్రస్తబక-మంజరీ- కంకేళీ-హేమపుష్ప- పీతపుష్ప - వంజుళ - గంధపుష్ప- కాంతాదృక్షోహన- నట- యీ౧౬ న్ను అశోకవృక్షపుపేళ్లు.

అశోకవృక్షగుణము.

శ్లో॥ అశోకశ్శీతళస్సర్వవ్రణక్రిమివినాశనః। తథైవకఫహారీచజ
లజంతు విషాపహః । సౌరభోవశ్య జననోలలనాకర్ష
ణోమతః॥ ❊

తా॥ అశోకవృక్షము శీతలముగను, పరిమళముగనునుండు. మరియునిది సర్వవ్రణములు, క్రిమిరోగము, కఫము, జలజంతువిషములు వీటినినివర్తింపంజేయుటయేగాకజనవశ్యము, స్త్రీవశ్యముపీటినిగలుగంజేయు.

మోదుగు.

శ్లో॥ కింశుకోరక్తపుష్పశ్చవాతపుష్పోథయాగికః। క్షారశ్శ్రేష్ఠః
పలాశశ్చబీజస్నేహస్సమిద్వరః ।వాతపోతోవమీవృక్షస్సు
వృతోబ్రహ్మవిక్షుకః। కృష్ణవృంతఃక్రిమి ఘ్నశ్చత్రివృతస్సమి
దుత్తమః॥ ❊

టీక॥ కింశుక- రక్తపుష్ప- వాతపుష్ప- యాగిక- క్షారశ్రేష్ఠ- పలాశ- బీజస్నేహ- సమిద్వర- వాతపోత- వమీవృక్ష- సువృత-బ్రహ్మవిక్షుక- కృష్ణవృంత- క్రిమిఘ్న-త్రివృత- సమిదుత్తమ- యీ ౧౬ న్నుమోదుగుపేళ్లు.

## మోదుగుగుణము.

శ్లో॥ కింశుకఃకటుతిక్తోష్ణఃప్లీహశ్లేష్మసమీరజిత్ । గ్రహణీగుల్మ
శూలఘ్నోరజోదోషనివారణః॥ ❋

తా॥ మోదుగు కారముగను, చేదుగుగను, ఉష్ణముగనునుండు. మరి
యునిదిప్లీహము, శ్లేష్మము, వాతము, గ్రహణి, గుల్మము, శూల, కుసుమరోగ
ములిటినినివర్తింపంజేయు.

గద్య॥ ఇతిశ్రీమద్ధన్వంతరీయ్యేనిఘంటౌ నానాద్రవ్యపర్యాయశబ్దగుణ
ప్రకాశికాయామాదిఃపంచమోవర్గః.

---

శ్రీ ర స్తు.

శ్రీమద్ధన్వంతరయేనమః.

# ధన్వంతరినిఘంటువు.

## సువర్ణాద్యనుక్రమణిక.

శ్లో॥ సువర్ణరౌప్యతామ్రాణిత్రపురీతిశ్చసీసకం । కాంస్యంలో
హంకృష్ణలోహంబహువర్ణాగిరిర్ధరా । శుభ్రాభ్రగంధ
కాశ్చైవరసలోహస్తథైవచ । గ్రహదోషప్రశమనంవ
ర్ణాయుర్బలవర్ధనం ॥ తైలంసర్పిర్దధిపయఃక్షౌద్రంశుక్తం
చకాంజికం । సురాచమజ్జికాచైవ జలంచపరికీర్తితం।
పానాయచాభిషేకాయ నశ్యాయాలోడనాయచ । భే
షజానాంప్రయోజ్యంస్యాత్ యథాయోగంయథావిధి।
రక్తశాలీశంబరశ్చ శ్వేతశాలీయవాస్తథా। గోధూమాః
కోద్రవామాషాఃఅవిసఃంధాస్తథాఢకాః। పురుషస్త్రీ
వపుర్వాణీవాతపిత్తకఫాస్తథా।అస్థిమాంసంవసారక్తం
శుక్లంమజ్జాతథారసః । ఇమానిసప్తధాతూనిజ్ఞాతవ్యా
నిభిషగ్వరైః । హస్త్యశ్వోష్ట్రఖరాశ్చైవశృంగిణోవ్యా
ఘ్రకేసరీ । వరాహోమృగఇత్యేషాంమాంసంయోజ్యం
చబృంహణం। శ్వమూషకబిడాలానాం సృగాలకపిబర్హి
ణాం। ద్విరేభశుకయోశ్చైవశారికాచక్రవాసయోః।హం
సకుక్కుటకాకానాంకోకిలోలూకభోగినాం।బకాదీనాం
చవిణ్మూత్రమాంసత్వగ్రోమశోణితైః । ధూపందద్యాజ్జ్వ
రార్తేభ్యఉన్మత్తేభ్యోవిశేషతః।అపస్మారాదిభూతేభ్యోగ్ర
హార్తేభ్యస్తథైవచ। యోగానేతాన్ ప్రయుంజీతపురుషో
నిత్యమాత్మవాన్। ప్రాప్నుయాదాయురారోగ్యంబలంవ
ర్ణంనసంశయః।సువర్ణాదిరయంవర్గష్షష్ఠశ్చపరికీర్తితః॥ ❋

టీక॥ సువర్ణ- బంగారు, రౌప్య- వెండి, తామ్ర- రాగి, త్రపు- తగరము, రీతి- ఇత్తడి, రాజరీతి- బంగారుయిత్తడి, సీసకం- సీసము, కాంస్య-కంచు, లోహం- ఉక్కు, కృష్ణలోహం- ఇనుము, బహువర్ణ- ఇసుక, గిరి- పర్వతము, ధరా- భూమి, శుభ్రా- చవటినేల, అభ్రి- అభ్రకము, గంధక- గంధకము, రసలోహ- పాదరసము, తైలం- నూనె, సర్పిః- నెయ్యి, దధి-పెరుగు పయః- పాలు, క్షౌద్రం- తేనె, శుక్తం- ఆమ్లవిశేషము, కాంజికం- కలి, సురా-మద్యము, మజ్జికా - మజ్జిగ, జల- ఉదకము, రక్తశాలీ- ఎఱ్ఱరాజనాలు, శంబర- నల్లరాజనాలు, శ్వేతశాలీ- తెల్లరాజనాలు, యవా- యవలు, గోధూమా-గోధుమలు, కోద్రవా - ఆళ్లు, మాషా - మినుములు, అవిస్కంధా- పెసలు, ఆఢకా-కందులు, పురుష-పురుషుడు, స్త్రీ-ఆడది, వపుః-శరీరము, వాణి-సరస్వతి-వాత-వాతము, పిత్త-పిత్తము, కఫ-శ్లేష్మము, అస్థి-ఎముక, మాంస-మాంసము, వసా-మాంసములోనిక్రొవ్వు, రక్త-రక్తము, శుక్ల-శుక్లము, మజ్జా-ఎముకలోనిక్రొవ్వు, రస-రసధాతువు-హస్తి- ఏనుగు, అశ్వ-గుఱ్ఱము, ఉష్ట్రీ-ఒంటెపిట్ట, ఖరా-గాడిదె, శృంగి- కొమ్ములుగలజంతువులు, వ్యాఘ్రీ-పులి, కేసరి-సింహము, వరాహ-పంది, మృగ-జింక, శ్వ-కుక్క, మూషక-ఎలుక, బిడాలా-పిల్లి, సృగాల-నక్క- కపి-కోతి, బర్హిణ-నెమలి, ద్విరేఫ-తుమ్మెద, శుక-చిలుక, శారికా-గోరువంకపక్షి, చక్రవాక-చక్రవాకపక్షి, హంస-హంస, కుక్కుట-కోడి, కాకానాం-కాకి, కోకిల-కోకిల, ఉలూక-గుడ్లగూబ, భోగి-పాము, బక-కొంగ.



## *సువర్ణాదివర్గప్రారంభః.*

### బంగారు.

శ్లో॥ సువర్ణంకనకంరుక్మంశాతకుంభంచకాంచనం। జాంబూనదంజాతరూపంహిరణ్యంహేమహాటకం॥ చామీకరంచారురత్నంతపనీయంచపీతకం । శ్రీకేతనంభూషణార్హంచారురూపంచతత్స్మృతం । గర్భమష్టాపదంస్వర్ణంకల్యాణంచారుపుష్పకం । గాంగేయంకర్బురంప్రోక్తంమహారజితమేవచ॥ *

టీక॥ సువర్ణ- కనక- రుక్మ- శాతకుంభ - కాంచన- జాంబూనద- జాతరూప- హిరణ్య- హేమహాటక- చామీకర- చారురత్న - తపనీయ- పీతక-శ్రీకేతన- భూషణార్హ- చారురూప- గర్భ-అష్టాపద- స్వర్ణ- కల్యాణ- చారుపుష్పక- గాంగేయ - కర్బుర- మహారజిత యీ ౨౫ స్నబంగారుపేళ్లు,

### బంగారుగుణము.

శ్లో॥ సువర్ణంశీతలంవృష్యంబల్యంగురురసాయనమ్। కాన్తికారంవిషోన్మాదత్రిదోషజ్వరశోషజిత్। కషాయంతిక్తమధురంసువర్ణంగురులేఖనమ్॥ *

తా॥ బంగారుశీతలముగను, వీర్యవృద్ధికరముగను, బలకరముగను, గురువుగను, ఆయురారోగ్యములవృద్ధి జేయునదిగనుండు. కాంతినిచ్చును. విషము, ఉన్మాదము, త్రిదోషములు, జ్వరము, శోషవీనినిబోగొట్టును. వగరుగను, చేదుగను, మధురముగను, గురుత్వముగను, లేఖనకారిగనునుండు.

### వెండి.

శ్లో॥ రౌప్యంసౌధంసితంతారంరజతంత్రపురూపకం। శుభంస్థూలంవసుశ్రేష్ఠంరుచిరంశ్వేతకంమనం॥ చంద్రహాసంచంద్రవపుఃచంద్రభూతిర్మహాశుభం॥ *

టీక॥ రౌప్య- సౌధ - సిత - తార-రజత- త్రపురూపక- శుభ- స్థూల-వసుశ్రేష్ఠ- రుచిర- శ్వేతక- మన- చంద్రహాస - చంద్రవపుః- చంద్రభూతి-మహాశుభ- యీ ౧౬ స్నవెండిపేళ్లు.

## సీసము.

శ్లో॥ సీసకంనాగమురగంభుజంగంకృష్ణకంవిదుః । యవనేష్టం
విశిష్టంచయోగీష్టంభజపిష్టకం। బ్రహ్మదారుమలంప్రోక్తం
తథాచపరిపిష్టికం । ధాతోర్విశోధనంవంగంమృదుచాపి
ప్రకీర్తితం॥ *

టీక॥ సీసక- నాగ- ఉరగ- భుజంగ- కృష్ణక- యవనేష్ట- విశిష్ట - యోగీష్ట- భజపిష్టక- బ్రహ్మదారుమల - పరిపిష్టక- ధాతోర్విశోధన- వంగి- మృదు- యీ ౧౪న్ను సీసము పేళ్లు-

## సీసపుగుణము.

శ్లో॥ సీసకంప్రోక్తమత్యుష్ణంతిక్తంవాతకఫాపహం । ప్రమే
హాబహుమూత్రఘ్నందీపనంచాగ్నిమాంద్యజిత్॥ *

తా॥ సీసముఅత్యుష్ణముగను, చేదుగనునుండు. మరియునిదివాతము, కఫము, ప్రమేహము, బహుమూత్రము, అగ్నిమాంద్యము వీటినినివర్తింపంజేయుటయేగాకఅగ్నిదీపమునుసగాగలుగంజేయు,

## కంచు.

శ్లో॥ కాంస్యంలోహంనిజంఘోషంప్రకాశ్యంకంసకంబలం। అ
నాలోహంపట్టలోహంపంచలోహంచనీలికా । ఘోష
పుష్పంచపరితంవైద్యవిద్భిరుదాహృతం॥ *

టీక॥ కాంస్య- లోహ- నిజ- ఘోష- ప్రకాశ్య- కంసక- బల- అనాలోహ- పట్టలోహ- పంచలోహ- నీలికా- ఘోషపుష్ప- పరిత- యీ ౧౩న్ను కంచుపేళ్లు.

## కంచుగుణము.

శ్లో॥ కాంస్యంగురూష్ణంచక్షుష్యంకఫపిత్తహరంసరమ్ । రూ
క్షంకషాయంరుచ్యంచలఘుదీపనపాచనం॥ *

తా॥ కంచుగురువుగను, ఉష్ణముగను, నేత్రహితకారిగను, వేగముకలదిగను, రూక్షగను, వగరుగను, రుచిగను, లఘువుగనునుండు. మరియునిది కఫము, పిత్తము, వీటినిబోగొట్టుటయేగాక అగ్నిదీపనము, పాచనమువీట్లను సగాగలుగంజేయు.



## ఉక్కు.

శ్లో॥ అశ్మలోహంఘనంపిండంతీక్ష్ణంపారశవంమతం । అయః
కృష్ణాయసంవీరంచర్మరంకృష్ణలోహకం॥ *

టీక॥ అశ్మలోహ- ఘన- పిండ- తీక్ష్ణ- పారశవ- అయః- కృష్ణాయస- వీర- చర్మర- కృష్ణలోహక- యీ ౧౦న్ని ఉక్కుపేళ్లు.

## ఉక్కుగుణము.

శ్లో॥ కృష్ణాయసంకటుతీక్ష్ణంకఫపాండు వినాశనం। కాసశ్వాస
హరంబల్యండ్ర ధాయుర్దేహవర్ధనం । పిత్తంచస్వాయథుం
హన్తిగుల్మశూలానిలాపహం॥ *

తా॥ ఉక్కుకారముగను, తీక్ష్ణముగను, బలకరముగను, ఆయుర్వృద్ధికరముగను, దేహపుష్టికరముగనునుండు. మరియునిదికఫము, పాండువు, కాసము, శ్వాసము, పిత్తము, వాపు, గుల్మము, శూల, వాతమువీటినినివర్తింపంజేయు.

## ఇనుము.

శ్లో॥ లోహంశస్త్రింఘనంపిండంకుష్ఠపారిప్లవంతథా।నారసిం
హాబలతీక్ష్ణంభీమరంకృష్ణలోహకం॥ *

టీక॥ లోహ- శస్త్రి- ఘన- పిండ- కుష్ఠపారిప్లవ - నారసింహ- బల- తీక్ష్ణ- భీమర- కృష్ణలోహక- యీ౧౦న్ని ఇనుముపేళ్లు.

## ఇనపగుణము.

శ్లో॥ తీక్ష్ణంవిపాకమధురంతువరామ్లసారం। తిక్తంచదాహశ
మనంజఠరాగ్నికృత్స్యాత్ । శోఫార్శప్లీహజ్వరకామల
శోణితఘ్నం। మోజస్కరంస్థి రవయస్కరణంచవృష్యం॥

తా॥ ఇనుము పరిపాకమువలన మధురముగను, వగరుగను, పుల్లగను చేదుగనునుండు. మరియునిది దాహము, శోఫ, అర్శస్సు, ప్లీహము, జ్వరము, కామిల, రక్తదోషము వీటినినివర్తింపంజేయుటయేగాక అగ్నిదీపనము, బలము, వయస్థైర్యము, ధాతుపుష్టి వీటినిసగాగలుగంజేయు.

### ఇసుక.

శ్లో॥ వాలుకాసికతాశీతాలోహమాతాఽమ్రరోహిణీ । నానా
ధాతుమయీచైవబహువర్ణాతథైవచ॥ ❊

టీక॥ వాలుకా-సికతా - శీతా-లోహమాతా - ఆమ్రరోహిణీ- నానాధాతుమయా - బహువర్ణా యీ ౭ న్ను యిసుకపేళ్లు.

### ఇసుకగుణము.

శ్లో॥ సికతాశీతళంకుర్యాత్తప్తోరఃక్షతవాతజిత్॥ ❊

తా॥ ఇసుక శీతలముగనుండు. దీనిని వెచ్చజేసి కాపడమిచ్చిన రొమ్మునొప్పి, వాతము, ఇవినివర్తించు.

### పర్వతము.

శ్లో॥ పర్వతశ్శిఖరశ్శృంగీగోత్రశ్శైలోగిరిర్నగః । ధరోఽద్రిరచల
శ్శ్రీమాన్అశ్మాగ్రావాశిలోచ్చయః॥ ❊

టీక॥ పర్వత-శిఖర - శృంగీ-గోత్ర - శైల-గిరి-నగ - ధర-అద్రి - అచల-శ్రీమత్-అశ్మన్-గ్రావన్-శిలోచ్చయ యీ ౧౪ న్ను పర్వతముపేళ్లు.

### పర్వతపుగుణము.

శ్లో॥ పర్వతారోహణంకుర్యాత్కాయసిద్ధిన్త్రిదోషజిత్। జప
సిద్ధికరంపుణ్యంవ్రతచర్యాఫలప్రదం॥ ❊

తా॥ పర్వత వాసముచేసిన కాయసిద్ధి, జపసిద్ధి, పుణ్యము, వ్రతఫలము, ఇవి గలుగుటయేగాక త్రిదోషములు నివర్తించు.

### భూమి.

శ్లో॥ శంబరీమేదినీకాంతాభూతమాతావసుంధరా । గౌఃపృ
థ్వీధరణీభూమిర్ధరిత్రీక్షితిరేవచ । ఉర్వరావిపులానం
తాధాత్రీవసుమతీధరా । ప్రతిష్ఠామహీమాతాచచతు
రంతాచలక్షమా॥ ❊

టీక॥ శంబరీ-మేదినీ - కాంతా-భూతమాతా - వసుంధరా - గౌః-పృథ్వీ-ధరణీ - భూమి-ధరిత్రీ - క్షితి-ఉర్వరా - విపులా-అనంతా - ధాత్రీ-వసుమతీ-ధరా - ప్రతిష్ఠా-మహి - మాతా- చతురంతా - అచలక్షమా యీ ౨౨ న్ను భూమిపేళ్లు.



### భూమిగుణము.

శ్లో॥ శంబరీసర్వసస్యాఢ్యాఫలితావృక్షజాతయః । శయనంజ్వ
రరక్తఘ్నంపాణిపాదాగ్నినాశనం॥ ❊

తా॥ భూమి సమస్తఓషధులు, వృక్షములు వీటిని ఫలింపంజేయు. మరియు దీనిపైన శయనించిన జ్వరము, రక్తదోషము, అరిచేతులు, అరికాళ్లు వీటియందలిమంట ఇవినివర్తించు.

### చవటినేల.

శ్లో॥ శ్వేతాశ్వేతనికాశుభ్రాధవళాపాండరాసితా । పాకశు
క్లాతథాధాతురూషరఃక్షితిదూషణః॥ ❊

టీక॥ శ్వేతా-శ్వేతనికా - శుభ్రా-ధవళా- పాండరాసితా-పాకశుక్లా ధాతు-ఊషర - క్షితిదూషణ యీ ౧౦ న్ని చవటినేలపేళ్లు.

### చవటినేలగుణము.

శ్లో॥ ఊషరస్సర్వసస్యానాంనాశకఃపిత్తకృత్పరం । కుష్ఠగుల్మ
హరశ్చైవస్వయథుజ్జ్వరపాండునుత్॥ ❊

తా॥ చవటిమన్ను సమస్తపైరులు, కుష్టము, గుల్మము, వాపు, జ్వరము, పాండువు వీటిని నశింపంజేయు. మరియునిది పిత్తమును గలుగంజేయు.

### అభ్రికము.

శ్లో॥ అభ్రికంస్వచ్ఛమాకాశంపటలంవరపీతకం। నిర్మలంపర్వ
తోద్భూతంతథాపర్వతసంభవం॥ ❊

టీక॥ అభ్రిక-స్వచ్ఛ - ఆకాశ-పటల - వరపీతక-నిర్మల - పర్వతోద్భూత-పర్వతసంభవ యీ ౮ న్ని అభ్రికముపేళ్లు.

### అభ్రికగుణము.

శ్లో॥ అభ్రంగురుహిమంబల్యంకుష్ఠమేహాతిదోషనుత్॥ ❊

తా॥ అభ్రికము గురువుగను, శీతలముగను, బలకారిగనునుండు. మరియు కుష్టువు, మేహము, త్రిదోషములు వీనినిబోగొట్టును.

## గంధకము.

శ్లో॥ గంధస్సౌగన్ధికో లేఖీగన్ధాశ్మా గంధపీతకః । లేలీతకో బలి
వసా వైగన్ధో గన్ధకో బలిః॥ ❊

టీక॥ గంధ-సౌగంధిక - లేఖీ-గంధాశ్మా - గంధపీతక-లేలీతక - బలి వసా-వైగంధ - గంధక-బలి యీ ౧౦ న్ని గంధకము పేళ్లు.

## గంధకపుగుణము.

శ్లో॥ గంధకః కటుకః పాకే వీర్యోష్ణః పిత్తలస్సరః । హన్తి కుష్ఠ
క్షయప్లీహకఫవాతాన్ రసాయనః॥ ❊

తా॥ గంధకము పాకమువలన కారముగను, ఉష్ణవీర్యముగలదిగను, బలకరముగను వేగముకలదిగనునుండు, పిత్తమును జేసును. మరియునిది కుష్టువు, క్షయము, ప్లీహము, కఫము, వాతము, వీటినిబోగొట్టును.

## పాదరసము.

శ్లో॥ పారదం రుద్రరేతశ్చ రసలోహం మహారసః। రసశ్రేష్ఠంచ
లంసూతం పారదియ్యం రసోత్తమం। హరబీజం హరశ్శూ
లీరసేంద్రో భవజో రసః । త్రిలోచనః ప్రభుశ్శాంతో జీ
వాత్మా సూతకో ఘనః॥ ❊

టీక॥ పారద- రుద్రరేత- రసలోహ- మహారస- రసశ్రేష్ఠ- చల-సూత- పారదియ్య- రసోత్తమ- హరబీజ- హర - శూలీ- రసేంద్ర- భవజ- రస- త్రిలోచన- ప్రభు- శాంత- జీవాత్మ- సూతక- ఘన- యీ ౨౧ న్ని పాదరసముపేళ్లు.

## పాదరసగుణము.

శ్లో॥ పారదం క్రిమికుష్ఠఘ్నం చక్షుష్యంచ రసాయనం। జరాభీతి
ప్రహరణం గ్రహభూతనివారణమ్॥ ❊

తా॥ పాదరసము బలకరముగను, నేత్రములకు హితకరముగనునుండు. మరియునిది క్రిమిరోగము, కుష్టువు, ముసలితనము, గ్రహపీడ, భూతబాధ వీటిని నివర్తింపంజేయు.

---



## సువర్ణాద్యవాంతరతైలాదివర్గప్రారంభః.

## నూనె.

శ్లో॥ తైలం స్నేహోత్తమం ఖ్యాతం తిలజం తిలసంభవం। అభ్యం
జనం పాపహరం వపుర్మర్దనకం స్మృతం॥ ❊

టీక॥ తైల- స్నేహోత్తమ- తిలజ- తిలసంభవ- అభ్యంజన-పాపహర- వపుర్మర్దనక- యీ ౭ న్ను నూనెపేళ్లు.

## నూనెగుణము.

శ్లో॥ తైలం తిలోద్భవం స్వాదుతిక్తోష్ణం కఫవాతజిత్ । కండూ
కుష్ఠహరం బల్యం వపుస్స్నిగ్ధత్వక్కృత్పరం। క్రిమిదోషప్రశమ
నం శుక్లకృన్మేహనాశనం॥ ❊

తా॥ మంచినూనె రుచికరముగను, చేదుగను, ఉష్ణముగను, బలకరముగనునుండు. మరియునిది కఫము, వాతము, దురద, కుష్టువు, క్రిమిరోగము, మేహము వీటిని నశింపంజేయుటయే గాక శరీరమునకు నునుపు, వీర్యవృద్ధి వీటిని సగా గలుగంజేయు.

## నెయ్యి.

శ్లో॥ ఘృతమాజ్యం హవిస్సర్పిః పవిత్రం నవనీతజం । అమృతంచా
భిఘారంచ జీవనీయంచ కీర్తితం॥ ❊

టీక॥ ఘృత- ఆజ్య- హవిః- సర్పిః- పవిత్ర- నవనీతజ - అమృత- అభిఘార- జీవనీయ- యీ ౯ న్ని నెయ్యి పేళ్లు.

## నెయ్యిగుణము.

శ్లో॥ ఘృతం త్రిదోషశమనం మేహాపస్మారతాపజిత్। విషగ్రహా
దిభూతఘ్నం బలవర్ణకరం పరం॥ ❊

తా॥ నెయ్యి త్రిదోషములు, మేహము, అపస్మారము, తాపము, విషము, గ్రహపీడ, భూతబాధ వీటిని నివర్తింపంజేయుటయే గాక బలము, దేహకాంతి వీటిని సగాగలుగంజేయు.

## పెరుగు.

శ్లో॥ దధి క్షీరవికారంచ మాంగల్యం క్షీరపిండకం । నవనీతాంశు
కాంపిల్యం క్షీరసంభవమేవచ॥ ❊

టీక॥ దధి-క్షీరపికార- మాంగల్య- క్షీరపిండక - నవనీతాంశు- కాంపిల్య-క్షీరసంభవ- యీ ౭ న్నుపెరుగుపేళ్లు.

పెరుగుగుణము.

శ్లో॥దధిస్యాచ్ఛీతలంచోష్ణశమనంరక్తపైత్యజిత్ । వపుర్వృద్ధి
కరంవృష్యంప్రమేహంకామిలాంజయేత్॥ ❋

తా॥ పెరుగుశీతలముగనుండు. మరియునిదిఉష్ణము, రక్తపైత్యము, ప్రమేహము, కామిలవీటిని నివర్తింపంజేయుటయేగాకశరీరపుష్టి, వీర్యవృద్ధివీటిని సగాగలుగంజేయు.

పెరుగుమీదినీళ్లు.

శ్లో॥ దధ్నస్తూపరియత్తోయంతన్మస్తుపరికీర్తితం॥ ❋

టీక॥ పెరుగుమీదినీళ్లుమస్తుఅనిజెప్పఁబడు.

పెరుగుమీదినీళ్లగుణము.

శ్లో॥ మస్తూష్ణందీపనంచైవవాతశ్లేష్మహరంలఘు। ఆనాహశూ
లవిధ్వంసీపిత్తస్యజనకంమతం॥ తథాభ్రమిహరంప్రోక్తం
చక్షుష్యంశీతలప్రదం । జ్వరరక్తామయంహంతితృష్ణాదా
హవినాశనం॥ ❋

తా॥ పెరుగుమీదినీళ్లశీతలముగనుండు. మరియునిదివాతము, శ్లేష్మము, మలమూత్రబంధము, శూల, భ్రమ, జ్వరము, రక్తదోషము, దప్పి, తాపము వీటినినివర్తింపంజేయుటయేగాకఅగ్నిదీప్తి, పైత్యము, నేత్రములకుచలవ వీటిని సగాగలుగింజేయు.

మీగడ.

శ్లో॥ యత్తుదధ్యుపరిస్నిగ్ధంతన్మండమభిధీయతే॥ ❋

టీక॥ పెరుగుమీది జిగటగనుండుభాగము మండమనంబడు. మండమనగా పెరుగుమీదిమీగడ.

మీగడగుణము.

శ్లో॥ స్నిగ్ధంసాంతానికంబల్యంరక్తపిత్తప్రశాంతికృత్। స్వాదు
పాకేనరుచ్యంచవిజ్ఞేయంతర్పణంగురు॥ ❋



తా॥ పెరుగుమీదిమీగడరక్తదోషము, పిత్తము, వీటిని నివర్తింపంజేయుటయేగాకసంతానకరముగను, బలకరముగను, తృప్తికరముగను, గురువుగనునుండు.

తక్రము.

శ్లో॥ మధితంగోరసోగోళంద్రవమమ్లంవిలోడితం। శ్వేతందండా
హతంసాంద్రంకాలసేయముదస్వితం॥ ❋

టీక॥ మధిత- గోరస- గోళ- ద్రవ- అమ్ల- విలోడిత- శ్వేత- దండాహత- సాంద్ర- కాలసేయ- ఉదస్విత- యీ ౧౧ న్నుచల్లపేళ్లు.

తక్రభేదములు.

శ్లో॥ తక్రంచతుర్విధంజ్ఞేయంఘోళంమధితమేవచ । ఉదశ్విత్తక్ర
మిత్యేవంకథితానియథాక్రమమ్ । సరసంనిర్జలంఘోలం-
మధితంరసవర్జితం । సమోదకంశ్వేతమథముదశ్విత్వర్ధ
వారికం । పాదోదకంభవేత్తక్రమర్ధాంభోన్యేవభాషిరే॥

తా॥ ఘోళము, మధితము, ఉదశ్విత్తు, తక్రము ఇటులచల్లనాలుగువిధములు. వాటిలోనీరుగలుపకుండాచిలికినచల్లఘోళమనంబడు. పెరుగుకుసమముగనీళ్లుపోసిచిలికినమజ్జిగమధితమనంబడు "మధితంజలవర్జితం" అనువాక్యముప్రకారమునీళ్లుగలుపకుండచిలికిన మజ్జిగమధితమని కొందరువచించెదరు. పెరుగుకుఅరపడినీళ్లుబోసిచిలికినమజ్జిగఉదశ్విత్తనబడును. పెరుగుకునాలవపాలునీళ్లుబోసిచిలికినమజ్జిగతక్రమనంబడు. అర్థభాగమునీళ్లుబోసిచిలికినమజ్జిగనేతక్రమనిమరికొందరువచించెదరు. "మధితమిళితఘోలంషాడబంకాలశేయంకరమథితముదశ్విత్తక్రదండాహతేచ । అతిమిళితమితీహప్రాయశఃప్రాహురాగ్యాదశవిధమరుచిఘ్నంతక్రమంబ్వంశభేదాత్" అనువాక్యముప్రకారము జలాంశభేదముచేమథితము, మిళితము, ఘోళము, షాడబము, కాలశేయము, కరమథితము, ఉదశ్విత్తు, తక్రము, దండాహతము, అతిమిళితము, ఇటులచల్లపదివిధములనికొందరువచించెదరు.

తక్రగుణము.

శ్లో॥ తక్రంగ్రాహికషాయామ్లంమధురందీపనంలఘు । వీర్యో
ష్ణంబలదంరూక్షం ప్రీణనంవాతనాశనం । హంతిశోథగర

ఛర్దిప్రసేకవిషమజ్వరాన్ । పాండుమేదోగ్రహణ్యర్శో
మూత్రగ్రహభగందరాన్ । మేహంగుల్మమతీసారంశూ
లప్లీహకఫక్రిమీన్ । శ్విత్రకోష్ఠకఫవ్యాపి కుష్ఠతృష్ణోద
రాపచీః॥ ❋

తా॥ మజ్జిగమలబద్ధకారిగను, వగరుగను, పుల్లగను, తియ్యగను, చు
లకనగను, రూక్షముగను దీపనకారిగను, ఉష్ణవీర్యముగలదిగను, బలకరముగ
ను, తృప్తికరముగనునుండు. మరియునిదివాతము, వాపు, విషము, వాంతి, నోట
నీరూరుట, విషమజ్వరము, పాండువు, మేదోరోగము, గ్రహణి, అర్శస్సు, మూ
త్రబంధము, భగందరము, మేహము, గుల్మము, అతిసారము, శూల, ప్లీహ
ము, కఫము, క్రిములు, శ్విత్రము, కోష్ఠరోగము, కఫము, వ్యాపించేకుష్ఠము,
దప్పి, ఉదరరోగము, అపచివీటినినశింపంజేయు.

పాలు.

శ్లో॥ క్షీరందుగ్ధంపయస్స్వాదురసాయనవరంస్మృతం । సౌ
మ్యంప్రస్రవణంస్తన్యంవారిసాత్మ్యంచజీవితం । ధవళం
ఫేనిలంశీతంమంగళ్యంశిశువర్ధనం॥ ❋

టీక॥ క్షీర- దుగ్ధ- పయః- స్వాదు - రసాయనవర- సౌమ్య- ప్రస్రవ
ణ- స్తన్య- వారిసాత్మ్య- జీవిత- ధవళ - ఫేనిల- శీత - మంగళ్య- శిశువర్ధన-
యీ ౧౫ న్నుపాలుపేళ్లు.

పాలుగుణము.

శ్లో॥ దుగ్ధమత్యంతమధురంబలమేధాగ్నివర్ధనం । కార్శ్యఘ్నం
బృంహణంవృష్యంహస్తపాదాంగదాహజిత్॥ ❋

తా॥ పాలుమిక్కిలిమధురముగను, గురువుగను, వీర్యవృద్ధికరముగను
నుండు. మరియునిది కృశత్వము, అరిచేతులుఅరికాళ్లు వీటియందలిమంటవీటి
నినివర్తింపంజేయుటయేగాక బలము, సూక్ష్మబుద్ధి, అగ్నిదీపనము వీటినిసగా
గలుగంజేయు.

వెన్న.

శ్లో॥ ఉద్ధృతంతన్నవాద్దధ్నోనవనీతంనవోద్ధృతం॥ ❋



టీక॥ నూతనముగుపెరుగునుచిలికిపుత్తబడినద్రవ్యమునవనీతమనియు, న
వోద్ధృతమనియుజెప్పంబడు. ఇదియేవెన్నయనంబడు.

వెన్నగుణము.

శ్లో॥ నవనీతంతుదుగ్ధోత్థంకషాయంమధురంహిమం । కఫపిత్త
హరంగ్రాహివృష్యంవైనేత్రరోగహృత్॥ ❋

తా॥ వెన్నవగరుగను, మధురముగను, శీతలముగను, మలబద్ధకరము
గను, వీర్యవృద్ధికరముగనునుండు. మరియునిదికఫము, పిత్తము, నేత్రరోగ
ము వీటినినివర్తింపంజేయు.

తేనె.

శ్లో॥ మధుపుష్పాసవః పుష్పరసోమాక్షికమీరితమ్॥ ❋

టీక॥ మధు- పుష్పాసవ- పుష్పరస- మాక్షిక- యీ ౪ న్నుతేనెపేళ్లు.

తేనెభేదములు.

శ్లో॥ మాక్షికంపైత్తికం క్షౌద్రంభ్రామరం మధువిస్తరాత్ ।
మాక్షికంతైలసంకాశంపైత్తికంఘృతసన్నిభం । క్షౌద్రం
కపిలవర్ణంస్యాత్భ్రామరంస్ఫటికోపమమ్॥ ❋

టీక॥ మాక్షికం-పైత్తికం, క్షౌద్రం- భ్రామరం - అనితేనెనాలుగువిధము
లుగనుండు. మాక్షికమను తేనెతైలమువలెను, పైత్తికమను తేనెనెయ్యివలెను,
క్షౌద్రమను తేనెకపిలవర్ణముగను. భ్రామరమను తేనెస్ఫటికమువలెనునుండు.

తేనెసామాన్యగుణము.

శ్లో॥ మధుశీతంలఘుస్వాదురూక్షంగ్రాహివిలేఖనమ్ । చక్షుష్యం
దీపనంస్వర్యంవ్రణశోధనరోపణమ్ । వర్ణ్యంమేధాకరం
వృష్యంవిశదంరోచనంజయేత్ । కుష్ఠార్శఃకాసపిత్తాస్రక్
కఫమేహక్లమక్రిమీన్ । మదతృష్ణావమిశ్వాసహిక్కాతీ
సారహృద్గ్రహాన్ । దాహక్షతక్షయాంస్తంతుయోగవా
హ్యల్పవాతలం॥ ❋

తా॥ తేనె శీతలముగను, చులకనగను, తీపుగను, రూక్షముగను,మలబద్ధకారిగనునుండు. లేఖనము, నేత్రములకుహితము వీటిని జేసును. దీపనకారిగను, స్వరమునకుహితకారిగనునుండు. వ్రణములనుమాన్పును. శరీరకాంతిని గలుగంజేయు. బుద్ధి, శుక్రము వీటినివృద్ధిజేయును. శోధనకారి. రుచినిచ్చును మరియుకుష్ఠము, అర్శస్సు, కాసము, పిత్తరక్తము, కఫము, మేహము, బడలిక, క్రిములు, మదము, దప్పి, వాంతి, శ్వాసము, ఎక్కిళ్లు, అతిసారము, రొమ్ముపట్టుకొనుట, తాపము, గాయము, క్షయము, రక్తదోషము, వీటినిహరించును. మరియునిది స్వల్పముగ వాతమును జేసును.

మాక్షికాదిమధుగుణము.

శ్లో॥ మాక్షీకంమధుషుశ్రేష్ఠంనేత్రామయహరంలఘు। పైత్తికం
మధురూక్షోష్ణంపిత్తదాహాస్రవాతకృత్ । క్షౌద్రంమా
క్షికమప్యేవవిశేషాన్మేహనాశనమ్ । భ్రామరంరక్తపిత్త
ఘ్నంమూత్రజాడ్యకరంగురు॥ ❋

తా॥ మాక్షికమనుతేనె, తేనెలకన్నిటికి శ్రేష్ఠమైనదీ. నేత్రరోగమును హరించును. చులకనగనుండు. పైత్తికమనుతేనెరూక్షముగను, ఉష్ణముగనునుండు. మరియుపిత్తము, తాపము, రక్తదోషము, వాతముపీటిని గలుగంజేయు. క్షౌద్రమనుతేనె,మాక్షికమనుతేనె గుణముగలదైయుండును. విశేషముగ మేహరోగమునుబోగొట్టును. భ్రామరమనుతేనె,రక్తపిత్తమునుహరించును. మూత్రరోగమునుగలుగజేయును. గురుత్వముగలదిగనుండు.

క్రొత్తపాతతేనెగుణము.

శ్లో॥ నవీనంమధ్వభిష్యందిస్నిగ్ధంశ్లేష్మహరంసరం। పురాణంగ్రా
హితద్రూక్షంమేదోఘ్నమతిలేఖనం॥ ❋

తా॥ క్రొత్తతేనెమలమును విసర్జింపజేసును. జిగటుగనుండును. శ్లేష్మమునుహరించును. శరీరమునందతి వేగముగవ్యాపించును. పాతతేనెమలమును గట్టిపరచును. రూక్షముగను, లేఖనకారిగనునుండు. మరియు మేదస్సునుహరించును.

వర్జనీయమైనతేనె.

శ్లో॥ విషాదిదుష్టపుష్పేభ్యః సవిషామాక్షికాదయః । మధుచి
న్వంతితస్మాత్తత్స్వభావాత్సవిషంస్మృతం।తస్మాదగ్న్యాత

పాత్తప్తంతద్యుక్తంహన్తిమానవం। ఉష్ణేకాలేచదేశేచ
ద్రవ్యైరుష్ణైశ్చయోజితం । నిరూహేఘర్దనేతజ్జైస్తదు
క్తంననివార్యతే। తస్మాత్పాకమలభ్యైవతయోస్తద్వినివర్త
తే। ఆమామయేజలేనాపితద్ధ్రవేనవిరుధ్యతే॥ ❋

తా॥ విషముతోగూడియుండుతేనెటీగలువిషాదులచేదుష్టమైననానావిధపుష్పములనుండి తేనెనుచేర్చుటవలనస్వభావముగ తేనెవిషముతోగూడియుండును. కావున సూర్యకిరణములచేతనుఅగ్నిచేతనుతప్తమైన తేనెనుపానముజేసినవిషమువలెనేమనుజునిజంపును. ఉష్ణదేశమునందును ఎండకాలమునందును, వైద్యశాస్త్రములోజెప్పియుండు ద్రవ్యములతోజేర్చి కాచబడినతేనెను నిరూహవస్తి ఘర్దనక్రియపీటియందుపయోగపరచవచ్చును.

తేనెతెట్టు.

శ్లో॥ మదనంమధుజంసిక్థంమధూచ్ఛిష్టంమధూలితం॥ ❋

టీక॥ మదన- మధుజ- సిక్థ- మధూచ్ఛిష్ట-మధూలిత- యీ ౫ న్ను తేనెతెట్టుపేళ్లు.

తేనెతెట్టుగుణము.

శ్లో॥ మదనంమృదుసంస్నిగ్ధంభూతఘ్నం వ్రణరోపణం। భగ్న
సంధానకృద్వాతకుష్ఠవీసర్పరక్తజిత్॥ ❋

తా॥ తేనెతెట్టుమృదువుగను, జిగటుగనునుండు. విరిగిననెముకలనుకటిగజేర్చును. మరియుభూతబాధ, వ్రణము, వాతము, కుష్టువు, విసర్పిరోగము, రక్తదోషమువీనినిబోగొట్టును.

ఆమ్లవిశేషము.

శ్లో॥ శుక్తంసహస్రభేదంచరసామ్లంచుక్రమేవచ।వివిధాభిషుతం
చండంభేదనంచామ్లమేవచ॥ ❋

టీక॥ శుక్త- సహస్రభేద- రసామ్ల- చుక్ర- వివిధాభిషుత- చండ- భేదన- ఆమ్ల- యీ ౮ న్ని ఆమ్లవిశేషముపేళ్లు. (అనగామంటికుండమొదలైనవాటియందున తేనె, బెల్లము,కలియీమూడును గూర్చి ధాన్యరాశియందునమూడురాత్రులుంచబడినపులుసు.)

## ఆమ్లవిశేషగుణము.

శ్లో॥ శుక్తంలఘూష్ణంస్యాద్భేదీశీతళంరక్తపిత్తనుత్ । పాండు
రోగహరంశ్లేష్మహరంకటువిపాకతః । మేదోఘ్నంమూ
త్రళంతీక్ష్ణందీపనంజరణంరసం॥ ❊

తా॥ ఆమ్లవిశేషములఘువుగను, ఉష్ణముగను, విరేచనకారిగను,శీతలముగను, పాకమువలనకారముగను, తీక్ష్ణముగను, రుచికరముగనునుండు. మరియునిదిరక్తపిత్తము, పాండురోగము, శ్లేష్మము, మేదోవృద్ధి, మూత్రబద్ధము, వీనినిబోగొట్టుటయేగాకఅగ్నిదీపనము, జీర్ణమువీటినిసగా గలుగంజేయు.

## కలి.

శ్లో॥ శుక్లసారతథాశుక్లందహానీయంచసారణం । కాంజికంచై
వసౌవీరంకుల్మాషాభిప్లుతంతథా । అవంతీసోమధాన్యా
మ్లంఆరనాళంమహారసః॥ ❊

టీక॥ శుక్లసార- శుక్ల-దహానీయ- సారణ- కాంజిక - సౌవీర-కుల్మాషాభిప్లుత- అవంతీ- సోమధాన్యామ్ల- ఆరనాళ-మహారస-యీ ౧౧ న్నుకలిపేళ్లు.

## కలిగుణము.

శ్లో॥ కాంజికంభేదితీక్ష్ణోష్ణంకఫమారుతనాశనం । అరుచిశ్రమ
దాహఘ్నంమస్తకభ్రమినాశనం॥ ❊

తా॥ కలివిరేచనకారిగను, తీక్ష్ణముగను, ఉష్ణముగనునుండు. మరియునిది కఫము, వాతము, అరుచి, శ్రమ- తాపము, తలదిరుగుట వీటినినశింపంజేయు.

## మద్యము.

శ్లో॥ మద్యంహాలాసురాశుండామదిరావరుణాత్మజా।సురాగం
ధోత్తమాకల్యాదేవసృష్టాచవారుణీ॥ ❊

టీక॥ మద్య- హాలా- సురా- శుండా - మదిరా- వరుణాత్మజా- సురా-గంధోత్తమా- కల్యా- దేవసృష్టా- వారుణీ - యీ ౧౧ న్నుమద్యముపేళ్లు.



## మద్యగుణము.

శ్లో॥ మద్యంపిత్తకరంప్రాయస్సరంరోచనదీపనం । విదాహి
సృష్టవిణ్మూత్రంతీక్ష్ణంవాతకఫాపహం । విధినాన్నయు
తంపీతంతస్మాదమృతసన్నిభం । అన్యథాకురుతేరోగా
నతిపీతంవిషోపహం॥ ❊

తా॥ మద్యము మిగులపిత్తకారిగను, శరీరమునవేగముగ వ్యాపించునదిగను, రుచిగను, దీపనకారిగను, తీక్ష్ణముగనునుండు. తాపముజేసును. మలమూత్రముల విసర్జింపజేసును, మరియునిది వాతము, కఫము, వీటినిబోగొట్టును. అన్నముభుజించునపుడు ప్రమాణానుగుణముగ పానముజేసిన అమృతమువలె దేహమునకు హితముజేసును. ప్రమాణాతీతముగ పానముజేసినవిషమువలె బరిణమించి యనేకరోగములబుట్టించును.

## మజ్జిగ.

శ్లో॥ మజ్జికాశిఖరిణ్యుక్తారసాలాసురభిస్తథా । ఉల్లేఖనిషధా
రమ్యాచాతుర్జారంతుసంయుతా॥ ❊

టీక॥ మజ్జికా-శిఖరిణ్యో - రసాలా-సురభి - ఉల్లేఖనిషధ-రమ్య - చాతుర్జార-సంయుతాయీ ౮ న్ని మజ్జిగపేళ్లు.

## మజ్జిగగుణము.

శ్లో॥ రసస్తుబలదఃపథ్యంప్రసోహర్షణంతథా॥ ❊

తా॥ మజ్జిగ ఆరురసములుగలదిగను, బలకరముగను,పథ్యకారిగను, సంతోషకరముగనునుండు,

## ఉదకము.

శ్లో॥ పానీయమాపఃకీలాలంనీరంకంసలిలంజలం । అమృతంజీవ
నంతోయంవార్యంభఉదకంపయః। మేఘపుష్పంఘనరసం
నీరకంభువనంవనం॥ ❊

టీక॥ పానీయ-ఆపః - కీలాల-నీరక- సలిల-జల-అమృత - జీవన-తోయ-వారి-అంభః - ఉదక-పయః - మేఘపుష్ప- ఘనరస - నీరక-భువన -వన-యీ ౧౮ న్ని ఉదకముపేళ్లు.

### ఉదకగుణము.

శ్లో॥ పానీయ్యంబృంహణంసౌమ్యంరసంజీవనముచ్యతే । గురు
స్వభావతోయుక్తంసర్వరోగేషుచెవ్యతే॥ ❊

తా॥ ఉదకము వృద్ధికరముగను, శాంతముగను, రుచికరముగను, ప్రాణాధారముగను, గురువుగనునుండు. ఇది సమస్తరోగములకుపయుక్తముగనుండు.

### ఎఱ్ఱరాజనాలు.

శ్లో॥ రక్తశాలీమహాశాలీగంధప్రసవశాలినీ । బృందారకష్షష్టి
కశ్చశాలినీసురభిశాలినీ॥ ❊

టీక॥ రక్తశాలీ- మహాశాలీ - గంధప్రసవశాలినీ- బృందారక-షష్టిక-శాలినీ-సురభిశాలినీ యీ ౭ న్ను యెఱ్ఱరాజనాలపేళ్లు.

### ఎఱ్ఱరాజనాలగుణము.

శ్లో॥ రక్తశాలిర్వరస్తేషాంబల్యోవర్ణ్యస్త్రిదోషజిత్ । చక్షు
ష్యోమూత్రలస్స్వర్యశ్శుక్రలస్తృడ్జ్వరాపహః।విషవ్రణ
హారఃకించిత్తస్మాదల్పగుణాఃపరే॥ ❊

తా॥ ధాన్యములలో ఎఱ్ఱరాజనాలు శ్రేష్ఠమైనవి. బలము శరీరవర్ణము వీటినిగలుగంజేయు. త్రిదోషములహరించును నేత్రహితకారి మూత్రమునువృద్ధిజేయును సర్వమునకుహితమైనది శుక్రమునువృద్ధిజేసును దప్పి జ్వరమువీటిని పోకడచునువిషమునుహరించును వ్రణమునుమాన్పును తక్కినసంబాధాన్యములు ఎఱ్ఱధాన్యముకంటెస్వల్పముగునగుణముగలవి.

### నల్లరాజనాలు.

శ్లో॥ శమ్బరఃకృష్ణశాలీచహ్రాసోహృత్కంఠపవచ । కృష్ణాపదీ
గౌరవశ్చవిహాయోవివిధఃస్మృతః॥ ❊

టీక॥ శంబర-కృష్ణశాలీ - హ్రాస-హృత్కంఠ- కృష్ణాపదీ-గౌరవ-విహాయ-వివిధ - యీ ౮ న్ని నల్లరాజనాలపేళ్లు.

తా॥ ఇదికొంచముతక్కువగ ఎఱ్ఱరాజనాలగుణము కలదైయుండును.



### తెల్లరాజనాలు.

శ్లో॥ శ్వేతశాలీమహాశాలీసాచోక్తాపర్ణశాలికా । ఖరశూక
స్తథాప్రోక్తోనవశూకశ్చపాలవః । పౌష్టికస్తుమహాశ్వే
తాకృష్ణవ్రీహిస్తతోనవ॥ ❊

టీక॥ శ్వేతశాలీ-మహాశాలీ - పర్ణశాలికా-ఖరశూక - నవశూక- పాలవ-పౌష్టిక - మహాశ్వేత-అకృష్ణవ్రీహి - యీ ౯ న్ని తెల్లరాజనాలపేళ్లు.

తా॥ ఇదియును గూడకొంచముతక్కువగ ఎఱ్ఱరాజనాలగుణముకలదైయుండును.

### యవలు.

శ్లో॥ యవకశ్చైవపాకశ్చరక్తసారముఖస్తథా।వ్రజువాసనకశ్చై
వమునిభక్షుఃప్రబోధకః । వర్ణకస్సికతాసారోజలజశ్చ
క్రసారకః । అక్షితశ్చయవశ్చైవయవనాచప్రకీర్తితా॥

టీక॥ యవక-పాక - రక్తసారముఖ - వ్రజవాసనక-మునిభక్షు-ప్రబోధక-వర్ణక - సికతాసార-జలజ - చక్రసారక-అక్షిత-యవ-యవనా యీ ౧౩ న్ను యవలపేళ్లు.

### యవలగుణము.

శ్లో॥ యవఃకషాయోమధురశ్శీతపిత్తకఫాస్రజిత్। వ్రణేషుతిల
వత్పథ్యోరూక్షో మేధాగ్నివర్ధనః। లేఖనోబద్ధనిస్యందఃస్వ
ర్యోమేహతృషాపహః। బహువాతమలస్థైర్యవర్ణకారీసపి
చ్ఛిలః।అస్మాదతియవఃకించిద్గుణైర్న్యూనతరఃస్మృతః॥ ❊

తా॥ యవలువగరుగ మధురముగ శీతలముగనుండును. పిత్తముకఫమురక్తదోషము వీటినిహరించును. వ్రణరోగములయందు నువ్వులవలెనేపథ్యకారి రూక్షజేసును. బుద్ధిఅగ్నిదీపనము వీటినివృద్ధిజేయును. లేఖనకారి. మలమును బంధించును. స్వరమునకుహితకారి. మేహముదప్పి వీటినిపోకడచును. వాతముమలవృద్ధిస్థైర్యము దేహవర్ణము వీటినిగలుగజేయు. జిగటుగనుండును. అతియవలుయవలకంటెనికృష్టమైనవి.

గోధుమలు.

శ్లో॥ గోధూమోయమళశ్చైవబహుళోమ్లేచ్ఛభోజనః । దృఢ
కాంతికరోగౌరశ్చక్రికాకీర్తిసంవృతః॥ ❋

టీక॥ గోధూమ-యమళ-బహుళ-మ్లేచ్ఛభోజన-దృఢకాంతికర-గౌర-చక్రికా-కీర్తిసంవృత-యీ౮న్ని గోధుమలపేళ్లు.

గోధుమలగుణము.

శ్లో॥ వృష్యస్స్నిగ్ధోగురుశ్శీతోబృంహణోవాతపైత్యజిత్। దృఢ
కాన్తికరంబల్యంమూత్రదోషహరంపరం॥ ❋

తా॥ గోధుమలు, ధాతుపుష్టికరముగను, జిగటుగను, గురువుగను, శీతళముగను, శరీరవృద్ధికరముగను, బలకరముగనునుండు. మరియునిది వాతము పైత్యము, మూత్రదోషము వీటినినివర్తింపంజేయు.

ఆళ్లు.

శ్లో॥ కోద్రవఃకోరదూషశ్చమదనాదోనిరూత్షుకః । ప్రియఙ్గు
కశ్చకస్సారఃపీతతండులసారకః॥ ❋

టీక॥ కోద్రవ-కోరదూష-మదనాద-నిరూత్షుక-ప్రియంగుక-చక-సార-పీతతండులసారక యీ౮న్ని ఆరికపేళ్లు.

ఆళ్లగుణము.

శ్లో॥ కోద్రవఃశ్వాసవాతఘ్నోదీపనోలఘుమూత్రజిత్॥ ❋

తా॥ ఆళ్లు చలువగనుండు. మరియునిది, శ్వాస, వాతము, మూత్రరోగము, వీటినినివర్తింపంజేయుటయేగాక అగ్నిదీప్తినిసగా గలుగంజేయు.

మినుములు.

శ్లో॥ మధురామసురాసూపధాన్యోమాషస్తుమాషకః । హరే
ణుర్వసతీకాలఃకరాళశ్చారుముద్గకః॥ ❋

టీక॥ మధురా-మసురా-సూపధాన్య-మాష-మాషక-హరేణు-వసతీ-కాల-కరాళ-చారుముద్గక-యీ౧౦న్నిమినుములపేళ్లు.



మినుములగుణము.

శ్లో॥ మాషస్స్నిగ్ధోథ వేశ్లేష్మవాతకృద్గురుశీతళః। శుక్లవృద్ధిక
రోన్నృణాంపుష్టికృత్ క్షయనాశనః॥ ❋

తా॥ మినుములుజిగటగను, గురుత్వముగను, శీతలముగనునుండు. మరియునిదిశ్లేష్మము, వాతము, శుక్లవృద్ధి, శరీరపుష్టి వీటినిగలుగంజేయు. మరియునిది క్షయరోగమును నివర్తింపంజేయు.

పెసలు.

శ్లో॥ అవిస్కంధఃకృష్ణముద్గోహరిమందస్సుగంధకః । వసన్తచ
ణకోర్వారుకరాళస్త్రిపుటాత్మకః॥ ❋

టీక॥ అవిస్కంధ-కృష్ణముద్గ-హరిమంద-సుగంధక-వసంత-చణక-ఉర్వారు-కరాళ-త్రిపుటాత్మక-యీ౯న్నిపెసలపేళ్లు.

పెసలగుణము.

శ్లో॥ ముద్గఃకషాయోమధురఃపిత్తదాహాతిసారజిత్। ప్రమేహ
శమనోవృష్యోరక్తపైత్యానిలాపహః॥ ❋

తా॥ పెసలువగరుగను, మధురముగనునుండు. మరియునిదిపిత్తము, తాపము, అతిసారము, ప్రమేహము, రక్తపైత్యము, వాతము వీటినినివర్తింపంజేయుటయేగాకవీర్యవృద్ధినిసగాగలుగంజేయు.

కందులు.

శ్లో॥ కరమర్దస్తామ్రపర్ణోకాలవృంతఃకరీరకః । ఆఢకీతువరీచైవ
రక్తధాన్యోత్తమస్తథా॥ ❋

టీక॥ కరమర్ద-తామ్రపర్ణ-కాలవృంత-కరీరక-ఆఢకీ-తువరీ-రక్తధాన్యోత్తమ-యీ౭న్నికందులపేళ్లు.

కందులగుణము.

శ్లో॥ ఆఢకీకఫపిత్తఘ్నీగ్రహణీకృచ్ఛ్రనాశినీ । సమీరవ్రణదో
షఘ్నీబహుమూత్రహరాపరం॥ ❋

తా॥ కండులుకఫము, పిత్తము, గ్రహణి, మూత్రకృచ్ఛ్రము, వాతము, వ్రణములు, బహుమూత్రము వీటినినశింపజేయు.

పురుషుడు.

శ్లో॥ మనుష్యఃపురుషశ్చైవశతాయుర్నరఏవచ।కాంతోమర్త్యః
పుమాన్కర్తాదీర్ఘప్రేషీచమానవః॥ *

టీక॥ మనుష్య- పురుష- శతాయుః- నర-కాంత మర్త్య- పుమాన్-కర్తా- దీర్ఘప్రేషీ- మానవ- యీ ౧౦ న్నిపురుషునిపేళ్లు-

ఆడది.

శ్లో॥ స్త్రీయోషిద్వనితాయోషావాశితావామలోచనా।ప్రతీప
దర్శినీశ్యామాకాంతాచైవాంగనాబలా। కోపినీకామినీభీ
రుస్సుందరీచవధూస్తథా। మహిళాలలనాగౌరీప్రోక్తాసీ
మంతినీతిచ॥ ప్రమదాయువతీచైవహ్యేకవాసాశ్చవర్ణినీ।
నారీరామావరారోహాసాచోక్తావరకామినీ। కృతాభి
షేకామహిషీభోగిన్యఇతరాస్తృతాః।అవ్యక్తస్తనికాగౌ
రీఈషద్వ్యక్తాతువర్ణినీ। స్తనభారోన్నతాశ్యామాఏ
కవాసాః ప్రసూతికా॥ *

టీక॥ స్త్రీ-యోషిత్- వనితా- యోషా- వాశితా- వామలోచనా-ప్రతీపదర్శినీ- శ్యామా- కాంతా- అంగనా- అబలా- కోపినీ- కామినీ- భీరు-సుందరీ- వధూ-మహిళా- లలనా - గౌరీ- సీమంతినీ- ప్రమదా - యువతీ - ఏకవాసాః- వర్ణినీ- నారీ- రామా - వరారోహా - వరకామినీ- యీ ౨౭ న్ని స్త్రీలకుపేళ్లు. పట్టాభిషిక్తురాలైన రాజస్త్రీకి మహిషియనియు, యితరరాజస్త్రీలకు భోగినియనియు, వ్యక్తముగాని స్తనములుగల స్త్రీకి గౌరియనియు, మొలకరించిన స్తనములుగల స్త్రీకి వర్ణినియనియు,గొప్ప స్తనములుగల స్త్రీకి శ్యామయనియు, ప్రసవించిన స్త్రీకి ఏకవాసయనియు నామములు వెలసిల్లు.

శరీరము.

శ్లో॥ శరీరంశకటందేహంపురంకాయంకళేబరం। వపుశ్చావ
యవస్థానంఆత్మాస్యాద్విగ్రహస్తథా॥ *



టీక॥ శరీర-శకట- దేహ- పుర- కాయ- కళేబర- వపుః- అవయవస్థాన- ఆత్మా- విగ్రహ- యీ ౧౦ న్నిశరీరముపేళ్లు.

సరస్వతి.

శ్లో॥ బ్రాహ్మీసరస్వతీవాణీవాగ్దేవీవచనంతథా।వర్ణినీభారతీభా
షారసనావాగ్విభామినీ॥ *

టీక॥ బ్రాహ్మీ- సరస్వతీ- వాణీ- వాగ్దేవీ- వచన - వర్ణినీ- భారతీ- భాషా- రసనా- వాక్- విభామినీ- యీ ౧౧ న్నుసరస్వతిపేళ్లు.

వాతము.

శ్లో॥ వాయుఃప్రభంజనఃకర్తామారుతః శ్వసనోనిలః। సమీర
ణోమారుతశ్చపవనశ్చసదాగతిః॥ *

టీక॥ వాయు- ప్రభంజన - కర్తా- మారుత-శ్వసన- అనిల- సమీరణ- మారుత- పవన- సదాగతి- యీ౧౦ న్నివాతముపేళ్లు.

పిత్తము.

శ్లో॥ పిత్తంతేజోమయంతిక్తంశిఖివైశ్వానరోనలః। జ్వరకర్తా
తృషాకర్తాహ్యర్కశ్చైవప్రకీర్తితః॥ *

టీక॥ పిత్త. తేజోమయ- తిక్త- శిఖీ- వైశ్వానర- అనల- జ్వరకర్తా- తృషాకర్తా- అర్క- యీ ౯ న్ని పిత్తముపేళ్లు.

శ్లేష్మము.

శ్లో॥ శ్లేష్మాకఫశ్శివశ్శీతోబలమాంసకరస్తథా। అనిలశ్శ్వాస
యోనిశ్చనిద్రాజనితకస్తథా॥ *

టీక॥ శ్లేష్మా-కఫ - శివ-శీత - బలమాంసకర- అనిల- శ్వాసయోని- నిద్రాజనితక యీ ౮ న్ని శ్లేష్మముపేళ్లు.

త్రిదోషము.

శ్లో॥ త్రిదోషసంభవోమోహస్సంకరోమిశ్రఏవచ। సన్నిపా
తోమతిభ్రంశఃసన్న్యాసోనష్టసంజ్ఞకః॥ *

టీక॥ త్రిదోషసంభవ - మోహ-సంకర - మిశ్ర- సన్నిపాత - మతిభ్రంశ-సన్న్యాస-నష్టసంజ్ఞక యీ ౯ న్ని త్రిదోషములపేళ్లు.

## అస్థి.

శ్లో॥ అస్థికుల్యంసుసంఘాతంశల్యంస్యాద్దేహధారణం। సపిత్తం
కీకసంశంఖంసర్వమేదస్సముద్భవం॥ ❋

టీక॥ అస్థి-కుల్య - సుసంఘాత-శల్య - దేహధారణ- సపిత్త - కీకస-శంఖ-సర్వమేదస్సముద్భవ యీ ౯ న్ని అస్థిపేళ్లు.

## మాంసము.

శ్లో॥ ఆమిషంలోభనంమాంసంరసంశోణితసంభవం। తరసం
పిశితంచైవక్రవ్యంరాత్రుసభోజనం॥ ❋

టీక॥ ఆమిష-లోభన - మాంస-రస - శోణితసంభవ-తరస - పిశిత-క్రవ్య-రాత్రుసభోజన యీ ౯ న్ని మాంసము పేళ్లు.

## మాంసములోనిక్రొవ్వు.

శ్లో॥ వసాంవరాపీవరాచమేదోమాంససముద్భవా। సర్వస్నే
హప్రధానాచవపాచాస్థిమాత్రుకా॥ ❋

టీక॥ వసా-వరా - పీవరా-మేదః - మాంససముద్భవా - సర్వస్నేహప్రధానా-వపా - అస్థిమాతృకా యీ ౮ న్ని మాంసములోనిక్రొవ్వుపేళ్లు.

## రక్తము.

శ్లో॥ రక్తంశోణితమస్రంస్యాదసృగ్లోహితమేవచ। రుధిరంచా
మిషకరంప్రాణదంరససంభవం॥ ❋

టీక॥ రక్త-శోణిత - అస్ర-అసృక్ - లోహిత - రుధిర - ఆమిషకర-ప్రాణద-రససంభవ యీ ౯ న్ని రక్తము పేళ్లు.

## శుక్లము.

శ్లో॥ శుక్లంతేజోవపుఃపుంస్త్వంపౌరుషంహర్షసంభవం। మదో
ద్రేకకరంభీమంబీజవీర్యేంద్రియాణిచ॥ ❋

టీక॥ శుక్ల-తేజః - వపుః-పుంస్త్వ - పౌరుష-హర్షసంభవ - మదోద్రేకకర-భీమ - బీజ-వీర్య-ఇంద్రియ-యీ ౧౧ న్ని శుక్లము పేళ్లు.



## ఎముకలోనిక్రొవ్వు.

శ్లో॥ అస్థిసారశ్చమజ్జాచతథాతేజోస్థిసంభవం॥ ❋

టీక॥ అస్థిసార-మజ్జా - తేజ-అస్థిసంభవ- యీ ౪ న్ను మజ్జాఅనగా ఎముకలోనిక్రొవ్వుపేళ్లు.

## రసధాతువు.

శ్లో॥ సన్నిపాతప్రదంపథ్యంషడ్రసోంహ్యన్నసంభవః॥ ❋

టీక॥ సన్నిపాతప్రద-పథ్య - షడ్రస-అన్నసంభవ యీ ౪ న్ను రసధాతువుపేళ్లు.

## ఏనుగు.

శ్లో॥ హస్తీద్విపోగజోనాగఇభశ్చద్విరదఃకరీ। వారణఃకుంజ
రోదన్తీమాతంగష్షష్టిహాయనః॥ దంతావళోగజశ్చైవప
ద్మీస్తంభేరమోమతః। సపేటకలభః ప్రోక్తఃకుంభీచకథి
తోబుధైః॥ ❋

టీక॥ హస్తి- ద్విప- గజ- నాగ- ఇభ- ద్విరద- కరీ - వారణ- కుంజర-దంతీ- మాతంగ- షష్టిహాయన- దంతావళ - గజ- పద్మీ- స్తంభేరమ- కలభ-కుంభీ- యీ ౧౮ న్ని ఏనుగుపేళ్లు.

## ఏనుగగుణము.

శ్లో॥ కుంజరారోహణంకుర్యాత్త్రిదోషశమనంపరం। దుగ్ధంప్ర
మేహశమనం కుష్ఠగుల్మహరంపరం॥ ❋

తా॥ ఏనుగనుయెక్కి సవారిచేసిన త్రిదోషములు శమించు.దీనిపాలు ప్రమేహము, కుష్ఠువు, గుల్మము వీటిని నివర్తింపజేయు.

## గుఱ్ఱము.

శ్లో॥ ఘోంటాశ్వస్తురగో వాజీహరిర్హంసస్తురంగమః। శాలి
హోత్రోజవీసప్తిస్తురంగస్సైంధవోహయః॥ ❋

టీక॥ ఘోంటా- అశ్వ- తురగ- వాజీ-హరి- హంస- తురంగమ-శాలిహోత్ర- జవీ- సప్తి- తురంగ-సైంధవ- హయ- యీ ౧౩ న్ని గుఱ్ఱముపేళ్లు.

గుఱ్ఱపుగుణము.

శ్లో॥ అశ్వారోహణమాత్రంతుమూత్రకృచ్ఛ్రంవినాశయేత్।త్రి
దోషశమనంబల్యంతద్దుగ్ధంభ్రమనాశకం॥ ❋

తా॥ అశ్వారోహణము మూత్రకృచ్ఛ్రమును నశింపంజేయు. దీనిపాలు త్రిదోషములు, చిత్తభ్రమ, వీటినినివర్తింపంజేయుటయేగాక శరీరమునకు బలమును సగాగలుగంజేయు.

లొట్టిపిట.

శ్లో॥ ఉష్ట్రీక్రమేళకోధూమ్రఃకరభోదీర్ఘమార్గగః।ద్వికకుచ్ఛం
కునాసశ్చదీర్ఘగ్రీవోథధూమ్రకః॥ ❋

టీక॥ ఉష్ట్రి- క్రమేళక- ధూమ్ర-కరభ- దీర్ఘమార్గక- ద్వికకుత్- శంకునాస- దీర్ఘగ్రీవ- ధూమ్రక- యీ౯న్ని లొట్టిపిటపేళ్లు.

లొట్టిపిటపాలగుణము.

శ్లో॥ ప్రమేళదుగ్ధం. శీతఘ్నమర్శః క్రిమ్యుదరాపహం । గ్రహ
భూతప్రశమనంనష్టేంద్రియకరంపరం॥ ❋

తా॥ లొట్టిపిటయొక్కపాలు శీతలము, అర్శస్సు, క్రిమిరోగము, మహోదరము,గ్రహపీడ-భూతబాధ వీటినినివర్తింపంజేయుటయేగాక వీర్యక్షీణత్వమునుబోగొట్టి ధాతుపుష్టినిగలుగంజేయు.

గాడిదె.

శ్లో॥ గర్దభశ్శంకుకర్ణశ్చబాలేయరాసభఃఖరః । భారవాహీ
భూరిగమోధూసరోరేణుభూషితః॥ ❋

టీక॥ గర్దభ- శంకుకర్ణ- బాలేయ- రాసభ- ఖర- భారవాహి-భూరిగమ- ధూసర- రేణుభూషిత- యీ౯న్ని గాడిదెపేళ్లు.

గాడిదెపాలగుణము.

శ్లో॥ ఖరదుగ్ధంభ్రమహరంకాయసిద్ధికరంపరం। కామిలామూ
త్రకృచ్ఛ్రఘ్నంతథాచోష్ణాతిశీతళం॥ ❋

తా॥ గాడిదెయొక్కపాలు ఉష్ణముగను, అతిశీతలముగనునుండును.మరియునిదిభ్రమను, శరీరస్థైర్యము, కామిల,మూత్రకృచ్ఛ్రమువీటినిబోగొట్టును.



మేక.

శ్లో॥ ఛాగలోబర్బరశ్ఛాగఃచలపాదస్తుబస్తకః। బోళకశ్చైడకో
జాచలంబకర్ణస్తథైవచ॥ ❋

టీక॥ ఛాగల- బర్బర- ఛాగ- చలపాద- బస్తక- బోళక- ఏడక- అజా- లంబకర్ణ- యీ౯న్ని మేకపేళ్లు.

మేకమాంసగుణము.

శ్లో॥ అజామాంసంగురుస్నిగ్ధంశ్వాసకాసానిలాపహం । ప్రద
రంహంతిశోషంచపిత్తఘ్నంకఫదోషజిత్॥ ❋

తా॥ మేకమాంసముగురువుగను, జిగటుగనునుండును. మరియునిది శ్వాసము, కాసము, వాతము, ప్రదరరోగము, శోష, పిత్తము, కఫమువీటినినివర్తింపంజేయు.

గొఱ్ఱె.

శ్లో॥ తగరుర్మేండమేషౌచహ్యురభ్రిఉరణస్తథా । అవిలోమ
స్తథోర్ణాయురేడకఃవృష్ణిఏవచ॥ ❋

టీక॥ తగరు- మేంఢ- మేష- ఉరభ్రి- ఉరణ- అవిలోమ- ఊర్ణాయు- ఏడక-వృష్ణి- యీ౯న్ని గొఱ్ఱెపేళ్లు.

గొఱ్ఱెమాంసగుణము.

శ్లో॥ తగరోర్మధురంమాంసంశీతవీర్యంత్రిదోషజిత్। ప్రతిశ్యా
యజ్వరహారంగురుకాంతిప్రదంనృణామ్॥ ❋

తా॥ గొఱ్ఱెమాంసముమధురముగను, శీతవీర్యముగలదిగను, గురువుగనునుండును. మరియునిది త్రిదోషములు, పీనస,జ్వరము, వీటినినివర్తింపంజేయుటయేగాకశరీరకాంతినిగలుగంజేయు.

ఎనుబోతు.

శ్లో॥ మహిషశ్శకునశ్శృంగశ్యామఃకృష్ణోఘనాఘనః । విషాణీ
కురుషోదంశిపీనస్కంధోరజస్వలః॥ ❋

టీక॥ మహిష- శకున- శృంగి- శ్యామ- కృష్ణ- ఘనాఘన- విషాణీ- కురుష- దంశి- పీనస్కంధ- రజస్వల- యీ౧౧న్ను ఎనుబోతుపేళ్లు.

ఎనుబోతుగుణము.

శ్లో॥ మహిషః సలిలప్రీతిస్స్వశక్తిర్భారవాహకః॥ ❋

తా॥ ఎనుబోతు ఉదకప్రీతి గలదిగను, స్వశక్తిగలదిగను, బరువును మోయునదిగనునుండు.

ఆంబోతు.

శ్లో॥ అనడ్వాంస్తుబలీవర్దఃకకుద్మాన్వృషభోవృషః। ఉక్షాచసౌ
రభేయశ్చగోపతిశ్శంకరప్రియః॥ ❋

టీక॥ అనడ్వాక్- బలీవర్ద- కకుద్మాక్- వృషభ- వృష- ఉక్షా- సౌరభేయ- గోపతి- శంకరప్రియ- యీ ౯ న్ని ఆంబోతుపేళ్లు.

ఆంబోతుగుణము.

శ్లో॥ ప్రాతర్దర్శిచవృషభంకల్యాణంచఫలప్రదం । ఐశ్వర్యంల
భతేనిత్యంశరేకరశ్యానువాహనం॥ ❋

తా॥ ఆంబోతును ప్రాతఃకాలమున దర్శించిన ఫలమునిచ్చు సుఖము, ఐశ్వర్యము ఇవిసిద్ధించు.

ఆవు.

శ్లో॥ తస్యపుత్రీభానుమతీ గౌరత్రసురభిర్వసు । మాహేయీబ
హుళాధేనుస్సౌరభేయీచనందినీ॥ ❋

టీక॥ భానుమతీ- గౌః- సురభి- వసు- మాహేయీ- బహుళా- ధేను- సౌరభేయీ-నందినీ- యీ ౯ న్ని ఆవుపేళ్లు.

అడవిఆవుమాంసగుణము.

శ్లో॥ గవయస్యతుమాంసంతువృష్యంబల్యంరుచిప్రదం। ధాతు
వృద్ధికరంచైవమునిభిఃపరికీర్తితం॥ ❋

తా॥ అడవిఆవుమాంసము వృష్యము, బలము, రుచి, ధాతువృద్ధివీటిని గలుగంజేయు.

పులి.

శ్లో॥ వ్యాఘ్రఃపంచనఖోవ్యాళశ్శార్దూలశ్చగుహాశయః । పుండ
రీకస్తీక్ష్ణదంష్ట్రిస్తరస్వీఘోరదర్శనః॥ ❋



టీక॥ వ్యాఘ్ర- పంచనఖ- వ్యాళ - శార్దూల - గుహాశయ- పుండరీక- తీక్ష్ణదంష్ట్రి- తరస్వీ- ఘోరదర్శన- యీ ౯ న్నిపులిపేళ్లు.

పులిచర్మగుణము.

శ్లో॥ సుఖాసనంవ్యాఘ్రచర్మభిక్షుప్రీతికరంతథా । తన్నఖోగ్ర
హదోషఘ్నస్తథాయుర్దేహవర్ధనః॥ ❋

తా॥ పులిచర్మముసుఖమైన ఆసనమైనదిగను, సన్యాసులకు ప్రీతికరముగనునుండు. దానిగోళ్లు గ్రహదోషములను పోగొట్టుటయేగాక ఆయుస్సు, శరీరము వీటివృద్ధినిగలుగంజేయు.

సింహము.

శ్లో॥ సింహఃపంచాననోదృప్తక్రవ్యాదశ్చనఖీహరిః । కేసరీమృ
గరాజశ్చవిక్రాంతశ్వేతపింగళః॥ ❋

టీక॥ సింహ- పంచానన- దృప్త - క్రవ్యాద- నఖీ- హరి- కేసరీ- మృగరాజ- విక్రాంత- శ్వేతపింగళ- యీ ౧౦ న్నిసింహముపేళ్లు.

సింహచర్మగుణము.

శ్లో॥ హరిచర్మకృతోధూపః కాససన్యాసవాతజిత్ । కుష్ఠకం
డూవ్రణస్ఫోటగళదద్రువినాశనః॥ ❋

తా॥ సింహచర్మముతో ధూపము వేసిన కాసము, సన్యాసరోగము, వాతము, కుష్ఠువు, దురద-వ్రణములు, దద్దులు, గళరోగము,దద్రురోగము ఇవి నివర్తించు.

పంది.

శ్లో॥ సూకరోవక్త్రదంష్ట్రశ్చవరాహోరోమశఃకిటిః।దంష్ట్రీ
దంష్ట్రాయుధఃక్రోడోవీరస్కంధోబహుప్రజః । స్తబ్ధరో
మాతథాకోలోఘృష్టిః పోత్రీకిరిస్మృతః।సఏవకథితోఘో
ణీపృథువారాహనామతః॥ ❋

టీక॥ సూకర- వక్త్రదంష్ట్ర- వరాహ - రోమశ- కిటి- దంష్ట్రి- దంష్ట్రాయుధ- క్రోడ- వీరస్కంధ- బహుప్రజ- స్తబ్ధరోమా- కోల- ఘృష్టి- పోత్రీ- కిరి- ఘోణీ- పృథువారాహ- యీ ౧౭ న్నుపందిపేళ్లు.

## పందిమాంసగుణము.

శ్లో॥ కిటిమాంసంవాతకరం బలవర్ణకరంపరం। తద్ధూమోజ్వర
భూతఘ్నోదుష్టవ్రణహారఃపరం॥ ❊

తా॥ పందిమాంసము, వాతము, బలము, కాంతివీటినిగలుగంజేయు. మాంసపుధూపము జ్వరము, భూతభాధ, దుష్టవ్రణములు వీటినినివర్తింపంజేయు.

## జింక.

శ్లో॥ మృగోధహరిణోన్యంకుః సారంగః పృషతోరురుః । ఏణ
శ్శబలపృష్ఠశ్చపిశంగశ్చారులోచనః॥ ❊

టీక॥ మృగ- హారిణ - న్యంకు - సారంగ- పృషత రురు- ఏణ- శబల పృష్ఠ- పిశంగ- చారులోచన- యీ ౧౦ న్ని జింకపేళ్లు.

## జింకమాంసగుణము.

శ్లో॥ న్యజురూస్స్వాద్వుర్లఘుర్బల్యోవృష్యోదోషత్రయాపహాః॥

తా॥ జింకమాంసము మధురముగను చులకనగను, బలకరముగను,వీర్యపుష్టికరముగనునుండు.మరియునిది త్రిదోషములనుబోగొట్టును.

## కుక్క.

శ్లో॥ కుకుర్రరః సారమేయశ్చభీషణః శునకస్తథాః । భూస
రోభషకశ్వాస్స్యాదలర్కోరాత్రిజాగరః। కౌలేయోమృ
గదంశశ్చవాంతాదఃసుముఖస్తథా।సూకరారిఃకృతజ్ఞశ్చ
మృగయాకుశలస్తథా॥ ❊

టీక॥ కుక్కుర- సారమేయ - భీషణ- శునక - భూసర- భషక- శ్వా- అలర్క- రాత్రిజాగర- కౌలేయ- మృగదంశ- వాంతాద - సుముఖ- సూకరారి- కృతజ్ఞ- మృగయాకుశల- యీ ౧౬ న్నుకుక్కపేళ్లు.

## కుక్కమాంసగుణము.

శ్లో॥ పాకేచోష్ణంశ్వానమాంసంవాతనాశకరంమతం॥ ❊

తా॥ కుక్కమాంసముపాకమువలన ఉష్ణవీర్యముగలదిగనుండుటయేగాక వాతనాశకరమైయుండు.



## ఎలుక.

శ్లో॥ మూషకఃకర్షకఃపింగఉందురుశ్చాఖురేవచ॥ ❊

టీక॥ మూషక- కర్షక - పింగ- ఉందురు - ఆఖు- యీ ౫ న్ను ఎలుకపేళ్లు.

## ఎలుకమాంసగుణము.

శ్లో॥ మూషికామాంసకటుకాకఫఘ్నీపిత్తనాశినీ॥ ❊

తా॥ ఎలుకమాంసముకారముగనుండు. మరియునిది కఫము, పిత్తము వీటిని బోగొట్టును.

## పిల్లి.

శ్లో॥ బిడాలోవిషదంష్ట్రిశ్చమూషికారిర్బిడాలకః।పృషదంశశ్చ
మార్జాలోమాయావీదీప్తలోచనః॥ ❊

టీక॥ బిడాల- విషదంష్ట్రి- మూషికారి- బిడాలక - పృషదంశ - మార్జాల- మాయావీ- దీప్తలోచన- యీ ౮ న్ని పిల్లిపేళ్లు.

## పిల్లిచర్మగుణము.

శ్లో॥ మార్జాలచర్మజోధూపోగ్రహఘ్నోభూతనాశనః। జ్వర
దోషహరఃకుష్ఠకండూదద్రువినాశనః॥ ❊

తా॥ పిల్లిచర్మముచేవేయబడిన ధూపము,గ్రహపీడ, భూతబాధ, జ్వరదోషము, కుష్టువు, దురద, దద్రురోగము వీటిని నశింపంజేయు.

## పునుగుపిల్లి.

శ్లో॥ చిత్రరేఖాకరీఘూర్ణీమార్జాలీగంధమార్జనీ । సుగంధగా
త్రావసనాకస్తూరీరోమశాల్యపి। సుగంధపూతవృషణీబి
డాలీకాండచాలినీ॥ ❊

టీక॥ చిత్రరేఖాకరీ- ఘూర్ణీ - మార్జాలీ - గంధమార్జనీ - సుగంధగాత్రా- వసనా- కస్తూరీ- రోమశాలీ- సుగంధపూతవృషణీ- బిడాలీ- కాండచాలినీ- యీ ౧౧ న్నుపునుగుపిల్లిపేళ్లు.

## పునుగుచట్టపుగుణము.

శ్లో॥ తత్కోశంవృష్యమాయుష్యంసౌరభం గాత్రగంధజిత్॥

తా॥ పునుగుచట్టము వీర్యవృద్ధికరముగను, ఆయుర్వృద్ధికరముగను, పరిమళముగనునుండు. మరియునిది శరీరదుర్గంధమును బోగొట్టును.

నక్క.

శ్లో॥ సృగాలోజంబుకఃక్రోష్టాగోమాయుఃక్రోష్టుకశ్శివా। వంచకోమృగధూర్తశ్చభూరిమాయోథభైరవః॥ *

టీక॥ సృగాల- జంబుక- క్రోష్ట- గోమాయు- క్రోష్టుక- శివా- వంచక- మృగధూర్త- భూరిమాయా- భైరవ- యీ ౧౦ న్ని నక్కపేళ్లు.

నక్కమాంసగుణము.

శ్లో॥ సృగాలమాంసంకటుకంగంధర్వవ్యాధినాశనం। వృష్యంపుష్టికరంబల్యంసర్వవాతక్షయాపహం॥ *

తా॥ నక్కమాంసముకారముగనుండు. మరియునిది గంధర్వరోగము, సమస్తవాతములు, క్షయము వీటినిబోగొట్టుటయేగాక ధాతుపుష్టి, శరీరపుష్టి, బలము వీటినిగలుగజేయు.

కోతి.

శ్లో॥ మర్కటోవానరఃకీశోహరిఃశాఖామృగఃకపిః। ప్లవంగకోవనౌకాశ్చప్లవంగఃప్లవగఃప్లవః॥ *

టీక॥ మర్కట- వానర- కీశ- హరి- శాఖామృగ- కపి- ప్లవంగక- వనౌకః- ప్లవంగ- ప్లవగ- ప్లవ- యీ ౧౧ న్ను కోతిపేళ్లు.

కోతిపాలగుణము.

శ్లో॥ ప్లవంగక్షీరంకటుకంకాససంన్యాసశ్వాసజిత్॥ *

తా॥ కోతిపాలుకారముగనుండు. మరియునిది కాసము, సన్న్యాసరోగము, శ్వాసము వీటినిబోగొట్టును.

నెమలి.

శ్లో॥ మయూరోనర్తకోబర్హీనీలకంఠశ్శిఖీధ్వజీ। మేఘనాదః కలాపీచశిఖండీచిత్రపింఛకః॥ *

టీక॥ మయూర- నర్తక- బర్హీ- నీలకంఠ- శిఖీధ్వజీ- మేఘనాద- కలాపీ- శిఖండీ- చిత్రపింఛక- యీ ౯ న్ని నెమలిపేళ్లు.



నెమలిమాంసగుణము.

శ్లో॥ మయూరమాంసంపిత్తఘ్నంచక్షుష్యంరక్తపైత్యజిత్॥ *

తా॥ నెమలిమాంసముపిత్తము, రక్తపైత్యము వీటినిబోగొట్టుటయేగాక నేత్రములకు హితకరముగనుండు.

తుమ్మెద.

శ్లో॥ భ్రమరఃషట్పదోభృంగోభృంగరాజఃశిలీముఖః। ద్విరేఫోళిర్మధుకరోమధుపోమధులిట్ శిలీ। మధువ్రతశ్చంచరీకోఝుంకారీపుష్పలోలుపః। రోలంబోబంభరశ్చైవమధుకృన్మధురస్వరః॥ *

టీక॥ భ్రమర- షట్పద- భృంగరాజ- శిలీముఖ- ద్విరేఫ- అళి- మధుకర- మధుప- మధులిట్- శిలీ- మధువ్రత- చంచరీక- ఝుంకారీ- పుష్పలోలుప- రోలంబ- బంభర- మధుకృత్- మధురస్వర- యీ ౧౯ న్ని తుమ్మెదపేళ్లు.

తుమ్మెదగుణము.

శ్లో॥ భ్రమరీమృణ్మయఃకుర్యాద్వాతగ్రంధివినాశనం॥ *

తా॥ తుమ్మెదచేతగట్టబడిన గూటిమన్ను వాతము, గ్రంథిరోగము వీటిని నివర్తింపంజేయు.

చిలుక.

శ్లో॥ శుకఃకీరోరక్తతుండోమేధావీప్రియదర్శనః॥ *

టీక॥ శుక- కీర- రక్తతుండ- మేధావీ- ప్రియదర్శన- యీ ౫ న్ను చిలుకపేళ్లు.

చిలుకమాంసగుణము.

శ్లో॥ శుకశ్శీతోలఘుర్గ్రాహీక్షతకాసక్షయాపహః॥ *

తా॥ చిలుకమాంసము శీతలముగను, చులకనగను, మలబద్ధకారిగనునుండు. గాయములను మాన్పును, మరియుకాసము, క్షయము వీటిని నివర్తింపంజేయు.

## గోరువంకపక్షి.

శ్లో॥ గోరాటికాగోకిరాటిగొరికాకలహాకులా । మేధావికా
శారికాస్యాద్దూతికాప్రియదర్శనీ॥ ❈

టీక॥ గోరాటికా- గోకిరాటి- గొరికా- కలహాకులా- మేధావికా- శారికా- దూతికా- ప్రియదర్శనీ- యీ ౮ న్ని గోరువంకపక్షి పేళ్లు.

## గోరువంకపక్షిమాంసగుణము.

శ్లో॥ రూక్షస్తద్వన్మతాసారీస్నిగ్ధాబుద్ధిబలాగ్నికృత్॥ ❈

తా॥ గోరువంకపక్షి మాంసమునకు చిలుకమాంసగుణమే కలిగియుండు. మరియురూక్షముగను, జిగటనునుండును. బుద్ధి, బలము, అగ్నిదీపనమువీటిని వృద్ధిజేయును.

## చక్రవాకపక్షి.

శ్లో॥ చక్రవాకస్తుచక్రాహ్వశ్చక్రీశ్చక్రరథోరథి । రథాంగనా
మారథికఃకామీరక్తోథచక్రవాక్॥ ❈

టీక॥ చక్రవాక- చక్రాహ్వ- చక్రీ- చక్రరథ- రథి- రథాంగనామా- రథిక- కామీ- రక్త- చక్రవాక్- యీ ౧౦ న్నిచక్రవాకపక్షి పేళ్లు.

## చక్రవాకపక్షిమాంసగుణము.

శ్లో॥ చకోరోబృంహణోబల్యఃస్నిగ్ధోష్ణోవాతనాశనః॥ ❈

తా॥ చక్రవాకపక్షి మాంసము శరీరమునకు పుష్టి, బలము వీటినిగలుగంజేయు. జిగటగను, ఉష్ణముగనునుండు. వాతమునుపోగొట్టును.

## హంస.

శ్లో॥ హంసశ్వేతోధార్తరాష్ట్రోరాజహంసోమనోరమః। కల
హంసోవరఃప్రోక్తోరక్తపాదోర్ధతుండకః॥ ❈

టీక॥ హంస- శ్వేత- ధార్తరాష్ట్ర- రాజహంస- మనోరమ- యీ ౫ న్ను హంసపేళ్లు. కలహంస- వర- రక్తపాద- అర్ధతుండక- యీ ౪ న్ను కలహంసపేళ్లు.



## హంసమాంసగుణము.

శ్లో॥ హంసస్నిగ్ధోగురుర్వృష్యోవీర్యోష్ణఃస్వరవర్ణకృత్। వా
తాస్రపిత్తశమనోబృంహణోబలవహ్నిదః॥ ❈

తా॥ హంసమాంసముజిగటగను, గురువుగను, వీర్యవృద్ధికరముగను, ఉష్ణవీర్యముగలదిగనునుండు. మరియునిది వాతము, రక్తపిత్తమువీటినినివర్తింపంజేయుటయేగాక స్వరశుద్ధి, దేహకాంతి, శరీరపుష్టి, బలము, అగ్నిదీపనము వీటినిసగాగలుగంజేయు.

## కోడి.

శ్లో॥ కుక్కుటస్తామ్రచూడశ్చ దక్షచూడోథవిష్కిరః । అరుణీ
చూడికోబోధిశంకరశ్చరణాయుధః । కాలజ్ఞఃకృకవాకు
శ్చకీర్తితశ్చశిఖండికః॥ ❈

టీక॥ కుక్కుట- తామ్రచూడ- దక్షచూడ- విష్కిర- అరుణీ- చూడిక- బోధి- శంకర- చరణాయుధ- కాలజ్ఞ- కృకవాకు- శిఖండిక- యీ ౧౧ న్నుకోడిపేళ్లు.

## కోడిమాంసగుణము.

శ్లో॥ కుక్కుటోబృంహణస్స్నిగ్ధోవీర్యోష్ణోనిలజిద్గురుః। చక్షు
ష్యశ్శుక్రకఫకృద్వన్యోరూక్షః కషాయకః । పానీయకు
క్కుటస్స్నిగ్ధోబృంహణశ్లేష్మలోగురుః॥ ❈

తా॥ కోడిమాంసము జిగటగను, ఉష్ణవీర్యము గలదిగను, గురువుగను వీర్యపుష్టికరముగనునుండు. ఇదివాతమును పోగొట్టుటయేగాక శరీరపుష్టి, నేత్రహితము,కఫమువీటిని సగాగలుగంజేయు. అడవికోడిమాంసము రూక్షముగను వగరుగనునుండు. నీరుకోడిమాంసము, జిగటనుండును. మరియు శరీరపుష్టి శ్లేష్మము,గురుత్వము, వీటినిజేయును.

## కాకి.

శ్లో॥ కాకోథవాయసోధ్వాంక్షఃకాణోరిష్టఉలూకజిత్। బలిభు
క్చిరజీవీచధూలిజంఘోనిమిత్తకృత్ । కరటోబలిపుష్టశ్చ
హ్యేకదృష్టిఃసకృత్ప్రజః॥ ❈

టీక॥ కాక-వాయస- ధ్వాంక్ష-కాణ-అరిష్ట- ఉలూకజిత్- బలిభుక్- చిరజీవి-ధూలిజంఘ-నిమిత్తకృత్-కరట-బలిపుష్ట- ఏకదృష్టి- సకృత్ప్రజ. యీ౧౪న్నకాకిపేళ్లు.

కాకిమాంసగుణము.

శ్లో॥ కాకమాంసంతుచక్షుష్యంలఘుచాగ్నిప్రదీపనం। ధాతు
వృద్ధికరంబల్యంక్షతరోగంక్షయంహరేత్ । కృష్ణకాకస్య
మాంసంతుజ్ఞేయంకాకసమంగుణైః॥ ❋

తా॥ కాకిమాంసములఘువుగనుండుటయేగాక నేత్రములకు హితము, అగ్నిదీప్తి, ధాతువృద్ధి,బలము, వీటినిగలుగంజేయు. మరియు క్షతరోగము,క్షయవీటినినివర్తింపంజేయు. నల్లకాకిమాంసముసగాగుణములచేసామాన్యకాకిమాంససమముగనుండు.

కోకిల.

శ్లో॥ కోకిలఃపరపుష్టశ్చకృష్ణఃపరభృతోసితః। వసంతదూతస్తాం
మ్రాక్షోగంధర్వోవనభూషణః । కలకంఠోన్యభృశ్చైవ
పికోథమధురస్వరః॥ ❋

టీక॥ కోకిల- పరపుష్ట- కృష్ణ-పరభృత- సిత- వసంతదూత- తామ్రాక్ష- గంధర్వ- వనభూషణ- కలకంఠ- అన్యభృత్- పిక, మధురస్వర - యీ౧౩న్నకోకిలపేళ్లు.

కోకిలమాంసగుణము.

శ్లో॥ కోకిలోదీపనోగ్రాహీచక్షుష్యఃక్షయకాసజిత్॥ ❋

తా॥ కోకిలమాంసముదీపనకారిగను, మలబద్ధకారిగను, నేత్రహితకారిగనునుండు. మరియునిది క్షయము, కాసమువీనినిహరింపంజేయు.

గుడ్లగూబ.

శ్లో॥ ఉలూకోరక్తచారీచదివాంధఃకౌశికస్తథా । ఘూకీనిశాట
నోభీరుఃకాకశత్రుశ్చసస్మృతః॥ ❋

టీక॥ ఉలూక- రక్తచారీ- దివాంధ- కౌశిక- ఘూకీ- నిశాటన- భీరు- కాకశత్రుయీ౮న్నిగుడ్లగూబపేళ్లు.



గుడ్లగూబమాంసగుణము.

శ్లో॥ ఉలూకపలలంభ్రాంతికరంవాతప్రకోపనమ్॥ ❋

తా॥ గుడ్లగూబమాంసము భ్రాంతినిబుట్టించును. వాతమును బ్రకోపింపంజేయు.

పాము.

శ్లో॥ సర్పోదంష్ట్రీభుజంగోహిభుజగోథసరీసృపః । ఉరగః
కంచుకీవ్యాళోద్విజిహ్వోథభుజంగమః । సచనాగోవిష
ధరఃకుండలీపన్నగఃఫణీ । చక్షుశ్రవాదందశూకోభోగీ
చాతివిషఃశరః॥ ❋

టీక॥ సర్ప- దంష్ట్రీ- భుజంగ- అహి- భుజగ- సరీసృప. ఉరగ- కంచుకీ- వ్యాళ- ద్విజిహ్వ- భుజంగమ- నాగ- విషధర- కుండలీ- పన్నగ-ఫణీ-చక్షుశ్రవాః- దందశూక- భోగీ- అతివిష- శర- యీ౨౧న్నిపాముపేళ్లు.

పాముమాంసగుణము.

శ్లో॥ సర్పాణాంస్నేహనంమాంసంచక్షుష్యంబృంహణంగురు।
దూషీవిషకృమిహరంమేధాగ్నిబలవర్ధనమ్॥ ❋

తా॥ సర్పమాంసము చమురుతోగూడియుండునదిగను, నేత్రహితకారిగను, శరీరమునకు పుష్టికరముగను, గురువుగనునుండు. మరియునిది కంటిపుసి, విషము, క్రిములు, వీటినిహరించుటయేగాకబుద్ధి, అగ్నిదీపనము, బలము వీటివృద్ధినిసగాగలుగంజేయు.

కొంగ.

శ్లో॥ కృఙ్క్రౌంచోథబకఃకహ్వశ్శ్వేతచ్ఛత్రకఉచ్యతే॥ ❋

టీక॥ కృఙ్ - క్రౌంచ - బక - కహ్వ - శ్వేతచ్ఛత్రక - యీ౫న్నూకొంగపేళ్లు.

కొంగమాంసగుణము.

శ్లో॥ బకమాంసంక్రిమిహరంకాయకాంతికరంపరం॥ ❋

తా॥ కొంగమాంసము క్రిమిరోగమును బోగొట్టుటయేగాక శరీరకాంతినిగలుగంజేయు.

తొండ.

శ్లో॥ కృకలాసోవరాకశ్చహల్లినోథశిఖండికః । సరటోబహు
రూపశ్చప్రతిసర్యోవిరూపకృత్॥ ❋

టీక॥ కృకలాస- వరాక- హల్లన- శిఖండిక- సరటు- బహురూప-ప్రతి
సర్య-విరూపకృత్-యీ౯ న్నితొండపేళ్లు.

తొండమాంసగుణము.

శ్లో॥ తన్మాంసందుష్టవ్రణకృత్ భగందరవినాశనమ్॥ ❋

తా॥ తొండమాంసము దుష్ట వ్రణములను గలుగంజేయు. మరియునిది
భగందరరోగమును బోగొట్టును.

తేలు.

శ్లో॥వృశ్చికశ్శూకకీటస్స్యాత్ విషపుచ్ఛయతిస్మృతః॥ ❋

టీక॥ వృశ్చిక- శూకకీట- విషపుచ్ఛ- యీ౩న్నుతేలుపేళ్లు.

కప్ప.

శ్లో॥మండూకోదర్దురోగండూహరిశ్చైకశ్చమూజవాౙ్।శాలూ
రశ్చైవవర్షాభూప్లవశ్చైవప్రకీర్తితః। మహాభేకశ్చమాండ
వ్యోరాజమండూకఉచ్యతే॥ ❋

టీక॥ మండూక- దర్దుర- గండూ- హరిశ్చైక- మూజవాౙ్- శాలూర-
వర్షాభూ- ప్లవ - మహాభేక - మాండవ్య- రాజమండూక - యీ ౧౧ న్ను
కప్ప పేళ్లు.

కప్పమాంసగుణము.

శ్లో॥ మండూకఃశ్లేష్మలోనాతిపిత్తలోబలకారకః॥ ❋

తా॥ కప్పమాంసముశ్లేష్మము, స్వల్పముగపిత్తము, బలము వీటినిగలు
గంజేయు.

మత్స్యము.

శ్లో॥ మత్స్యోమీనోథశఫరీప్రోష్ఠీమంగల్యదర్శనః। వైసారిణోవి
సారశ్చగండకశ్శకులార్భకః॥ ❋



టీక॥ మత్స్య- మీన- శఫరీ- ప్రోష్ఠీ- మంగల్యదర్శన- వైసారిణ-విసా
ర- గండక, శకులార్భక- యీ౯ న్నిమత్స్యముపేళ్లు.

మత్స్యములగుణము.

శ్లో॥ మత్స్యాబలప్రదావృష్యాగురవఃకఫపిత్తలాః। ఉష్ణాభిష్యన్ది
నస్స్నిగ్ధాబృంహణాఃపవనాపహాః॥ ❋

తా॥ మత్స్యమాంసము బలకరముగను, వీర్యపుష్టికరముగను, గురువు
గను, ఉష్ణముగను, మలవిసర్జనకారిగను, శరీరపుష్టికరముగను, జిగటుగను
నుండు. మరియునిది కఫము, పిత్తమువీటినిపెంచును. వాతమునుబోగొట్టును.

తాబేలు.

శ్లో॥ కచ్ఛపోన్యోమహామత్స్యఃకూర్మఃకమఠక స్తథా॥ ❋

టీక॥ కచ్ఛప-మహామత్స్య- కూర్మ-కమఠక- యీ౪ న్నుతాబేలుపేళ్లు.

తాబేలుమాంసగుణము.

శ్లో॥ కచ్ఛపోబలదస్స్నిగ్ధోవాతజిత్పుంస్త్వకారకః॥ ❋

తా॥ తాబేలుమాంసము బలకరముగను, జిగటుగనునుండు. మరియుని
ది వాతమును బోగొట్టుటయేగాక పుంస్త్వమునుసగాగలుగంజేయు.

గద్య॥ ఇతి ధన్వంతరీయే నిఘంటౌ నానాద్రవ్య పర్యాయశబ్దగుణ
ప్రకాశే సువర్ణాదిః షష్ఠోవర్గః.

శ్రీ ర స్తు.

శ్రీమద్ధన్వంతరయేనమః.

# ధన్వంతరినిఘంటువు.

## ※మిశ్రకాదివర్గప్రారంభః.※

### త్రిఫలములు.

శ్లో॥ హరీతకీచామలకీవిభీతకమితిత్రయం। త్రిఫలాఫలమిత్యు
క్తంఫలత్రయమితిస్మృతం॥ ※

టీక॥ కరక-ఉసిరిక - తాడి-యీ మూడును నేకముగ జేరిన- త్రిఫలమనియు-ఫలమనియు - ఫలత్రయమనియు జెప్పంబడు.

### త్రిఫలములగుణము.

శ్లో॥ త్రిఫలాకఫరక్తఘ్నీమేహార్శకుష్ఠనాశనీ। దీపనీలఘువాత
ఘ్నీప్రదరంచాగ్నిమాంద్యజిత్। కఫఘ్నీక్షౌద్రసంయు
క్తాఘృతయుక్తాతుపిత్తజిత్। పవనంతైలసంయుక్తసత
తంసేవితాన్నృణాం। కార్యసిద్ధికరీచస్యాద్వలీపలితనాశనీ॥

తా॥ త్రిఫలములు కఫము, రక్తదోషము, మేహము, అర్శస్సు, కుష్ఠువు, వాతము, ప్రదరరోగము, అగ్నిమాంద్యము, వీటిని నివర్తింపంజేయుటయేగాక, దీపనకారిగను, చులకనగనునుండును. మరియు దీనిని తేనెతో సేవించిన కఫమునుబోగొట్టు. నేతితో సేవించిన పిత్తమునుబోగొట్టు. తైలముతో సేవించిన వాతమునుబోగొట్టు. సర్వదా సేవించిన కాయసిద్ధికరముగనుండుటయేగాక వార్ధకమువలన శరీరముశిథిలమగుట, వెండ్రుకలు తెల్లబారుట వీటినిగలుగజేయకనుండు.

### త్రికటుకములు.

శ్లో॥ పిప్పలీమరిచంశుంఠీత్రయమేకత్రమిశ్రితం। త్రికటుత్ర్యూ
షణంవ్యోషంకటుత్రికమిహోచ్యతే॥ ※



టీక॥ పిప్పలి-మిరియాలు - శొంఠి యీమూడును నేకముగ జేరిన త్రికటుకమనియు-త్ర్యూషణమనియు-వ్యోషమనియు-కటుత్రికమనియు జెప్పంబడు

### త్రికటుకములగుణము.

శ్లో॥ త్ర్యూషణంకఫదోషఘ్నంకుష్ఠవాతగదాపహం। స్థౌల్యా
గ్నిమాంద్యశమనంకాయకాంతికరంపరం॥ ※

తా॥ త్రికటుకములు కఫము, దోషము, కుష్టువు, వాతము, మిగుల శరీరస్థౌల్యము, అగ్నిమాంద్యము వీటినినివర్తింపంజేయుటయేగాక శరీరకాంతిని సగాగలుగంజేయు.

### చాతుర్భద్రకము.

శ్లో॥ నాగరాతివిషాముస్తాత్రయమేకత్రఘర్షితం। గుళూచిసం
యుతంచాపిచాతుర్భద్రకముచ్యతే॥ ※

టీక॥ శొంఠి-అతివస - తుంగముస్తెలు-తిప్పతీగె వీటిని నేకముగ జేసి - చూర్ణము జేసిన-ఆ చూర్ణము చాతుర్భద్రకమనంబడు.

### చాతుర్భద్రకగుణము.

శ్లో॥ చాతుర్భద్రయుతంక్వాథంజ్వరమామాతిసారజిత్॥ ※

తా॥ చాతుర్భద్ర కషాయము జ్వరము, ఆమాతిసారము వీటినిబోగొట్టు.

### చాతుర్జాతకములు.

శ్లో॥ ఏలాలవంగపత్రంచత్రిసుగంధంత్రిజాతకం। నాగకేసర
సంయుక్తంచాతుర్జాతకముచ్యతే॥ ※

టీక॥ ఏలకులు-లవంగములు - లవంగపత్రి ఇవిమూడును జేరిన త్రిసుగంధమనియు - త్రిజాతకమనియు జెప్పంబడు. ఇవినాగకేసరములతో జేరిన చాతుర్జాతకమని జెప్పంబడు.

### చాతుర్జాతకగుణము.

శ్లో॥ చాతుర్జాతకషాయస్తుహిక్కాఛర్ద్యతిసారజిత్। రక్త
పైత్యహరోవృష్యోబలవర్ణవివర్ధనః॥ ※

తా॥ చాతుర్జాత కషాయము ఎక్కిళ్లు, వాంతి, అతిసారము, రక్తపైత్యము, వీటినినివర్తింపంజేయుటయేగాక వీర్యవృద్ధి, బలము, శరీరకాంతి వీటిని వృద్ధిజేయు.

## పంచకోలములు.

శ్లో॥ పిప్పలీపిప్పలీమూలంచవ్యంచిత్రకనాగరైః । యేకత్రమి
శ్రితంచైభిఃపంచకోలకముచ్యతే॥ ❊

టీక॥ పిప్పలి-పిప్పలిమూలము - చవ్యము- చిత్రమూలము - శొంఠి-ఇవియన్నియు నేకముగజేరిన పంచకోలమనంబడు.

## పంచకోలగుణము.

శ్లో॥ పంచకోలయుతంక్వాథంమారుతంసన్నిపాతజిత్ । గుల్మ
ప్లీహోదరానాహశూలఘ్నందీపనంపరం॥ ❊

తా॥ పంచకోలకషాయము వాతము, సన్నిపాతము, గుల్మము, ప్లీహరోగము, మహోదరము,మలమూత్రబద్ధము,శూలము వీటినినివర్తింపంజేయుటయేగాక అగ్నిదీపనమును సగాగలుగంజేయు.

## పంచవల్కలములు.

శ్లో॥ న్యగ్రోధోదుంబరాశ్వత్థప్లక్షవేతసవల్కలైః । సర్వైరేక
త్రసంయుక్తంపంచవల్కలముచ్యతే॥ ❊

టీక॥ మర్రి- అత్తి - రావి - జువ్వి - ప్రబ్బలి - వీటిపట్టలసముదాయముపంచవల్కలములనిజెప్పంబడు.

## పంచవల్కలగుణము.

శ్లో॥ పంచవల్కకృతంక్వాథమంతర్దాహాతిసారజిత్ । అత్యుష్ణం
తీవ్రజ్వరహృత్కృచ్ఛ్రంహంతినసంశయః॥ ❊

తా॥ పంచవల్కలకషాయము అత్యుష్ణముగనుండు. మరియునిది అంతర్దాహము, అతిసారము, తీవ్రజ్వరము, మూత్రకృచ్ఛ్రము వీటినిబోగొట్టును.

## పంచపల్లవములు.

శ్లో॥ మాతులుంగకపిత్థంచజంబూబిల్వామ్రమేవచ । సర్వమేక
త్రసంయుక్తఃపంచపల్లవముచ్యతే॥ ❊



టీక॥ మాదీఫలము- వెలగ- నేరేడు- బిల్వము - మామిడివీటిచిగుళ్లసముదాయము పంచపల్లవములనంబడు.

## కనిష్ఠపంచమూలము.

శ్లో॥ శాలపర్ణీపృశ్నిపర్ణీబృహతీకంటకారికా। తథాగోక్షుర
కశ్చైవపంచమూలంకనిష్ఠకం॥ ❊

టీక॥ ముయ్యాకుపొన్న - కోలపొన్న- ములక- వాకుడు- పల్లేరు- వీటిసముదాయము కనిష్ఠపంచమూలమనంబడు.

## కనిష్ఠపంచమూలగుణము.

శ్లో॥ పంచమూలయుతంక్వాథంసన్నిపాతజ్వరాపహం। భ్రమ
దాహవిబంధఘ్నంమారుతఃక్రిమనాశనం॥ ❊

తా॥ కనిష్ఠపంచమూల కషాయము సన్నిపాతజ్వరము, భ్రమ, దాహము, విబంధరోగము, వాతము, క్రిములు వీటినినశింపంజేయు.

## మధ్యమపంచమూలము-తద్గుణము.

శ్లో॥ బలాపునర్నవైరండసూర్యపర్ణీద్వయంతథా । కషాయం
కఫవాతఘ్నంరక్తపైత్యవినాశనం॥ ❊

తా॥ ముత్తవపులగము- తెల్లగలిజేరు- ఆముదము, సూర్యపర్ణీద్వయము,వీటిసముదాయము మధ్యమపంచమూలమనంబడు. వీటికషాయము కఫము వాతము, రక్తపైత్యము వీటినినశింపంజేయు.

## జీవనాఖ్యపంచమూలము - తద్గుణము.

శ్లో॥ ఆభీర్వరాచజీవంతీజీవకర్షభకావృతం । జీవనాఖ్యంతుచ
క్షుష్యంవృష్యంపిత్తానిలాపహాః॥ ❊

తా॥ ఆభీ- వరా- జీవంతీ- జీవక- ఋషభక-వీటిసముదాయము జీవనాఖ్యపంచమూలములని జెప్పంబడు. ఇది పిత్తము, వాతము వీటినిబోగొట్టుటయేగాక నేత్రహితము, వీర్యవృద్ధి, వీటినిసగాగలుగంజేయు.

## తృణాఖ్యపంచమూలము - తద్గుణము.

శ్లో॥ తృణాఖ్యంపిత్తజిద్దర్భశరకాశేక్షుశాలిభిః। తత్కషాయం
జ్వరహారంహిక్కాశ్వాసనివారణం॥ ❊

టీక॥ కుశదర్భ - కాకివెదురు- రెల్లు- చెరుకు - సంభాషైరు వీటిసము దాయము తృణాఖ్యపంచమూలని జెప్పంబడు. దీనికషాయముజ్వరము, ఎక్కిళ్లు, శ్వాసమువీటినినివ ర్తింపంజేయు.

జీవంత్యాదిగణము-తద్గుణము.

శ్లో॥ జీవకర్షభకౌ మేధాకాకోళ్యౌ ద్వేచయోజితే। ద్విశూర్పప
ర్ణ్యౌజీవంతీమధుకంచేత్యయంగణః। నామ్నామధుకఇత్యు
క్తోజీవకాది స్తథైవచ । జీవనోజీవనీయశ్చశ్వాసకృచ్ఛ్రా
తిసారజిత్॥ ❊

తా॥ జీవకము, ఋషభకము, మేద - కాకోళిద్వయము, శూర్పపర్ణిద్వయము- పాలకూర- అతిమధురము - వీటిసముదాయము జీవంత్యాదిగణమనియు, మధుకమనియు, జీవనమనియు - జీవనీయమనియు జెప్పంబడు. ఇది శ్వాసము, మూత్రకృచ్ఛ్రము, అతిసారము వీటినిబోగొట్టును.

బిదార్యాదిగణము - తద్గుణము.

శ్లో॥ బిదారిగంధాబృహతీపృశ్నిపర్ణీనిదిగ్ధికా । శ్వదంష్ట్రాగణ
ఇత్యుక్తఃబలదఃకృచ్ఛ్రమేహజిత్॥ ❊

తా॥ ముయ్యాకుపొన్న-ముఱక-కోలపొన్న-వాకుడు- ఏనుగపల్లెరు వీటిసముదాయము బిదార్యాదిగణమని జెప్పంబడు. ఇదిమూత్రకృచ్ఛ్రము- మేహము వీటినిబోగొట్టుటయేగాక బలమునుసగాగలుగంజేయు.

వేశవారము-తద్గుణము.

శ్లో॥ శుంఠీమరిచపిప్పల్యోధాన్యకంక్షీరదాడిమం । పిప్పలీమూ
లసంయుక్తంవేశవారమితిస్మృతం । శ్వాసకాసజ్వరహ
రంపవనంచాగ్నిమాంద్యజిత్॥ ❊

టీక॥ శుంఠి- పిప్పలి- ధనియాలు - పాలు - దానిమ్మ- మోడి- వీటిసముదాయము వేశవారమనంబడు. ఇదిశ్వాస, కాస, జ్వరము, వాతము, అగ్నిమాంద్యమువీటినినివర్తింపంజేయు.

కాసమర్దకసంబారవటకములు- తద్గుణము.

శ్లో॥ కాసమర్దకపత్రాణాంకృతంచూర్ణములూఖలే। వేశవారస
మాయుక్తంసప్తాహంభాజనేస్థితం। తతోహింగురసాక్తే



ననిర్మితావివిధాస్మృతాః । దివాకరకరైశ్శుష్కా-వట
కాఃకాసమర్దకః । శాకవ్యంజనమాంసానాంసంభారయు
తితేమతాః । అనేనసంయుతాపాకాద్వహ్నివీర్యప్రదా
యకః॥ ❊

తా॥ కసివెందపత్రములను రోటిలోవైచిచూర్ణముచేసి వేశవారముతోచేర్చి ఏడుదినములు పాత్రమునందునిచి పిదప ఇంగువరసములో తడిపినానావిధములగువటకములుచేసి ఎండబెట్టిన నివికాస మర్దకవటకములనంబడు. ఇవి ఆకుకూరలు, కాయగూరలు, మాంసము వీటికిసంభారములనంబడు. వటకములతోపైజెప్పినశాకవ్యంజనమాంసములను పాకముజేసి భుజించిన అగ్నిదీప్తివీర్యపుష్టి ఇవిగలుగు.

శిఖరిణీ-తద్గుణము.

శ్లో॥ దధ్నః పలానిద్వాత్రింశత్త్వగేలార్ధఫలంతథా । మధ్వా
జ్యస్యపలార్ధార్ధంమరిచస్యపలార్ధకం। పలాన్యష్టౌతు
ఖండస్యపటేశుక్లేతుగాలయేత్ । కర్పూరమేదితేభాండే
చ్ఛాయాయాంస్థాపయేదిదం । యేషాశిఖరిణీత్యుక్తావృ
ష్యాతృప్తివివర్ధనీ। సదాపథ్యాచయుక్తాచక్షీణదేహస్య
పుష్టిదా। ఆయుఃప్రవర్ధనేచైవసర్వరోగప్రమర్దనీ । తథా
రుచిస్థైర్యకరీనరాణాంసర్వదాహితా॥ ❊

తా॥ పెరుగు ౩౨ పలములు, లవంగము ½ పలము, ఏలకలు ½ పలము, తేనె- నెయ్యి ఇవిప్రత్యేకముగ కాలుపలము, మిరియాలు ½ పలము, కలకండ ౮ పలములు, వీటిని చూర్ణించి నేకముగజేర్చి తెల్లవస్త్రమునందు వస్త్రగాలితముచేసి, లోభాగము పచ్చకర్పూరముచే పూయబడిన కుండయందునిచి నీడలో బెట్టవలయు. ఇదిశిఖరిణియనంబడు- ఇదివీర్యవృద్ధికరముగను, తృప్తికరముగను, ఎల్లప్పుడు పథ్యకారిగను, యుక్తముగను, ఆయుర్వృద్ధికరముగను, సదా రుచికరముగనునుండు. మరియునిది సమస్తరోగములను నివర్తింపంజేయుటయేగాక కృశించిన శరీరముగలవానికి పుష్టినిసగాగలుగింజేయు.

## సర్వౌషధి- తద్గుణము.

శ్లో॥ కుష్ఠంమాంసీహరిద్రేద్వేమురాశైలేయచంపకైః। త్వచా
కర్పూరముస్తైశ్చసర్వౌషధికముచ్యతే ॥ తచ్చూర్ణంశరభే
దఘ్నంమాంద్యజిద్రుచిదీప్తికృత్॥ ❊

టీక॥ చెంగల్వకోష్ఠు-జటామాంసి- పసపు-మ్రానిపసుపు-చాగ-తాపుష్పు- సంపెంగ-లవంగము- పచ్చకర్పూరము,తుంగముస్తెలు ఇవియన్నియుజేరిన సర్వౌషధియనంబడు. సర్వౌషధిచూర్ణమును సేవించిన గాయములు,అగ్నిమాంద్యము వీటిని నివర్తింపంజేయు. మరియునిది అగ్నిదీపనము, రుచివీటినిగలుగంజేయు.

## సుగంధామలక.

శ్లో॥ సర్వౌషధిసమాయుక్తంసశుష్కామలకత్వచం। సుగంధా
మలకంహ్యేతత్ప్రోచ్యతేచవిచక్షణైః॥ ❊

టీక॥ సర్వౌషధులు, ఎండినవుసిరికవరుగు, లవంగములు వీటిసముదాయము సుగంధామలకమనంబడు. దీనికిసర్వౌషధియొక్క గుణములు గలియుండుటయేగాక పరిమళగుణమునుగూడ గలిగియుండు.

## పంచసుగంధికము.-తద్గుణము.

శ్లో॥ కంకోలకంపూగఫలంలవంగకుసుమానిచ । జాతీఫలానికర్పూర
ర్పూరమేతత్పంచసుగంధికం॥ తద్గుణస్యాత్క్రిమహారంరు
చ్యందీపనపిత్తజిత్॥ ❊

తా॥ తక్కోలాలు- పోక- లవంగకుసుమములు- జాజికాయ - పచ్చకర్పూరము వీటిసముదాయము పంచసుగంధికమనంబడు. ఇదిరుచికరముగనుండు. మరియుక్రిములు, పిత్తమువీటిని బోగొట్టుటయేగాక అగ్నిదీపనమునుసగాగలుగంజేయు.

## వరాంగము.

శ్లో॥ చందనంకుంకుమంతుల్యంవరాజ్గమభిధియ్యతే॥ ❊

తా॥ చందనము- కుంకుమపుష్పు- యీరెంటిని సమభాగముగజేర్చినవరాజ్గమనంబడు.

## వాట్యపుష్పకము.

శ్లో॥ త్రిభాగంకుంకుమంయచ్చతదుక్తంవాట్యపుష్పకం॥ ❊

తా॥ రెండుభాగములుచందనము ౧ భాగము కుంకుమపుష్పు ఇవిచేరినవాట్యపుష్పమనంబడు.



## వరాజ్గము- వాట్యపుష్పమువీటిగుణము.

శ్లో॥ వరాజ్గంవాట్యపుష్పంచవపుర్దుర్గంధనాశనం॥ ❊

తా॥ వరాజ్గము, వాట్యపుష్పము ఇవిశరీరదుర్గంధమును బోగొట్టు.

## యక్షకర్దమ- తద్గుణము.

శ్లో॥ కుంకుమాగరుకర్పూరకస్తూరీచందనానిచ। మహాసుగం
యత్యుక్తోనామతోయక్షకర్దమః॥ వపుర్దుర్గంధహారణంసౌ
రభ్యంవశ్యముత్తమం॥ ❊

టీక॥ కుంకుమపుష్పు- అగరుగంధము - పచ్చకర్పూరము- కస్తూరి- చందనము- వీటిసముదాయము మహాసుగంధమనియు, యక్షకర్దమయనియుజెప్పంబడు. ఇదిశరీరదుర్గంధమునుబోగొట్టుటయేగాక, పరిమళముగను, వశ్యకరముగనునుండు.

## మందము.

శ్లో॥ సక్తవఃసర్పిషాభ్యక్తాశీతోదకపరిప్లుతాః। నాతిద్రవానా
తిసాంద్రామందమిత్యభిధియ్యతే॥ ❊

తా॥ ఆవాలచూర్ణమును సత్తుపిండితోజేర్చి శీతోదకముపైచి గట్టిగనున్నప్లగనుగాక గలిపిన,యది మందమనంబడు.

## సంతర్పణము - తద్గుణము.

శ్లో॥ ద్రాక్షాదాడిమఖర్జూరంవరాళంత్రుటిశర్కరం । లాజా
చూర్ణంసమధ్వాజ్యంసంతర్పణముదాహృతం॥ పిత్తారుచి
ప్రశమనంభ్రిమమేహనివారణం॥ ❊

తా॥ ద్రాక్ష- దానిమ్మ- ఖర్జూరము- లవంగములు- ఏలకులు- శర్కర- పేలాలపిండి- తేనె- నెయ్యివీటిసముదాయము సంతర్పణమనంబడు. ఇది పిత్తము, అరుచి, భ్రిమ, మేహము, వీటినినివర్తింపంజేయు.

## షడ్రసములు.

శ్లో॥ కటుస్తిక్తఃకషాయశ్చలవణోమ్లశ్చపంచమః। మధురేణస
మాయుక్తాఃషడ్రసాఃసముదాహృతాః॥ ❊

తా॥ కారము - చేదు - వగరు - ఉప్పు - పులుసు - తీపు - ఇవియారుస
షడ్రసములనంబడు.

పంచగవ్యము.

శ్లో॥ గోమూత్రంగోమయంక్షీరందధిసర్పిస్తథైవచ । సమం
యోజితమేకత్రపంచగవ్యమితిస్మృతం॥తద్గుణస్సర్వపాప
ఘ్నంగుల్మవిద్రధినాశనం॥ ❋

తా॥ గోమూత్రము, గోమయము, గోక్షీరము, ఆవుపెరుగు, ఆవునెయ్యి, వీటిని సమముగజేర్చిన, పంచగవ్యమనంబడు. ఇది సమస్తపాపములు, గుల్మము, విద్రధి, వీటినినశింపంజేయు.

మూత్రాష్టకము- తద్గుణము.

శ్లో॥ గజోష్ట్రగవ్యమహిషీఖరవాద్యజికాన్నృణాం । మూత్రం
మూత్రాష్టకమదంశ్వయుధుంకామిలాంహరేత్॥ ❋

తా॥ ఏనుగ, ఒంటె, ఆవు, గేదె, గాడిదె, గుఱ్ఱము, మేక, నరుడు వీటియొక్కమూత్రము, మూత్రాష్టకమనంబడు. ఇది వాపు, కామిల వీటిని బోగొట్టును.

క్షారాష్టకము-తద్గుణము.

శ్లో॥ పలాశశింశ్వపామార్గతిలముష్కయవాగ్రజం।సర్జటంకణ
సంయుక్తంక్షారాష్టకముదాహృతం॥ అష్టశూలహరంగు
ల్మపవనోదరనాశనం॥ ❋

తా॥ మోదుగ, ఇరుగుడుచెట్టు, ఉత్తరేణి, నువ్వుచెట్టు, మొక్కపుచెట్టు, యవక్షారము, వేగిచెట్టు, వెలిగారము, వీటిభస్మములయొక్క సముదాయము, క్షారాష్టకమనంబడు. ఇది అష్టశూలలు, గుల్మము, వాతము,మహోదరము, వీటిని నివర్తింపంజేయు.

క్షారషట్కం.

శ్లో॥ తిలక్షారంచలాంగల్యంవచాపామార్గయోస్తథా । కుట
జంముష్కకంచైవక్షారషట్కమిదంభవేత్॥ ❋



తా॥ నువ్వుకాడలు, చన్నచర్ల, వస, ఉత్తరేణు, కొడిశపాల, ముష్కమనుగ్రంథ్యము, వీటిసముదాయము క్షారషట్కమనంబడు.

క్షారత్రయం.

శ్లో॥ సర్జక్షారంయవక్షారంటంకణక్షారమేవచ । క్షారత్రయ
మితిఖ్యాతంవైద్యశాస్త్రవిశారదైః॥ ❋

తా॥ సర్జక్షారము, యవక్షారము, టంకణక్షారము, ఇవిక్షారత్రయ మనంబడు.

లవణపంచకము.

శ్లో॥ సౌవర్చలంసైంధవంచబిడమౌద్భిదమేవచ । సాముద్రేణ
సమాయుక్తంజ్ఞేయంలవణపంచకం॥ ❋

తా॥ సౌవర్చలవణము, సైంధవలవణము, బిడాలవణము, అట్టుప్పు, సముద్రలవణము, యీ ౫ న్ను లవణపంచక మనంబడు.

లవణత్రయము.

శ్లో॥ సైంధవంరుచకంచైవబిడంచలవణత్రయం । అగ్నిమాం
ద్యహరంగుల్మవిద్రధీపవనాపహం॥ ❋

తా॥ సైంధవలవణము, సౌవర్చలవణము,బిడాలవణము, యీ ౩ న్ను లవణత్రయమనంబడు. ఇది అగ్నిమాంద్యము, గుల్మము, విద్రధి, వాతము, వీటిని నశింపంజేయు.

నింబపంచకము.

శ్లో॥ నింబస్యపత్రంపుష్పంచత్వఙ్మూలఫలమేవచ । పంచనింబ
మితిఖ్యాతంనామతఃశాస్త్రకోవిదైః॥ ❋

తా॥ వేపాకు, వేపపువ్వు, వేపపట్ట, వేపవేరు, వేపపండు వీటిసముదాయము నింబపంచక మనంబడు.

శిరీషపంచకము.

శ్లో॥ శిరీషపత్రత్వక్పుష్పఫలమూలసమన్వితం । శిరీషపంచకం
ఖ్యాతంనామతఃశాస్త్రకోవిదైః॥ ❋

తా॥ దిరిసెనపత్రము, దిరిసెనపట్ట, దిరిసెనపుష్పము, దిరిసెనఫలము, దిరిసెనవేరు, వీటిసముదాయము శిరీషపంచక మనంబడు.

ఆమ్లపంచకము-తద్గుణము.

శ్లో॥ కోలదాడిమవృక్షామ్లచుక్రికాచుక్రికారసః । పంచామ్లకం
సముద్దిష్టంతచ్చోక్తంచామ్లపంచకం।తద్గుణః ఛర్దిమరుచిం
భ్రమంపిత్తంహరేత్పరం॥ ❋

తా॥ రేగు, దానిమ్మ, చింత, పులిచింత, పులిచింతరసము వీటిసముదాయము ఆమ్లపంచకమని జెప్పంబడు. ఇది వాంతి, అరుచి, భ్రమ, పిత్తము, వీటిని బోగొట్టును.

ఫలపంచామ్లకము-తద్గుణము.

శ్లో॥ బీజపూరకజంబీరనారంగంచామ్లవేతసం । తింత్రిణీకస
మాయుక్తంఫలపంచామ్లముచ్యతే । తద్గుణోరుచిదాహ
ఘ్నంపిత్తరక్తానిలాపహం । ఛర్దిరోగప్రశమనందీపనం
లఘుశీతలం॥ ❋

తా॥ మాదీఫలము, నిమ్మ, నారదబ్బ, పుల్లప్రబ్బలి, చింత వీటిసముదాయము ఫలపంచామ్లకమనంబడు. ఇది లఘువుగను, శీతలముగనునుండు. మరియునిది అరుచి, దాహము, పిత్తము, రక్తదోషము, వాతము, వాంతి వీటిని బోగొట్టుటయేగాక అగ్నిదీపమును సగాగలుగంజేయు.

పంచాగము.

శ్లో॥ త్వక్పత్రఫలమూలానిపుష్పంచైకస్య సంగతం । పంచాంగ
మితిబోద్ధవ్యంప్రాజ్ఞైరేకత్రమిశ్రితం॥ ❋

తా॥ పట్ట, ఆకులు, పండ్లు, వేళ్లు, పుష్పములు వీటిసముదాయము, పంచాంగమనంబడు.

ద్వితీయత్రిఫలము.

శ్లో॥ ద్రాక్షాకాశ్మర్యఖర్జూరఫలానిత్రిఫలత్రయం । సైవజ్ఞే
యాద్వితీయాచత్రిఫలాశాస్త్రకోవిదైః॥ ❋



తా॥ ద్రాక్షపండు, గుమ్ముడుపండు, ఖర్జూరఫలము వీటిసముదాయము ద్వితీయ త్రిఫలములని జెప్పంబడు.

తృతీయత్రిఫలము.

శ్లో॥ జాతీఫలంపూగఫలంలవంగఫలమేవచ । తృతీయాత్రిఫలా
జ్ఞేయాసైవప్రోక్తాఫలత్రికా॥ ❋

తా॥ జాజికాయ, పోక, లవంగము, వీటిసముదాయము తృతీయ త్రిఫలమనంబడు.

త్రిసమం-తద్గుణము.

శ్లో॥ హరీతకీనాగరంచగుడంచైకత్రమిశ్రితం । త్రిసమంభక్షి
తంప్రాతరగ్నిమాంద్యానిలాపహం । భ్రమపిత్తకఫం
హంతికాయసిద్ధికరంపరం॥ ❋

తా॥ కరక్కాయ, శొంఠి, బెల్లము, వీటిసముదాయము త్రిసమమనంబడు. దీనిని ప్రాతఃకాలమునందు సేవించిన అగ్నిమాంద్యము, వాతము, భ్రమము, పిత్తము, కఫము, వీటినిబోగొట్టుటయేగాక కాయసిద్ధిని గలుగంజేయు.

మధురత్రయము-తద్గుణము.

శ్లో॥ ఘృతంగుడంమాక్షికంచవిజ్ఞేయంమధురత్రయం । విఖ్యా
తంసేవితంన్నాణాంత్రిదోషశమనంపరం॥ ❋

తా॥ నెయ్యి, బెల్లము, తేనె వీటిసముదాయము మధురత్రయమనంబడు. దీనినిసేవించిన త్రిదోషములునివర్తించు.

క్షీరాష్టకము.

శ్లో॥ గవ్యమాజంచనార్యంచతథామాహిషమేవచ। గజాశ్వో
ష్ట్రావిజక్షీరంక్షీరాష్టకముదాహృతం॥ ❋

తా॥ ఆవుపాలు, మేకపాలు, చనుబాలు, ఎనుపపాలు, ఏనుగపాలు, గుఱ్ఱపుపాలు, ఒంటెపాలు, గొఱ్ఱెపాలు వీటిసముదాయము క్షీరాష్టకమనంబడు.

## పానచతుష్టయము.

శ్లో॥ శర్కరాసంయుతంక్షీరంద్రాక్షాఘృతసమన్వితం । చతు
ర్భిశ్చసమాయుక్తంప్రోక్తంపానచతుష్టయం॥ ❋

తా॥ శర్కర, పాలు, ద్రాక్ష, నెయ్యి వీటిసముదాయము పానచతుష్టయమనంబడు.

## అగదం-తద్గుణము.

శ్లో॥ శిరీషమేవపంచాంగమాగదంపంచశీర్షకః । సర్పదష్టవిష
ధ్వంసివిజ్ఞేయంశాస్త్రకోవిదైః॥ ❋

తా॥ శిరీషపంచాగములతో శీర్షపంచకము జేరిన అగదమనంబడు. ఇది సర్పవిషములను నివర్తింపంజేయు.

## ఉపవిషము.

శ్లో॥ అర్కక్షీరంస్నుహిక్షీరం తథాచాంజలికారికా । కరవీ
రంచదుత్తూరంపంచధోపవిషంస్మృతం॥ ❋

తా॥ జిల్లేడుపాలు, బొంతజెముడుపాలు, ముణుగుదామర, గన్నేరు, ఉమ్మెత్త యీ ౫ న్ను ఉపవిషమనంబడు.

గద్య॥ ఇతిధన్వంతరీయ్యే నిఘంటౌ నానాద్రవ్యపర్యాయ శబ్దగుణ
ప్రకాశే మిశ్రకస్సప్తమోవర్గః.

❋సంపూర్ణము.❋

END OF
TITLE